

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి



బుధవారం | 17-1-2018 | పేజీలు: 20 + 16 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 186 | నిజామాబాద్ సిటీ*

శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: అమావాస్య ఉ. 7.47 తదుపరి మాఘ శు. పాడ్యమి; నక్షత్రం: ఉత్తరాషాఢ రా. 10.18 తదుపరి శ్రవణం; వర్జ్యం: రా. 2.45-4.32; దుర్ముహూర్తం: ఉ. 11.58-12.42; అమృతఘడియలు: లేవు; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 5.58

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



సుప్రీంలో ఆరని చిచ్చు

- భేటీ జరిగినా సమస్య యథాతథం.. నలుగురు జడ్జీలతో 20నిమిషాల సేపు సీజే సమావేశం
- కీలక కేసులపై రాజ్యాంగ ధర్మాసనం- రెబెల్స్‌కు దక్కని చోటు.. లోయా కేసు పాత బెంచ్‌కే
- చర్చలు అసంపూర్ణం.. సమస్య అపరిష్కృతం: జస్టిస్ జాస్తి.. రెబెల్స్‌పై చర్యకు సీజేఐ నో
- లోయా మృతి కేసు పత్రాలు సమర్పించిన మహారాష్ట్ర.. పిటిషనర్లకు చూపండన్న బెంచ్



3

మెడికల్ స్కాం కేసులో చీఫ్ జస్టిస్ పాత్ర



- సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపణ
- సీజేఐపై రెబల్ జడ్జిలకు ఫిర్యాదు
- విచారణ జరపాలంటూ డిమాండ్



14

పెట్రో ధర పైపైకి!

- మూడేళ్ల గరిష్ఠానికి చేరిన రేట్లు
- పెట్రోలు 75.59, డీజిల్ 67.42
- పది రోజుల్లో రేట్లలో భారీగా మార్పు
- రోజువారీగా 'తెలియకుండానే మోత'
- సుంకాలు, పన్నులతో మరింత భారం
- 15 నెలల్లో 9 సార్లు సుంకం పెంపు
- మూడున్నరేళ్లలో ఒక్కసారే తగ్గింపు
- పెరుగుతున్న ముడి చమురు ధర



హజ్ సబ్సిడీ నిలిపివేత

- సుప్రీం తీర్పు మేరకు 85 ఏళ్ల విధానానికి తెర
- 700 కోట్ల సబ్సిడీ ఇక మైనారిటీ విద్యకు ఖర్చు
- బుజ్జగింపుల్లేని సాధికారత కోసమే: నక్వీ
- హిందూ యాత్రలకు సబ్సిడీలెందుకు?
- కాశీ, మథుర, మానససరోవర్‌లకూ రద్దు చేస్తారా?.. కేంద్రానికి ఒవైసీ సవాల్
- ముస్లింలు మోసపోయారు: ముస్లిం బోర్డు
- పేద ముస్లింకు ఇక మక్కా యాత్ర కలే: మేవా



3

పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలోనే!

ప్రతిపాదన ఉంది.. కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి కేసీఆర్

- కొత్తగా 4000 పంచాయతీల ఏర్పాటు
- కొత్త పంచాయతీల కనీస జనాభా 500
- ఈనెల 25వ తేదీకల్లా వివరాలు పంపాలి
- చర్చించాకే ప్రత్యక్షం, పరోక్షంపై నిర్ణయం
- తొలి వారంలో అసెంబ్లీలో బిల్లు సమర్పణ
- మార్చి 12 నుంచి బడ్జెట్ సమావేశాలు
- మునిసిపల్ చట్టాలకు కూడా సవరణ

నేటి నుంచే పంచాయతీల విభజన

కొత్తవాటి గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం



హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): "పంచాయతీ ఎన్నికలు తప్పకుండా నిర్వహించాలి. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నాం" అని ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. సర్పంచ్ ఎన్నికను ప్రత్యక్షంగా చేపట్టాలా? లేక పరోక్షంగానా అన్న అంశంపై చర్చించి, విధాన నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం ముసాయిదా బిల్లును ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెడతామని చెప్పారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు

మిగతా 8వ పేజీలో...

రెవెన్యూలోకి రిజిస్ట్రేషన్!

- వేర్వేరు శాఖలు అక్కర్లేదు
- జిల్లాకొకటే రెవెన్యూ కోర్టు
- మార్చి 11న పాస్ బుక్కులు
- ప్రజా ప్రతినిధులచే పంపిణీ
- మార్చి 12 నుంచి విప్లవాత్మక మార్పులు

8



తనను ఎన్‌కౌంటర్ చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ కన్నీరు కార్చిన వీహెచ్‌పీ నేత ప్రవీణ్ తొగాడియా

నన్ను చంపేందుకు కుట్ర!


ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదం

- వీహెచ్‌పీ నేత తొగాడియా ఆరోపణ
- రాజస్థాన్ పోలీసుల అరెస్ట్ యత్నం
- సోమవారం 12 గంటలు అదృశ్యం
- అపస్మారక స్థితిలో ఆస్పత్రికి తరలింపు
- గుజరాత్‌లో రోజంతా హైడ్రామా
- తొగాడియాకు కాంగ్రెస్, హార్దిక్ మద్దతు
- మోదీ, షాతో తొగాడియాకు విభేదాలు?

2


ఆ ప్రమోషన్ నాకు వద్దు!

- డిగ్రీ లెక్చరర్‌గా పదోన్నతిని వదులుకొని వెనక్కి వస్తున్న జూనియర్ లెక్చరర్లు
- వేతనాలు, సౌకర్యాల్లో భారీ కోతే కారణం
- ఫిట్‌మెంట్ ఫార్ములా జారీ చేయని సర్కారు
- చేతకాక వెనక్కి వస్తున్నారన్న డిప్యూటీ సీఎం



8





డ్యూయల్ డెస్కుల కొను'గోల్‌మాల్'!


- నామినేషన్‌తో జైళ్లశాఖకు తయారీ బాధ్యతలు
- బయటి వ్యక్తులతో తయారు చేయిస్తూ సరఫరా
- మార్కెట్ కంటే రెట్టింపు ధర
- స్వచ్ఛంద సంస్థ దందా

12










అలాంటివారే సాధకులు



'ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి' అంటాడు యోగేశ్వర కృష్ణుడు. మానవ జన్మ పరంపరంతా ఉద్ధరణ కోసమే! జన్మ వెంట జన్మ. మానవుడు పొందే పరిణామ వికాసానికి మహదవకాశం. పరిణామం చెందాల్సిన అవసరం లేనపుడు కలిగే స్థితే ముక్తి. నిజానికి ప్రకృతి పరంగా ఏర్పడే రుతువులన్నీ పరిణామగత అద్భుతాలే. 'అనేక జన్మల అనంతరం జీవుడు జ్ఞానాన్ని గురించి ఆలోచిస్తాడు' అంటాడు భగవద్గీతా ప్రదాత. ఒకసారి జ్ఞానాన్ని గురించిన విచారణ ప్రారంభమైతే అది తపనై, తపస్సై, తీవ్ర అన్వేషణై, ఆత్మవిచార మార్గం దొరికి, చివరకు, జన్మచక్రం నుంచి ముక్తుడవుతాడు. ఇది భారతీయ తత్వ చింతనలో ఒక అమృతానందరేఖ. కనుక మరణం ఒక విరామం. అదొక మార్పు. ఈ ముక్త స్థితి అందరికీ సాధ్యమేనా అన్న ప్రశ్నలోనే సాధ్యమేనన్న సమాధానం ఉంది. ఈ జగత్తుకు ఒక గతి ఉంది. ధృతి ఉంది. గమనం ఉంది. గమకం ఉంది. ఒక లయ ఉంది. జగత్ సంక్షిప్త స్వరూపమైన జీవుడికి కూడా ఇవన్నీ ఉన్నాయి. పుట్టటం, ఉండటం, పోవటం ఒక నిరంతర ప్రక్రియ. వీటన్నిటితో పాటు జీవుడికి, మనసు ఉంది. ముక్తిమార్గం వైపు నడిపించగలిగినా, కేవలం వస్తు ప్రపంచంలోనే ముంచగలిగినా, ఉంచగలిగినా మనసే ఆధారం, నిజానికి అన్నిటికీ మనసే కారణం. తన మనసును, అనేక ఆధ్యాత్మిక సాధనా ప్రక్రియల ద్వారా నియంత్రించుకొని, నిగ్రహించుకొని, ముక్తిపథం వైపు నడిపించుకోవటమే సాధన. జీవితాన్ని గడిపే వారు కొందరు, నడిపే వారు ఇంకొందరు, జీవించే వారు బహుకొద్దిమంది. జీవితానికున్న పరిమితిని, బలాన్ని, బలహీనతను గుర్తెరిగి ఎవరు జీవిస్తారో వారు సాధకులవుతారు. మనసును శుభ్రం చేసుకొని, నిరతానందాన్ని అనుభవిస్తూ, సాధన చేస్తున్నామన్న స్పృహ సైతం లేని ఆత్మనిష్ఠలో ఉంటారో, వారి స్థితి, సుగతే! సుగతి, మరణానంతర సుఖం కాదు. జీవించి ఉండగానే, ఎవరు మోహక్షయాన్ని సాధించుకొని నిత్యతృప్తులై తమ ఉనికి. అస్తిత్వ, వ్యక్తిత్వాల ద్వారా ఇతరులకు ఆనందకారకులవుతారో వారున్న స్థితంతా సుగతే! సమర్పణ, శరణాగతి, వినయం ముప్పేట హారమైనపుడు, మనసు అనుభవించే స్థితి సుగతే!

-వి.యస్.ఆర్.మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

Paramjyothi
పరంజ్యోతి


విద్యుత్ వెలుగుల్లో కొత్తకొండ జాతర పరిసరాలు


మేడారంలోని గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు


నాగోబాకు భక్తుల పూజలు


యాదాద్రి బాలాలయంలో ఒడి బియ్యం సమర్పిస్తున్న మహిళలు


జాతరో జాతర

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

సంబరాల సంక్రాంతి.. జాతర వేడుకలనూ తెచ్చింది! కొన్ని పుణ్యక్షేత్రాల్లో సంప్రదాయ జాతరలు మొదలైతే.. మరికొన్ని క్షేత్రాలు భక్త జన జాతరను తలపిస్తున్నాయి. పండుగ సెలవురోజులు కావడంతో ఆలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి కొత్తకొండ వీరభద్రస్వామి జాతర వైభవంగా మొదలైంది. ఆది, సోమవారాల్లో దాదాపు 7లక్షల మంది భక్తులు దేవుడిని దర్శించుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా జాతర వైభవోపేతంగా జరుగుతోంది. మెస్రం గిరిజన వంశీయులు ఆదివారం కొత్త కుండలు తెచ్చి ఆలయం వెనుక భద్రపరిచారు. మంగళవారం మర్రి చెట్టు విడిది నుంచి భక్తులు సంప్రదాయ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. ఆ వెంటనే మెస్రం వంశీయులు కొత్త కుండలను తీసి పూజలు నిర్వహించారు. వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మల్లికార్జున స్వామివారిని రెండు రోజుల్లోనే 8లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. బోనాలు సమర్పించారు. భూపాలపల్లి జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మను భారీ సంఖ్యలో దర్శించుకున్న భక్తులు మొక్కులను సమర్పించుకున్నారు. యాదాద్రి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. బాలాలయంలో ఆండాళ్ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణతో 30 రోజులుగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు ముగిశాయి. భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయం రామనామ స్మరణతో మార్మోగింది. స్వామివారికి సోమవారం రథోత్సవాన్ని నిర్వహించారు. వేములవాడలోని రాజరాజేశ్వర క్షేత్రం మూడు రోజులుగా జనజాతరను తలపిస్తోంది.


రథసేవలో భద్రాద్రి సీతారామచంద్ర స్వామి

నా ఎన్‌కౌంటర్‌కు కుట్ర!



అహ్మదాబాద్, జనవరి 16: తనను ఎన్‌కౌంటర్ చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తొగాడియా సంచలన ఆరోపణలు చేశారు. అదీ కాకుండా సోమవారం ఆయన 12 గంటల పాటు గుజరాత్‌లో ఎవరికీ కనిపించకుండా పోవడం సంచలనమైంది. చివరకు రాత్రి ఒక ప్రాంతంలో అపస్మారకస్థితిలో కనిపించిన తొగాడియాను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మంగళవారం ఉదయం మీడియాతో మాట్లాడిన ఆయన 'దశాబ్దాల క్రితం నాటి పాత కేసులో నన్ను టార్గెట్ చేశారు. నా గొంతు నొక్కాలని చూస్తున్నారు. నన్ను అరెస్ట్ చేయడానికి రాజస్థాన్ పోలీసు టీమ్ గుజరాత్ వచ్చింది. నన్ను ఎన్‌కౌంటర్ చేయడానికి కుట్ర జరుగుతోందని ఎవరో చెప్పారు' అని వివరిస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు. హిందువుల ఐక్యత కోసం తాను పనిచేస్తానని, మౌనంగా ఉండే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కుట్ర వివరాలు త్వరలో మీడియాకు వెల్లడిస్తానన్నారు. సోమవారం ఉదయం గుజరాత్ పల్దీలోని వీహెచ్‌పీ ప్రధాన కార్యాలయం నుంచి ఆటో రిక్షాలో ఒంటరిగా వెళ్లారు. తొగాడియాకు జెడ్‌ప్లస్ రక్షణ ఉన్నా పోలీసులను తీసుకెళ్లలేదు. పైగా ఆటోలో వెళ్లిన తర్వాత ఎమైయ్యారో ఎవ్వరికీ తెలియరాలేదు. ఇంతలో ఒక పాత కేసులో తొగాడియాను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారని వీహెచ్‌పీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రకటనను రాజస్థాన్ పోలీసులు ఖండించారు. ఆయన్ని అరెస్ట్ చేయడానికి వెళ్లగా అందుబాటు లో లేకపోవడంతో వారెంట్ అమలు చేయలేదని తెలిపారు. దాంతో తొగాడియా ఏమయ్యారోనని దేశవ్యాప్తంగా కలకలం రేగింది. వీ హెచ్‌పీ కార్యకర్తలు సోలా పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. రాత్రికి ఆ చూకీ లభించడంతో ఊపిరి పీల్చుకున్నారు. కానీ, మంగళవారం ఉదయం ఆయన చేసిన ఆరోపణలతో సమస్య మరో మలుపు తీసుకుంది. రామ మందిర నిర్మాణం చేపట్టాలని, గో హత్యలకు వ్యతిరేకంగా చట్టం తేవాలని మాట్లాడుతున్నందునే తనపై కేసులు పెట్టి, ఎన్‌కౌంటర్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

అయితే, ఆయనకు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్నదని.. కాబట్టి ఆయన్ను ఎన్‌కౌంటర్ చేయడం సాధ్యం కాదని పోలీసులు పేర్కొన్నారు. రాజస్థాన్ నుంచి తన కోసం పోలీసులు వచ్చారని తెలిసి తొగాడియా తన సహాయకుడి ఇంట్లో దాక్కున్నారని.. ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లే సమయానికి అపస్మారక స్థితిలో ఏమీ లేరని, ప్రణాళిక ప్రకారమే ఆయన సహాయకుడు ఘనశ్యామ్ అంబులెన్స్‌కు ఫోన్ చేసి.. వారు ఉన్న చోటికి పిలిపించుకుని ఆస్పత్రికి తరలించారని పోలీసులు వివరించారు. ఇక.. తొగాడియా చేసిన ఆరోపణలపై విచారణ జరిపించాలని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ నిరుపమ్ డిమాండ్ చేయగా.. ఆస్పత్రిలో ఉన్న ఆయన్ని పాటిదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ పరామర్శించడం బీజేపీ ప్రభుత్వాలను ఇరుకున పడేస్తోంది. తాను రాజస్థాన్ సీఎంగా ఉన్నప్పుడు అతన్ని అరెస్ట్ చేశానని, ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రాల్లో బీజేపీ సర్కారులే ఉన్నాయని, ఎందుకు వీహెచ్‌పీ నాయకుడిని వెంటాడుతున్నాయో అర్థంకావడం లేదని కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ పేర్కొన్నారు. తనను ఎవరు, ఎందుకు చంపాలనుకుంటున్నారో తొగాడియానే చెప్పాల్సి ఉంటుందని ఆర్ఎస్ఎస్ ఒక ప్రకటనలో పేర్కొంది.

మోదీతో విభేదాలే కారణమా?

తొగాడియా వ్యాఖ్యలకు ప్రధాని మోదీతో విభేదాలే కారణమై ఉంటాయని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. రామమందిరం, గోరక్షా, లవ్ జీహాద్‌లపై వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆందోళన చేస్తుండటం ఆర్ఎస్ఎస్, బీజేపీలోని కొందరికి ఇష్టం లేదని వీహెచ్‌పీ ప్రతినిధి, తొగాడియా అనుచరుడు జైషా ప్రకటించారు. అందుకే తొగాడియాను వీహెచ్‌పీ అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి నుంచి తప్పించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అవి విఫలం కావడంతో ఏకంగా కేసులను అడ్డుపెట్టుకుని చంపాలని చూస్తున్నారని పేర్కొన్నారు. గుజరాత్‌లో బీజేపీకి కంటిలో నలుసులా మారిన హార్దిక్ పటేల్‌ను తొగాడియా మొదటి నుంచీ వెనుకేసుకొస్తున్నారు. అది కమలనాథులకు ఇష్టం లేదు. గుజరాత్‌లో బీజేపీ మెజార్టీ తగ్గడం వెనుక తొగాడియా హస్తం ఉందని అనుమానిస్తున్నారు. దాంతో బీజేపీ శిబిరంతో తొగాడియాకు దూరం పెరిగిందనే వాదన వినిపిస్తోంది.


ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ వెంకటేశ్వరరావు

పిల్లనిచ్చిన మామ ఇంటికే కన్నమేసి..

18 తులాల పసిడి, లక్ష నగదు చోరీ చేసిన అల్లుడు

అమీర్‌పేట/హైదరాబాద్, జనవరి 16: కూతురిని ప్రేమించానని చెబితే మన్నించాడు! బుద్ధిమంతుడని నమ్మి.. పిల్లనిచ్చాడు. ఆ అల్లుడు మాత్రం మామకే కుచ్చుటోపీ పెట్టాడు. అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించి 18 తులాల బంగారం, రూ.2 లక్షల నగదును దొంగిలించాడు. తర్వాత సొత్తు పోయిన బాధలో ఉన్న మామ వద్దకు వచ్చి పరామర్శించాడు. హైదరాబాద్ తులసీనగర్‌లో డిసెంబరు 31న జరిగిన ఈ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. మామ ఇంటికే కన్నం వేసిన అల్లుడిని కటకటాల వెనక్కి పంపారు. నిందితుడి నుంచి 18 తులాల బంగారం, రూ. 1.10 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ముషీరాబాద్ మండలం రాంనగర్‌లోని హరినగర్‌లో నివసించే హ్యారీ ఆంథోని.. మియాపూర్‌లోని క్లబ్‌హౌస్‌లో జిమ్ ట్రైనర్‌గా పని చేస్తున్నాడు. ఏడాది క్రితం తులసీనగర్‌లో నివాసం ఉంటున్న బి. ఆంథోని చిన్న కూతురిని ప్రేమించి, పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలంగా హ్యారీని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. అదే సమయంలో ఆంథోని 40 రోజుల క్రితం అమెరికాలో ఉంటున్న పెద్ద కూతురును చూసేందుకు భార్యతో కలిసి వెళ్లారు. గత నెల 31న తానొక్కడినే తిరిగి వస్తున్నట్లు తులసీనగర్‌లోని ఉంటున్న తన అత్త అనంతలక్ష్మికి సమాచారం ఇచ్చాడు. ఇదే అవకాశంగా భావించిన అల్లుడు హ్యారీ.. మామ ఇంట్లో చోరీకి పథకం రచించాడు. సినిమాకు వెళుతున్నానని తన భార్యతో చెప్పి ఐమ్యాక్స్ థియేటర్‌లో అరగంట పాటు సినిమా చూశాడు. రాత్రి 11.30 గంటల సమయంలో మామ ఇంటికి చేరుకుని, బీరువాలోని 18 తులాల బంగారు నగలు, రూ.2లక్షల నగదును తీసుకున్నాడు. ఆధారాలు లభించకుండా.. ముసుగు వేసుకున్నాడు. ఇంటి ఆవరణలో కారంపొడి చల్లేందుకు ప్రయత్నించాడు. ఆ అలికిడికి గదిలో నిద్రిస్తున్న అనంతలక్ష్మి లేచి.. అతడిని ప్రతిఘటించింది. ఆమెను తోసేసిన హ్యారీ సొత్తుతో ఉడాయించాడు. కాగా.. శంషాబాద్ విమానాశ్రయంలో దిగి ఉదయం ఇంటికి వచ్చిన ఆంథోని జరిగిన ఘటన తెలుసుకొని హతాశుడయ్యాడు. వెంటనే విషయాన్ని రాంనగర్‌లో ఉంటున్న చిన్న అల్లుడు హ్యారీకి చెప్పాడు. ఏమీ తెలియనట్టు మామ ఇంటికి వచ్చిన హ్యారీ.. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే, చోరీ జరిగిన రోజు తులసినగర్ నుంచి రాంనగర్ వరకు సీసీకెమెరా ఫుటేజీలు పరిశీలించిన పోలీసులు హ్యారీని తమదైన శైలిలో విచారించడంతో.. కేసు మిస్టరీ వీడింది.

ఎస్సారెస్పీ పనులకు 75.74 కోట్లు విడుదల

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే సోమారపు కృతజ్ఞతలు

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టును స్థిరీకరిచేందుకు ప్రభుత్వం రూ. 75.74 కోట్లను విడుదల చేసింది. ఈమేరకు సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ 83 కింద చివరి ఆయకట్టు భూములుగా ఉన్న రామగుండం మండలంలోని రెండు వేల ఎకరాలను స్థిరీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఎల్లంపల్లి రిజర్వాయర్ ఫోర్ షోర్ నుంచి నీటిని లిఫ్ట్ చేయనున్నారు. ఈ పనుల కోసం మంజూరు చేసిన ఉత్తర్వుల కాపీని మంగళవారం రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అందజేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు



అలంగానల్లూరులో పోట్లగిత్తలతో పోటీపడుతున్న యువకులు

జల్లికట్టుకు నలుగురు సందర్శకులు బలి

చెన్నై, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమిళనాడులో జరిగిన జల్లికట్టు పోటీల్లో నలుగురు సందర్శకులు ప్రాణాలు కోల్పోగా, 150మంది గాయపడ్డారు. శివగంగ, తిరుచ్చిలో మంగళవారం జరిగిన జల్లికట్టులో అదుపు తప్పిన గిత్తలు గ్యాలరీలో ఉన్న సందర్శకులపై దూకడంతో ముగ్గురు బలి కాగా, 113 మంది గాయపడ్డారు. మధురై జిల్లా అలంగానల్లూరులో 37 మంది గాయపడ్డారు. సోమవారం మదురై జిల్లా పాలమేడులో జరిగిన జల్లికట్టు సందర్భంగా సందర్శకుల గ్యాలరీలో కూర్చున్న యువకుడిని ఓ పోట్లగిత్త పొడిచింది. దీంతో అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు.

లోకం తీరు



అక్కడ దళారులు లేనట్లైతే నన్ను పంపించండి సార్.. వ్యవసాయం చేసుకుంటాను!!


ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
అదిలాబాద్	9.1	32.4
రామగుండం	15.4	32.0
సంగారెడ్డి	16.0	31.0
హైదరాబాద్	17.7	33.0
వరంగల్	17.0	32.0

చలి తగ్గింది!

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చలి తీవ్రత కొంత తగ్గింది. మంగళవారం పలుచోట్ల సాధారణం కంటే అధికంగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ తెలిపింది. నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 3డిగ్రీలు, హైదరాబాద్‌లో 2డిగ్రీలు, నల్లగొండ, హకీంపేటలో ఒక డిగ్రీ సాధారణం కంటే అధికంగా, భద్రాచలం, ఖమ్మంలో 2డిగ్రీలు, రామగుండంలో ఒక డిగ్రీ మేర సాధారణం కంటే తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 9 డిగ్రీల మేరకు రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది.

సరిపడా వైద్యులు లేరు



దేశంలో తగినన్ని వైద్య సీట్లు లేవు. మెడికల్ కాలేజీల్లో ప్రస్తుతం 67వేలు అండర్ గ్రాడ్యుయేట్, 31వేల పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు ఉన్నాయి. 130 కోట్ల ప్రజలున్న దేశానికి ఈ వైద్యులు ఏ మాత్రమూ సరిపోరు. ఇలాంటి పరిస్థితి ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు.

- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

జాత్యంహకారిని కాదు




నేను జాత్యంహకారిని కాదు. ఆ భావాలు నాలో లేవు. మీరు చూసిన వారిలో జాత్యంహకార భావాలు అతి తక్కువగా ఉన్న వ్యక్తిని నేనే.

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

(ఆఫ్రికా దేశాలను 'పెంట దేశాలు'గా అభివర్ణించడంపై..)

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.75.47	పాత ధర 67.23
కొత్త ధర రూ.75.59	కొత్త ధర 67.42
పెరిగింది : 12 పైసలు	పెరిగింది : 19 పైసలు




'మాఫా' మాయతో మధుమేహం

లండన్, జనవరి 16: 'మాఫా'.. క్లోమంలో ఇన్సులిన్ ఉత్పత్తి విధానాన్ని బలహీనపరిచి మధుమేహానికి కారణమయ్యే జన్యువు ఇది. అమెరికాలోని వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ, యూకేలోని క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెటర్ శాస్త్రవేత్తలు దీన్ని కనిపెట్టారు. క్లోమంలోని బీటా కణాల పనితీరును ఆటంకపరిచి, జీర్ణ రసాల ఉత్పత్తిని నియంత్రణను మాఫా పాడుచేస్తుందని పరిశోధకులు తెలిపారు. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గవచ్చని, కొన్ని సందర్భాల్లో అధికంగా పెరగవచ్చని వివరించారు. 'మాఫా' చేసే మాయ వల్ల టైప్-1, టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.

తుమ్మును ఆపితే ప్రాణాపాయం!



లండన్, జనవరి 16: తుమ్మును ఆపుకోవడానికి ముక్కును నొక్కడం, నోరును బిగించి ఉంచడం వల్ల మరణం సంభవించే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దానివల్ల గాలి బుడగలు గుండె కండరాలు, కణజాలాల్లోకి చేరి ప్రాణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు తమ పరిశోధనల్లో తేలిందని యూకేలోని యూనివర్సిటీ హాస్పిటల్స్ ఆఫ్ లీచెస్టర్‌కు చెందిన భారత సంతతి వైద్యులు రఘువిందర్ ఎస్ సహోతా, సుదీప్ దాస్ తెలిపారు. 34 ఏళ్ల వ్యక్తి తుమ్మును ఆపుకోవడం వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరగా.. స్కానింగ్‌లో గుండె కణజాలాల్లో గాలి బుడగలు గుర్తించామని తెలిపారు.



భేటీ జరిగింది కానీ..

సమస్య యథాతథం

నలుగురు జడ్జీలతో 20నిమిషాల సేపు సీజే భేటీ

కీలక కేసుల విచారణకు రాజ్యాంగ ధర్మాసనం

రెబెల్స్‌కు దక్కని చోటు..

న్యూఢిల్లీ, జనవరి 16: నలుగురు సీనియర్ న్యాయమూర్తుల తిరుగుబాటుతో సుప్రీంకోర్టులో రేగిన సంక్షోభం ఇంకా సమసిపోలేదు. చిన్న ఆశారేఖ ఏంటంటే.. మంగళవారం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా ఆ నలుగురితో తొలిసారి భేటీ అయ్యారు. సంప్రదాయ తేనీటి విందు ఇందుకు వేదికైంది. ఆ నలుగురు జడ్జిలు -- జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ మదన్ బీ లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్ -- లేవనెత్తిన అంశాలపై క్లుప్తంగా చర్చించారు. దీపక్ మిశ్రాయే వారిని తన ఛాంబర్‌కు పిలిపించారు. వీరితో పాటు మరో ముగ్గురు న్యాయమూర్తులు- జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ ఏకే సిక్రి, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కూడా ఇరవై నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. రోస్టర్ విధానం, కేసుల కేటాయింపుపై సమగ్ర చర్చ జరగకపోయినా.. నలుగురు రెబెల్ జడ్జీల అభిప్రాయాలను దీపక్ మిశ్రా తీసుకున్నట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. సమావేశం అసంపూర్తిగా ముగిసిందని, నలుగురు జడ్జీలతో బుధవారం కూడా సీజే సమావేశం కావొచ్చని సుప్రీంకోర్టు వర్గాలు తెలిపాయి.



ఈ సంక్షోభం యథాతథంగా కొనసాగుతోందని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ చాలా సూటిగా చెప్పేశారు. "ఇది వివాదం కాదు.. కేవలం ఓసమస్య. ఈ సమస్యకు ఇప్పటిదాకా పరిష్కారం మాత్రం దొరకలేదు" అని ఆయన ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. సోమవారానికల్లా అంతా సర్దుకుంటుందని మూడు రోజుల కిందట వ్యాఖ్యానించిన అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కూడా తన మాటను వెనక్కితీసుకున్నారు.. కానీ తొందర్లోనే ఓ కొలిక్కివస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా.. దీపక్ మిశ్రా తన పంథాలోనే వెళుతున్నట్లుగా మంగళవారం నాటి మరో పరిణామం తెలియజేస్తోంది. ఎనిమిది అత్యంత కీలకమైన కేసుల విచారణ జరిపేందుకు ఆయన ఐదుగురు సభ్యులతో ఓ రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. అందులో నలుగురు తిరుగుబాటు జడ్జీలకూ స్థానం కల్పించలేదు. ఆధార్ చట్టబద్ధత, స్వలింగ సంపర్కం నేరం అని చెప్పే ఆర్టికల్ 377 మీద ఇచ్చిన తీర్పుపై సమీక్ష, ఎంపీలు, ఎమ్మెల్యేలపై అనర్హత, శబరిమల కోవెలలోకి 10-50 ఏళ్ల మహిళలను అనుమతించడం, పార్శీ మహిళల మతాంతర వివాహం సందర్భంలో ఆమె తన మతాన్ని కోల్పోతుందా?, అక్రమబంధాల విషయంలో మగవారినే శిక్షించడం ఎంతవరకూ న్యాయం... మొదలైన కేసుల్ని ఈ రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతుంది. సీబీఐ జడ్జి లోయా మృతి కేసును కూడా గతంలో ఏర్పాటు చేసిన ఇద్దరు సభ్యుల ధర్మాసనానికే అప్పగించారు. జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎంఎన్ శంతనగౌదార్‌లు ఈ కేసు విచారణను కంటిన్యూ చేస్తారు.

మరో వారం పట్టొచ్చు: బార్

సమస్య పరిష్కారం మరింత సమయం తీసుకోనేట్లుందని అటు అటార్నీ జనరల్, ఇటు సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘం (ఎస్సీబీఏ- బార్) అభిప్రాయపడ్డాయి. "ఇవ్వాళ్టి పరిణామాలను పరిశీలించిన మీదట సమస్య ఇంకా కొనసాగుతోందని అర్థమవుతోంది. మరో 2-3 రోజుల్లో ఓ కొలిక్కివస్తుందని ఆశిద్దాం" అని మీడియాతో అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ అన్నారు. ఈయన గత మూడురోజులుగా.. అంతా తేలిపోయింది, నో క్రైసిస్ అంటూ మీడియాకు ఇంటర్వ్యూలిచ్చారు.

రెబెల్స్‌పై చర్యకు సీజే నో

న్యూఢిల్లీ, జనవరి 16: ధిక్కార స్వరం వినిపించిన నలుగురు సీనియర్ న్యాయమూర్తులపై చర్య తీసుకోవాలంటూ న్యాయవాది ఆర్ పి లుథ్రా చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తోసిపుచ్చారు. "ఇదో న్యాయ దేవాలయం. కొందరు వ్యక్తులు దీన్ని ధ్వంసం చేస్తూ ఉంటే ఊరుకోలేం. జాతి వ్యతిరేక శక్తుల చేతిలోకి ఇది పోకూడదు. వారిపై చర్య తీసుకోండి" అని లుథ్రా అన్నారు. దీనికి దీపక్ మిశ్రా వెంటనే "నో, నో... నాట్ ఏక్సెప్టబుల్.." అని కొట్టి పారేశారు. అటు జుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ బిల్లును కొట్టేస్తూ- 2015లో ఇచ్చిన తీర్పుపై సమీక్ష జరగాలని కూడా మరో పిటిషన్ దాఖలైంది . దీన్ని కూడా దీపక్ మిశ్రా తో కూడిన త్రిసభ్య బెంచ్ కొట్టేసింది. మెమొరాండం ఆఫ్ ప్రొసీజర్ రూపొందించడంపై నిర్దిష్ట కాలావధి నిర్ణయించలేమని బెంచ్ తేల్చిచెప్పింది.

లోయా మృతి కేసు డాక్యుమెంట్లు సుప్రీంకు..

సమర్పించిన మహారాష్ట్ర.. పిటిషనర్లకు చూపండన్న బెంచ్

న్యూఢిల్లీ, జనవరి 16: సీబీఐ కోర్టు జడ్జి లోయా అనుమానాస్పద మృతి కేసుకు సంబంధించిన కీలక పత్రాలను మహారాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టుకు సమర్పించింది. జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ శంతను గౌదార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనానికి ఈ కేసు విచారణను అప్పగించారు. లోయా పోస్టుమార్టం నివేదిక, ఇంటెలిజెన్స్ రిపోర్టు, వైద్యపరీక్షలు సహా 50 పత్రాలను మహారాష్ట్ర సర్కారు సుప్రీం ఆదేశాల మేరకు సమర్పించింది. వాటిని పిటిషనర్‌కు కూడా చూపాల్సిందిగా కోర్టు ఆదేశించగా.. మహారాష్ట్ర ప్రభుత్వ లాయర్ హరీష్ సాల్వే అభ్యంతరం చెప్పారు. కానీ బెంచ్ ఆయన వాదనతో ఏకీభవించలేదు. లోయా మృతి అనుమానాస్పదంగా ఉందని పిటిషనర్లు కేసు వేసినందున.. వాటిని పరిశీలించే హక్కు వారికి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కేసు విచారణను వారం పాటు వాయిదా వేశారు. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా నిందితుడిగా ఉన్న సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసు విచారణను చేపడుతున్న సమయంలో.. సీబీఐ కోర్టు జడ్జిగా బీహెచ్ లోయా నియమితులయ్యారు. ఆయన 2014 డిసెంబరు 1న నాగపూర్‌కు ఓ శుభకార్యానికి వెళ్ళి గుండెపోటుతో మరణించారు.

సీజేపైనే కేసు

సంచలనం రేపిన ప్రశాంత్ భూషణ్



ప్రశాంత్ భూషణ్

న్యూఢిల్లీ, జనవరి 16: సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మరోసారి సీజేఐ మిశ్రాపై తన అస్త్రాలను సంధించారు. లక్నో మెడికల్ కాలేజీకి అనుమతుల మంజూరు కేసులో ఆయన పాత్రపై లోతైన దర్యాప్తు అవసరమంటూ ఓ ఫిర్యాదును సుప్రీంకోర్టుకు పంపారు. ఈ ఫిర్యాదు ప్రతులను ఆయన మిశ్రాపై తిరుగుబాటు చేసిన నలుగురు సీనియర్ న్యాయమూర్తులకు పంపడం విశేషం. వీరితో పాటు.. మరో సీనియర్ న్యాయమూర్తి, సీజేకు సన్నిహితుల్లో ఒకరైన ఏకే సిక్రికి కూడా పంపారు. సీజేపై అంతర్గత విచారణ జరపాలని అందులో కోరారు. కేంపైన్ ఫర్ జుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ (సీజేఏఆర్) కన్వీనర్ హోదాలో తాను ఈ ఫిర్యాదును పంపుతున్నట్లు పేర్కొన్నారు. "సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. ప్రసాద్ మెడికల్ ట్రస్ట్ కేసులో కుట్ర, ప్లానింగ్ అంతా సుప్రీంకోర్టు జడ్జీలకు లంచం ఇవ్వడమేన"ని పేర్కొన్నారు.

జపాన్‌నూ వణికించిన అణుబాంబు భయం

కొరియా క్షిపణి ప్రయోగమన్న వెబ్‌సైట్.. తర్వాత సారీ

టోక్యో, జనవరి 16: ఉత్తరకొరియా అణుబాంబు భయం అమెరికా, దక్షిణకొరియా, జపాన్‌లను అనుక్షణం వెంటాడుతున్నట్టుంది. 'ఉత్తరకొరియా ఒక క్షిపణిని ప్రయోగించింది. అందరూ అప్రమత్తం కండి. భూగృహాల్లో దాచుకోండి' అంటూ జపాన్ ప్రభుత్వం ప్రకటించినట్టు ఒక సందేశం ఓ వెబ్‌సైట్‌లో వచ్చింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. అయితే, 5 నిమిషాలకే 'వుయ్ ఆర్ సారీ' అంటూ ఆ వెబ్‌సైట్ వివరణ లేకుండా క్షమాపణలు చెప్పింది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆ సైట్‌పై ఆన్‌లైన్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

నిశ్శబ్దంగా అమెరికా యుద్ధ సన్నాహాలు

వాషింగ్టన్, జనవరి 16: అది.. అమెరికాలోని ఉత్తరకరొలినా రాష్ట్రంలో ఉన్న ఫోర్ట్ బ్రాగ్ ప్రాంతం. అక్కడ అపాచీ గన్‌షిప్ హెలికాప్టర్లు, చినూక్ కార్గో హెలికాప్టర్లు తరచూ విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. మరోవైపు.. నెవాడా గగనతలంలో ఎగురుతున్న విమానాల నుంచి సైనికులు ప్యారాచూట్లతో దూకేస్తున్నారు. అత్యవసర సమయాల్లో మొబిలైజేషన్ సెంటర్లను ఎలా ఏర్పాటు చేయాలో కసరత్తు చేసేందుకు అమెరికాలోని ఆర్మీ రిజర్వు దళాలు సిద్ధమవుతున్నాయి!! 'నా దగ్గర అణు మీట ఉంది' అన్న ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ హెచ్చరికల నేపథ్యంలో అమెరికా చేపడుతున్న ముందు జాగ్రత్త చర్యలే ఈ యుద్ధసన్నాహాలు. కొరియన్ ద్వీపకల్పంలో ఎలాంటి సైనిక చర్యకైనా సిద్ధంగా ఉండాలన్న అమెరికా రక్షణ మంత్రి జిమ్ మాటిస్ సూచనల మేరకే ఈ సన్నాహక కసరత్తులు చేస్తున్నట్టు పెంటగన్‌కు చెందిన అధికారులు తెలిపారు. అయితే, ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా సైనిక సన్నద్ధతను మరింత పటిష్ఠం చేసే క్రమంలో భాగమేనని మరికొందరు అధికారులు చెబుతున్నారు.

సీబీఐ వలలో వ్యవసాయాధికారి

న్యూఢిల్లీ, జనవరి 16: విదేశాల నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులను అడ్డగోలుగా అనుమతిస్తున్న ఓ వ్యవసాయాధికారిని కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) వలపన్ని పట్టుకుంది. వేర్వేరు రాష్ట్రాల్లోని 26 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన సీబీఐ సదరు అధికారి అక్రమ మార్గాల్లో రూ.2.15 కోట్లు విలువ చేసే ఆస్తుల్ని కూడబెట్టినట్లు గుర్తించింది. సీబీఐ వర్గాల కథనం ప్రకారం.. నిందితుడు ఆర్కే శశిధర్ వ్యవసాయ మంత్రిత్వ శాఖలో ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారిగా పనిచేస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతి ఆయ్యే ఎరువులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు శశిధర్ అనుమతి తప్పనిసరి. అతను ఎగుమతి/దిగుమతిదార్లతో కుమ్మక్కై, నకిలీ డాక్యుమెంట్లను ఆధారంగా చూపుతూ అడ్డగోలుగా అనుమతులు జారీ చేస్తున్నాడనే పక్కా సమాచారం అందుకున్న సీబీఐ నిఘా పెట్టింది. శనివారం వలపన్ని అరెస్టు చేసింది. ఇన్నొవేటివ్ పెస్ట్ అండ్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సైన్స్ అనే కంపెనీకి చెందిన సంజయ్ చౌబే సమర్పించిన నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా శశిధర్ ఓ కంటైనర్‌కు అనుమతినిచ్చాడని సీబీఐ పేర్కొంది. శశిధర్‌తోపాటు, సంజయ్, ఐటీటీ షిప్పింగ్ ప్రతినిధి తన్వీర్ రహ్మాన్, అట్‌క్రాప్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అనురాగ్ తుల్షాన్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపింది. మూడు రోజుల సోదాల్లో రూ.30 లక్షలు విలువచేసే ఆభరణాలు, రూ.44 లక్షల బ్యాంకు డిపాజిట్లు, రూ.5 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లతోపాటు, శశిధర్ స్థిర, చరాస్తుల మొత్తం రూ.2.15 కోట్లుగా తేల్చినట్లు వెల్లడించింది. నిందితుడు రష్యా, ఉక్రెయిన్, రోమానియా, బల్గేరియా తదితర దేశాల నుంచి వచ్చే ఒక్కో కంటైనర్ అనుమతికి రూ.లక్ష నుంచి రూ.11 లక్షల దాకా లంచం తీసుకున్నట్లు తేలిందని వెల్లడించింది.

జిగ్నేశ్‌కు చెన్నైలో పరాభవం

చెన్నై, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవాని వైఖరికి నిరసనగా చెన్నైలో విలేకరులు మంగళవారం ఆయన సమావేశాన్ని బహిష్కరించారు. దళిత నాయకుడైన మేవాని నగరంలో విద్యార్థులు, విద్యావేత్తల సభకు విచ్చేశారు. టీవీ చానళ్ల ప్రతినిధులు తమ మైకులను ఆయన ముందు ఉంచారు. అయితే, ఓ ఆంగ్ల టీవీచానల్ మైకును అక్కడి నుంచి తీసేయాలంటూ మేవాని ఆదేశించారు. ఆ మైకు ఉంటే తాను మాట్లాడబోనని చెప్పడంతో పాత్రికేయులంతా ప్రెస్‌మీట్‌ను బహిష్కరించారు.

హజ్ సబ్సిడీ నిలిపివేత

సుప్రీం కోర్టు తీర్పు మేరకు 85 ఏళ్ల సంప్రదాయానికి తెర

రూ.700 కోట్ల సబ్సిడీ మొత్తం.. ఇక మైనారిటీ విద్యకు: నఖ్వీ

న్యూఢిల్లీ, జనవరి 16: హజ్ యాత్రికులకు ఈ ఏడాది నుంచి సబ్సిడీని నిలిపివేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ సొమ్మును మైనారిటీల విద్యకు వినియోగిస్తామని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ మంగళవారం వెల్లడించారు. బుజ్జగింపులు లేకుండా.. ముస్లింలు గౌరవంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం తీసుకున్న చర్యగా దీన్ని ఆయన అభివర్ణించారు. ఈ ఏడాది భారత్ నుంచి 1.75 లక్షల ముస్లింలు సబ్సిడీ లేకుండానే మక్కాను సందర్శించనున్నారని నఖ్వీ చెప్పారు. గత ఏడాది హజ్ సబ్సిడీ నిమిత్తం ప్రభుత్వం రూ.250 కోట్లు ఖర్చు పెట్టినట్టు ఆయన గుర్తుచేశారు. హజ్ సబ్సిడీని దశలవారీగా తగ్గిస్తూ 2022 నాటికి పూర్తిగా ఉపసంహరించుకోవాలని 2012లో సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరించి, సూచనలు చేయాలంటూ ఓ కమిటీని నియమించింది. కమిటీ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో నఖ్వీ ప్రకటించారు. దశలవారీగా పదేళ్లలో హజ్ సబ్సిడీని ఎత్తివేయాలని సుప్రీం సూచించగా.. కేంద్రం ఒకేసారి రద్దు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. సబ్సిడీ ఎత్తివేత వల్ల పేద ముస్లింలు హజ్ యాత్ర ఖర్చును భరించలేరు కదా అని విలేకరులు ప్రశ్నించగా.. ఆ ఖర్చును తగ్గించేందుకూ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. అలాగే.. భారత్ నుంచి సముద్రయానం ద్వారా కూడా యాత్రికులను అనుమతించేందుకు సౌదీ అంగీకరించిందని నఖ్వీ పేర్కొన్నారు.



హజ్ సబ్సిడీ చరిత్ర ఇది..

మన దేశంలో బ్రిటిష్ హయాం నుంచే హజ్ సబ్సిడీని కొనసాగిస్తున్నారు. బ్రిటిష్ సర్కారు 'పోర్ట్ హజ్ కమిటీ చట్టం' ద్వారా సబ్సిడీ యాత్రలను 1932లో ప్రారంభించగా.. ముంబై, కోల్‌కతా పోర్టుల నుంచి యాత్రికులు సముద్రమార్గంలో జెడ్డా వెళ్లేవారు. స్వాతంత్ర్యానంతరం 1954లో పాత చట్టం ప్రకారం యాత్రలను కొనసాగించారు. 1959లో హజ్ చట్టం అమల్లోకి వచ్చింది. మొదట్లో కేవలం నౌకాయానం ద్వారా హజ్ చేరేందుకు సబ్సిడీ ఇచ్చేవారు. 1977లో జరిపిన సవరణల ద్వారా యాత్రికులకు విమానయాన అవకాశం కల్పించారు. 1995 నుంచి పలు కారణాలతో సముద్రమార్గంలో హజ్‌యాత్రను నిలిపివేశారు. ప్రస్తుతం హజ్ సబ్సిడీలో భాగంగా ఒక్కో యాత్రికుడిపై ప్రభుత్వం రూ.45,000 చొప్పున విమానయాన ఖర్చులు భరిస్తోంది. హజ్ సబ్సిడీకి ప్రభుత్వం 2012లో రూ. 685 కోట్ల మేర భారం భరించగా.. ఏఏటికాయేడు అది పెరుగుతూ రూ. 700 కోట్లకు చేరుకుంది. 1984 వరకు కేంద్ర ప్రభుత్వం ముంబై నుంచి జెడ్డా వరకు విమాన ఖర్చుల్లో సబ్సిడీ ఇచ్చేది. ఆ తర్వాత దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ముంబైకి చేరుకునే దేశీయ విమానయానంలోనూ సబ్సిడీని అమలు చేసింది. తర్వాతి కాలంలో.. దేశవ్యాప్తంగా ఆరు జోన్లను ఏర్పాటు చేసిన కేంద్ర హజ్ కమిటీ.. దశల వారీగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల ద్వారా యాత్రకు అవకాశం కల్పించింది.

ముస్లింలు మోసపోయారు

హజ్ సబ్సిడీ ఎత్తివేతపై ఏఐఎంపీఎల్‌బీ ఆగ్రహం

హైదరాబాద్, న్యూఢిల్లీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం హజ్ యాత్రకు సబ్సిడీలు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు, వివిధ సంఘాలు దుమ్మెత్తి పోశాయి. ప్రభుత్వ నిర్ణయంతో ముస్లింలు మోసపోయారని అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యాఖ్యానించింది. ఇప్పటి వరకు ఇచ్చిన సబ్సిడీ కూడా ముస్లింలకు దక్కలేదని, ఆ మొత్తాన్ని ఎయిరిండియాకు ధారపోశారని ఆ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా వలీ రహ్మానీ ఆరోపించారు. సబ్సిడీని 2022 నాటికి ఎత్తివేయాలని సుప్రీం పేర్కొంటే.. మోదీ సర్కారు నాలుగేళ్ల ముందే ఆ పని చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్, కేరళ మాజీ సీఎం ఊమెన్ చాందీ మండిపడ్డారు. కేంద్రం నిర్ణయం వల్ల నిరుపేద ముస్లింలు హజ్ యాత్ర చేసే అవకాశం కోల్పోతారని మైనారిటీ ఉద్యోగుల సంఘం(మేవా) జాతీయ సమన్వయ కర్త సయ్యద్ షౌకత్ అలీ అన్నారు. కాగా.. మక్కా యాత్ర సబ్సిడీ రద్దుతో మిగిలే మొత్తాన్ని పేద హిందూ బాలికల విద్యకు వినియోగించాలని వీహెచ్‌పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా కోరారు.

హిందూ యాత్రలకు సబ్సిడీలెందుకు?

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హజ్ యాత్రకు సబ్సిడీలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం.. అన్ని హిందూ యాత్రలకు రాయితీలను ఎత్తివేస్తుందా? అని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'ఏటా రూ. 15 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న కేంద్ర ప్రభుత్వం.. ముస్లిం మైనార్టీలకు సబ్సిడీ కింద కేవలం రూ. 200 కోట్లు భరిస్తోంది. ఇప్పుడు అది కూడా తొలగించింది. అలాంటప్పుడు కాశీ, మధుర, మానస సరోవర్, చార్‌ధామ్ యాత్రలకు సబ్సిడీల పేరిట ఏటా కేంద్రం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు వందల కోట్ల రూ పాయలు కేటాయిస్తున్నాయి. వీటిని ఎందుకు రద్దు చేయరు?' అని సూటిగా ప్రశ్నించారు. హజ్ సబ్సిడీ రద్దుపై బీజేపీ ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హజ్ సబ్సిడీతో ఎలాంటి ప్రయోజనం లేదని, దాన్ని రద్దుచేసి ఆ నిధులను ముస్లిం బాలికల విద్య కోసం ఖర్చు చేయాలని తమపార్టీ 2006 నుంచే డిమాండ్ చేస్తోందన్నారు. 'ముస్లిం మైనార్టీలను బుజ్జగించే చర్యల్లో భాగంగా హజ్ సబ్సిడీ అనేవారు. మరి 2014లో కుంభమేళాకు కేంద్రం రూ.1,150 కోట్లు విడుదల చేసింది. 2016లో మధ్యప్రదేశ్ మహాకుంభమేళాకు 100 కోట్లు కేటాయించింది. యూపీలో ఆలయాల పునరుద్ధరణ, హిందూ పూజారుల శిక్షణకు రూ.800 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇవన్నీ హిందువుల బుజ్జగింపు చర్యల్లో భాగంగా చేసిన కేటాయింపులు కావా? ఈ సబ్సిడీలను కేంద్రం, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు రద్దు చేస్తాయా?' అని ప్రశ్నించారు.

పాక్ సైన్యానికి చావుదెబ్బ

భారత సైన్యం ప్రతీకార దాడులు.. ఏడుగురు పాక్ సైనికుల హతం

జమ్మూ/శ్రీనగర్/ఇస్లామాబాద్, జనవరి 16: హద్దుమీరుతున్న పాక్‌కు భారత్ గట్టి జవాబిచ్చింది. కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనకు ప్రతీకారం తీర్చుకుంది. సోమవారం భారత బలగాల కాల్పుల్లో ఏడుగురు పాక్ సైనికులు హతమయ్యారు. మరోవైపు భారత భూభాగంలోకి చొరబడేందుకు యత్నించిన ఐదుగురు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. పాక్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ గట్టి హెచ్చరిక సందేశం ఇచ్చిన గంటల వ్యవధిలోనే ఈ ఘటనలు జరగడం విశేషం. సోమవారం సైనిక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో సైన్యాన్ని ఉద్దేశించి రావత్ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) గుండా భారత్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులకు పాక్ సైన్యం నిరంతరం సహాయం చేస్తోందన్నారు. వైఖరి మార్చుకోకుండా ఉగ్రవాద సంస్థలపై విరుచుకుపడతామని, ఇతర చర్యలు కూడా చేపడతామని రావత్ హెచ్చరించారు. సోమవారం ఉదయం పాక్ దళాలు పూంచ్‌జిల్లా మెంధర్ సెక్టార్ జగ్గోటే బెల్ట్‌లోని సైనిక శిబిరాలపై కాల్పులు జరిపాయని ఆర్మీ సీనియర్ అధికారి ఒకరు పీటీఐకి చెప్పారు. ప్రతీకారంగా కొట్లీలోని పాక్ సైనిక శిబిరంపై భారత దళాలు విరుచుకుపడ్డాయని, ఈ కాల్పుల్లో ఏడుగురు పాక్ సైనికులు మరణించారని, మరో నలుగురు గాయపడ్డారని తెలిపారు. మృతుల్లో ఒక మేజర్ కూడా ఉన్నాడన్నారు. అయితే తమ దేశానికి చెందిన నలుగురు సైనికులు మాత్రమే చనిపోయారని పాక్ సైన్యం ప్రకటించింది. తమ సైనికులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు భారత సైనికులు కూడా చనిపోయారని పేర్కొంది. మరోవైపు జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ కశ్మీర్‌లోని యూరి సెక్టార్‌లో ఎల్‌వోసీ గుండా భారత భూభాగంలోకి చొరబడేందుకు చేసిన యత్నాన్ని భారత సైన్యం తిప్పికొట్టింది. జైషేకు చెందిన ఐదుగురు ఆత్మాహుతి దళ సభ్యులను మట్టుబెట్టినట్టు బ్రిగేడియర్ వైఎస్ అహ్లావత్ తెలిపారు. వాళ్లు జీలం నది గుండా పడవ ద్వారా చొరబడేందుకు వీరు యత్నించారని చెప్పారు.

రఘునాథ్ ఝా కన్నుమూత



న్యూఢిల్లీ, జనవరి 16: కేంద్ర మాజీ మంత్రి రఘునాథ్ ఝా(78) సోమవారం కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందారు. 'ఆయన సెప్టిక్ షాక్‌తో పాటు బహుళ అవయవాల వైఫల్యంతో బాధపడుతున్నట్లు గుర్తించాం' అని ఆసుపత్రి సూపరింటెండెంట్ తివారీ తెలిపారు. కాగా.. రాష్ట్రీయ జనతాదళ్ తరపున యూపీఏ హయాంలో ఆయన కేంద్ర భారీ పరిశ్రమలు, ప్రభుత్వరంగ సంస్థ ల శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2015లో సమాజ్‌వాదీ పార్టీలో చేరారు.

ఆంధ్రజ్యోతి బుధవారం 17 జనవరి 2018
4 తమసోమా జ్యోతిర్గమయ

ఇజ్రాయెల్ ప్రధాని ఆరురోజుల అధికారిక పర్యటనమీద అక్కడక్కడ తప్ప దన్నుట్యూగా వినిపించే అసమ్మతి వ్యాఖ్యలు తప్ప గతంలో మాదిరిగా గుండెలు బాదుకొనే వాతావరణమేదీ ఇప్పుడు లేదు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు ఇజ్రాయెల్‌తో ఏర్పడిన దౌత్యసంబంధాలు ఇప్పుడు ఆలింగనాల స్థాయికి చేరుకుంది. పదిహేనేళ్ల తరువాత ఈ భూమిమీద కాలూనిన ఇజ్రాయెల్ ప్రధానికి అపూర్వస్వాగతం చెప్పడానికి భారత ప్రధాని అధికారిక లాంచనాలను కూడా పక్కనబెట్టి పరుగులు తీశారు. ఇరుదేశాల సంబంధాలను మీరు విప్లవీకరించారంటే మీరని ప్రధానులిద్దరూ పరస్పరం ప్రశంసించుకున్నారు. ఇద్దరి అలోచనలూ, ఆశయాలూ లక్ష్యాలూ ఒక్కటే అయినప్పుడు బంధాలు బలపడటంలో ఆశ్చర్యమేమీ లేదు.

భారతీయ జనతాపార్టీ ప్రభుత్వానికి, ముఖ్యంగా నరేంద్రమోదీకి ఇజ్రాయెల్‌తో బంధుత్వం మరింత స్పెషల్. ఇద్దరూ ముస్లింలను ఒకే కోణంలో చూస్తారు, ఒకేలా వ్యవహరిస్తారు కనుకనే ఈ ప్రేమ అని కొందరు గిట్టనివాళ్లు ఆడిపోసుకుంటూంటారు. అమెరికాతో సాన్నిహిత్యం మోదీ వచ్చిన తరువాత అవసరాన్ని మించి పెరిగిపోయిన నేపథ్యంలో, ఇజ్రాయెల్‌తో బంధం మరింతగా బలపడటం సహజం. గత జూలైలో మోదీ ఇజ్రాయెల్‌లో కాలుమోపిన సందర్భమే చరిత్రాత్మకమైనది. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన డెబ్బయ్యేళ్ల తరువాత, ఉభయదేశాల మధ్యా దౌత్య సంబంధాలు నెలకొన్న పాతికేళ్లకు ఆ దేశంలో అడుగుపెట్టిన తొలి భారతీయ ప్రధాని

ఆయన. విమానాశ్రయంలో చేసిన మనమైన ఏర్పాట్లూ, డెబ్బయ్యేళ్లుగా ఎదురుచూస్తున్నాం అంటూ మోదీని నెతన్యాహూ గట్టిగా ఆలింగనం చేసుకున్న దృశ్యం చూసినప్పుడు వీరిద్దరికీ వ్యక్తిగతంగా ఎంతకాలంనుంచో స్నేహం ఉన్నట్టు అనిపించింది. ఇప్పుడు నెతన్యాహూ పర్యటనలోనూ అసలు తక్కువ ఆర్భాటం ఎక్కువన్న విమర్శలు ఉన్నప్పటికీ, ద్వైపాక్షికసంబంధాల్లో అవగాహనలు, ఒప్పందాలతో పాటు, ఇలా పాన్ని హితాన్ని, ప్రాధాన్యాన్ని తెలిపే చర్యలకు, చేష్టలకు, కూడా విశేష ప్రాధాన్యం ఉంటాయి. మోదీ తన దేశంలోకి అడుగుపెట్టకముందే నెతన్యాహూ 'వ స్వాగత్ టి స్వోగ్' అంటూ ఇజ్రాయెల్, ఇండియా దోస్తీ పార్యులా చెప్పారు. దానిని గుర్తుచే

మరింత దగ్గర

స్తూనే, నరేంద్రమోదీ ఉభయదేశాల సాన్నిహిత్యాన్ని ఐ వర్ ఐ (ఇజ్రాయెల్ వర్ ఇండియా ఇండియా వర్ ఇజ్రాయెల్) అంటూ దిగ్గకుల బహుళం చేశారు. ఇప్పుడు కూడా భారత, ఇజ్రాయెల్ ప్రధానులు పరస్పరం ప్రశంసలతో ముంచెత్తుకున్నారు. 'మేకిన్ మేడ్ ఇన్ హెవెన్' గా ఇరుదేశాల సంబంధాలను నెతన్యాహూ అభివర్ణించారు. ఇదేమాటలను ఆయన గతంలో ఇజ్రాయెల్- చైనా సంబంధాలకు కూడా వాడారన్న విమర్శలు ఉటుంచితే, రెండు దేశాల మధ్యా ఆయుధబంధాన్ని మించిన అనుబంధం ఉన్నదని చెప్పడానికి ఇది ఉపకరిస్తుంది.

రెండు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాలు, అవగాహనలు చూసినప్పుడు మాట లకూ, చేతలకు మధ్య సమన్వయం సాధించడానికి ఉభయులూ కష్టపడుతున్నట్టు కనిపించడం సహజం. సైబర్ సెక్యూరిటీ నుంచి హోమియోపతి పరిశోధన వరకూ కుదిరిన 9 ఒప్పందాలు పెద్దగా ఆకర్షించేవి కావు. వ్యవసాయం, సైన్స్, టెక్నాలజీ, డిఫెన్స్, సెక్యూరిటీ ఇత్యాది రంగాల్లో ఇప్పటికే కుదిరిన ఒప్పందాల అమలు, కొనసా

గింపు ఎలాగూ ఉండనే ఉంది. నెతన్యాహూ పర్యటన రెండు ప్రధాన పరిణామాల నేపథ్యంలో జరిగింది. ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలేమ్‌ను గుర్తిస్తూ, అమెరికా దౌత్యకార్యాలయాన్ని టెలివీవ్‌నుంచి జెరూసలేమ్‌కు మార్చివేయాలని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల నిశ్చయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందిగా ఐక్య రాజ్యసమితి సర్వప్రతినిధి సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు భారతదేశం అనుకూలంగా ఓటువేసింది. మోదీ ఏలుబడిలో ఉన్న భారతదేశం ఇజ్రాయెల్ గతిని మార్చివేసే ట్రంప్ నిర్ణయాన్ని కాదంటుందని ఎవరూ అనుకోలేదు. ఇజ్రాయెల్‌తో స్నేహం ఎంత పెరిగినా, పాలస్తీనాకు వ్యతిరేకంగా తద్భారా ముస్లిం దేశాల ఆగ్రహానికి గురికావడం వల్ల భారతదేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పైగా ఈ తీర్మానం సందేశాత్మకమైనదే తప్ప క్షేత్రస్థాయిలో అమెరికా నిర్ణయాన్ని మార్చగలిగేది కూడా కాదు. దీనితోపాటుగా, ఇజ్రాయెల్‌నుంచి యుద్ధవిమానాల కొనుగోలుకు సంబంధించిన నిర్ణయాన్ని కూడా మోదీ ప్రభుత్వం ఇటీవల కాదనుకుంది. ఈ రెండు వ్యతిరేక పరిణామాలున్నప్పటికీ ఉభయదేశాల మధ్యా బలమైన అవగాహన కొనసాగుతుంది. భారత్-ఇజ్రాయెల్ బంధం ప్రమాదంలో పడిపోయిందనుకున్నవారికి శరాఘాతం. భారత్- ఇజ్రాయెల్ సంబంధాల్లో పాలస్తీనా ఒక చిన్న అంశం మాత్రమే, దానికి మించిన విస్తృతమైన బంధం రెండు దేశాల మధ్యా ఉన్నది అని ప్రకటించడం ద్వారా, పాలస్తీనా అంశంపై శాంతిచర్చలు జరగాలంటూ టూకీగా ఓ ప్రస్తావన చేయడం ద్వారా భారత్-ఇజ్రాయెల్ ఈ విషయానికి అనుకున్నట్టుగానే ప్రాధాన్యం లేకుండా చూసుకున్నాయి. ఎప్పటిలాగానే, ఉగ్రవాదానికి సంబంధించి కూడా అన్నమాటలనే మరోమారు గట్టిగా అనుకొని పరస్పరం సంతోషించాయి.

నెతన్యాహూ పర్యటనతో భారత్- ఇజ్రాయెల్ దౌత్యసంబంధాల రజతోత్సవ వేడుకలు ముగుస్తాయి. నామమాత్రపు ఒప్పందాలు, నామకరణాలు వినా ఉపరితలంలో ఏమీ కనిపించకపోవచ్చు కానీ, ఇప్పుడు రెండు దేశాలూ ఒకదానికొకటి ఎన్నడూ లేనంత సన్నిహితంగా, అండదండగా ఉన్నాయని ప్రపంచానికి మరింత స్పష్టంగా అర్థమవుతోంది.

రాహుల్ ఏమి సాధించారు?

కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయిన తర్వాత రాహుల్ గాంధీ తన మొదటి విదేశీ పర్యటనకు గల్ఫ్ లోని బహ్రెయిన్ ను ఎంచుకోవడం ద్వారా తన ప్రాధాన్యతలు ఏమిటో స్పష్టపరిచారు. తన మొదటి పర్యటనకు గల్ఫ్ ను ఎంచుకోవడం ద్వారా మోదీ తరహా ప్రయోగాలకు తాను సిద్ధమవుతున్నట్టుగా రాహుల్ గాంధీ వెల్లడించారు. అయితే మోదీకి ఉన్న సంస్థాగత వ్యవస్థ రాహుల్‌కు లేదని స్పష్టంగా కనిపించింది. ప్రధాని స్థాయిలో మోదీ జరిపే విదేశీ పర్యటనలలో ఆయన సామాన్య ప్రవాసీయులతో మమేకమైపోతారు. కలిసి అల్పాహారం చేయడం, చేయి కలపడం, ఫోటో తీసుకోవడం వరకు ప్రతిదీ ఒక ప్రణాళికబద్ధంగా జరుగుతుంది. విదేశీగడ్డను స్వదేశీ రాజకీయ ప్రయోజనా

బహ్రెయిన్‌లో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం, ప్రవాసీయులతో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఇచ్చిన సమాధానాలు కాంగ్రెస్ పార్టీ నూతన విధానాన్ని చాటి చెప్పాయి.

లకు అనుగుణంగా ఆయన మలచుకుంటారు.

అందుకు భిన్నంగా రాహుల్ గాంధీ పర్యటన ఎలాంటి వ్యూహం లేకుండా జరిగింది. దీంతో రాహుల్ బహ్రెయిన్ పర్యటన ఆయనకు ఎలాంటి రాజకీయ లబ్ధి చేకూర్చలేకపోయింది. బహ్రెయిన్ లో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం, ప్రవాసీయులతో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఇచ్చిన సమాధానాలు కాంగ్రెస్ పార్టీ నూతన విధానాన్ని చాటి చెప్పాయి. అయితే వాటిని భారతదేశంలో ఆశించిన స్థాయిలో ప్రామఖ్యం లభించలేదు.

బహ్రెయిన్, ఇతర గల్ఫ్ దేశాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల వారు ఎక్కువగా ఉన్నారు. ఈ దృష్ట్యా రాహుల్ గాంధీ బహ్రెయిన్ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం కావాలి. పైగా అది మొదటి విదేశీ పర్యటన కావటం భారతదేశంలో విస్తృత ప్రచారం జరగాలి. కానీ ఆ విధంగా జరుగలేదు. దీని, పర్యటన విషయంలో భారతీయ ఎంబసీ అస్సలు పట్టించుకోలేదు. భారతీయ రాయబారి వ్యక్తిగతంగా రాహుల్ పర్యటనను వ్యతిరేకమని సమాచారం. అయినప్పటికీ, బహ్రెయిన్ ప్రభుత్వం కాంగ్రెస్ అధినేతను తమ దేశ అతిథిగా గౌరవించింది. యువరాజు ఆయనకు విందు కూడా ఇచ్చారు. నెహ్రూ రచించిన 'డిస్కవరి ఆఫ్ ఇండియా'లో మధ్యప్రాచ్య అరబ్బు దేశాల గురించి చాలా విపులంగా వర్ణించారు. ఆ గ్రంథాన్ని బహ్రెయిన్ రాజకుటుంబానికి అందజేస్తూ తమ వంశానికి గల్ఫ్ గురించి నాటి నుండీ అవగాహన ఉందని చెప్పే ప్రయత్నం చేశారు. బహ్రెయిన్, ఇతర గల్ఫ్ దేశాలతో సంబంధాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యతను రాజకీయాలకు అతీతంగా, జాతి ప్రయోజనాల దృష్టితో ఆయన వివరించారు.

రాహుల్ పర్యటనలో సంస్థాగత ఏర్పాట్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా సభలో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేయించుకోవల్సి ఉండగా ఒక వేయి మంది పేర్లు నమోదు కాగానే నిర్వాహకులు రిజిస్ట్రేషన్‌ను నిలిపివేశారు. తమ పేర్లు నమోదు చేసుకున్న వేయి మందిలో కేవలం 500 మంది మాత్రమే సభకు వచ్చారు. నిర్వాహక వైఫల్యం కారణంగా బహ్రెయిన్ లో గత వేసవిలో జరిగిన ఎంపీ కవిత సభకు హజరయిన వారిలో సగాన్ని పంతు జనం కూడా రాహుల్ సభకు రాలేదు. ప్రవాసీ కార్మికుల సమస్యల గురించి తెలుసుకొనే ప్రయత్నం రాహుల్ చేయలేదు. ముఖాముఖీ లో కూడా ఆయన సరైన జవాబు ఇవ్వలేకపోయారు. చైనా ఏ విధంగా తమ యువతకు ఉపాధి కల్పిస్తుందో చెబుతూ భారతదేశం వెనుకబడుతున్న గణాంకాలతో వివరించి ఆకట్టుకున్నా, సగటు మనిషి హృదయానికి మాత్రం ఆయన చేరువకాలేకపోయారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో ప్రవాసీయుల విభాగం కన్వీనర్ నంగి దేవేందర్ రెడ్డి గతంలో బహ్రెయిన్ లో పనిచేశారు. దేవేందర్ రెడ్డితో పాటు మాజీ ఎంపీ మధు యాష్కీ కూడా రాహుల్‌తో పాటు పర్యటనలో పాల్గొన్నారు. మొత్తానికి రాహుల్ పర్యటనను రాజకీయంగా వాడుకోవడంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమయింది. రాహుల్ గాంధీ దుబాయి పర్యటనకు కూడా కసరత్తు జరుగుతోంది. అప్పుడు ఏ రకంగా ఉంటుందో వేచి చూడాలి.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

క్యాంపస్ శంభూకులు



అంటరాని ప్రేమ1996

ఎల్‌హెచ్‌1 మూడో అంతస్తు యొక్క మూలగది.
ప్రేమకు పనికొచ్చే పెళ్లికి అంటరానిదై
యోగిశ్వర్రెడ్డిని పెళ్లాడుకుని చేసి
తలచంపుకుని నిటారుగా వేలాడిన
సునీత ఆత్మ హెచ్చ.
కారిడార్ల నిండా అలముకున్న నిశ్శబ్దంలో
రావి ఆకుల గలగలల్లో రెపరెపలాడుతున్న
క్యాంపస్ సామూహిక హత్యల తొట్టతొలి నివేదిక.

ARCHEM, dept. 2011

యువ మేధావి మాదరి వెంకటేష్
శంభూకుడ్లా తపస్సే ఏకలవ్యుడిలా ఏకసంధాగ్రాహి.
మనువాద మెదళ్లలో విషబ్ధ పురుగులు.
మూడేళ్ల హింస.
లాబ్ లేదు, గైడు లేదు.
వెంకటేష్ కూడా మరికలేదు.

ఎన్నారెస్, గది 207, 2016

నీలిజెండాలో ఊపిరి రూపం వాడు..
ఆత్మగౌరవ ఉద్యమానికి నీలినినాదమైనాడు.
నిదురరాని ఆ కన్నుల్లో
తమ అందమైన రేపటికోసం
మెరుపునిండిన కలలు.

ఐతే...

అమ్మను తెగనరకటం
ఆలిని ఎగతాళి చేయటం.
తలదించుకు బ్రతికేయటం
ఆకసిత వెన్నుపోటు పొడవటం
మగతనమని, మంచితనమని తీర్పునిచ్చే
పురాణాల పురిటిగడ్డ.
తారతమ్యాల్ నేర్పించి
తలరాతల్ నిర్ణయించే
సునందన్నమైన బహుపవిత్రమైన
భరత ఖండంబులో
బహుజనులు బహువిధాల
బలిపశువులు.

మా బిడ్డలు శవాలై
తమ బిడ్డల ఉన్నతికోసం
రహదార్లు పరిచే ఈ క్యాంపస్
అడుగుకో అఖిరత శంభూకుని
మరణమృదంగ ధ్వనులను
రహస్యంగా దాచిన అందమైన సమాధి.

— అరుణ గోగులమండ

(రోహిత్ వేముల మరణించి నేటికి రెండేళ్లు)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య న్యాయవ్యవస్థ ఇప్పుడు ఆట వస్తువుగా మారింది. ఆఖరుకు ఆర్‌ఎస్‌ఎస్ కూడా రంగంలోకి దిగింది. న్యాయమూర్తులు ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక శిబిరాల్లో చేరుతున్నారు. ఇదొక దురదృష్టకర పరిణామం. తమకు ఈ వ్యవహారంతో సంబంధం లేదని న్యాయమంత్రి అనడం విచిత్రం. న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోకపోతే దానిపై అనుమానాలకు అదే ఆస్కారం ఇచ్చినట్టవుతుంది.

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ ఎవరు కాపాడాలి?



భారతదేశంలో న్యాయవ్యవస్థ బలోపేతంగా ఉన్నదని, సామాన్యుడి ప్రయోజనాలను కాపాడుతున్నదని, అధికారంలో ఉన్న వారు న్యాయమూర్తులను ప్రభావితం చేయలేరని, కార్పొరేట్ వ్యవస్థ ప్రభావం న్యాయస్థానాలపై లేదని, ప్రజలకు సత్వర న్యాయం లభిస్తుందని ఎవరైనా పూర్తి ఆత్మవిశ్వాసంతో చెప్పగలరా? ఈ దేశంలో న్యాయస్థానాలు కూడా ఒక వర్ణాధార ప్రకారం నడుచుకుంటున్నాయని, తీర్పులు చెప్తున్నారని, చెప్పకపోడానికి న్యాయాన్యాయాలతో సంబంధం లేని కారణాలుంటాయని చాలా మందికి అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ప్రముఖ రచయిత రావిశాస్త్రి న్యాయవ్యవస్థలో ప్రవేశించిన దుర్లక్షణాల గురించి రాశారు. రావిశాస్త్రి రచనల్లో నేరానికీ, రాజ్యాంగ యంత్రాంగానికీ ఉన్న పరస్పర సంబంధం మనకు అర్థమవుతుంది. న్యాయవాదులూ, న్యాయమూర్తులకూ ఉన్న అవినాభావ సంబంధం కూడా మనకు తెలుస్తుంది. 'కట్టుం (ముడుపులు) సదివిస్తుకుని కేసులు తేలగొట్టేయడం' ఎలాగో ముత్యాలమ్మ (రావిశాస్త్రి రచనలో పాత్ర) వంటి నిరక్షరాస్యురాలికి తెలుసు. 'ఈ లోకంలో డబ్బూ యాపారం తప్ప మరేట్టేదు..' అని ఆమె జీవితసత్యాన్ని చెబుతోంది. ఆమె నేరం చేసానని ఒప్పుకోడు కాని కేసు ఒప్పేసుకుంటానని చెబుతుంది. పేదలు కేసులు ఒప్పేసుకోవాల్సి వస్తే చాలా మంది న్యాయమూర్తులు కేసులు తేలగొట్టేస్తారని రావిశాస్త్రి రచనల ద్వారా తెలుస్తుంది. కేసులు తేలగొట్టేస్తే న్యాయమూర్తులకు ఎన్నో ప్రయోజనాలున్నాయని అనేక దృష్టాంతాలు నిరూపిస్తాయి.

రూపకల్పన చేశారు. ఆ తర్వాత నలుగురు సీనియర్ న్యాయమూర్తులతో కలిసి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కొలీజియం ఏర్పాటు చేసి తమ సిఫారసులను ప్రభుత్వానికి పంపే ప్రక్రియ ప్రారంభమైంది. వారు వారే తేల్చుకుంటే సరిపోతుంది కదా అన్న అభిప్రాయం పీవీ నాడు వ్యక్తం చేశారు. కాని తర్వాత కాలంలో న్యాయమూర్తులను న్యాయమూర్తులే పైకి ఎదగకుండా అడ్డుకోవడం, ఎవరికి కావల్సినవారిని వారు తెచ్చుకోవడం, పోస్టులను పంచుకోవడం అనే దుర్లక్షణాలు ఈ వ్యవస్థలో కూడా ఏర్పడ్డాయి. న్యాయమూర్తుల నియామకానికి ఆధారిటీ ఏర్పాట్లను ప్రతిపాదనపై కూడా ఏకాభిప్రాయం ఏర్పడలేదు. న్యాయమూర్తుల నియామకంలో ఒక పారదర్శక, ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పడితే, న్యాయవ్యవస్థను న్యాయమూర్తులే దిగజారుస్తున్నారన్న అభిప్రాయానికి తావు లేకుండా పోతుంది.

ఈ నేపథ్యంలోనే నలుగురు సుప్రీం న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై తిరుగుబాటు చేసి, అసాధారణ స్థాయిలో దిక్కారస్వరాన్ని వినిపించడాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. నాలుగు స్తంభాల్లో మూడవదైన న్యాయవ్యవస్థ కూడా నాలుగో స్తంభం అయిన మీడియాను ఆశ్రయించడం ఒకరకంగా నిస్సహాయపరిణామమే. ఈ పరిణామం ఆకస్మికంగా జరిగింది కాదు. గత మూడున్నరేళ్లుగా భారతదేశ న్యాయవ్యవస్థలో జరుగుతున్న పరిణామాల ప్రతిఫలనంగానే దీన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. దేశంలో ఒక అప్రకటిత ఎమర్జెన్సీ సాగుతోందని, ఆర్థిక, సామాజిక వ్యవస్థలతో పాటు న్యాయవ్యవస్థ కూడా ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని, ప్రభుత్వం తన

ఏదైనప్పటికీ ఇతర న్యాయవ్యవస్థలతో పోలిస్తే భారతీయ న్యాయవ్యవస్థ ప్రజా నమ్మకం సడలలేదు. ఇందుకు కారణం సుప్రీంకోర్టు ఎన్నో చారిత్రాత్మక తీర్పులు వెలువరించింది. ఎందరో దోషులను శిక్షించి, నిర్దోషులను కాపాడింది. ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే ఎన్నో తీర్పులను వెలువరించింది. అనేకమంది 'హేమాహేమీ'లను జైలులో నిలబెట్టింది. సీబీఐ లాంటి సంస్థలు కోర్టుకు జవాబుదారిగా మారాయి, ప్రజాప్రయోజన వ్యాజ్యాలకు అవకాశాలు పెరిగిన తర్వాత ఆఖరుకు ట్రాఫిక్‌జామ్‌లను కూడా నియంత్రించేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే పరిస్థితి ఏర్పడింది.

భారత రాజ్యాంగం మూల స్వరూపాన్ని మార్చడానికి వీలు లేదని, ప్రాథమిక హక్కులను సమీక్షించడానికి అవకాశం లేదని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే ఉన్నత న్యాయస్థానం తన విలువను నిలబెట్టుకోవడానికి తొలి ఉదాహరణగా భావించవచ్చు. పార్లమెంట్ కు విస్తృతాధికారాలున్నాయని, రాజ్యాంగాన్ని నాశనం చేసే అధికారం మాత్రం లేదని కోర్టు విస్పష్టీకరించింది. అయితే అదే ఎమర్జెన్సీ విధించడానికి కారణమైంది. రాజ్యాంగంపై సుప్రీంకోర్టు చేసే వ్యాఖ్యానాలకు గౌరవం ఇవ్వాలని జవహర్ లాల్ నెహ్రూ భావించారు కాని, ఇందిరా గాంధీ మాత్రం ఇందిరాగాంధీ అలా అనుకోలేదు. 1971లో 350 పార్లమెంటరీ సీట్లను గెలుచుకున్న తర్వాత న్యాయ వ్యవస్థపై పార్లమెంటే అధికృత ఉండాలని భావించారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలకు సంకల్పించారు. ప్రభుత్వ స్వాధీనాలపై కోర్టుల పరిధిని తొలగించారు. 'ఈ దేశంలో డబ్బూ వ్యాపారం తప్ప మరేమీ లేదు' అన్న ముత్యాలమ్మ మాదిరే, 'ఈ ప్రపంచంలో రాజకీయం కాని నిర్ణయం ఏదీ లేదు' అని ఇందిరాగాంధీ అన్నారు. న్యాయమూర్తులు తమ స్వంత రాజకీయ భావాలను తీర్పుల్లో చేర్చడం అత్యంత ప్రమాదకరమని నాటి న్యాయ మంత్రి గోఖలే అభిప్రాయపడ్డారు. సమాజం అవసరాలముందు వ్యక్తుల హక్కులు ఏ పాటి అని 25వ రాజ్యాంగ సవరణ పేర్కొంది. అది సమాజం అవసరాలకోసమా, ఒక వ్యక్తి అధికారాన్ని కాపాడుకోవడం కోసమా అన్న విషయం ఆ తర్వాత చరిత్ర తేల్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలని న్యాయమూర్తులకు హెచ్చరికలు అందిన రోజులవి. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పూర్తిగా కాలరాసి, న్యాయమూర్తులను సీని

యారిటీని కాదని తన ఇష్టం వచ్చిన వ్యక్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించిన రోజులవి. తమకు నచ్చని న్యాయమూర్తులను ఇంటికి పంపిన రోజులవి. చట్టాల ద్వారా ఇందిర తన పదవిని భద్రం చేసుకుని రాజ్యాంగ సవరణలను న్యాయవ్యవస్థ సమీక్షించడానికి వీలు లేదని తేల్చేశారు. అసలు చట్టసభల్లో ఒక చట్టం ఆమోదం పొందటానికి కనీసం పదోవంతు మంది సభ్యులుండాలన్న రాజ్యాంగ అవసరాన్ని కూడా ఆమె కాలరాశారు. సభలో ఒక సభ్యుడున్నా ఇష్టారాజ్యంగా ఏ బిల్లునైనా ఆమోదించిన రోజులవి. హైకోర్టులు, సుప్రీంకోర్టు ఏ విషయంలో జోక్యం చేసుకోవాలో, జోక్యం చేసుకోకూడదో ఆమెనే నిర్ణయించారు. వేలాదిమందిని నిర్బంధించిన పోరాటక్కులను సమీక్షించే అధికారం కోర్టులకు లేకుండా చేశారు. అయితే ఆ సమయంలో కూడా ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించిన జస్టిస్ హెచ్ ఆర్ ఖన్నా లాంటి కొందరు న్యాయమూర్తులున్నారు. శాంతి భూషణ్, సోలీ సోరాబ్జీ, రాంజెత్మలానీ, అనిల్ దివాన్ లాంటి న్యాయవాదులు ప్రాథమిక హక్కులకోసం బలంగా వాదించారు.

ఇందిర హయాంలో న్యాయమూర్తుల నియామకం కూడా రాజకీయ ప్రాతిపదికనే సాగుతూ వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి, న్యాయమంత్రికి నచ్చని అనేక మంది హైకోర్టు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. న్యాయమూర్తుల మనస్సుల్లో భయాన్ని అర్థరతను కల్పించడానికే బదిలీ విధానాన్ని ఉద్దేశించారని ఆరోపిస్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సి. శ్రీవాత్సవ తన పదవికి రాజీనామా చేశారు. నాడు న్యాయమంత్రిగా ఉన్న శివశంకర్ ముఖ్యమంత్రులకు రాసిన ఒక లేఖ న్యాయమూర్తుల నియామకంలో రాజకీయ జోక్యం ఉన్నదన్న అభిప్రాయానికి దారితీసింది. అదనపు హైకోర్టు న్యాయమూర్తుల పదవీకాలాన్ని పొడిగించడమా, లేదా ఇతర కోర్టులకు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలా వద్దా ఇత్యాది నిర్ణయాలు రాజకీయ కారణాలపైనే ఆధారపడేవి. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆయన అధ్యక్షతన జరిగిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల్లో ఆరోవంతు, న్యాయమూర్తుల్లో మూడో వంతు రాష్ట్రాలనుంచి రావాలని నిర్ణయించారు. జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య న్యాయమూర్తుల బదిలీలకు విధివిధానాల

ఎజెండాను అమలు చేసేందుకు న్యాయవ్యవస్థను ఉపయోగించుకుంటున్నదని కొందరు అనుమానాలను కల్పిస్తున్నారు. నాడు ఇందిరా గాంధీ సీనియర్లను విస్మరించి తన అనుయాయులను సుప్రీంలో అందలమెక్కించారని, ఇప్పుడు సొక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తే సీనియర్లను విస్మరిస్తూ కేసులను తన ఇష్టం వచ్చిన వారికి అప్పజెబుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తే ప్రభుత్వానికి అనుకూలంగా, ప్రభుత్వ ఎజెండాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదే ఇక ప్రభుత్వానికి ఎమర్జెన్సీ పెట్టాల్సిన అవసరం ఏముంది అని ఒక వర్గం వాదిస్తున్నది. ఒకప్పుడు ఎమర్జెన్సీలో నిర్బంధితుల తరఫున శాంతి భూషణ్ వాదిస్తే ఇప్పుడు ఆయన కుమారుడు ప్రశాంత్ భూషణ్ రంగంలోకి దిగారు. న్యాయవ్యవస్థను జవాబుదారీ విధానం ఉండాలని వాదన వినిపిస్తున్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన అవినీతి కేసులో ఒక హైకోర్టు న్యాయమూర్తి వ్యతిరేకంగా సీబీఐ ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయకుండా ప్రధాన న్యాయమూర్తి అడ్డుకున్నారని, దానిపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపించాలని ప్రశాంత్ భూషణ్ కేసు దాఖలు చేశారు.

ఈ ఆరోపణలన్నీ వాస్తవం కాదని, వీటి వెనుక రాజకీయాలున్నాయని ఆరోపించేవారు కూడా ఉన్నారు. మోదీని వ్యతిరేకిస్తే పాటు చేసేందుకు కొన్ని శక్తులు పూనుకుంటుంటే వారికి కొందరు న్యాయవాదులు సహకరిస్తున్నారని, కొందరు న్యాయమూర్తులు వ్యక్తిగత ఎజెండా ఉన్నదని ఆరోపణలు చేస్తున్నారు. మరికొందరు న్యాయమూర్తులకు రాజకీయ పార్టీలతో సంబంధాలు అంటగడుతున్నారు. ప్రధాన న్యాయమూర్తిని న్యాయమూర్తులను రకరకాల వ్యక్తులు కలుస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య న్యాయవ్యవస్థ ఇప్పుడు ఆట వస్తువుగా మారింది. ఆర్‌ఎస్‌ఎస్ కూడా రంగంలోకి దిగింది. న్యాయమూర్తులు ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక శిబిరాల్లో చేరుతున్నారు. ఇదొక దురదృష్టకర పరిణామం. తమకు ఈ వ్యవహారంతో సంబంధం లేదని న్యాయమంత్రి అనడం విచిత్రం. న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోకపోతే దానిపై అనుమానాలకు అదే ఆస్కారం ఇచ్చినట్టవుతుంది.


(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

మీడియా ముందుకు న్యాయవ్యవస్థ

జోస్యం చెప్పే బల్లి కుడితిలో పడినట్లుంది సుప్రీం కోర్టు పరిస్థితి. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి హయాంలో పాలనావ్యవహారం గాడితప్పి, ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని, దీనిపై ప్రజలే అంతిమనిర్ణయం తీసుకోవాలని నిర్భీతిగా మాట్లాడిన నలుగురు సీనియర్ న్యాయమూర్తులు మీడియా తలుపు తట్టడం చర్చనీయాంశమయ్యింది. న్యూఢిల్లీ తిలక్ మార్గ్‌లో ఠీవిగా నిలబడి రాజ్యాంగాన్ని కాపు కాస్తున్న సుప్రీంకోర్టు కేవలం ఒక రాజ్యాంగ విభాగం కాదు. పాలకుల చేతుల్లో ప్రజల హక్కులు అనుష్టులుకాకుండా ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తున్న ఒక మహత్తర వ్యవస్థ. ఇప్పటి వివాదాలతో, విమర్శ, ప్రతి విమర్శలతో సుప్రీం ఐకమత్యం తన చురుకుదనాన్ని కోల్పోయిందా? గౌరవనీయ న్యాయమూర్తుల మధ్య రేకెత్తిన అభిప్రాయ భేదాలతో నిజంగానే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడనుందా? అసలు చీఫ్ జస్టిస్ పాత్ర ఏమిటి? 'ఇవీ సామాన్యులని వేధిస్తున్న ప్రశ్నలు.

రాజ్యాంగంలోని 124 అధికరణం దేశానికి ఒక ఉన్నత న్యాయస్థానం కావాలని నిర్దేశించి, దీనికి 'భారత ప్రధాన న్యాయమూర్తి' కొందరు 'సుప్రీం కోర్టు న్యాయమూర్తులు' సారథ్యం వహించాలని పేర్కొంది. ఈ నామకరణంలోనే ప్రధాన న్యాయమూర్తి యావత్ భారత దేశ న్యాయవ్యవస్థకు నాయకత్వం వహించాలని రాజ్యాంగం ఉద్దేశించింది. చీఫ్ జస్టిస్, సహ న్యాయమూర్తులు జుడిషియల్ అధికారాలలో సమానులేకానీ, పాలనా విధుల్లో మాత్రం వరుసలో ప్రథములైన చీఫ్ జస్టిస్‌దే పైచేయి. ప్రివీ కౌన్సిల్, ఫెడరల్ కోర్టులనుండి వారసత్వంగా పుచ్చుకున్న సంప్రదాయం రీత్యా ఆమోదించబడింది. 'కాంపెయిన్ ఫర్ జుడిషియల్ ఎకౌంటబిలిటీ' కేసులో అయిదుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం భారత ప్రధాన న్యాయమూర్తి పాత్రను విశదీకరిస్తూ సరిసమానులలో ప్రథముడు కావటాన్ని ఆయనకు పాలనాపరమైన అధికారం కట్టబెట్టబడినదని, జుడిషియల్ అధికారంలో అందరూ సమానులనేటట్టు వ్యాఖ్యానించారు. 'ప్రకాష్ సింగ్' కేసులో ప్రధాన న్యాయమూర్తిని 'మాస్టర్ ఆఫ్ రోల్స్'గా పేర్కొన్నారు. కేసుల కేటాయింపు, ధర్మాసనాల ఏర్పాటు, పాలనాపరమైన వ్యవహారమే అయినా, జుడిషియల్ అధికారాల నిర్వహణతో ముడిపడిన కారణంగా ఈ విషయంలో చీఫ్ జస్టిస్ జాగరుకతతో, సమర్థతతో వ్యవ

హరించాల్సి ఉంటుంది. ఈ అంశంపై గత సంప్రదాయాలూ, సుప్రీంకోర్టు రూల్సూ, సవరించిన గత ఏడాది ప్రొసీజర్ స్పష్టంగా ఉన్నాయి. దీని ప్రకారం కేసులు అంశాన్ని బట్టి వర్గీకరణ జరిపి, జాబితా ప్రకారం వర్గాల కేటాయింపు జరిగిన జడ్జీల/ ధర్మాసనాలకు అప్పగించడం, కంప్యూటర్ ద్వారా జరిగే సాధారణ ప్రక్రియ. కాగా ఇందుకు మినహాయింపూ దేశాన్ని, పాలనావ్యవస్థనూ ప్రభావితం చేసే కేసుల విషయంలో రిజిస్ట్రీ నివేదించే 'నోటీసు' నోట్‌పై చీఫ్ జస్టిస్ జారీ చేసే ఉత్తర్వులు ఇలాంటి కేసులను ఆయా అంశాలలో నిష్ణాతులు, నిష్పక్షపాతులైన ఉన్న జడ్జీలకు కేటాయించడం, లేదా అదే తరహా కేసులను విచారిస్తున్న బెంచీలకు పంపడం ఒక సంప్రదాయం. అలాగే ఏదైనా బెంచి, ఒక అంశాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించాలని కోరినప్పుడు, ప్రధాన న్యాయమూర్తి ఏర్పరిచే విస్తృత ధర్మాసనంలో 'రిఫర్' చేసిన జడ్జీలతోపాటు సీనియర్ న్యాయమూర్తులను భాగస్వాములను చేయడం రివాజు. ఇటీవల జస్టిస్ కర్ణన్ వ్యవహారంపై విస్తృత ధర్మాసనం ఏర్పాటు ఇలాగే జరిగింది. ఇదే ఆచారాన్ని గత చీఫ్ జస్టిస్ కేహార్ ఏర్పరచిన 'ఆధార్ కేసు' ధర్మాసనం విషయంలో కూడా పాటించారు. దీనికి విరుద్ధంగా గత ఆగస్టులో 'గోప్యత కేసు'లో విస్తృత ధర్మాసనం తుది విచారణకు ముగ్గురు జడ్జీల ధర్మాసనానికి తిప్పి పంపమని ఆదేశించినప్పటికీ గత బెంచ్‌లోని జడ్జీలతో కాక, వేరేవారితో బెంచ్ ఏర్పాటు చేయడం వివాదాస్పదమైంది. మెడికల్ కాలేజీ కేసులో ఒక హైకోర్టు మాజీ న్యాయమూర్తి ప్రమేయంపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయమని సూచించిన న్యాయమూర్తులు చెలమేశ్వర్, నజీర్‌లతో కాక వేరే జడ్జీలతో బెంచ్ ఏర్పరచడం, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి వ్యవహార శైలిపై నిరసన వెల్లువెత్తడానికి కారణ



న్యూఢిల్లీ తిలక్ మార్గ్‌లో ఠీవిగా నిలబడి రాజ్యాంగాన్ని కాపు కాస్తున్న సుప్రీంకోర్టు కేవలం ఒక రాజ్యాంగ విభాగం కాదు. పాలకుల చేతుల్లో ప్రజల హక్కులు అనుష్టులుకాకుండా ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తున్న ఒక మహత్తర వ్యవస్థ. ఇప్పటి వివాదాలతో, విమర్శలు, ప్రతి విమర్శలతో సుప్రీం ఐకముత్యం తన చురుకుదనాన్ని కోల్పోయిందా?

మైంది. గతంలో జస్టిస్ గొగోయ్, నవీన్ సిన్హా బెంచిలో లిస్టయిన సీబీఐ అదనపు డైరెక్టర్ నియామకాన్ని సవాలుచేసిన వ్యాజ్యం, తర్వాతికాలంలో ఆ బెంచిని తప్పించి జూనియర్ న్యాయమూర్తుల బెంచ్‌ముందు విచారణకు ఆదేశించడం విమర్శలపాలయ్యింది. 'హేతుబద్ధతాని, 'రోస్టర్' విధానం, ఎడాపెడా బెంచీల మార్పు వంటి చర్యలు, న్యాయ ప్రక్రియలో ప్రతిపలించాల్సిన 'రూల్ ఆఫ్ లా' సిద్ధాంతానికి, లోపిస్తున్న పారదర్శకతకూ ఉదాహరణగా సీనియర్ న్యాయవాదులు ఆక్షేపిస్తున్నారు.

సిద్ధాంత రీత్యా 'చీఫ్ జస్టిస్' అనే ఐదింటా ఒక వ్యక్తి కాదు- మహత్తరమైన భారత న్యాయ వ్యవస్థకు ప్రాతినిధ్యం వహించే సామూహిక శక్తి. పాలనాపరంగా ఆయనకు సంక్రమించిన విశేషాధికారాలను చీఫ్ జస్టిస్ ఉద్దేశ్యంగా కాకుండా వివక్షతతో వినియోగించాలి. పాలనావ్యవహారాల్లో ప్రధాన న్యాయమూర్తి విమర్శలనెదుర్కొన్న సందర్భాలు గతంలో లేకపోలేదు. క్రిస్మస్ పర్వదినాన సీనియర్ న్యాయమూర్తుల సమావేశాన్ని ఏర్పరచిన అప్పటి ప్రధాన న్యాయమూర్తి దత్తు, సహచర న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నుండి విమర్శలెదుర్కొన్నారు. మేనరి సెలవులను కుదించాలన్న చీఫ్ జస్టిస్ దత్తు నిర్ణయానికి న్యాయవాదుల నుండేకాక, కొందరు సహచర న్యాయమూర్తుల నుండి వ్యతిరేకత ఎదురైంది. 'కొలీజియం' అప్రజాస్వామిక, మాని, ఈమెయిల్ ద్వారా జిబ్బాలా చేయాలని జస్టిస్ దత్తు నిర్ణయించినపుడు ఫలానా తీర్పు ప్రతిఘటన ఎదురైంది. వీటన్నిటిని ఆప్పటి ప్రధాన న్యాయమూర్తి సంయమనంతో, సహచరులతో చర్చల ద్వారా సజావుగా పరిష్కరించారు. ఒక్కొక్కటి లోపించుకున్న వ్యవస్థ విలువల కొనసాగింపుకు న్యాయమూర్తులందరూ కంకణబద్ధులుగా చీఫ్ జస్టిస్‌కు సహకరించడం, ఏకపక్ష నిర్ణయాలకు బదులు, సహచ

రులను విశ్వాసంలోకి తీసుకుని పరిపాలనను స్వాభిమతంగా సాగించడం సుప్రీంకోర్టు ఆచారం.

రాజ్యాంగాన్ని నిర్వచించి పౌరహక్కులను పదికాలాలపాటు కాపాడే పెద్దన్న పాత్రను పోషిస్తున్న భారత సుప్రీంకోర్టు వివాదాల సుడిలో చిక్కుకోవడం ఒక చారిత్రక విషాదం. కొలీజియం వివాదంతో ప్రభుత్వంతో సిగపట్టు పడుతున్న సుప్రీంకోర్టు, అటు జుడిషియల్ ఉగ్రవాదిగా ముద్రవేయించుకుంటూనే మరోవైపు ప్రభుత్వ పాలనలో వేలుపెట్టి పెత్తనం చెలాయిస్తోందని, తన పరిధులుదాటుతోందనే అపకీర్తినీ మూటకట్టుకుంది. అయితే ఇంత బహిరంగంగా అంతర్గత కుమ్ములాటలతో రోడ్డు కెక్కడం ఎప్పుడూ జరగలేదు. 17వ శతాబ్దపు న్యాయ సిద్ధాంతవేత్త థామస్ ఫుల్లర్ ప్రతిపాదించిన 'చట్టం వ్యవస్థ కంటే గొప్పది' కావటాన, ప్రధాన న్యాయమూర్తి కూడా రాజ్యాంగ ధర్మానికి అతీతుడు కాదు. సహచర న్యాయమూర్తుల కంటే విభిన్నమైన శక్తి కాదు. విస్తృత పాలనాధికారం విశృంఖలతకు దారితీస్తే గాని వర్యవసానాలకు మనం సాక్షులమవుతాం. అధికారం వికేంద్రీకరించబడాలే 'అధికారము' తన చేతి మార్గం లేదని నలుగురు జడ్జీల బృందం చూచాయగా చెప్పింది. కేవలం బెంచీల ఏర్పాటులో అవకతవకలు అధికారాన్ని సుప్రీంకోర్టు దోచడం వేయనవే వాస్తవం అందరికీ తెలుసు. ఈ వివాదాలు తెలుసుకున్నదంతా మాత్రాన ప్రజాధనం చేయటంకంటూ పైవైపు న్యాయవ్యవస్థ ప్రాముఖ్యతను నీరుగార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేయడానికి ఈ వివాదం దోహదం చేస్తుంది. భారత ప్రధాన న్యాయమూర్తి నాయకత్వాన్నీకే, 'గౌరవనీయ వ్యక్తి అయినా సామాన్యుడిలాగానే ఆయన నాయకుడే'నని విశిష్ట అభిప్రాయాల అతీతుడు కాదని 1949మే నెలలో రాజ్యాంగ సభలో ప్రసంగిస్తూ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలు గుర్తుచేసుకోవాలి. ఇన్నాళ్లు రాజకీయ ప్రభుత్వాలకు, ప్రభుత్వ సేవలో తడిసి తరిస్తున్న అధికారవ్యవస్థకూ మొట్టికాయలు వేసినా సత్తా ఉన్నదని కీర్తించబడిన సుప్రీంకోర్టు స్వీయరక్షణలో పడడం శోచనీయం. అయితే, తనలోని నాయకత్వ లోపాలను సరిదిద్దుకునే అవకాశం, నలుగురు న్యాయమూర్తుల నిరసనద్వారా సుప్రీంకోర్టుకు లభించిందికదా... అటొక్కటే మొత్తం వ్యవహారంలో ఉత్తమ ఉపశమనం

■ వేదాంతం సీతారామావధాని.

మేడారంలో రాజకీయం వద్దు

నేటి నుంచి పూజలు ప్రారంభం : పూజారులు



మాట్లాడుతున్న పూజారులు

తాడ్వాయి, జనవరి 16 : ఆదివాసీల ఆరాధ్యదైవాలు వెలిసిన మేడారం జాతర పరిసరాలను రాజకీయ వేదికగా మార్చవద్దని సమ్మక్క తల్లి పూజారులు స్వామి, ఆనందరావు, రమేష్, వీరేల కృష్ణ కోరారు. మేడారంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కోటికిపైగా వచ్చే భక్తుల మనోభావాలను గౌరవించాలని, భక్తుల కోరిక మేరకు శాంతియుతంగా జాతర నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3వతేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతలకు బుధవారం నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. 24న మండమెలిగె పండుగతో జాతర ముఖ్యఘట్టం మొదలవుతుంది. 31న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలకు చేరుకుంటారు. ఫిబ్రవరి 1న సమ్మక్క దేవత గద్దెకు చేరుకుని భక్తులకు ఆశీర్వాదాలు ఇస్తుందనే నమ్మకంతో మేడారంలోని ప్రతీ కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంటుంది.

శ్రీశైలంలో శివపార్వతుల కల్యాణోత్సవం

నేత్రపర్వంగా మహాపుష్పపల్లకి సేవ

శ్రీశైలం, జనవరి 16: మకరసంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సంక్రాంతి పర్వదినం రోజున శ్రీశైలంలో పార్వతీ సమేత మల్లికార్జునస్వామివారికి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన మాడ వీధుల్లో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు నందివాహనసేవ, గ్రామోత్సవం జరిపారు. కల్యాణ మండపంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణమూర్తులను అధిష్టింపజేసి కల్యాణం జరిపించారు. కాగా, కనుమ పర్వదినం సందర్భంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు క్షేత్రప్రధాన వీధుల్లో మహాపుష్పపల్లకిలో ఊరేగారు. మంగళవారం రాత్రి సుమారు వెయ్యికేజీల వివిధ రకాల సుగంధ పుష్పాలను ఇందుకు వినియోగించారు.



సంక్రాంతి పర్వదినాన శ్రీశైలంలో శివపార్వతుల కల్యాణం

కోటపల్లి అడవుల్లో పెద్దపులి

ఇస్సన్నపల్లిలో లేగను చంపిన చిరుత.. మంగినిపల్లిలో దుప్పి చర్మం, కొమ్ములు స్వాధీనం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని అడవుల్లో పెద్దపులి తిరుగుతున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రాణహిత తీరంలో ఆ దృశ్యాలు అటవీ శాఖ ఏర్పాటు చేసిన కెమెరాలకు చిక్కాయి. వారం క్రితం రికార్డయిన ఈ చిత్రాలను అధికారులు విడుదల చేశారు. ఇటీవల ఉండగా కవ్వాల అభయారణ్యం జన్నారం వద్ద పది రోజుల క్రితం వేరే పులి కనిపించినట్లు చెప్పారు. ఈ లెక్కన జిల్లాలో ప్రస్తుతం రెండు పులులున్నట్లు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం మంగినిపల్లిలో మంగళవారం అటవీ అధికారులు దుప్పి చర్మం, కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో ఏనుగంటి రమేశ్‌రెడ్డి ఇంట్లో దుప్పిచర్మం, మల్లారెడ్డి చెందిన గడ్డివాములో కొమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ అప్పలకొండ తెలిపారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి అటవీ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి లేగదూడపై చిరుత దాడి చేసి చంపేసింది. గ్రామానికి చెందిన వీరబోయిన మల్లయ్యకు చెందిన లేగదూడ మంగళవారం కనిపించకపోవడంతో.. సాయంత్రం కుటుంబీకులంతా కలిసి వెదికారు. అటవీ ప్రాంతంలో దూడపై చిరుత దాడి చేసినట్లు ఆనవాళ్లు కనిపించాయి.



కోటపల్లి వద్ద ప్రాణహిత సరిహద్దులో కనిపించిన పెద్దపులి

పరిహారంలో స్వాహాపర్వం

మిడ్ మానేరు పరిధిలో అక్రమాలు.. లేని ఇళ్లకు సొమ్ము చెల్లింపు

ఒకే ఇంటికి రెండు మూడు నంబర్లు

జేబులు నింపుకున్న అధికారులు, దళారులు

కరీంనగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు ముంపు గ్రామాల పరిహారంచెల్లింపుల్లో అంతులేని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు, దళారులు కలిసి ముంపు బాధితుల పేరిట ఉన్న ఇళ్ల విలువల అంచనాలను రెట్టింపు నుంచి నాలుగింతలు వేసి లక్షలది రూపాయలు స్వాహా చేస్తున్నారు. అక్రమంగా కాజేస్తున్న సొమ్ములో సింహభాగం అధికారులకు, దళారులకే చెందుతున్నా తమకు రావాల్సిన దాని కంటే రెట్టింపు పరిహారం వస్తుంది కదా అని ముంపు బాధితులు కూడా వారికి సహకరించి పైరవీలు చేసుకుంటున్నారు. ప్రాజెక్టుకు వాటర్ హబ్‌గా నిలిచే మిడ్‌మానేరు రిజర్వాయర్ నిర్మాణ పనులు 2007లో ప్రారంభంకాగా మరో రెండు నెలల్లో దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో సుమారు 6 టీఎంసీల నీటిని నిల్వ ఉంచగా పూర్తిస్థాయిలో నీటి నిల్వ చేయడానికి రెండు నెలల్లో సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ముంపు గ్రామాల్లో పునరావాస పనులు, పరిహారాల చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. మిడ్‌మానేరు రిజర్వాయర్ కింద 11 గ్రామాలకు చెందిన 7,419 గృహాలు, 19,446 ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి. 10,131 కుటుంబాలకు చెందిన వారు నిర్వాసితులవుతున్నారు. భూమి, ఇళ్ల ముంపు పరిహారంతోపాటు పునరావాస కింద రైతులు, రైతు కూలీలకు, వ్యవసాయంపై ఆధారపడి జీవించే చేతివృత్తుల వారికి ప్రభుత్వం పునరావాస పథకం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఉపాధి కోసం పరిహారం చెల్లించడం ప్రారంభమై పదేళ్లుగా ప్రహసనంగా కొనసాగుతూనే ఉన్నది. ముంపు గ్రామాల్లో ఒకటైన చీర్లవంచలో పరిహారం చెల్లింపులు అక్రమాలమయంగా మారాయి. ఇప్పటికే ఈ గ్రామంపై పలు ఫిర్యాదులు రాగా థర్డ్ పార్టీ పరిశీలన, రెవెన్యూ అధికారుల పరిశీలన పేరిట సర్వేలు నిర్వహించారు.



ముంపు గ్రామం చీర్లవంచ

ఆ తర్వాత పరిహారం చెల్లింపులు వేగవంతం చేయగా పలు అక్రమాలు ఇప్పటికీ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ గ్రామంలో త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు 1,865 గృహాలకుగాను 117 కోట్ల రూపాయలు పరిహారం రూపంలో చెల్లించాల్సి ఉన్నది. 2007 తర్వాత గ్రామంలో పంచాయతీ రికార్డు మేరకు ఉన్న ఇళ్లకు మాత్రమే పరిహారం చెల్లించాలని ఆ తర్వాత నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇళ్ల నిర్మాణం చేపట్టకూడదని అలాంటి వాటికి పరిహారం చెల్లించరని స్పష్టంగా పేర్కొన్నారు. అయినా నిబంధనలకు నీళ్లు వదిలి అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. గ్రామంలోని 3-3/6 నెంబర్ గల ఇల్లును అధికారుల రికార్డుల మేరకే 2008లో నిర్మించినట్లు గుర్తించి 42 లక్షల రూపాయలు చెల్లించారు. అలాగే 3-3/5 నెంబర్ గల మెతుకు మల్లేశం ఇల్లు రికార్డుల ప్రకారం గతంలోఉన్నా ఇప్పుడు లేదని పేర్కొన్నారు. అయితే దానిని తిరుపతి, రాజు అనే ఇద్దరి పేరిట మార్చి 9 లక్షల 80 వేలు ఒకరికి, 9 లక్షల 60 వేల మరొకరికి పరిహారం చెల్లించాలని అంచనా వేశారు. సరిగ్గా ఇల్లు వయస్సు ఈ అంచనాల నివేదికలో ఒక సంవత్సరంగా పేర్కొన్నారు. 2007 తర్వాత నిర్మించిన ఇళ్లకు పరిహారమే లేదని చెప్పిన అధికారులు ఆ తర్వాత ఏడాది క్రితమే నిర్మించిన వాటికి పరిహారం చెల్లించాలని ఎలా పేర్కొన్నారో వారికే తెలియాలి. ఇంటి నెంబర్ 2-52 శ్రీ వేణుగోపాలస్వామి గుడికి చెందిన ధర్మశాల. ఈ ధర్మశాల కాస్త యశోద అనే ఆమె పేరిట ఇల్లుగా మారింది. 11.64 లక్షల పరిహారం చెల్లించారు. 8-9 నెంబర్ గల ఇల్లు చిన్న హన్మంత రావు అనే వ్యక్తికి చెందినది. ఈ ఇల్లు శిథిలమైనదిగా పేర్కొంటూ గ్రామ పంచాయతీ రికార్డులు ఉన్నాయి. పరిహారం కోసం పాస్ చేసిన అవార్డులో దీనిని 1971లో నిర్మించారని పేర్కొంటూ 12 లక్షల 60 వేల రూపాయలు చెల్లించారు. 2005 వరకు ఇంటి పన్ను చెల్లించినట్లు రికార్డుల్లో చూపి దీనికి పరిహారం చెల్లింపునకు రికార్డు తయారు చేశారు. 9-82 నెంబర్ గల ఇల్లుపై శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తికి 15 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించి ఆ తర్వాత అదే ఇంటి నెంబర్‌కు రెండు బై నెంబర్లు వేసి ఒక మహిళ పేరిట అవార్డు పాస్ చేసి 70 లక్షల రూపాయలు చెల్లించేందుకు రంగం సిద్ధమయింది. 9-98 నెంబర్ ఇంటికి కూడా రెండు అదనంగా బై నెంబర్లు వేసి ఇద్దరి పేరిట 50 లక్షల రూపాయలు చెల్లించాలని అంచనాలు సిద్ధమయ్యాయి. 772 సర్వే నెంబర్‌లో పశువుల కొట్టం ఉండగా సత్యనారాయణ రెడ్డి, రాంరెడ్డి అనే వారి పేరిట 26 లక్షల 66 వేల రూపాయలు చెల్లించేందకు వీలుగా అంచనాలు సిద్ధం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. 3-38 నెంబర్‌పై ఉన్న ఇంటికి కూడా ఇదివరకే పరిహారం చెల్లించగా అదే ఇంటిపై మరో వ్యక్తి పేరిట 16 లక్షల రూపాయలు చెల్లించారని గ్రామంలో ప్రచారం జరుగుతోంది. 9-90 నెంబర్‌తో ఉన్న పశువుల కొట్టానికి 90/1, 2, 3 నెంబర్లతో నాలుగు ఇళ్లు సృష్టించి 50 లక్షల పరిహారం స్వాహా చేశారు. గ్రామంలోని 150 ఇళ్ల పేరిట కోట్ల రూపాయలు అక్రమంగా పరిహారం పేరిట చెల్లిస్తున్నారని గతంలో సీపీఐ జిల్లా కలెక్టర్‌కు, అలాగే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేయగా తూతూ మంత్రంగా విచారణలు జరిపి పరిహారం చెల్లించేందుకు కాలయాపన చేశారు. అక్రమాలకు మాత్రం తెరదించలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ గ్రామంలోనే కాకుండా పలు ముంపు గ్రామాల్లో ఇలాంటి అక్రమ దందాలు అధికారుల అండదండలతో జరిగాయని, మిడ్ మానేరు ముంపులో ప్రజల భూములు, ఇళ్లే కాకుండా ప్రభుత్వ సొమ్ములు కూడా మునిగిపోయాయని గ్రామాల్లో ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించి అక్రమాలకు కారకులైన అధికారులు, దళారులను శిక్షించాలని వారు కోరుతున్నారు.



నేతి రాధమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి

నేతి విద్యాసాగర్‌కు స్పీకర్ పరామర్శ

చెరుకుపల్లి(కేతేపల్లి), జనవరి 16: మాతృ వియోగంలో ఉన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌ను సోమవారం అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి పరామర్శించారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లిలో గల నేతి ఇంటికి వెళ్ళిన స్పీకర్ మధుసూదనాచారి నేతి విద్యాసాగర్ తల్లి రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కళాశాల స్థలం కబ్జా చేస్తే వదిలేది లేదు

శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్‌అలీ



కామారెడ్డి, జనవరి 16: కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆట స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్న వారి వెనుక ఏ పార్టీ నాయకులు ఉన్నా వదిలేది లేదని.. ఎన్ని పోరాటాలైనా చేసి కళాశాల ఆస్తులను రక్షిస్తామని శాసనమండలి ప్రతిపక్షనేత షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. మంగళవారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో కళాశాల ఆట స్థలం కబ్జాను అడ్డుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ 50 ఏళ్లుగా కళాశాల మైదానంగా ఉన్న స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. ఘటనకు నిరసనగా ఈ నెల 20న కామారెడ్డి బంద్‌కు పిలుపునిస్తున్నట్టు షబ్బీర్ అలీ తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంగలి హక్కుల పోరాట సమితి నాయకులు

23న నాయీ బ్రాహ్మణ సమితి ఆవిర్భావ సభ

హైదరాబాద్, జనవరి 16: నాయీ బ్రాహ్మణులు పేదరికంలో ఉన్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కరించడానికి తెలంగాణ నాయీ బ్రాహ్మణ హక్కుల పోరాట సమితి అనే వేదికను ఏర్పాటు చేశామని సమితి చైర్మన్ మహేష్ చంద్ర తెలిపారు. మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి ప్రతినిధులతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామాల్లో ఉన్న మంగలిలు దయనీయ స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకునేందుకు ఈ వేదిక కృషి చేస్తుందన్నారు. ఈనెల 23న రవీంద్రభారతిలో జరగనున్న నాయీ బ్రాహ్మణ హక్కుల పోరాట సమితి ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా మంత్రులు ఈటెల రాజేందర్, జోగురామన్న, ఎంపీ వినోద్‌కుమార్, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లను ఆహ్వానించినట్లు తెలిపారు. అనంతరం సమితి ప్రతినిధులతో కలిసి ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆరుగురు కమీషన్ వ్యాపారుల లైసెన్సులు రద్దు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో చర్య

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 16: ఖమ్మం వ్యవసాయ మార్కెట్లోని ఆరుగురు కమీషన్ వ్యాపారులపై మార్కెట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. మంగళవారం వారి లైసెన్స్‌లను రద్దుచేశారు. గతంలో మార్కెట్‌లో వ్యాపారుల దోపిడీపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన వరుస కథనాలతో అధికారులు చర్యలు ప్రారంభించారు. రైతుల వద్ద అధిక కమీషన్, ఖాళీ సంచుల ధరపై కమీషన్, తక్ పట్టీలు ఇవ్వకపోవడంపై మార్కెట్ ఇన్‌చార్జ్, జిల్లా జాయింట్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వారి లైసెన్స్‌లు రద్దు చేశారు.

మన జైళ్లు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

ఇక్కడి సంస్కరణల అమలుపై సిద్ధమవుతున్న నివేదిక

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జైళ్ల శాఖ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలువబోతుంది. ఇక్కడ జైళ్లలో అమలులో ఉన్న సంస్కరణలను ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు త్వరలో పాటించబోతున్నాయి. అందుకు సంబంధించిన తెలంగాణ జైళ్ల శాఖ సంస్కరణల నివేదికను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(బీపీఆర్‌డీ) సిద్ధం చేస్తోంది. నెల రోజుల్లో ఆ నివేదికను 'బెస్ట్ ప్రాక్టీసెస్'గా రాష్ట్రాల జైళ్ల శాఖలకు పంపనుంది. నివేదిక రూపకల్పనలో భాగంగా జైళ్ల శాఖ పనితీరును పరిశీలించడానికి బీపీఆర్‌డీ డీఐజీ కేబీ వందన చంచల్‌గూడ జైలును మంగళవారం సందర్శించారు. ఖైదీల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రాణం తీసిన భూ తగాదాలు

సూర్యాపేట, జగిత్యాల జిల్లాల్లో ఇద్దరి హత్య

మోతె/జగిత్యాల రూరల్, జనవరి 16: భూ తగాదాలు ప్రాణాలను బలిగొన్నాయి. పండుగ పూట ఇద్దరి హత్యకు దారితీశాయి. పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మోతె మండలం హుస్సేనాబాదకు చెందిన కాటేపల్లి చిన వెంకన్న(60)కు ఉన్న వ్యవసాయ భూమి గెట్టును ఆనుకొని కొమ్ము లక్ష్మయ్య తల్లి యలమంచమ్మ పేరుతో కొంత భూమి ఉన్నది. ఆ భూమి వెంబడి పోరంబోకు భూమి కొంత ఉండడంతో, దారి కోసం మూడేళ్ల క్రితం కొమ్ము లక్ష్మయ్య నుంచి గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో కొనుగోలు చేసి కాగితాలను రాసుకున్నారు. ఇటీవలే చిన్న వెంకన్న కుమారుడు సైదులు పోరంబోకు భూమిని కాకుండా యలమంచమ్మ పేరు మీద ఉన్న పట్టా భూమిని తన పేరిట పట్టా చేసుకున్నాడు. భూ రికార్డుల శుద్ధీకరణ సమయంలో యలమంచమ్మ తన పట్టాదారు పాసు పుస్తకంతో దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లింది. ఆమె పేరు మీద భూమి లేదని, దానిని కాటేపల్లి సైదులుపై మార్చివేశారని అధికారులు చెప్పారు. దీంతో యలమంచమ్మ, సైదులు కుటుంబ సభ్యుల మధ్య అక్కడే ఘర్షణ జరిగింది. ఇరువురికి సంబంధించిన పెద్ద మనుషులు మాట్లాడుకుని రెవెన్యూ అధికారులు తప్పుగా మార్చారని, తిరిగి యలమంచమ్మ పేరుపై రిజిస్ట్రేషన్ చేస్తామని మోతె పోలీస్ స్టేషన్‌లోనే ఒప్పందం కుదిరింది. సోమవారం చిన్న వెంకన్న ఇదే భూమి వద్ద పొలాన్ని కరిగట్టు చేస్తుండగా, కొమ్ము లక్ష్మయ్య వెంకన్నను గొడ్డలితో నరికి పరారయ్యాడు. చికిత్స పొందుతూ వెంకన్న మంగళవారం మృతి చెందాడు. జగిత్యాల జిల్లా అనంతారంలో చిలువేరి పోశెట్టికి ఇద్దరు కుమారులు. పెద్దవాడు రాయమల్లు(40), చిన్న కుమారుడు మహేష్. తండ్రి పోశెట్టి పేరిట ఉన్న ఎకరం భూమికి సంబంధించి వారి మధ్య తరచూ వివాదం జరుగుతుండేది. భూమి పంపకం విషయంలో సోమవారం ముగ్గురి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తులైన తండ్రి పోశెట్టి, తమ్ముడు మహేష్.. రాయమల్లుపై గొడ్డలి కామతో దాడి చేశారు. రాయమల్లు తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.

కత్తితో అల్లుడి వీరంగం

భార్య, అత్త, మామలకు గాయాలు



నిందితున్ని తాళ్లతో కట్టి తీసుకువస్తున్న స్థానికులు

కోటపల్లి, జనవరి 16: తన భార్యను కాపురానికి పంపడం లేదంటూ ఓ యువకుడు వీరంగం సృష్టించాడు. కత్తితో భార్యతో పాటు అత్తమామలపై దాడి చేశాడు. బాధితుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం వేమనపల్లికి చెందిన గాండ్లశంకరయ్య, లక్ష్మి దంపతుల కూతురైన సుమలతకు మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలోని బోరికి చెందిన సూర్ల లక్ష్మణ్‌తో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. పిల్లలు పుట్టాక భార్యాభర్తల మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. దీంతో రెండేళ్ల క్రితం సుమలత పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లింది. ఆమెను కాపురానికి పంపాలంటూ లక్ష్మణ్, పలుమార్లు పంచాయితీలు పెట్టించాడు. మంగళవారం వేమనపల్లికి వచ్చిన లక్ష్మణ్ తన భార్యను పంపాలంటూ మామతో గొడవ పడ్డాడు. ఆయన ఒప్పుకోకపోవడంతో లక్ష్మణ్ కత్తితో శంకరయ్యను కడుపులో పొడిచాడు. అడ్డు వచ్చిన అత్త లక్ష్మి, భార్య సుమలతపైనా దాడి చేశాడు. లక్ష్మణ్‌ను స్థానికులు పట్టుకుని, పోలీసులకు అప్పగించారు.

పర్యాటకులపై దాడి

కొల్లూరు హట్స్ నిర్వాహకుల అనుచరుల వీరంగం



పర్యాటకులను కొడుతున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 16: సంక్రాంతి పండుగ రోజున విహారం కోసం వెళ్లిన ఓ పర్యాటక బృందంపై కొల్లూరు హట్స్ నిర్వాహకుల అనుచరులు విచక్షణా రహితంగా దాడి చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, ఖమ్మానికి చెందిన 21 మంది సభ్యుల బృందం 14న తూర్పుగోదావరి జిల్లా వరరామచంద్రాపురం మండలంలోని పర్యాటక ప్రాంతమైన హట్స్‌కు వెళ్లారు. సోమవారం మధ్యాహ్నభోజన సమయంలో వీరికి సమీపంలోనే ఉన్న మరో బృందం వారు భోజనం బాగోలేదని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో హైదరాబాద్, ఖమ్మం పర్యాటకులు అక్కడికి వెళ్లగా తమతో వాగ్వాదానికి దిగింది వీరేనని భ్రమించి నిర్వాహకుల అనుచరులు దాడికి దిగారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఇసుక దిబ్బల్లో పరుగులు తీశామని నిర్వాహకుల చేతిలో దెబ్బలు తిన్నవారు పేర్కొన్నారు. ఈ సమయంలో తమపై జరుగుతున్న దాడిని ఆపాలని ప్రయత్నించిన ఒకరి మెడలోని బంగారు గొలుసును సైతం లాక్కొన్నారని, తమ బంధువు జేబులోని రూ.మూడు వేలు తీసుకున్నారని వాపోయారు. ఈవిధంగా చేస్తే పర్యాటకులు ఎలా వస్తారని ప్రశ్నించారు. తాము స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేద్దామని భావించగా పిల్లలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే అక్కడి నుంచి వెళ్ళిపోదామని ఏడుస్తుండడంతో రాత్రి సమయంలో బిక్కుబిక్కుమంటు భద్రాచలం వచ్చామని పేర్కొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



నరేష్(ఫైల్)

రేగొండ, జనవరి 16: అప్పుల బాధతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రాయపల్లికి చెందిన దాట్ల నరేష్(30) అనే కౌలు రైతు సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నరేష్ తన భూమితో పాటు రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిరప సాగు చేస్తున్నాడు. సాగులో నష్టపోయి రూ.6లక్షల వరకు అప్పులయ్యాయి. దీంతో ఆదివారం రాత్రి ఇంట్లో పురుగు మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెద్దేముల్/బంట్వారం: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కోట్‌పల్లి మండలం ఇందోల్‌కు చెందిన మాణిక్‌రెడ్డి(55) సోమవారం పొలం వద్ద విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినందున తీగలు సరిచేసే ప్రయత్నం చేశాడు. దీంతో విద్యుదాఘాతం జరిగి అక్కడికక్కడే మృతి చెందారు. మంత్రి మహేందర్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాణిక్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మొసలిని బంధించిన గ్రామస్థులు

కొత్తకోట(పెద్దమందడి), జనవరి 16: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామస్థులు మంగళవారం మొసలిని బంధించారు. గ్రామ సమీపంలోని సవుట చెరువు బాటలో సంచరిస్తున్న మొసలిని మూకుమ్మడిగా దాడి చేసి తాడుతో బంధించారు. అటవీ శాఖ అధికారులు వచ్చి మొసలిని మహబూబ్‌నగర్‌కు తరలించారు.



గ్రామంలో బంధించబడిన మొసలి

ధర్మపేట బ్రిడ్జిపై మావోయిస్టుల మరోదాడి

దుమ్ముగూడెం జనవరి 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ధర్మపేట లోలెవల్ బ్రిడ్జిని మావోయిస్టులు మరో మారు పేల్చివేశారు. డిసెంబరు 27 రాత్రి ఐఈడీ ఉపయోగించి పేల్చివేయగా బ్రిడ్జికి స్వల్పంగా నష్టం వాటిల్లింది. తాజాగా 14వ తేదీ రాత్రి తొమ్మిది గంటల సమయంలో మరో మారు ఐఈడీని ఉపయోగించి బ్రిడ్జిని పేల్చివేశారు. దీంతో బ్రిడ్జి బాగా దెబ్బతినడంతో తేలికపాటి మినహా భారీ వాహనాలు ప్రయాణించే అవకాశం లేకుండా పోయింది. బ్రిడ్జిపై సీఆర్‌పీఎఫ్ బలగాలు తాత్కాలిక మరమ్మతులను ప్రారంభించినట్లు సమాచారం.



ధ్వంసమైన లోలెవల్ బ్రిడ్జి

భార్యను చంపి భర్త ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి, జనవరి 16: అనుమానం పెనుభూతమై భార్యను హత్య చేశాడు ఓ భర్త. ఈ ఘటన మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగింది. గువ్వలగూడెం గ్రామానికి చెందిన మాతంగి గంగాధర్‌కు కొండమీది నవీన(23)కు 2013లో వివాహమైంది. కొంతకాలం సవ్యంగా సాగిన వారి కాపురంలో అనుమాన భూతం ప్రవేశించింది. నవీనకు మరో వ్యక్తితో సంబంధం ఉందని భర్త అనుమానించేవాడని, ఈ విషయంలోనే ఇద్దరి మధ్య గొడవలు జరిగేవని గ్రామస్థులు తెలిపారు. గొడవలు ముదరటంతో మంగళవారం నవీనను నేలకొండపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం వెనుక ఉన్న ముళ్ల పొదల్లోకి తీసుకెళ్లి చున్నీతో గొంతుబిగించి చంపాడని తెలుస్తోంది. అనంతరం గంగాధర్ గుళికలను తాగాడు. తాను గుళికలు తాగానని, భార్యను చంపానని దారిన పోయే వ్యక్తులతో గంగాధర్ చెప్పినట్టు సమాచారం. పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న గంగాధర్‌ను ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఆదర్శం.. ఆ వృద్ధుడి దాతృత్వం

31 మంది యువతులకు రూ.1.55లక్షల సాయం

మహబూబాబాద్ టౌన్, జనవరి 16: డబ్బుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రస్తుత సమాజంలో అక్కడక్కడా పేదలకు సాయం చేస్తున్న చేతులు కూడ కన్పిస్తున్నాయి. రక్త సంబంధీకులు దూరం కావడంతో ఓ వృద్ధుడు తనకున్న దాంట్లో కొంత ఇతరులకు సాయం చేశాడు. 31మంది అవివాహిత యువతులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.1.55లక్షల నగదును అందించాడు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహబూబాబాద్‌లోని రామన్నపేట కాలనీలో 'మా ఇంట్లో పండుగ' పేరిట ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బాల్‌సింగ్ ఆదర్శంగా నిలిచాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండలం తుంగారం గ్రామానికి చెందిన గుగులోతు బాల్‌సింగ్ వీరమ్మ దంపతులు 35 సంవత్సరాల క్రితం మహబూబాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. వారికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం. ఓ కుమార్తె మృతి చెందగా.. కుమారుడు, కూతురుకు వివాహం జరిపించారు. కొంత కాలం పెంకు కార్మికుడిగా, కూరగాయల వ్యాపారిగా పని చేసిన బాల్‌సింగ్ కొంతడబ్బును సంపాదించారు. కుమారుడికి 28 ఏళ్ల క్రితం వివాహం జరిపించగా కాజీపేటలో స్థిరపడ్డాడు. తర్వాత కుమార్తె, కుమారుడు తల్లిదండ్రుల వద్దకు రావడమే మరిచారు. 15ఏళ్ల క్రితం వీరమ్మ కిందపడి మంచం పట్టడంతో బాల్‌సింగ్ ఆమెకు సేవలు చేస్తూ వృద్ధాప్యాన్ని గడుపుతున్నాడు. ఇటీవల ఆమె చనిపోయింది. అప్పటి నుంచి ఒంటిరిగా ఉంటున్న ఎనభై ఏళ్ల వృద్ధుడు బాల్‌సింగ్ తనపని తాను చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. అనాథగా మిగిలానని.. ఇక తనకు డబ్బు ఎందుకు అనుకున్నాడేమో! పేదవాడికి సాయం చేయాలనే సంకల్పంతో తన ఇంటిని విక్రయించాడు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'మా ఇంట్లో పండుగ పేరిట' కార్యక్రమాన్ని నిర్వహించి, కాలనీ వాసులందరికీ భోజనాలు వడ్డించాడు. డీఎస్పీ నరేష్‌కుమార్, మునిసిపల్ చైర్‌పర్సన్ ఉమ చేతుల మీదుగా 31 మంది యువతులకు ఒక్కొరికి రూ.5వేల చొప్పున రూ.లక్ష 55 వేలను అందజేశారు.



రామన్నపేట కాలనీలో అవివాహిత యువతులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బాల్‌సింగ్

చిట్ ఫండ్ పేరుతో మోసం

రూ.1.39 కోట్లకు ఐపీ దాఖలు

ఇల్లెందు, జనవరి 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ప్రైవేట్ చిట్ ఫండ్‌లు నిర్వహిస్తున్న లింగాల అలీష అలియాస్ చిట్టెమ్మ రూ.1.39 కోట్లకు ఐపీ దాఖలు చేసింది. బాధితుల కథనం ప్రకారం. సింగరేణిలో ఉద్యోగం చేస్తూ ఇటీవలే ఉద్యోగ విరమణ చేసిన లింగాల ఆదాం సతీమణి కొన్నేళ్లుగా చిట్టీలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో చిట్ ఫండ్ వ్యాపారంలో నష్టాలు వచ్చాయంటూ ఆమె సంగారెడ్డి జిల్లా కోర్టులో రూ.1.39 కోట్లకు ఐపీ దాఖలు చేసింది. దీంతో న్యాయస్థానం 53 మంది చిట్ సభ్యులకు నోటీసులు జారీచేసింది. ఈ పరిణామంతో బాధితులు లబోదిబోమంటున్నారు. చిట్‌ఫండ్‌లే కాక అనేక మంది సభ్యుల నుంచి మరో రెండు కోట్ల మేర అప్పులు కూడా తీసుకుందని పలువురు బాధితులు వాపోయారు. తమకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.

ఇంటర్వ్యూలో స్ట్రెంత్స్

మీ బలాన్ని నిజంగా గుర్తించారా?



ప్రతి ఒక్కరిలో ఏదో ఒక బలం ఉంటుంది. అదే మనిషిని ముందుకు నడిపిస్తుంది. జీవితంలో ప్రతి దశలోనూ దాని ప్రభావం కూడా ఉంటుంది. కెరీర్‌కు వర్తిస్తుంది. అయితే, ఇంటర్వ్యూలో మీ బలాలు లేదా శక్తిసామర్థ్యాలు ఏమిటి అని అడిగితే సమాధానం చెప్పడం మాత్రం సులువు కాదు. అసలు ఆ ప్రశ్నకు జవాబు చెప్పాలంటే మన సామర్థ్యాలు ఏమిటో మనకు తెలియాలి.

ఏ స్థాయి ఉద్యోగానికైనా నిర్వహించే ఇంటర్వ్యూలో సాధారణంగా అడిగే ప్రశ్నల్లో ఒకటి అభ్యర్థి సామర్థ్యాలు ఏమిటి అని. ఈ ప్రశ్న అడగడం ద్వారా ఆ వ్యక్తి తమకు ఏ మేరకు అక్కరకు వస్తాడో ఇంటర్వ్యూయర్ అంచనా వేస్తాడు. ప్రత్యేకించి ఒక పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో బలాల రీత్యా ఎవరు మెరుగు అన్నది కూడా తెల్సుకునేందుకు ఈ ప్రశ్న ఉపయోగపడుతుంది. అందువల్ల ఇంటర్వ్యూకు వెళ్ళే ప్రతి అభ్యర్థి ఈ ప్రశ్నకు సమాధాన ఇచ్చేందుకు ప్రిపేర్ కావాల్సిందే. అర్హతల్లో భాగంగా అధ్యయనం చేసిన అంశాలు, నేర్చుకున్న నైపుణ్యాలు, బృందంలో సభ్యుడిగా ఆ వ్యక్తి అనుభవాలు... ఇలా ప్రతిదీ ఒక బలంగా మారే అవకాశం ఉంది. ఆ బలం పరిశ్రమలో తను నిర్వర్తించబోయే విధులకు ఏ విధంగా ఉపయోగ పడతాయో కూడా ఇంటర్వ్యూలో పరిశీలించవచ్చు.

సాధారణంగా చేసే తప్పులు: మిమ్మల్ని మీరు మార్కెట్ చేసుకోవడం అంటే నేను సరైన అభ్యర్థిని అని చెప్పుకొనేందుకు ఉపకరించే ప్రశ్న ఇది. అయితే ఎక్కువ మందికి తమ గురించి తమకే తెలియదు. దాంతో తమ బలాన్ని సరైన పద్ధతిలో చెప్పకోలేక చతికిలపడుతూ ఉంటారు. ఒకరకంగా ఆత్మహత్యసదృశానికి పాల్పడుతుంటారు. ఉదాహరణకు...

- ఎక్కువ మంది అభ్యర్థులు తమ బలాలను విశ్లేషించుకోరు. కోరుకుంటున్న పొజిషన్‌కు అవీ అవసరమేనని భావించరు. సంబంధిత విషయంలో సలహా కూడా తీసుకోరు.
- కొంతమంది కనీసం తమ గురించి కనీసంగా కూడా చెప్పుకోలేని నమ్రత కలిగి ఉంటారు. అంతర్ముఖులై ఉండటం కొంతవరకు దీనికి కారణం. దాంతో తమను తాము సరిగ్గా మార్కెట్ చేసుకోలేరు. తమకు సంబంధించి సామర్థ్యాలు లేదంటే బలాలను కూడా తెలుపుకోలేని పరిస్థితిలో ఉండి ఇబ్బంది పడుతుంటారు.
- మరికొంత మంది అనవసర విషయాలను తమ బలాలుగా ప్రస్తావిస్తుంటారు. సరిగ్గా ఆ పొరపాటు అభ్యర్థిని ఇక్కట్లపాల్జేస్తుంది. ఇంటర్వ్యూలో మైనస్ మార్కువైపు తీసుకెళుతుంది. సమయానుగుణంగా సామర్థ్యాలను వ్యక్తం చేయలేకపోవడంతో వ్యతిరేక ఫలితమూ ఎదురవుతుంది.
- అసలు తప్పులు దొర్లకుండా బలాలను వ్యక్తపర్చాలంటే కొంత శిక్షణ మరికొంత సన్నద్ధత చాలా అవసరం. అసలు మనకున్న బలాలు ఏవిటి అన్నవి గుర్తించడం మొదట చేయాల్సిన పని.
- ఈ క్రమంలో మొదట కుదురుగా ఒక చోట కూర్చుని కనీసం పదింటిని గుర్తించి రాసుకోవాలి. అవి కాస్త క్రియేటివ్‌గా ఉండాలి. మొదట అన్నింటినీ రాసుకోవాలి. ఇదంతా పక్కాగా జరగాలంటే బుర్రకు బాగా పదునుపెట్టాలి. అంటే మేధోమధనం జరగాలి.
- అనుభవం అంటే సాఫ్ట్‌వేర్ లేదంటే, ప్రత్యేకించి నిర్వహించిన టాస్క్, పరిశ్రమలో సాధించిన అనుభవం, వెళ్ళిన కంపెనీ ప్రొడక్ట్‌లతో సామీప్యం ఉన్న వాటితో అనుభవం, క్లయింట్స్ సంబంధిత ట్రాక్ రికార్డ్ వస్తాయి.
- టాలెంట్స్ కిందికి కోరుకున్న లాంగ్వేజ్‌లో ప్రోగ్రామింగ్, ప్రతిపాదనలు రాయడం, విడ్జెట్స్ అమ్మకం, కేసుల లిటిగేషన్, ఈవెంట్ల నిర్వహణ, మేండరిన్ నుంచి అనువాదం వంటివి.
- సాఫ్ట్‌స్కిల్స్‌లో భాగంగా ప్రోబ్లమ్ సాల్వింగ్, ప్రభావపర్చడం, టీమ్ బిల్డింగ్, నెగోషియేషన్, మేనేజింగ్ తదితరాల్లో సామర్థ్యాలు
- జాబ్‌కు తగ్గట్టు అర్హతలు, డిగ్రీలు, సర్టిఫికేషన్లు, సెమినార్ల నిర్వహణ, మెంటారింగ్, ఇంటర్న్‌షిప్స్ వంటివి ఉంటాయి.
- అలాగే పర్సనాలిటీకి సంబంధించి సానుకూల లక్షణాలు, వ్యక్తిగత సామర్థ్యాలు తదితరాలన్నింటినీ కలగలుపుకోవాలి.

ఫోకస్: మొదట మన బలాలు అన్నింటినీ రాసుకోవాలి. ఇప్పుడు కనీసం ముఖ్యమైన అయిదింటిని గుర్తించాలి. బాగా చర్చించడానికి సౌకర్యంగా ఉండేవి చూసుకోవాలి.

- మీరు బలం అనుకున్న వాటిలో కనీసం ఒకటి తీసుకోండి. ఆ విషయాన్ని ఇంటర్వ్యూలో ఎలా వెల్లడించాలన్నది ఉదాహరణగా ప్రాక్టీస్ చేయండి. మీ అనుభవంలో భాగంగా ఆ బలం ఎలా ఉపయోగపడిందీ తెలియజేస్తూ వివరించండి. మీ బలాన్ని ఎంత బలంగా చెప్పారన్నది మీకుగా మీరు అంచనా వేసుకోండి. అదే సమయంలో లోతుగా విశ్లేషించుకుని చెప్పే తీరును మెరుగుపర్చుకోండి. ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌లో ఇది కూడా ఒకటని గుర్తించండి.

సరైన బలాల గుర్తింపు

- **కచ్చితత్వం:** నిజంగా మీరు బలం అనుకుంటున్న వాటిని గుర్తించండి. ఏ జాబ్ కోసం ఇంటర్వ్యూకి వెళుతున్నారో దానికి నప్పే బలాలను ఎంచుకోండి. వృత్తిపరమైన బలం కావాలి. సరైన లేదంటే అందులో కచ్చితత్వం కలిసి ఉన్నప్పుడు ఇంటర్వ్యూయర్‌ని తప్పక ఆకట్టుకుంటుంది.
- **తగినదై ఉండాలి:** ఇంతకు ముందు చెప్పినట్టు మీ బలం జాబ్‌కు సూట్ కావాలి. మీకు బలంగా అనిపించినవి చాలా ఉండొచ్చు. వాటిలో ఇప్పుడు ఇంటర్వ్యూకు వెళుతున్నజాబ్‌కు తగినదై ఉండాలి.
- **నిర్దుష్టంగా:** సంబంధాలను కలుపుకొనే లేదంటే ఎక్కువ మంది ఎంపిక చేసుకునే నైపుణ్యాలు కొన్ని ఉంటాయి. అవే చెప్పడం అంటే ఇంటర్వ్యూయర్‌ని బోర్ కొట్టించడం తప్ప మరొకటి కాదు. అందువల్ల 90 శాతం మంది ఎంచుకోని, మీకుగా ప్రత్యేకంగా అనిపించింది తీసుకోండి. కొత్తదనం అని అర్థం చేసుకోవద్దు. జాబ్‌కు అనువైనది అయి ఉండాలి. అదే సమయంలో ప్రత్యేకత కలిగినదై ఉండాలి.
- **మరీ మొహమాటం వద్దు:** మీతో పని చేయడం అదృష్టం అన్నట్టు మరీ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాల్సిన పని లేదు. ఉద్యోగం కోసం అనువుగా ఉండటం అంటే సాగిలపడటం అని మాత్రం కాదు.
- **డిమాన్‌స్ట్రేషన్:** ప్రతి బలాన్ని దేనికదిగా విడదీసుకుని ఏది ఏ పోస్టుకు ఉపయోగపడుతుందన్నది తెల్సుకోవాలి. ప్రతి బలం విషయంలో ఒకటి నుంచి రెండు నిమిషాలకు తక్కువ కాకుండా చెప్పుకోగలిగే సామర్థ్యం అలవడాలంటే, ఒకసారి డిమాన్‌స్ట్రేట్ చేసి చూసుకోవాలి. అవసరమైన మెరుగులు దిద్దుకునేందుకు ఆ ప్రక్రియ ఉపకరిస్తుంది.

గవర్నమెంట్ జాబ్స్

ఎన్‌టిపిసి

ఖాళీలు 150

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టిపిసి) - ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 35, మెకానికల్ 55, ఎలక్ట్రానిక్స్ 20, ఇన్‌స్ట్రుమెంటేషన్ 20, మైనింగ్ 20
- అర్హత: కనీసం 65 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: గేట్ 2018 స్కోరు, ఆప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 31
- వెబ్‌సైట్: www.ntpc.co.in

నైవేలీ లిగ్నైట్

ఖాళీలు 150

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్- గ్రాడ్యుయేట్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: మెకానికల్ 50, ఎలక్ట్రికల్ 35, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 10, సివిల్ 20, కంట్రోల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ 20, కంప్యూటర్ 5, మైనింగ్ 10
- అర్హత: సంబంధిత విభాగంలో 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎఎంఐఇ ఉత్తీర్ణులై ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
- ఎంపిక: గేట్ 2018 స్కోరు, షార్ట్ లిస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 27
- వెబ్‌సైట్: www.nlcindia.com

ఐఐటి ఢిల్లీ

ఖాళీలు 64

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) - గ్రూప్ బి & సి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 2, సీనియర్ లైబ్రరీ ఇన్ఫో అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 2, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ 1, కేర్ టేకర్ మేనేజర్ 1, మెస్ మేనేజర్ 5, కేర్ టేకర్ 3, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ 7, అసిస్టెంట్ కేర్ టేకర్ 6, అసిస్టెంట్ మెస్ మేనేజర్ 3, జూనియర్ అసిస్టెంట్ 24, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ 9
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ/ పీజీ/ పీజీ డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 27 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రిటెన్ టెస్ట్, ట్రేడ్ టెస్ట్, కంప్యూటర్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.50
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 30
- వెబ్‌సైట్: www.iitd.ac.in

పవర్ గ్రిడ్

ఖాళీలు 48

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (పీజిసిఐఎల్)- డిప్లొమా/ జూనియర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: డిప్లొమా ట్రైనీలు (ఎలక్ట్రికల్ 40, సివిల్ 5), జూనియర్ ఆఫీసర్ ట్రైనీ (హెచ్ఆర్) 3
- అర్హత: పోస్టును అనుసరించి 70 శాతం మార్కులతో డిప్లొమా (ఎలక్ట్రికల్/ సివిల్)/ 55 శాతం మార్కులతో పీజీ/ పీజీ డిప్లొమా/ ఎంబిఏ (హెచ్ఆర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్/ఎంఎస్‌డబ్ల్యూ) పూర్తిచేసి ఉండాలి
- వయసు: దరఖాస్తు నాటికి 27 ఏళ్లు మించరాదు
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.300
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 25
- వెబ్‌సైట్: www.powergridindia.com

ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్

ఖాళీలు 36

కాన్పూర్‌లోని ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆడియాలజిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- కేంద్రాలవారీ ఖాళీలు: కాన్పూర్ 5, న్యూఢిల్లీ 3, గువహటి 7, చానలాన్(పంజాబ్) 3, జబల్‌పూర్ 3, బెంగళూరు 3, భువనేశ్వర్ 3, కోల్‌కతా 3, ముంబై 3, హైదరాబాద్ 3
- అర్హత: డిగ్రీ/ పీజీ (ఆడియాలజీ & స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ) ఉత్తీర్ణతతోపాటు ఆర్‌సిఐ సెంటర్ రిహాబిలిటేషన్ రిజిస్టర్ లో రిజిస్ట్రేషన్ పొంది ఉండాలి. ఆడియాలజీ టెస్ట్ నిర్వహించడం, హియరింగ్ ఎయిడ్‌లను అమర్చడంలో ఏడాది అనుభవం, స్థానిక భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
- వయసు: జనవరి 1 నాటికి 34 ఏళ్లు మించకూడదు
- కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
- వేతనం: నెలకు రూ.40,000
- రిజిస్టర్డు/ స్పీడ్ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: జనవరి 22
- వెబ్‌సైట్: www.alimco.in

నిట్ కురుక్షేత్ర

ఖాళీలు 36

కురుక్షేత్రలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) - అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 3, మెకానికల్ 1, ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ 1, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 8, కంప్యూటర్ ఇంజనీరింగ్ 5, ఐటి 5, ఫిజిక్స్ 2, మేథ్స్ 2, హ్యూమానిటీస్ & సోషల్ సైన్సెస్ 1, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ 3, కంప్యూటర్ అప్లికేషన్స్ 5
- అర్హత: సంబంధిత విభాగంలో 60 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణతతోపాటు పిహెచ్‌డి కూడా పూర్తిచేసి ఉండాలి. పిహెచ్‌డి తరవాత ఆరేళ్ల అనుభవం ఉండాలి. (అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కనీసం మూడేళ్లు పనిచేసి ఉండాలి)
- దరఖాస్తు ఫీజు: రూ.1000 (దివ్యాంగులకు రూ.500)
- దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 23
- వెబ్‌సైట్: www.nitkkr.ac.in

ప్రైవేట్ జాబ్స్

కోడ్‌బిబ్బర్

- ఉద్యోగం: యూఐ డెవలపర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 4 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: http://www.codebibber.com/career/ui-developer

గిజ్‌బెల్

- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 2 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://gizbel.com/careers/software-engineer#apply-now

ఈంటెక్

- ఉద్యోగం: పైతాన్ డెవలపర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: కనీసం మూడు సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://careers-emtecinc.icims.com/jobs/4647/python-developer/job?mode

అమెరికోస్ టెక్నాలజీస్

- ఉద్యోగం: మొబైల్ యాప్ డెవలపర్
- అర్హత: బిఎస్సీ/ఎమ్మెస్సీ/పిహెచ్‌డి
- అనుభవం: కనీసం మూడు సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: http://www.americostech.com/career.html?id=0

దిక్సూచి

ఆకుపచ్చని పదార్థాల కషాయమే.. పత్రహరితం

టార్గెట్ టెట్/టిఆర్‌టి బయాలజీ

పత్రం అనేది మొక్కలో అత్యంత ముఖ్యమైన భాగం. దీన్నే ఆహార కర్మాగారం అని కూడా అంటారు. కాండం కణుపుల వద్ద పత్రం ఏర్పడుతుంది.

పత్రంలో ప్రధానంగా మూడు భాగాలు ఉంటాయి. అవి.. పత్ర పీఠం, పత్రవృంతం, పత్ర దళం.

- పత్ర పీఠం, పత్రాన్ని కాండానికి అతికించి నీరు, లవణాలు, ఆహార పదార్థాల రవాణాలో సహాయం చేస్తుంది.
- పత్ర పీఠాన్ని పత్ర దళాన్ని కలిపి ఉంచేదే పత్రవృంతం. పత్ర దళం వెడల్పుగా ఉంటుంది. ఇందులో మధ్య ఈనె, పార్శ్వపు ఈనెలు ఉంటాయి. పత్రంలోని ముఖ్యమైన పనులన్నీ పత్రదళంలోనే జరుగుతాయి.
- ఈనెలు, పత్ర దళానికి యాంత్రిక బలాన్ని ఇస్తాయి.
- ఈనెల ఆధారంగా పత్రాలు రెండు రకాలు. అవి.. జాలాకార ఈనెల వ్యాపనం, సమాంతర ఈనెల వ్యాపనం.
- జాలాకార ఈనెల వ్యాపనంలో ఈనెలు జాల వలె అమరి ఉంటాయి. ఉదా: తల్లివేరు వ్యవస్థ ఉన్న మొక్కలు
- సమాంతర ఈనెల వ్యాపనంలో ఈనెలు సమాంతరంగా ఉంటాయి. ఉదా: పీచువేరు వ్యవస్థ ఉన్న మొక్కలు

పత్రం విధులు

పత్రంలోని పత్ర రంధ్రాలు వాయు వినిమయంలో తోడ్పడతాయి. మొక్కల్లో అధికమైన నీరు పత్ర రంధ్రాల ద్వారా బయటకు వెళుతుంది. దీన్ని బాష్పోత్సేకం అంటారు. ఇది కిరణజన్య సంయోగ క్రియ ద్వారా ఆహార పదార్థాలను తయారు చేయడంలో సహాయపడుతుంది. మరి కొన్ని మొక్కల్లో పత్రాలు ఆహారాన్ని నిల్వ చేయడంలో సహాయం చేస్తాయి. ఉదా: అలొవెర. ప్రత్యుత్పత్తిలో కూడా పత్రాలు ప్రముఖపాత్ర వహిస్తాయి. ఉదా: రణపాల (బ్రయోఫైటా)



కిరణజన్య సంయోగక్రియ

సమస్త జీవకోటికి ఆహారం అందించే క్రియగా 'కిరణజన్య సంయోగ క్రియ'ను పిలుస్తారు. ఆకుపచ్చని మొక్కలు సూర్యకాంతి సమక్షంలో సరళ అకర్బన పదార్థాలను సంక్లిష్ట కర్బన అణువులుగా మార్చడమే కిరణజన్య సంయోగక్రియ.

$$6CO_2 + 12\,H_2O \xrightarrow[\text{పత్ర హరితం}]{\text{కాంతి}} C_6H_{12}O_6 + 6H_2O + 6O_2$$

కిరణజన్య సంయోగక్రియలో ఒక కార్బోహైడ్రేట్ అణువు, ఒక అణువు నీరు, ఒక అణువు ఆక్సిజన్ ఉత్పన్నమౌతాయని సి.బి. వాన్‌నైల్ తెలిపారు. నైల్ చెప్పిన దాని ప్రకారం కిరణజన్య సంయోగ క్రియ సమీకరణం

$$CO_2 + 2\,H_2O \xrightarrow[\text{పత్ర హరితం}]{\text{కాంతి}} CH_2O + H_2O + O_2$$

- ఆకులో పిండి పదార్థం ఉందని గుర్తించడానికి అయొడిన్/ బెటాడిన్ ద్రావణాన్ని ఉపయోగిస్తారు.
- కిరణజన్య సంయోగ క్రియకు CO_2 అవసరమని 'ఆకు సగభాగ ప్రయోగం' నిరూపిస్తుంది.
- KOH ద్రావణానికి కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చే గుణం ఉంది. అందుకే ఆకు సగభాగ ప్రయోగం కోసం సీసాలో ఈ ద్రావణాన్ని తీసుకొంటారు.
- కాంతి సమక్షంలో మొక్కలు ఆక్సిజన్ వాయువును విడుదల చేస్తాయని 'ఇంజిన్‌హౌజ్' చేసిన 'హైడ్రిల్లా మొక్క ప్రయోగం' తెలుపుతుంది.
- పిండి పదార్థం ఏర్పడటానికి కాంతి అవసరమని నల్ల కాగితం ప్రయోగం/ లైట్ స్క్రీన్ ప్రయోగం నిరూపిస్తుంది.
- మొక్కల్లోని హరిత రేణువులు (క్లోరోప్లాస్ట్), పత్ర రంధ్రాల్లోని రక్షక కణాల్లోను సంధాయక కణజాలాల్లోను ఉంటాయి.
- క్లోరోప్లాస్ట్‌లో ఉండే ప్రధాన వర్ణద్రవ్యాన్ని క్లోరోఫిల్ అంటారు. ఇందులో మెబషియా పరమాణువు ఉంటుంది. క్లోరోఫిల్ అంటే ఆకుపచ్చని ఆకులు అని అర్థం.

హరిత రేణువు

ఇవి పత్రాల్లో చక్రాభ ఆకృతిలో ఉంటాయి. ఇందులో ప్రధానంగా రెండు భాగాలు ఉంటాయి. అవి.. గ్రానా, స్ట్రోమా. అనేక వర్ణద్రవ్యాలతో కూడిన థైలకాయిడ్ దొంతరల వంటి నిర్మాణాన్ని గ్రానా అంటారు. ఈ దొంతరల మధ్య ద్రవంతో నిండిన భాగాన్ని స్ట్రోమా అంటారు. హరిత రేణువు మూడు త్వచాలతో ఏర్పడి ఉంటుంది.

కిరణజన్య సంయోగక్రియతో క్లోరోప్లాస్ట్‌లో జరిగే సంఘటనలు

- కాంతి శక్తి రసాయన శక్తిగా మారుతుంది
- నీటి అణువు విచ్ఛిత్తి చెందడం
- CO_2 అణువు కార్బన్‌డయాక్సైడ్‌గా క్షయకరణం చెందుతుంది.

కిరణజన్య సంయోగక్రియ ప్రధానంగా రెండు దశల్లో జరుగుతుంది. అవి.. కాంతి దశ, నిష్కాంతి దశ.

కాంతి చర్య

- ఇది గ్రానా (థైలకాయిడ్)లో జరుగుతుంది.
- ఈ చర్యకు కాంతి అవసరం.
- దీన్నే కాంతి రసాయన దశ అని కూడా పిలుస్తారు
- ఈ చర్యలో అడినోసిన్ ట్రై పాస్ఫేట్ (ఎడిపి), నికొటినమైడ్ అడిక్షన్ డై న్యూక్లియోటైడ్ పాస్ఫేట్ (ఎన్‌ఎడిపిహెచ్)లు అంత్య ఉత్పన్నాలుగా విడుదల వుతాయి. వీటినే 'శక్తి గ్రాహకాలు' అని కూడా అంటారు.
- ఈ కాంతి చర్యలో ప్రధానంగా మూడు సోపానాలు ఉంటాయి.

మొదటి సోపానం: కాంతి శక్తి, క్లోరోఫిల్‌ను బహిర్గతం చేసినపుడు ఫోటాన్‌లను శోషించి క్రియావంతమవుతుంది. అంటే కాంతి శక్తి ఫోటాన్‌ల రూపంలో ప్రవహిస్తుంది.

రెండో సోపానం: నీటి అణువు హైడ్రోజన్ (H^+), హైడ్రాక్సిల్ (OH^-) అయాన్‌లుగా విచ్ఛిన్నమవడానికి కాంతి శక్తి వినియోగమవుతుంది.

$$H_2O \longrightarrow H^+ + OH^-$$

ఈ చర్యనే కాంతి విశ్లేషణ చర్య అంటారు. 'ఫోటో' అంటే కాంతి. లైసిస్ అంటే 'విచ్ఛిత్తి' చేయడం. అంటే కాంతి ద్వారా నీటి అణువు విచ్ఛిత్తి చెందడమని అర్థం. ఈ ప్రక్రియను హిల్ అనే శాస్త్రవేత్త నిరూపించాడు కాబట్టి దీన్ని హిల్ చర్య అని కూడా అంటారు.

మూడో సోపానం: OH^- అయాన్‌లు అనేక వరస చర్యల ద్వారా నీరు, ఆక్సిజన్‌లను ఉత్పత్తి చేస్తాయి. నీరు మొక్క లోపల వినియోగిస్తుంది. ఆక్సిజన్ మాత్రం వాతావరణంలోకి విడుదలవుతుంది.

నిష్కాంతి చర్య

సెకనులో 1000వంతు కంటే తక్కువ వ్యవధి తేడాతోనే కాంతి, నిష్కాంతి చర్యలు జరుగుతాయి. నిష్కాంతి అంటే రాత్రి లేదా చీకటి అని అర్థం. కాబట్టి నిష్కాంతి చర్యకు కాంతి అవసరం లేదు. ఇది స్ట్రోమాలో జరుగుతుంది. కాంతి ఉన్నా లేకపోయినా నిరంతరం ఈ చర్య జరుగుతుంది. కాంతి విశ్లేషణలో ఉత్పత్తి అయిన H^+ అయాన్‌ను ఎన్‌ఎడిపి అనే ప్రత్యేక అణువు స్వీకరించి ఎన్‌ఎడిపిహెచ్‌గా మారుతుంది. ఎన్‌ఎడిపిహెచ్ లోని H^+ అయాన్ CO_2తో కలసి ఎటిపి సహాయంతో 'గ్లూకోజ్'ను ఏర్పరుస్తుంది. ఈ చర్యాంతంలో గ్లూకోజ్, పిండి పదార్థంగా మారుతుంది.

- మొక్కలోని ఆకుపచ్చ భాగంలో మాత్రమే కిరణజన్య సంయోగక్రియ జరుగుతుందని జాన్ ఇంజన్ హౌజ్ అనే శాస్త్రవేత్త ప్రతిపాదించాడు.
- ఆకుల నుంచి ఆకుపచ్చని పదార్థాల కషాయాన్ని వేరు చేసి దానికి పత్రహరితం అని పేరు పెట్టిన శాస్త్రవేత్త పెల్లిటియర్ అండ్ కావన్స్. పత్ర హరితంలో క్లోరోఫిల్ ఎ (నీలి ఆకుపచ్చ వర్ణకం), క్లోరోఫిల్ బి (పసుపు ఆకుపచ్చ వర్ణకం) అనే రెండు రకాల వర్ణ ద్రవ్యాలు ఉంటాయి.
- మొక్క బరువు పెరగడంలో నీరు ప్రధాన పాత్ర పోషిస్తుందని వాన్ హెల్మెంట్ అనే శాస్త్రవేత్త వివరించాడు.
- మొక్క పెరగడానికి గాలి కూడా అత్యవసరమని జోసఫ్ ప్రీస్ట్లీ కనుగొన్నారు.
- ఆక్సిజన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త జోసఫ్ ప్రీస్ట్లీ (1774). ఆక్సిజన్ అని నామకరణం చేసిన వ్యక్తి లావోయిజర్ (1775)



కనుముక్కల నాగేంద్ర బాబు



శృంగార తారకు ట్రంప్ ఎంతిచ్చాడో తెలుసా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాసలీలలు అన్నీ ఇన్నీ కావు. అమ్మాయిలంటే పడి చచ్చే ట్రంప్- గతంలో ఓ శృంగార తార వెంటపడ్డారు. ఆమె పేరు స్టెఫానీ క్లిఫోర్డ్. అమెరికాలో పేరు ఉన్న పెద్ద పోర్న్ స్టార్. ఆమెతో ఒకటి రెండు సార్లు ఆయన తన ప్రేమాయణం కొనసాగించారు. కాలిఫోర్నియాలో 2006లో లేక్ తహో గెస్ట్ హౌస్ వద్ద మూడోసారి కలిశారు. అది కూడా మెలీనియాను మూడో భార్యగా చేసుకున్న ఏడాదిలోగానే! ఈ వ్యవహారాలు చాలా సార్లు బయటకు పొక్కాయి కూడా. అయితే అధ్యక్ష ఎన్నికల రేసులో ఉన్నప్పుడు స్టెఫానీతో రన్‌తానారన్ తనకు ఇబ్బందికరంగా మారుతుందని భయపడ్డారు. తన లాయర్ మైఖేల్ కోహెన్ ద్వారా లక్షా 30 వేల డాలర్లు (దాదాపు 83లక్షల రూపాయలు) ఆమెకు పంపి- 'మన బంధంపై నోరెత్తవద్దు' అని కోరారు. స్టెఫానీ ఆయన చెప్పినట్లే ఆయనతో సెక్స్ బంధంపై మౌనం దాల్చింది. కానీ ఈ చెల్లింపు మాత్రం బయటకు పొక్కింది. ట్రంప్ రసికత వెల గురించి వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. అందులో ఈ వివరాలున్నాయి. ఆగ్రహం చెందిన ట్రంప్ లాయర్ కోహెన్ సదరు పత్రికపై పరువునష్టం దావా వేశారు. పనిలో పనిగా స్టెఫానీ చేత కూడా నోటీసులిప్పించారు.





ఎప్పుడో చనిపోయాడా?!

స్టీఫెన్ హాకింగ్

మనం చూసేది అతని రూపంలో ఉన్న మరొకరు?.. బ్రిటన్, అమెరికాల్లో కొందరి ఊహాకథనాలు

రియల్ హాకింగ్ కాదని రుజువు చేసే ఆరు కారణాలు

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఎప్పుడో మరణించాడా? ప్రస్తుతం మనం చూస్తున్నది ఆయన రూపంలోనే ఉన్న వేరొక వ్యక్తా? లేక మరబొమ్మా? మనం వింటున్న ఆయన గొంతు కూడా ఆయనది కాదా? అవి అడ్వాన్స్‌డ్ కంప్యూటర్‌లో నుంచి వచ్చే శబ్ద తరంగాలా?... అవుననే వాదిస్తున్నారు బ్రిటన్, అమెరికాల్లో కొందరు ప్రముఖ సిద్ధాంతకర్తలు. వారి ఊహ ప్రకారం- స్టీఫెన్ హాకింగ్ 1985లోనే మరణించాడు. తాను రాసిన 'ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' పుస్తక ప్రచురణకు మూడేళ్ల ముందే ఆయన చనిపోయారని, ఆ విషయాన్ని దాచిపెట్టి కొన్ని స్వార్థ శక్తులు ఆయన రూపంలో ఉన్న వ్యక్తిని ప్రతిష్ఠించి- తమ సైంటిఫిక్ ఎజెండాను వ్యాప్తి చేస్తున్నారని ఈ థియరిస్టుల వాదన. దీనికి దన్నుగా చేసే ఆరు కారణాలను వారు విశదీకరిస్తున్నారు.

జీవనకాలం

స్టీఫెన్ హాకింగ్- ఏఎల్ఎస్ (ఎమియోట్రోఫిక్ లేటరల్ స్క్లెరోసిస్) అనే వింత జబ్బుతో బాధపడుతున్నారు. మనిషిని క్రమేణా బలహీనపరిచి- కృశించి పోయేట్లు చేసి- శరీరాకృతిని దెబ్బతీసి-నడవలేని స్థితికి చేర్చే ఓ భయంకర నరాల క్షీణత వ్యాధి ఇది. సాధారణంగా ఇది వచ్చిన వారు నాలుగేళ్లకంటే ఎక్కువ బతకరు. 1963లో ఆయనకీ జబ్బు వచ్చింది. రెండేళ్ల పాటు టెస్టులన్నీ జరిగాయి. మహా అయితే ఆయన 1970ల వరకూ జీవించాలి. కాకపోతే మరి కాస్త.. కానీ హాకింగ్- ఈ జబ్బు వచ్చిన 55 ఏళ్ల తరువాత నేటికీ జీవించే ఉన్నారు. ఈ జనవరి 8నే 77 వ పుట్టినరోజు జరుపుకున్నారు.



వయసు-రూపం

వయసుతో పాటు రూపంలోనూ మార్పు వస్తుంది. కానీ హాకింగ్ ముప్పయ్యేళ్ల కిందటి కంటే ఇపుడే చాలా యంగ్‌గా కనిపిస్తున్నారు. 1982 నాటి ఫొటోలతో 2017 నాటి ఫొటోను గానీ రూపాన్ని గానీ పోలిస్తే -చాలా యవ్వనంతో కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

- వయసుతో పాటు చెవులు క్షీణించవు. మహా అయితే కొంకర్లు తిరుగుతాయి. కానీ హాకింగ్‌కు చెవులు క్షీణించాయి.
- నోటి పళ్ల చిగుళ్లు అరిగి పళ్లు ఊడాలి. కానీ ఆయనకు ఊడలేదు సరికదా.. ఇంకా బలంగా ఉన్నాయి.

- 1965లో ఆయనకు జేన్ వెల్డీ అనే మహిళతో పెళ్లయింది. అప్పటికి ఆయన బాగానే ఉన్నారు. కానీ ఆమె వదిలేశాక- ఆయన తనకు నర్స్‌గా సపర్యలు చేసిన ఎలైన్ మేసన్‌ను పెళ్లి చేసుకున్నారు. ఆ వెడ్డింగ్ డే నాటి రెండు ఫొటోల్లో ఉన్నది కచ్చితంగా ఆయన రూపంలో ఉన్న వేరే వ్యక్తి అని, హాకింగ్ కాదని స్పష్టంగా తెలుస్తోంది.



వాయిస్ సింథసైజర్

ఏఎల్ఎస్ వ్యాధి సంక్రమించి - హాకింగ్ చక్రాల కుర్చీకి పరిమితమయ్యాక- ఆయన వాయిస్ సింథసైజర్‌తో మాత్రమే మాట్లాడగలుగుతున్నారు. కుడిదవడను కదిలిస్తూ- ఎదురుగా ఉన్న అడ్వాన్స్‌డ్ కంప్యూటర్‌లో పదాలను స్కాన్ చేసుకుని- వాటిని పలికితే అవి శబ్దతరంగాలుగా మారి మనకి వినిపిస్తాయి. కానీ ఇది అసాధ్యం. కుడిదవడ కదలికతో మాటలు రావు. వెనక ఎవరో రోబో వాయిస్ వినిపిస్తున్నారు.

ఇదంతా ఎందుకు చేస్తున్నట్లు?

నిజంగా స్టీఫెన్ హాకింగ్ చనిపోయిఉంటే- ఆయన స్థానంలో వేరే వ్యక్తిని పెట్టడమెందుకు? ఇలా ప్రపంచాన్ని నమ్మించడమెందుకు.. అన్న ప్రశ్నలు సహజంగానే వస్తాయి. దీనికి సిద్ధాంతకర్తలు చెప్పేదొకటే.. ప్రపంచాన్ని దేవుడే నడిపిస్తున్నాడన్న వాదనలను కొట్టిపారేసి శాస్త్రబద్ధంగా ఆలోచించేట్లుగా మానవాళికి హితవుచెప్పడానికి ఓ వ్యక్తి కావాలి..ఐన్‌స్టీన్ లాంటి తెలివితేటలున్న హాకింగ్ లాంటి వ్యక్తుల వల్లే అది సాధ్యం. ఈ అనంతవిశ్వంలో మనకి తెలియని అనేక రహస్యాలున్నాయి. వేల గ్రహవ్యవస్థలున్నాయి. వేల సంఖ్యలో సూర్యుళ్లున్నారు. కంటికి కనిపించని అద్భుతాలెన్నో ఉన్నాయి. గ్రహాంతర వాసులున్నారు.. ఇవన్నీ శోధించాలి. సైన్సును నమ్మితేనే ఇది చేయగలం. అందుకే అతన్ని వాడుకుంటున్నారు.. అని!

"గత కొద్ది సంవత్సరాలుగా స్టీఫెన్ హాకింగ్ చెబుతున్న అంశాలు చాలా వరకూ మానవాళిని భయపెట్టేవే. మానవ ప్రపంచం మరో వందేళ్లు మాత్రమే ఉంటుందని, ఆ తర్వాత అంతరిస్తుందని, గ్రహాంతరవాసుల దాడులు పెరిగిపోతాయని.. ఇలా. కృత్రిమ మేధను, డాటా అనలిటిక్స్‌ను కూడా హాకింగ్ సమర్థిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్ కూడా పెరిగిపోతుందంటున్నారు. ఇవన్నీ సైన్స్‌ను నమ్మండి- దేవుణ్ణి కాదు..అని చెప్పడానికే" అని విశ్లేషిస్తున్నారు హాకింగ్ లేరంటూ ప్రచారం చేస్తున్న సిద్ధాంతకర్తలు.



మళ్లీ మళ్లీ ఇది రాని రోజు

తల్లికి పెళ్లి చేసిన కూతురు

అమ్మంటే రెండు అక్షరాల నిస్వార్థమైన ప్రేమ! అమ్మకు ఇవ్వడమే తెలుసు..! జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పిల్లల కోసం ధైర్యంగా నిలబడటమే తెలుసు! అలాంటి అమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. గుండెపోటుతో నాన్న చనిపోవడంతో షాక్‌లోకి వెళ్లిపోయింది. నాన్న పోయిన దుఃఖంలో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిన అమ్మను చూసి కూతురు సన్హితా అగర్వాల్ తట్టుకోలేకపోయింది. అదే సమయంలో ఉద్యోగం కోసం ఆమె గురుగ్రామంకి వెళ్లాల్సివచ్చింది. ఆ సమయంలో అమ్మ గీత ఆరోగ్యం మరింత క్షీణించింది. వీకెండ్స్‌లో రెండు రోజులు వచ్చి వెళ్తున్నా..తన కెరీర్ కోసం అమ్మను ఒంటరిగా వదిలి వెళ్లిపోతున్నానన్న బాధ సన్హితను వెంటాడింది. ఎలాగైనా అమ్మను మామూలు మనిషిని చేసి..ఆమె ముఖంపై మళ్లీ నవ్వు చూడాలనుకుంది. అందుకే ఆమెకు తెలియకుండా మ్యాట్రిమోనియల్ సైట్‌లో ప్రొఫైల్ అప్‌లోడ్ చేసింది. ఆన్‌లైన్ సైట్ ద్వారా 55 ఏళ్ల కేజీ గుప్తా అనే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సన్హితను సంప్రదించారు. 2010లో ఆయన భార్య కేన్సర్‌తో చనిపోయారు. ఆయనకు ఇద్దరు కొడుకులు కూడా ఉన్నారు. సన్హిత చేసిన పనిని ఆమె అమ్మ గీత, అక్క సాక్షి అంగీకరించలేదు. వితంతువుకు మళ్లీ పెళ్లి ఏమిటని సమాజం, బంధువులు నిందిస్తారని వారించారు. కానీ సన్హిత వారి మాటలు వినలేదు. అన్నివిధాలా గుప్తా సరైన మ్యాచ్ అని నచ్చజెప్పింది. గత ఏడాది నవంబరులో గీతా అగర్వాల్‌కు గర్భసంచి తీసెయ్యాలని డాక్టర్లు చెప్పారు. సర్జరీ విషయం తెలుసుకున్న గుప్తా.. హాస్పిటల్‌కి వెళ్లి మూడు రోజులపాటు ఆమెకు సేవలు చేశారు. అప్పుడే ఆయనపై గీతకు నమ్మకం కల్గింది. పెళ్లికి ఒప్పుకొంది. రెండు వైపులా పెళ్లికి అంతా ఒప్పుకోవడంతో సన్హిత ఆనందానికి అవధుల్లేవు. ఆమే దగ్గరుండి పెళ్లి పనులు చూసుకుంది. గతఏడాది డిసెంబరులో అమ్మ గీత, కేజీ గుప్తాలకు పెళ్లి చేసింది. చాలా కాలం తర్వాత అమ్మ ముఖంపై మళ్లీ నవ్వు చూసి పొంగిపోయింది.

– సెంట్రల్ డెస్క్

12 ఏళ్లలో లక్ష కేసుల పరిష్కారం

అలహాబాద్ హైకోర్టు జడ్జి రికార్డు

అలహాబాద్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ అగర్వాల్ చరిత్ర సృష్టించారు. పన్నెండేళ్లలో ఏకంగా లక్ష వ్యాజ్యాలను పరిష్కరించి అభినందనలు అందుకున్నారు. 2005, అక్టోబరు 5న బాధ్యతలు చేపట్టిన ఆయన.. 2018, జనవరి 3న లక్ష కేసుల రికార్డు సొంతం చేసుకున్నారు. వాటిలో 10వేల కేసులను హైకోర్టు లక్నో బెంచ్ న్యాయమూర్తిగా పరిష్కరించారు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం, బద్రికాశ్రమం జ్యోతిష్య పీఠం, శంకరాచార్య వ్యవహారం కూడా ఆ కేసుల్లో ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వబడిలోనే చేర్చాలంటూ 2015లో ఆయన ఉత్తర్వులిచ్చి సంచలనం సృష్టించారు. పన్నెండేళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులైన ఆయన.. 2020 వరకూ జడ్జిగా సేవలందిస్తారు.



అంతర్యామీ.. అలసితి!

తాళ్ళపాకలో పూరిపాక కూడా లేదు

కృతి నీవు...ద్యుతి నీవు.....గతి నీవు... అని వేనవేల సార్లు మొక్కినా ఆ ప్రార్థనకు పాలకులు కరగలేదు... కోనేటిరాయుడు కూడా కొండదిగి కోర్కెలు తీర్చలేదు. పదకవితా పితామహుడి వారసుల కన్నీటి కథ ఎన్నిసార్లు రాసినా వారికి మంచిరోజులు రావడం లేదు.. అన్నమాచార్యుల స్వగ్రామం కడప జిల్లా రాజంపేట దగ్గర్లోని తాళ్లపాక. అయితే ఇప్పుడు తాళ్లపాక వంశీయుల పేరిట ఊరు తప్ప.. ఆ వంశీయులు ఒక్కరు కూడా గ్రామంలో లేరు.. ఆ వంశజులకు ఆ ఊళ్ళో ఒక్క పూరిపాక కూడా లేదు. కేవలం పాడుబడిన ఇంటి పునాదుల వద్ద అన్నమయ్య విగ్రహం మాత్రం దర్శనమిస్తోంది. ఆ వంశీయుల్లో ఒక్కరూ ఆ గ్రామంలో లేకపోయినా తాళ్లపాక అన్నమాచార్యుల నామధేయంతో నిత్య పారాయణం జరుగుతోంది. తాళ్లపాకలో ఎటువంటి జీవనభృతి లేకపోవడంతో ఆ వంశానికి చెందిన 11వ తరం వారంతా తిరుమలకు వెళ్లిపోయారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే- ఉత్తర మాడవీధిలో 12/160 నెంబరులో వారికి గతంలో ఓ ఇల్లుండగా, మాడవీధుల ఆధునికీకరణలో ఆ ఇంటిని కూడా తొలగించేశారు. ఆ ఇంటికి అన్నమాచార్య నిలయం అని పేరు కూడా పెట్టి, విగ్రహం పెట్టి ఆ కుటుంబీకులు ఉండేవారు. వారి విజ్ఞాపనలను టీటీడీ వినలేదు. కేవలం 80 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఊరుకుంది. 11వ తరానికి చెందిన ఈ కుటుంబీకులు హరినారాయణాచార్యులు, సత్యనారాయణాచార్యులు ప్రస్తుతం తిరుమలలో ఉంటూ శ్రీవారి మేలుకొల్పు, ఏకాంతసేవలు నిర్వహిస్తున్నారు. ఆ వంశానికి చెందిన మీనా, సులోచనలు కూడా తిరుమలలో ఉన్నారు. అన్నమయ్య వారసుల్లో సత్యనారాయణాచార్యుల కుమార్తె అన్నమాచార్య ప్రాజెక్టులో గాయనిగా ఉన్నారు. రాఘవాచార్యులు న్యాయవాదిగా హైదరాబాద్‌లో ఉన్నారు.

–రాజంపేట

అన్నమాచార్యుని వంశీయుల వలసబాట

జీవన భృతి లేక ఊరు వదిలిన 11వ తరంవారు

రాగాల ఇంట మూగవేదన

అన్నమయ్య వారసుల్లో 11వ తరానికి చెందిన కృష్ణమాచార్యులకు ఆరుగురు పిల్లలు. పలుకు తేనెల అన్నమయ్య వంశీయులైన ఆరుగురు మూగవారుగా జన్మించడం విధి విచిత్రం. వీరిలో ఇద్దరు చనిపోయారు. ఉన్న నలుగురులో కృష్ణమాచార్యులు, బాలాజీ, రామకృష్ణ, బాల శశిరేఖ మూగవారు. రామకృష్ణ వాటర్ వర్క్స్‌లో ఫిట్టర్‌గా తిరుపతిలో పనిచేస్తుండగా, బాలాజీకి ఏ పనీ లేదు. బాల శశిరేఖ అన్నపై ఆధారపడి జీవనం సాగిస్తోంది. వీరు తిరుచానూరులో ఉన్నారు.



అన్నమయ్య వల్లే మా ఊరికి (తాళ్లపాక) పేరొచ్చింది. కానీ అన్నమయ్యకు స్మృతి చిహ్నం లేదు..వంశీయులకు తాళ్లపాకలో ఇల్లు లేనందున ఆ వంశీయుల్లో ఎవ్వరూ రావడంలేదు. ఇది మమ్మల్ని ఎంతగానో బాధిస్తోంది. వారి కోసం కనీసం ఒక కాలనీలాంటి పది ఇళ్ళను ఏర్పాటు చేస్తే వారు ఇక్కడికి వస్తారు. ప్రభుత్వం లేదా టీటీడీ ఈ విషయమై శ్రద్ధ చూపి వారి స్వగ్రామంలో వారికి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి.

- యోగీశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్, తాళ్లపాక

'టాయ్‌లెట్' దానమే అసలైన దానం

అసోంలో ఐఏఎస్ అధికారి వినూత్న కార్యక్రమం.. ప్రజలు, కార్పొరేట్ల నుంచి విశేష స్పందన

అన్నదానం చేస్తారు.. వస్త్రదానం చేస్తారు.. ధనం కూడా దానం చేస్తారు. కానీ టాయ్‌లెట్‌ని దానం చేసేవారిని చూశారా? చూడాలంటే అసోం వెళ్లాలి.

అసోంలోని జోర్హాట్ డిప్యూటీ కమిషనర్ విరేంద్ర మిట్టల్ 2007 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2016 నుంచి ఆయన స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. జోర్హాట్ జిల్లాలోని ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా 'దాన్ టాయ్‌లెట్' అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. 'మరుగుదొడ్ల నిర్మాణానికి చాలా అడ్డంకులు ఎదురయ్యాయి. 'దేవాలయం ఆత్మను పవిత్రం చేస్తే.. శరీరాన్ని టాయ్‌లెట్ పవిత్రంగా ఉంచుతుందని ప్రజలకు చెప్పాం. పేదలకు టాయ్‌లెట్‌ని దానం చేస్తే అంతకుమించిన దానం మరొకటి లేదని వివరించాం' అని మిట్టల్ వెల్లడించారు. 'దాన్ టాయ్‌లెట్' కార్యక్రమానికి కార్పొరేట్లు స్పందించారు. మధ్యతరగతి ప్రజలు కూడా పెద్ద ఎత్తున విరాళాలు అందించారు. జిల్లాలో ఓ వితంతువుకు మిట్టల్ స్వయంగా టాయ్‌లెట్ దానం చేశారు. ఆయన దారిలో అనేకమంది ప్రభుత్వ అధికారులు, వారి బంధువులు కూడా మరుగుదొడ్లు కట్టించి దానం చేశారు. –సెంట్రల్ డెస్క్





మలుపులెన్ని ఉన్నా గెలుపు నీదేరన్నా

సైకిల్‌పై సర్కారు ఉద్యోగి సవారీ

సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్‌లు అమెరికాలో! కానీ హైదరాబాద్‌కు సైకిల్ మ్యాన్ ఉన్నాడు. రోజూ 40 కిలోమీటర్లు సైకిల్ తొక్కుతాడు. పేరు మన్నెం శ్రీధర్‌రెడ్డి. వయస్సు 40 ఏళ్లు. చేసేది సర్కారు ఉద్యోగం. చిటికేస్తే ఏసీ కారులోనో లేక బైక్‌మీదో ఆఫీస్‌కు వెళ్లవచ్చు. కానీ సొంత ఊరు కోసం ఏదైనా చేయాలన్న తపనతో సైకిల్ అందుకున్నాడు. రోజూ ఎల్బీనగర్ నుంచి మసాబ్‌ట్యాంక్ వరకూ రాను పోను 40 కిలోమీటర్లు సైకిల్ మీదే ప్రయాణిస్తారు. అలా ఆదా చేసిన సొమ్ముతో నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని ప్రజలకు జూట్ బ్యాగులు కొనిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో చెమటోడుస్తున్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్గించడానికి తెలంగాణ అంతటా సైకిల్ యాత్రకు చేపట్టాలని సంకల్పించారు.



బైక్ అంబులెన్స్‌కు నేడు సీఎం ప్రారంభం

- కేసీఆర్ కిట్ వాహనాలు, ప్రాజెక్టు రెక్కలు కార్యక్రమం,
- తూప్రాన్‌లో 50 పడకల ఆస్పత్రినీ ప్రారంభించనున్న కేసీఆర్

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలో అంబులెన్సులు వెళ్లలేని ప్రదేశాలకు వెళ్లి.. అత్యవసర వైద్యసేవలందించే ందుకుగాను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 50 బైక్ అంబులెన్సులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బుధవారం ప్రారంభించనున్నారు. వీటితోపాటు కేసీఆర్ కిట్‌కు సంబంధించి మరో 200 వాహనాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంల కోసం ప్రవేశపెడుతున్న 'ప్రాజెక్టు రెక్కలు' పథకాన్ని కూడా ప్రారంభించబోతున్నారు. అనంతరం తూప్రాన్‌లో 50 పడకల ఆస్పత్రిని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. మొత్తంగా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన నాలుగు కార్యక్రమాల్లో బుధవారం సీఎం పాల్గొననున్నారు. కాగా 108 బైక్ అంబులెన్సులుగా పిలిచే వాహనాలను తొలుత హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ప్రారంభించబోతున్నారు. శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వీటిని నడుపుతారు. ఈ బైక్ అంబులెన్సులో చిన్న ఆక్సిజన్ సిలిండర్, అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉంటాయి. ఇక ప్రాజెక్టు రెక్కలు కార్యక్రమాన్ని జాతీయ ఆరోగ్య మిషన్ సహకారంతో చేపట్టారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే 6500 మంది ఏఎన్ఎంలకు ఈ పథకం కింద ద్విచక్ర వాహనాలను అందజేస్తారు. ఇక కేసీఆర్ కిట్ వాహనాలను గర్భిణులు ఆస్పత్రికి వెళ్లేందుకు ఉచితంగా ఏర్పాటు చేశారు. గర్భస్థ పరీక్షలతోపాటు ప్రసవానికి, ప్రసవానంతరం, ఆ తరువాత శిశువులకు టీకాలు వేయించేందుకు ఇంటివద్ద నుంచే వారిని ఆస్పత్రికి తీసుకెళ్లి, మళ్లీ వారిని ఇంటివద్ద దిగబెట్టేందుకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. ఈ వాహనాల అవసరం ఉన్నవారు 102 కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి రప్పించుకోవచ్చు.

పంచాయతీ విభజన ప్రారంభం!

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. వాటి గుర్తింపు, హద్దుల నిర్ణయం, మ్యాప్‌లు అన్నీ ఈనెల 25వ తేదీకల్లా ప్రభుత్వానికి అందించాలనే ఆదేశం జిల్లా కలెక్టర్లకు జారీ అయింది. ప్రభుత్వం వాటిని పరిశీలించి వెంటనే ఆమోదం తెలుపుతుంది. బిల్లుకు అసెంబ్లీలో చట్టరూపం రాగానే కొత్త పంచాయతీల జాబితా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందుతుంది. ఎన్నికల ప్రక్రియను ఈసీ చేపడుతుంది. కలెక్టర్ల సమావేశంలో సీఎం కేసీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. నిజానికి, కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలోనే అనేక విన్నపాలు అందాయి. వాటన్నిటినీ క్రోడీకరిస్తే సుమారు 4000 వినతులు లెక్కతేలాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 307 వినతులు వచ్చాయి. ఇక, సిరిసిల్ల, గద్వాల వంటి జిల్లాల్లో కొత్త పంచాయతీల సంఖ్య తక్కువే ఉండబోతోంది. ఏజెన్సీ ప్రాంతం ఉన్న జిల్లాల్లో నూతన పంచాయతీలు ఎక్కువగా రానున్నాయి. సాధారణంగా ఒక పంచాయతీని విభజించాలంటే ప్రస్తుత పాలక మండలి నుంచి తీర్మానం తీసుకోవలసి ఉంటుంది. పెద్దఎత్తున కొత్త పంచాయతీలను ఏర్పాటు చేస్తుండడంతో ఈ పద్ధతికి చాలా సమయం పడుతున్నందున.. దీంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వమే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టబోతోంది. పంచాయతీరాజ్ చట్ట సవరణ, కొత్త పంచాయతీల ఏర్పాటు బిల్లు రెండూ వేర్వేరని తెలుస్తోంది. బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల సంఘం పంచాయతీలకు ఎన్నికల ప్రక్రియ మొదలు పెడుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగానే ప్రభుత్వం రిజర్వేషన్లను నిర్ణయించనుంది. ఒక్కో పంచాయతీలో రిజర్వేషన్ రొటేషన్ రెండు టర్మ్‌లకు ఉండాలన్న విషయమ్మై ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.





ప్రగతి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, సీఎస్ ఎస్పీ సింగ్. సమావేశానికి హాజరైన కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు

రెవెన్యూలోకి రిజిస్ట్రేషన్!

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు వేర్వేరుగా ఉండాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. ఆర్డీవో, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు నిర్వహించే రెవెన్యూ కోర్టులన్నిటినీ ఫిబ్రవరి నెలాఖరుకల్లా విలీనం చేసి, జిల్లా అంతటికీ ఒకే రెవెన్యూ కోర్టును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. "రాష్ట్రంలో ఇక ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ శాఖ ఉండాల్సిన అవసరం లేదు. రోజువారీగా జరిగే రిజిస్ట్రేషన్లు 2500 నుంచి 4000 వరకే! వీటిలో 60% పట్టణ ప్రాంతాల్లో, 40% గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. ఇప్పుడున్న 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా 443 తహసీల్దార్ కార్యాలయాల్లో ఇక ముందు భూముల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఆ తర్వాత భూముల రిజిస్ట్రేషన్ జరిగే కార్యాలయాల సంఖ్య 584కు చేరుతుంది. ప్రతి మండలంలో భూముల రిజిస్ట్రేషన్ జరగాలి. దాని వెనువెంటనే మ్యుటేషన్ (రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పు) జరగాలి. దానికి నెలల తరబడి తిరగాల్సిన అవసరం లేకుండా ఈ ప్రక్రియ" అని వివరించారు. కొత్తగా ఈ బాధ్యతలు చూడనున్న తహసీల్దార్లతోపాటు సబ్ రిజిస్ట్రార్లకు కూడా ప్రతిపాదిత రిజిస్ట్రేషన్ల విధానంతోపాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వాలని నిర్దేశించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కాగానే రైతు ఇంటికే పాస్ బుక్కులు కొరియర్ ద్వారా పంపుతామన్నారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంగళవారం ప్రగతి భవన్‌లో కలెక్టర్ల సదస్సు జరిగింది. భూ రికార్డుల నవీకరణ, పంచాయతీ ఎన్నికలు, పంచాయతీరాజ్ చట్టం, మునిసిపల్ సవరణ చట్టంపై సీఎం మాట్లాడారు. "అసాధారణ పనులు చేసే శక్తియుక్తులు, దేన్నైనా సాధించే పట్టుదల రాష్ట్రానికి ఉంది. సమగ్ర కుటుంబ సర్వే ఒక్క రోజులో చేయగలిగాం. విద్యుత్తు సమస్యను పూర్తిగా అధిగమించి, ఇప్పుడు వ్యవసాయానికి కూడా 24 గంటలు కరెంటు ఇవ్వగలుగుతున్నాం. తాగునీటి సమస్యకు అతి తక్కువ వ్యవధిలో పరిష్కారం కనుక్కున్నాం. కేవలం వంద రోజుల్లో భూ రికార్డుల ప్రక్షాళనను విజయవంతంగా పూర్తి చేశాం. దీనిపై ప్రజలు వంద శాతం తృప్తిగా ఉన్నారు. ప్రభుత్వమే తమ ముందుకొచ్చి లంచాలు లేకుండా, తమ భూమికి రక్షణ కల్పించింది అని అంటున్నారు" అని వివరించారు.

నవీకరణలో దేశానికే ఆదర్శం

రెవెన్యూ రికార్డుల నిర్వహణలో మార్చి 12వ తేదీ నుంచి విప్లవాత్మక మార్పులు రానున్నాయని సీఎం కేసీఆర్ చెప్పారు. "భూ రికార్డుల నవీకరణకు మార్చి 12 నుంచి 'కోర్ బ్యాంకింగ్ నెట్‌వర్క్' విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. దీంతో, ఎప్పటికప్పుడు రికార్డుల్లో లావాదేవీలు నమోదవుతాయి. కొనుగోలుదారు, అమ్మకందారు ఎంట్రీలను వెనువెంటనే వెబ్‌సైట్‌లో, పాస్ పుస్తకాల్లో చేసేస్తారు. ఇందుకు అత్యధిక సామర్థ్యం కలిగిన కంప్యూటర్లు, సర్వర్లు వాడతాం" అని వివరించారు. రెవెన్యూ రికార్డులు ఎప్పటికప్పుడు.. ఏ రోజుకారోజు నవీకరణ జరగాలని, ఏరోజు లావాదేవీలు ఆరోజే రికార్డుల్లో ఎక్కాలని స్పష్టం చేశారు. ఇక, రాష్ట్రంలో వివాదాల్లో ఉన్న భూమి 7 శాతం మాత్రమేనని, ఆ వివాదాలను త్వరలోనే తేలుస్తామన్నారు. "మనం ఎన్నో పనులు చేస్తుంటాం. కానీ, రికార్డుల నవీకరణ, శుద్ధీకరణను ఎంతో సాహసంతో చేశాం. దేశమంతా మనల్ని అభినందిస్తోంది. కొత్త రాష్ట్రమైనా మనం దేశానికి ఆదర్శమయ్యాం. చాలా మందికి మన మీద ఉన్న అనుమానాలన్నీ పటాపంచలు చేశాం. ఈ స్ఫూర్తి ఇలానే కొనసాగాలి. మున్ముందు కూడా పూర్తిగా అవినీతిరహితంగా జరగాలి" అని కేసీఆర్ చెప్పారు. కలెక్టర్ వ్యవస్థ ఇంకా బలోపేతం కావడానికి చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. నవీకరణ, శుద్ధీకరణను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

పహాణీలో మరాఠా పదాలు ఔట్

రెవెన్యూ రికార్డులకు సంబంధించిన పహాణీలో కాలమ్‌లను కుదించనున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. "పహాణీ కాలమ్స్ తగ్గించనున్నాం. దానిలో వాడే మరాఠా పదాలను తీసేసి సరళమైన తెలుగు పదాలను ఉపయోగిస్తాం. రికార్డుల నవీకరణ వివరాలతో 'ధరణి' పేరుతో వెబ్‌సైట్ పెడతాం" అని తెలిపారు.

కల్తీ విత్తనాల్లేకుండా చేశాం

"రైతుల కష్టాలు తొలగించడానికి చాలా చర్యలుతీసుకున్నాం. కల్తీ విత్తనాలు లేకుండా చేశాం. కల్తీ ఎరువులు, పురుగు మందుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రైతుకు పంట పెట్టుబడి కింద ఎకరానికి రూ.8000 ఇవ్వనున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ప్రధాన మంత్రి మోదీ మన పథకాన్ని ప్రశంసించారు" అని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతులు తాము పండించిన పంటను మార్కెట్‌లోకి తెచ్చుకుని, అమ్ముకోవడానికి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన సమన్వయ సమితులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. రాష్ట్రంలోని 71,75,096 మంది రైతుల సమస్యలను ప్రభుత్వం సమర్థంగా పట్టించుకుంటుందని చెప్పారు. సదస్సులో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు ఈటల, జూపల్లి, నాయిని, జోగు రామన్న, తలసాని, జగదీశ్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పద్మారావు, డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, సీఎస్ ఎస్పీ సింగ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ఎంపీ కె.కేశవరావు, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సదస్సులో మరిన్ని నిర్ణయాలు

- షెడ్యూల్డ్, మైదానప్రాంతాల్లో సాదా బైనామాల క్రమబద్ధీకరణ దరఖాస్తులన్నీ పరిశీలించాలి. మార్చి 12 తర్వాత ఈ దరఖాస్తులు స్వీకరించడం జరగదు. భూ బదలాయింపులన్నీ రిజిస్ట్రేషన్ ద్వారా కానీ, వారసత్వ హక్కుగా మ్యుటేషన్ కానీ జరగాలి.
- అటవీ హక్కుల రక్షణ చట్టం (ఆర్వోఎఫ్ఆర్) కింద ప్రతిపాదనలు జిల్లాలవారీగా పంపిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం.
- జిల్లాలవారీగా భూ ప్రక్షాళనకు సంబంధించి ఇంకేమన్నా సమస్యలుంటే వాటిని ప్రభుత్వానికి పంపాలి.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఇవి ముఖ్యంగా ఆరోగ్య, వైద్య రంగంలో ఉంటాయి.
- 2020కల్లా తప్పకుండా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తాం. ఈ ఏడాది డిసెంబరు చివరికే చాలా వరకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి.
- గొర్రెల పథకం పకడ్బందీగా అమలవుతున్నందుకు కలెక్టర్లను, ఇతర అధికారులను అభినందిస్తున్నా. ఇప్పటికే 38,28,987 గొర్రెలు పంపిణీ చేశాం. వీటికి 14,56,376 పిల్లలు పుట్టాయి. ఇప్పుడు 52,79,363 గొర్రెలు అదనంగా రాష్ట్రంలో చేరాయి.
- జిల్లాల జనాభా 2-4 లక్షలు మాత్రమే ఉంది. ప్రతి జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాల స్థితిగతులు కంప్యూటరైజ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో కేటాయించిన విధంగా నిధులు వృధా కాకుండా ఉపయోగపడాలి.

బ్యాంకుల్లో పాస్ బుక్‌ల తాకట్టు కూడదు

మార్చి 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేరోజు 70 లక్షల మందికి 'ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్‌పుస్తకాలు' పంపిణీ చేయనున్నామని సీఎం చెప్పారు. ఇందుకు ప్రతి గ్రామంలో ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పంపిణీ ప్రక్రియలో స్పీకర్, మండలి చైర్మన్, డిప్యూటీ స్పీకర్, ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు, మండలి వైస్ చైర్మన్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. ప్రతి గ్రామానికి ఒకరోజు ముందు, లేదా అదేరోజు ఉదయం పాస్ పుస్తకాలను చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా వాహనాన్ని సమకూర్చాలని చెప్పారు. మార్చి 12 తర్వాత పంటరుణాల కోసం బ్యాంకుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలను తాకట్టు పెట్టుకోరాదని, 'ధరణి' వెబ్‌సైట్‌లో వివరాలు చూసుకునే రుణాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

అసైన్డ్ వివాదాలన్నీ తేల్చాలి

భూ సంబంధమైన సమస్యలు చాలా ఏళ్లుగా ఉన్నాయని, ఆ చిక్కులన్నీ తొలగిపోవాలని సీఎం అన్నారు. "ఈ సమస్యల్లో ప్రధానమైంది అసైన్డ్ భూములే. ఈ ప్రక్రియ గతంలో చాలా అశాస్త్రీయంగా జరిగింది. చాలామంది పేద అసైన్డ్‌దారుల నుంచి ధనవంతులు భూములు కొన్నారు. అసైన్డ్ వివాదాలన్నీ తేల్చడానికి ఒక విధానం రూపొందించాలి. రెవెన్యూశాఖ మార్గదర్శకాలు సిద్ధం చేయాలి" అని నిర్దేశించారు. కలెక్టర్లు, జేసీలు జిల్లాల్లో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని, మానవత్వ కోణంలో ఆలోచించాలని సూచించారు.

పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలోనే!

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 12వ తేదీ నుంచి జరగనున్నాయని వెల్లడించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ఎంతో గొప్పగా రూపొందించారని, మహత్తరమైన ఉద్యమంతో ఏర్పడిన వ్యవస్థ ఇప్పుడు అంతరించిపోయిందని, ఏ గ్రామానికి పోయినా పెంటకుప్పలుగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన మంగళవారం ప్రగతి భవన్‌లో కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై ఆయన కీలక ప్రకటన చేశారు. "జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్రామ పంచాయతీల భౌగోళిక సరిహద్దుల (పరిధి)ను నిర్ణయించి ఈనెల 25వ తేదీకల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి వివరాలు పంపాలి. కొత్త పంచాయతీల ఏర్పాటుకు కనీస జనాభా 500 ఉండాలి. విడిపోతున్న పంచాయతీకి, కొత్తగా ఏర్పాటు కాబోయే పంచాయతీకి మధ్య కనీసం ఒకటిన్నర నుంచి రెండు కిలోమీటర్ల దూరం ఉండాలి. జిల్లా పంచాయతీ అధికారులు పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీల ఏర్పాటుకు భౌగోళిక హద్దులు ఉండాలి. న్యాయ వివాదాలకు తావు లేకుండా పంచాయతీలు ఏర్పాటు కావాలి. ఇప్పుడు 8,684 పంచాయతీలున్నాయి. కొత్తగా మరో 4000 ఏర్పాటు కావచ్చు" అని సీఎం ప్రకటించారు. పంచాయతీ స్థాయిలో పని సక్రమంగా జరగకపోతే గ్రామాభివృద్ధి సరిగా ఉండదని, రాబోయే ఎన్నికల్లో గెలిచే సర్పంచులకు వారు పదవీ బాధ్యతలు చేపట్టే లోపల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలు బాగుపడటానికి పంచాయతీ వ్యవస్థ ఎలా ఉండాలనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, ఆ సూచనలు, సలహాలను పంచాయతీరాజ్ కార్యదర్శికి పంపాలని నిర్దేశించారు. "సర్పంచ్ నుంచి పని రాబట్టుకోవడానికి ఏం చేయాలనే అంశంపై డీపీవోలు సూచనలు చేయాలి. పంచాయతీలను సరిగా పని చేయించి, సత్ఫలితాలను సాధించడానికి ఏం చేయాలనే విషయమ్మై సూచనలు, సలహాలు ఇవ్వాలి. వాటి ఆధారంగా కొత్త పంచాయతీరాజ్ చట్టం ముసాయిదా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడతాం" అని వివరించారు.

ప్రగతి, పరిశుభ్ర గ్రామీణ తెలంగాణ సాధ్యమే

మనం పట్టుబడితే పరిశుభ్ర, ప్రగతిదాయక గ్రామీణ తెలంగాణను సాధించుకోగలమని సీఎం కేసీఆర్ ప్రకటించారు. "పంచాయతీలను బలోపేతం చేయడానికి 'రాష్ట్రస్థాయి ఆర్థిక కమిషన్‌'ను ఏర్పాటు చేశాం. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2000 కోట్ల నిధులు కేటాయించనున్నాం. చిన్న పంచాయతీ (500 వరకు జనాభా)కి రూ.5 లక్షలు, తర్వాత స్థాయి పంచాయతీకి రూ.10 లక్షలు, ఇలా స్థాయినిబట్టి రూ. 15 లక్షలు, రూ.20 లక్షలు, రూ.25 లక్షలు బడ్జెట్లో ప్రభుత్వం సమకూరుస్తుంది. వందకు వంద శాతం పన్నులు వసూలు చేయాలి. తెలంగాణ ఆర్థిక సంఘం నుంచే కాకుండా జాతీయ స్థాయి ఆర్థిక సంఘం నిధులను కూడా పంచాయతీల కోసం ఉపయోగించుకుంటాం. ఉపాధి నిధులతో గ్రామాల్లో ఆస్తులు సమకూర్చుకుంటాం. ఎమ్మెల్యే, ఎంపీ నిధులు కూడా ఉపయోగించుకుంటాం. వివిధ మార్గాల నుంచి గ్రామాలకు పెద్దఎత్తున నిధులు సమకూర్చుకుంటాం" అని వివరించారు. మనం చాలా విషయాల్లో విజయం సాధించామని, కానీ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. "దీనిపై ఎన్నో విమర్శలు వచ్చాయి. 'పనిచేసే పంచాయతీరాజ్' వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు ఎన్నో చర్యలు తీసుకున్నాం. ఇంకా తీసుకుంటాం. ప్రత్యక్ష.. పరోక్ష ఎన్నికపై కూడా చర్చిస్తున్నాం. సర్పంచ్‌ను పనిచేసే సర్పంచ్‌గా చేయగలగాలి" అని తెలిపారు.

పురపాలక 'చట్ట సవరణ': సీఎం

పురపాలక సంస్థల చట్టానికి కూడా సవరణలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ తర్వాత ఇక మున్సిపల్ చట్ట సవరణ అని సంకేతాలు ఇచ్చారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు, పురపాలక సంస్థల ఆదాయాన్ని పెంచేందుకు ఈ సవరణ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టబోతోంది. నిజానికి, ప్రస్తుతం పురపాలక/ నగరపాలక సంస్థలకు వేర్వేరు చట్టాలున్నాయి. దాంతో, ఆదాయాన్ని పెంచుకునే, మెరుగైన, నాణ్యమైన సేవలందించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.

డిప్యూటీ కలెక్టర్లకు ఇళ్ల స్థలాలు

డిప్యూటీ కలెక్టర్లు/స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు సీఎం కేసీఆర్ అంగీకరించారు. భూ రికార్డుల నవీకరణలో 68 రెవెన్యూ డివిజన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్లతో పాటు 30 జిల్లాల జాయింట్ కలెక్టర్లుగా పనిచేస్తున్న స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, మరో 30 మంది జిల్లా రెవెన్యూ అధికారుల పాత్ర ఉందని గుర్తించిన సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ కలెక్టర్ల హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని ఆ సంఘం ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు.

కరువు ప్రాంతాలు సస్యశ్యామలం

- వర్షపు నీరు మొత్తాన్ని చెరువుల్లో నింపాలి
- 2020కల్లా అద్భుతంగా తెలంగాణ: సీఎం
- కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కరువు ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని, అందుకనుగుణంగా సాగునీటి ప్రణాళిక ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆకాంక్షించారు. ఆయా ప్రాంతాలకు వీలైనంత త్వరగా సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రిజర్వాయర్లు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యాంలు, టన్నెళ్లు, వసతి గృహాల నిర్మాణంపై సోమవారం ప్రగతి భవన్‌లో అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చిన నీటిని వచ్చినట్లుగానే చెరువుల్లో నింపాలని సూచించారు. ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలంటే చెరువులను నింపడం తప్పనిసరి అని అన్నారు. తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు కోసమే సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నామని, రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో వాటి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. అదే తరహాలో కాలువలు, చెక్‌డ్యాంలు, చెరువులను నింపుకోవడం కూడా జరగాలని అన్నారు. తదనుగుణంగా అధ్యయనం చేసి, పనులు చేపట్టాలని సూచించారు. అప్పర్ మానేరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండిపోయే అవకాశం లేదని, అప్పర్ మానేరు నుంచి లోయర్ మానేరు ఒక జీవధార వంటిదని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల్లో పురోగతి వల్ల కరీంనగర్ జిల్లా దక్షిణ ప్రాంతం పూర్తి లైవ్‌గా మారుతుందన్నారు. కాకతీయ కెనాల్ మరో జీవధార అని, గోదావరిపై నిర్మిస్తున్న బ్యారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ జిల్లా కూడా ఒక జీవధారగా మారనుందని తెలిపారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే వివిధ రకాలుగా సాగునీటి వసతులు కల్పిస్తున్నందున.. జిల్లాలో జీవధారలు ఎప్పుడూ ఉంటాయన్నారు. సింగూరు ఒకసారి నిండితే.. ఐదేళ్ల వరకు ఇబ్బంది ఉండదని, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ వరకు జీవధార ఉంటుందని, దీని వల్ల మెదక్ జిల్లాకున్న మెతుకుసీమ పేరు సార్థకమవుతుందని చెప్పారు. కాగా మిడ్ మానేరును ఈ ఏడాది జూలై-ఆగస్టు నాటికల్లా నింపడం సాధ్యమవుతుందని అధికారులు సీఎంకు వివరించారు. ఎస్సారెస్పీ ఎప్పుడూ నీటితో నిండి ఉండాల్సిన అవసరం ఉందని, దీనిపైనే మిషన్ భగీరథ పథకం ఆధారపడి ఉందని తెలిపారు. మిడ్ మానేరులోకి నీరు వచ్చేసరికల్లా బ్యారేజీలన్నీ పూర్తి కావాలని అన్నారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి వరకు ఓపెన్ చానెల్ పూర్తయిందని, మిగిలిపోయిన టన్నెల్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.



సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్

అనంతగిరి, రంగనాయకసాగర్ పనులు వేగవంతం కావాలి..

అనంతగిరి, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల పనులను వేగవంతం చేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. ఈ రిజర్వాయర్లలోకి ఎత్తిపోసే పంప్ హౌజ్ పనులపై ఆయన సమీక్షించారు. మల్లన్నసాగర్ నుంచి సింగూరుకు గ్రావిటీ ద్వారానే నీళ్లు పోవాలని, తద్వారా ఎక్కువ ప్రాంతం సాగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతీయ రహదారి నుంచి మెదక్ పట్టణం వరకు, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఒక్క గుంట భూమి కూడా మిగలకుండా సాగులోకి రావాలన్నారు. గంధమల, బస్వాపూర్ రిజర్వాయర్ల పనుల పురోగతి గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మంజీర, దుందుభి, కనగల్, మూసీ, పాకాల వంటి ఉపనదులపై చెక్ డ్యాంలను నిర్మించాలని చెప్పారు. ఒక్కసారి ఈ చెరువులు, చెక్ డ్యాంలు నిండితే.. ఎప్పుడూ నీరు సర్క్యులేట్ అవుతుందని, దాంతో పంటలు పుష్కలంగా పండుతాయని అన్నారు. 2020 కల్లా మనం అనుకున్న తెలంగాణ ఆవిర్భవిస్తుందని సీఎం పేర్కొన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ, బస్వాపూర్ వంటి రిజర్వాయర్లు ఉన్నచోట వసతి గృహాలను నిర్మించడానికి చర్యలు చేపట్టాలని హరీశ్‌రావుకు సీఎం సూచించారు. ఎత్తయిన ప్రదేశాల్లో, 20-30 ఎకరాల స్థలాల్లో నిర్మిస్తే బాగుంటుందన్నారు. ఘనపూర్, మక్తల్ కింద, నిజామాబాద్‌లోని రెండు వాగులు, బాల్కొండ నియోజకవర్గంలోని రామడుగు డౌన్ స్ట్రీమ్ వద్ద, మంజీర, సింగూరుపై చెక్ డ్యాంలు నిర్మించాలని అన్నారు.

ప్రమోషన్ వద్దంటున్న జేఎల్‌లు!

- డిగ్రీ లెక్చరర్‌గా ప్రమోషన్‌ను వదులుకొని వెనక్కి క్యూ కడుతున్న జూనియర్ లెక్చరర్లు
- వేతనాలు, సౌకర్యాలు భారీగా తగ్గడమే కారణం

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఏ రంగంలోనైనా.. ఏ ఉద్యోగికైనా ప్రమోషన్ వస్తే సంతోషపడతారు.. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. 'మాకు ప్రమోషన్ వద్దు మొర్రో' అని వేడుకుంటున్నారు. ప్రమోషన్ ద్వారా పెరగాల్సిన వేతనం, హోదా తగ్గుతుండడం తో.. ప్రమోషన్ వచ్చిన వాళ్లు వెనక్కి వచ్చేందుకు క్యూ కడుతున్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాలే కారణమని జేఎల్స్ మండిపడుతున్నారు. సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ లెక్చరర్‌గా ఉండగా రూ.93,409 వేతనం అందుకున్న ఓ ఉద్యోగికి.. డిగ్రీ లెక్చరర్‌గా ప్రమోషన్ పొందిన తర్వాత రూ.56,592 మాత్రమే వచ్చింది. అంటే ఈ ఉద్యోగి ప్రమోషన్ పొందడం వల్ల రూ.36,817 వేతనం తగ్గింది. ప్రమోషన్ పొందినవారంతా ఇలా రూ.15 వేల నుంచి రూ. 36వేల వరకు నష్టపోతున్నట్లు లెక్చరర్లు తెలిపారు. రాష్ట్రంలోని 402 జూనియర్ కాలేజీల్లో దాదాపు 1300 మంది లెక్చరర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 346 మందికి 2015లో డిగ్రీ లెక్చరర్లుగా ప్రమోషన్ కల్పించారు. వారంతా మళ్లీ వెనక్కి రావడానికి క్యూ కడుతున్నారు. ఇప్పటికే 45 మంది తిరిగి వచ్చేయగా.. మరో 52 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఇదీ.. అసలు సమస్య

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకు రాష్ట్ర పేస్కేలు వర్తిస్తుంది. డిగ్రీ లెక్చరర్లకు మాత్రం యూజీసీ స్కేలు వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం ప్రస్తుతం జేఎల్స్ పేస్కేలు రూ.37,100 ఉండగా కేంద్రం ప్రకారం (యూజీసీ) డిగ్రీ లెక్చరర్ల పేస్కేలు రూ.29,000 ఉంది. డిగ్రీ లెక్చరర్‌గా ప్రమోషన్ పొందిన జేఎల్స్‌కు యూజీసీ ప్రకారం రూ.29వేలే మూల వేతనం లభిస్తోంది. వాస్తవానికి ప్రమోషన్ పొందిన వారికి జూనియర్ లెక్చరర్‌గా ఉన్నప్పుడు ఎంతైతే మూల వేతనం ఉందో దానిపై పెంచాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లు పొందిన వారికి ఫిట్‌మెంట్ ఫార్ములాను జారీ చేయాలి. కానీ, ప్రభుత్వం మాత్రం సుమారు రెండున్నరేళ్లుగా ఫిట్‌మెంట్ ఫార్ములా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని లెక్చరర్లు ఆరోపిస్తున్నారు. దీనికితోడు డిగ్రీ లెక్చరర్‌గా ప్రమోషన్ పొందిన తర్వాత జూనియర్ కాలేజీలో చేసిన సర్వీసును లెక్కించడం లేదని తెలిపారు. కాగా. డిగ్రీ లెక్చరర్లుగా ప్రమోషన్ పొందిన జూనియర్ లెక్చరర్లు.. అక్కడ చదువు చెప్పడం చేతకాక తిరిగి వచ్చేస్తున్నారంటూ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి కడియం వ్యాఖ్యానించారు. మంత్రి వ్యాఖ్యలపై జూనియర్ లెక్చరర్లు మండిపడుతున్నారు. బాధ్యత గల హోదాలో ఉండి, అదీ.. లెక్చరర్ వృత్తి నుంచి వచ్చిన ఆయన ఈ విధంగా మాట్లాడడం తగదని, చేతనైతే తమ సమస్యలను పరిష్కరించి మాట్లాడాలని జీజేఎల్ఏ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు.



తూర్పులో కేసీఆర్ ఫ్లెక్సీ

తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రధాని నరేంద్రమోది, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రాలతో సంక్రాంతి శుభాకాంక్షల చెబుతూ గ్రామానికి చెందిన అందుకూరి వేంకటేశ్వర్లు, కూరాటి చిన్న ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఆకట్టుకుంటోంది. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు అక్కడే కాదు... ఇక్కడ కూడా ఆయన అభిమానులు ఉన్నారనడానికి ఈ ఫ్లెక్సీ నిదర్శనంగా మారింది.

ఈ ఏడాదిలో రూ.1000 కోట్లు

ఆన్‌లైన్ విక్రయాలు పతంజలి టార్గెట్.. 8 పోర్టళ్లలో సంస్థ ఎఫ్‌ఎంసిజి ఉత్పత్తులు

న్యూఢిల్లీ: యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన ఆయుర్వేద, ఎఫ్‌ఎంసిజి ఉత్పత్తుల సంస్థ పతంజలి ఇ-కామర్స్‌లోకి అడుగుపెట్టింది. ఆన్‌లైన్‌లో సంస్థ ఎఫ్‌ఎంసిజి ఉత్పత్తులు విక్రయించేందుకు వీలుగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, పేటీఎం మాల్ సహా మొత్తం 8 ఆన్‌లైన్ కామర్స్ పోర్టళ్లతో జట్టుకట్టింది. ఈ ఏడాదిలో ఆన్‌లైన్ ద్వారా రూ.1000 కోట్ల విక్రయాలు జరపాలని లక్ష్యం పెట్టుకుంది. హరిద్వార్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న పతంజలితో జట్టు కట్టిన ఆన్‌లైన్ కంపెనీల్లో గ్రోఫర్స్, షాప్‌క్లూస్, బిగ్‌బాస్కెట్, 1ఎంజి, నెట్‌మెడ్స్ కూడా ఉన్నాయి. ఇప్పటికే సంస్థ తన సొంత ఆన్‌లైన్ పోర్టల్ www.patanjaliayurved.net ద్వారా స్వదేశీ ఉత్పత్తులను విక్రయిస్తోంది. సంస్థ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఆన్‌లైన్ విక్రయాలకు మంచి స్పందన వచ్చిందని, గతనెలలో తమ పోర్టల్ ద్వారా రూ.10 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయని ఇ-కామర్స్ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బాబా రాందేవ్ వెల్లడించారు. గడిచిన ఆర్థిక సంవత్సరం(2016-17)లో పతంజలి రూ.10,500 కోట్ల టర్నోవర్ సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం (2017-18)లో రెట్టింపు స్థాయికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

త్వరలో పతంజలి వాటర్ బాటిల్స్, జీన్స్, పాదరక్షలు!

ఎఫ్‌ఎంసిజి రంగంలో హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే వంటి అంతర్జాతీయ సంస్థలకు గట్టి పోటీనిస్తున్న పతంజలి.. త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తుల విభాగాల్లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిపింది. దివ్యజల్ పేరుతో బ్రాండెడ్ వాటర్ బాటిళ్లను, పరిధాన్ బ్రాండ్‌నేమ్‌తో దుస్తులు, పాదరక్షలను సైతం మార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది.

ఇక గ్రామీణ మార్కెట్‌పై ఫోకస్

రిటైల్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించుకోనుండటంతోపాటు చిన్న సైజుల్లో ఉత్పత్తులను ఆఫర్ చేయడం ద్వారా గ్రామీణ వినియోగదారులను సైతం ఆకట్టుకోవడంపై పతంజలి దృష్టిసారించింది. దేశవ్యాప్తంగా సంస్థ దాదాపు 5వేల ఎక్స్‌క్లూజివ్ స్టోర్లను ఏర్పాటు చేసిందని, మున్ముందు మరిన్ని విక్రయ కేంద్రాలను ప్రారంభిస్తామని బాబా రాందేవ్ తెలిపారు. అలాగే దేశంలోని 15-20 లక్షల కిరాణా షాపుల్లోనూ పతంజలి ఉత్పత్తుల విక్రయం జరుగుతోందని, ఈ ఏడాది 50 లక్షల కిరాణా షాపులకు చేరుకోవాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా గ్రామాలను సైతం విస్తరించనున్నామని అన్నారు.

కొత్తగా 20,000 ఉద్యోగుల నియామకం

వ్యాపార విస్తరణలో భాగంగా కొత్తగా 20వేల మందిని నియమించుకోనున్నట్లు పతంజలి వెల్లడించింది. సేల్స్ మేనేజర్లు, జోనల్ మేనేజర్లు, రీజియన్ మేనేజర్ స్థాయిల్లోనూ సంస్థ రిక్రూట్ చేసుకోనుంది.



ఈనెల 26న స్వదేశీ సమృద్ధి కార్డు విడుదల

పతంజలి కస్టమర్ల కోసం ఈనెల 26న స్వదేశీ సమృద్ధి పేరుతో లాయల్టీ కార్డును విడుదల చేయనున్నట్లు బాబా రాందేవ్ వెల్లడించారు. ఈ పథకం ద్వారా 5 కోట్ల మందికి అనుసంధానం కావాలని టార్గెట్ పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు.

రూపాయికి చమురు దెబ్బ

ముంబై : పెరుగుతున్న ముడి చమురు ధర ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయిని బలహీన పరుస్తోంది. వాణిజ్య లోటు కూడా ఇందుకు తోడవడంతో మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం రేటు 55 పైసలు పడిపోయి రూ.64.04 దగ్గర ముగిసింది. గత రెండు వారాల్లో రూపాయి ఇంత కనిష్ట స్థాయిలో ముగియడం ఇదే మొదటిసారి. గత ఎనిమిది నెలల్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు ఒకే రోజు ఈ స్థాయిలో నష్టపోలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది డిసెంబరు నెల వాణిజ్య లోటు మూడేళ్ల గరిష్ట స్థాయికి చేరడం మార్కెట్ వర్గాలను భయపెడుతోంది. ముడి చమురు, పసిడి దిగుమతుల భారం పెరిగిపోవడమే ఇందుకు కారణమని మార్కెట్ వర్గాల అంచనా. ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా చమురు ధర మరింత పెంచేందుకు రష్యా, ఒపెక్ దేశాలు మళ్లీ జట్టు కట్టాయన్న వార్తలు మార్కెట్‌ను భయపెడుతున్నాయి. దీంతో డాలర్‌తో రూపాయి మారకం రేటు మరింత బక్కచిక్కే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,170	----	31,170	----	---
క్రితం ముగింపు	30,930	30,750	30,910	30,650	30,120
22 క్యారెట్లు	28,860	----	28,670	----	28,820
క్రితం ముగింపు	28,460	28,600	28,430	28,340	28,690
వెండి (కిలో)	40,500	----	40,100	----	42,400
క్రితం ముగింపు	40,000	40,300	39,900	40,000	42,010

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.60 **నెక్ (100 గుడ్లు)**


హైదరాబాద్	402.00	చిత్తూరు	398.00
వరంగల్	404.00	చెన్నై	405.00
విజయవాడ	410.00	నమక్కల్	395.00
గోదావరి	410.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	410.00	ముంబై	447.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**

హైదరాబాద్	90.00	విజయవాడ	90.00
కరీంనగర్	91.00	గుంటూరు	90.00
వరంగల్	90.00	ఒంగోలు	92.00
మహబూబ్‌నగర్	90.00	చిత్తూరు	77.00
కర్నూలు	90.00	నెల్లూరు	86.00
విశాఖపట్నం	82.00	అనంతపురం	82.00
గోదావరి	90.00		

సెన్సెక్స్ ర్యాలీకి బ్రేక్

అమ్మకాల వత్తిడితో 72 పాయింట్లు డౌన్



ముంబై : సరికొత్త రికార్డులతో చెలరేగుతున్న బుల్‌కు మంగళవారం పగ్గాలు బిగించారు. సంక్రాంతి పర్వదినాన 251 పాయిట్ల లాభంతో సృష్టించిన కొత్త రికార్డుకు మంగళవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 72.46 పాయింట్ల నష్టంతో 34,771 దగ్గర, నిఫ్టీ 41.10 పాయింట్ల నష్టంతో 10,700 దగ్గర క్లోజయ్యాయి. ఉదయం మంచి లాభాలతోనే ట్రేడింగ్ ప్రారంభమైనా క్రమంగా అమ్మకాల ఒత్తిడితో ఇండెక్స్‌లు నష్టాల బాట పట్టా యి. రియల్టీ, మెటల్, పిఎస్‌యు, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఇన్‌ఫ్రా, కన్జ్యుమర్ డ్యూరబుల్స్, ఎఫ్‌ఎంసిజి, ఆటో కంపెనీల షేర్లల్లో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. కంపెనీల ఐటి బడ్జెట్ కేటాయింపులు పెరగబోతున్నాయన్న వార్తలతో ఐటి, టెక్నాలజీ కంపెనీల షేర్లు మాత్రం మంచి లాభాలతో ట్రేడయ్యాయి. కంపెనీల ఆర్థిక ఫలితాలు బాగుండడంతో పాటు, డిసెంబరు నెల ఐఐపి 17 నెలల గరిష్ఠ స్థాయికి పెరగడంతో సోమవారం ఇండెక్స్‌లు కీలక మైలురాళ్లు 35000 (సెన్సెక్స్), 10800 (నిఫ్టీ) చేరువకు వెళ్లాయి. అయితే ముడి చమురు ధర మళ్లీ సెగలు కక్కుతుండడం, డిసెంబర్ నెల కరెంట్ ఖాతా లోటు భారీగా పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది.

రూ.3 లక్షల కోట్లకు హెచ్‌యుఎల్ మార్కెట్ క్యాప్

హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యుఎల్) కంపెనీ షేర్లు మంగళవారం చురుగ్గా ట్రేడయ్యాయి. బిఎస్‌ఇలో ఉదయం రూ.1,365 దగ్గర ప్రారంభమైన ఈ కంపెనీ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,388.45ని తాకాయి. కంపెనీ మార్కెట్ విలువ రూ.3 లక్షల కోట్లకు చేరింది. చివరికి 1.04 శాతం స్వల్ప లాభంతో రూ.1,381.30 దగ్గర ముగిశాయి.

ఫెడరల్ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

క్యూ3 ఆర్థిక ఫలితాలు ఆకర్షణీయంగా లేకపోవడంతో ఫెడరల్ బ్యాంకు షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బిఎస్‌ఇలో ఒక దశలో ఈ షేర్లు 8.07 శాతం నష్టంతో రూ.104.10కి చేరాయి. తర్వాత కొద్దిగా కోలుకుని 7.51 శాతం నష్టంతో రూ.104.75 దగ్గర ముగిశాయి.

భారీ నష్టాల్లో జిఎన్‌ఎఫ్‌సి షేర్లు

గ్యాస్ లీకేజి సమస్యతో దహేజ్ దగ్గర ఉన్న ప్లాంట్‌ను నిరవధికంగా మూసివేస్తున్నట్టు జిఎన్‌ఎఫ్‌సి ప్రకటించడంతో ఆ కంపెనీ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బిఎస్‌ఇలో ఒక దశలో ఈ కంపెనీ షేర్లు 11.01 శాతం నష్టపోయాయి. చివరికి కొద్దిగా కోలుకుని 10.23 శాతం నష్టంతో రూ.485.25 దగ్గర క్లోజయ్యాయి. దీంతో మంగళవారం ఒక్క రోజే ఈ కంపెనీ షేర్ల మార్కెట్ విలువ రూ.859.47 కోట్లు హరించుకు పోయింది.

షేర్ల బైబ్యాక్ ప్రకటించిన బిఎస్‌ఇ

బిఎస్‌ఇ షేర్ల బైబ్యాక్ ప్రకటించింది. ఇన్వెస్టర్ల నుంచి 15.09 లక్షల షేర్లను ఒక్కోటి రూ.1,100 చొప్పున బైబ్యాక్ చేయనున్నట్లు తెలిపింది. మంగళవారపు ముగింపు ధరతో పోలిస్తే ఇది 17 శాతం ఎక్కువ. 2017 మార్చి నాటికి ఉన్న కంపెనీ ఈక్విటీలో ఇది 9.99 శాతానికి సమానం.

న్యూజెన్ 19 శాతం సబ్‌స్క్రైబ్

మంగళవారం ప్రారంభమైన ఐటి కంపెనీ న్యూజెన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఐపిఒ తొలి రోజే 19 శాతం సబ్‌స్క్రైబ్ అయింది. రూ.425 కోట్లు సమీకరించేందుకు కంపెనీ 1.22 కోట్ల షేర్లను రూ.240-245 ధరల శ్రేణిలో జారీ చేస్తోంది.

గెలాక్సీ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్

ప్రత్యేక రసాయనాలు తయారు చేసే గెలాక్సీ సర్ఫాక్టెంట్స్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రాబోతోంది. గత నవంబరులో సమర్పించిన ఐపిఒ ముసాయిదా పత్రాలకు సెబి ఈ నెల 12న ఆమోదం తెలిపింది. ఈ ఇష్యూ ద్వారా రూ.1,000 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం.

మైనర్ కరెక్షన్

టెక్ వ్యూ

నిఫ్టీ మైనర్ అప్‌ట్రెండ్‌లోనే ప్రారంభమైనా నిరోధ స్థాయి 10700 వద్ద విఫలమై రోజంతా బలహీనంగా ట్రేడయి డే కనిష్ఠ స్థాయిలో క్లోజ్ కావడం మైనర్ బలహీనతను సూచిస్తోంది. ప్రధాన ట్రెండ్ ఎగువకే ఉంది. మార్కెట్ ఇప్పటికీ 20 డిఎంఏ పైనే ఉన్నప్పటికీ గత కొద్ది రోజుల బలమైన ర్యాలీ అనంతరం మైనర్ కరెక్షన్ ధోరణి కనిపిస్తోంది.

- మైనర్ మద్దతు స్థాయి 10640 కన్నా దిగజారితే మైనర్ బలహీనతను సూచిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 10600. ఇక్కడ రికవరీ తప్పనిసరి. మరో ప్రధాన మద్దతు స్థాయి 10500.
- ప్రధాన నిరోధ స్థాయిలు 10760, 10800. ఆ పైన బలంగా క్లోజయినప్పుడే మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమిస్తుంది.
- బ్యాంక్ నిఫ్టీ 26000 స్థాయికి బ్రేకౌట్ అయినందు వల్ల మైనర్ పుల్‌బ్యాక్ రియాక్షన్ ఏర్పడింది. సానుకూలత కోసం ఈ స్థాయి కన్నా పైన నిలదొక్కుకోవాలి.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10760 **మద్దతు :** 10640

■ వి.సుందర్ రాజా

ప్రథమార్ధం మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : మాఘ శుద్ధ పాడ్యమి **నక్షత్రం :** ఉత్తరాషాఢ

ఆర్ద్ర, స్వాతి, శతభిషం నక్షత్ర జాతకులు, కుంభ, మిథున రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10700.45 (-41.10)

టెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 12 గంటలు

ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై 9.35 వరకు నిస్తేజంగా ట్రేడవుతూ తదుపరి 12.45 వరకు మెరుగ్గా మారి ఆ తర్వాత ముగింపు వరకు నిలకడ/నిస్తేజంగానే ట్రేడ్ కావచ్చు.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 12.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10740, 10775

మద్దతు స్థాయిలు : 10660, 10625

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.88	67.12
పౌండ్	79.84	92.59
యూరో	71.00	82.34
ఆస్ట్రేలియా డాలర్	46.12	53.36
బహ్రెయిన్ దినార్	156.76	179.64
కువైట్ దినార్	174.87	217.90
ఒమని రియాల్	153.51	175.63
సౌదీ రియాల్	15.39	18.25
సింగపూర్ డాలర్	43.77	51.86
యుఎఇ దిరమ్	15.75	18.42

బిఎస్‌ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ACI INFOCOM 8.3(8.73)1
ADITYA SPIN. 10.5(10.88)4510
AGRO TECH FO 761.6(749)16958
AISHWARYA TE 11.2(12.44)117408
ALPHAGEO (I) 942.9(976.7)5925
ALU FLUORIDE 132.55(135.9)17564
AMAR RAJA BA 854.85(863.3)45831
ANDHRA BANK 55.15(57.35)217626
ANDHRA CEMEN 13.77(14.41)161044
ANDHRA PETRO 60.1(62.95)91772
ANJANI PORTL 251.45(252.85)3301
ASTRA MICRO 121.75(123.5)458348
AUROB.PHARMA 641.95(657.95)143997
AVANTEL LTD 526.5(554.2)12069
AVANTI FEEDS 2506.95(2545.85)12984
B.N.RATHI SE 48.75(47.55)7759
BALAJI AMINE 714.35(740.9)14268
BAMBINO AGRO 323.6(332.25)2688
BARTRONICSIN 14.93(15.47)29334
BHAGIRA.CHEM 345.05(346.35)1628
BHAGYA INL 47.55(49.5)22448
BHARATFIN 1003.65(1021.1)28833
BNR UDYOG 31.2(30.6)606
CAMBRIDGE 98.95(97.05)3895
CAT TECHN. 1.36(1.36)5000
CCHHL 17.25(18.1)80432
CCL PRODUCTS 297.35(302.2)8939
CELESTIAL 19.8(20.9)122455
CIL SECURITS 36.95(37.95)1475
COROM INTER 560.5(573.75)49769
CUBEX TUBING 28.2(29.35)2591
CYBERMATE 3.97(3.96)102539
CYIENT 582.35(590.2)5476
DANLAW TECH. 89.1(88.8)8512
DECAN CEMENT 619.7(630.2)4864
DHAN ROTO SP 39.65(38.9)10912
DIAMONPOWER 20.75(21.85)60600
DIVI'S LAB. 1093.55(1079.75)107737
DIVYA.GRANIT 111.8(117.55)89
DQ ENT 18.45(18.15)2621034
DR.REDDY'S 2461.7(2433.25)34158
EMPEE SUGARS 5.28(5.37)5912
EVEREST ORG. 161.15(163.9)1690
FACOR ALLOYS 3.99(3.93)510708
FIRSTOBJ 15.7(15.4)2175
FOURTH GEN. 1.96(1.87)20
GATI LTD. 148.95(143.65)1371042
GAYATRI BIO 8.97(8.55)2464
GAYATRI PROJ 212.75(218.25)89254
GENNEX LAB 5.54(5.71)216576
GMR INFRASTR 22.5(22.1)11602749
GODAVARI DRU 40(40.75)4611
GOLDST INFRA 214(233.05)63692
GOLDSTONE EN 18.65(18.75)54811
GRANULES (I) 139.6(144.75)255337
GVK POWERINF 25.55(26.85)778302
HBL P SYS 68.45(71.5)284404
HERITGFOOD 821.85(830.9)8772
HIND.FLUROCA 14.05(13.39)6617
HINDUSTN BIO .5(.48)2160
I.C.S.A. IND 6.43(6.57)256046
INCAP LTD. 113(116.95)1346
IPAPPM 375.65(402.1)53118
IVRCL LTD 6.44(6.77)399006
KAKATIYA CEM 401.95(403.7)30460
KALLAM SPG. 23.8(24.15)24800
KARAN WOO-SN 1.38(1.32)100
KAVERI SEED 514.45(519.55)57367
KCP LTD 150.6(158.25)79379
KERNEX MICRO 60.2(57.35)200829
KNR CONST 313.2(317)16258
KREBS BIOCHM 147.3(154)72
LANCO INFRA 2.34(2.24)9583264
LOKESH MACH 73.1(75.75)65434
LOTUS CHOC 34.65(28.9)11925
MADHUCON PRJ 35.5(37.3)50836
MOLD-TEK TEC 73.85(74.65)2400
MOSCHIP SEMI 41.25(44.4)463182
MSR INDIA 39.2(39.6)174295
N C L IND. 270(271.75)13511
NACLIND 58.1(60.9)78646
NATCO PHARM 1018.1(1036.25)11070
NCC 126.9(133.7)815624
NEHA INTER. 8.99(9.79)96106
NETTLINX LTD 96.25(94.35)9720
NEULAND LAB. 892.05(890.8)5946
NIHAR INFO 13.8(14.21)1950
NILE LTD. 948.7(980.9)6022
NTL 5.15(5.41)21180
OIL COUNTRY 58.75(63.85)49892
PADMALAYA TE 6.2(6.18)78104
PALRED 104(105.35)10354
PANYAM CEMEN 63.65(64.15)52686
PENNAR STEEL 68.35(71.75)139924
PFL INFOTECH 12.97(12.36)34301
PHYTOCHEM I. 72.35(73.7)13502
PITTI LAMIN. 99.6(105.1)32991
POKARNA LTD 231.4(250.3)50397
PRAJAY ENGS. 16.78(17.66)118241
PREMIER EXPL 450.75(472.25)4601
PRISM CEMENT 148.3(139)1639634
RAIN 419.85(439)410880
RAJ PACKAGIN 41.25(41)1558
REG.CERAMIC 8.45(8.89)7666
RESTILE CER. 8.94(9.8)16317
SAGAR CEM. 1059.6(1061.55)4726
SAMKRG PIST. 356.8(370.65)8537
SAMPRE NUTRI 82.45(86.3)18965
SANGHI IND. 130.15(132.9)124844
SATVAH.ISPAT 32.75(33.85)9725
SAVEN TECHNO 23.45(23.75)8925
SIBAR AUTO 12.65(12.05)99
SMPL 1.83(1.92)79132
SMS PHARMACE 101.65(105.1)9543
SREE RAYALA 227.35(234.3)8296
STEEL EXCH 36.2(38.05)157546
SUJANA INDUS 1.27(1.21)283633
SURANATP 6.38(6.71)59945
SURYACHAKRA 1.68(1.7)250993
SURYAMBA SP 73(75)890
SURYAVA SPIN 8.11(8.44)5313
SURYLAK.COTT 102.1(106.9)10283
SUVEN LIFE S 199.35(207.5)52480
TAJ GVK HOTL 176.8(177.45)19374
TANLA 40.9(43.35)310145
TRANSCORP IN 46.2(45.95)18124
TRANSGENE BI 2.6(2.59)77833
TRANSPORT CO 283.55(287.25)3299
USHER AGRO 8.7(8.82)14490
VICEROY HOTE 19.95(20.55)229508
VIJAY TEXTIL 55.15(56.35)28474
VIMTA LABS 174.65(182.55)20026
VIRAT CRANE 43.35(45.1)26969
VIRINCHI 136.65(143.55)141512
VISAKA IND. 788(813.7)30179
VISTA PHARMA 45.4(47.05)31281
VIVIMED LABS 101.9(104.95)155981
VST INDUS. 3185(3159.4)9
WATERBASE 342.55(360.55)228319
XLENERGY 4.93(4.78)89947
YBRANTDIGI 7.14(7.93)1527082
ZEN TECH 135.6(137.45)88841
ZENOTECH 49.7(51)12200

ఎన్‌ఎస్‌ఇ-500 NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 746.5(754.4)68940
AARTIIND 1125.15(1125.25)22785
ABAN 258.55(262.95)5005903
ABB 1509.25(1514.8)131256
ABFRL 169.2(171.25)492335
ABGSHIP 13.3(13.8)12607
ACC 1850.25(1830)386131
ADANIENT 194.6(198.2)7331265
ADANIPORTS 423.55(420.6)2318100
ADANIPOWER 42.25(44.2)10240202
ADANITRANS 223.9(223.85)1020929
AEGISCHEM 293.15(298.5)170397
AHLUCONT 386.85(392.5)9618
AIAENG 1575.05(1567.35)25926
AJANTPHARM 1521.5(1501.7)506902
AKZOINDIA 1902.05(1911.1)21194
ALBK 68.8(72.05)2553713
ALLCARGO 205.35(213.75)925849
ALOKTEXT 4.4(4.25)11433063
AMARAJABAT 856.85(864.2)705166
AMBUJACEM 277.85(276.95)2689358
AMTEKAUTO 28(28.4)420803
ANANTRAJ 77.5(80.9)2856655
ANDHRABANK 55.2(57.4)2030382
APARINDS 829.9(857.3)19217
APLLTD 539.3(545.6)73574
APOLLOHOSP 1147.2(1179.45)161108
APOLLOTYRE 271.7(278.7)2962659
ARVIND 460.15(463.9)1502619
ASHIANA 178.85(185.7)233989
ASHOKA 236(239.8)163564
ASHOKLEY 122.3(126.1)11527983
ASIANPAINT 1188.75(1204.05)557253
ASTRAL 830(840.15)38491
ASTRAZEN 1168.15(1178.8)6024
ATUL 2988.7(3048.1)50987
AUROPHARMA 641.1(658)2167758
AVANTIFEED 2502.7(2548)60169
AXISBANK 563.2(560.55)5993564
BAJAJ-AUTO 3160.05(3166)175692
BAJAJCORP 513.9(509.3)251276
BAJAJELEC 549.5(547.45)480453
BAJAJFINSV 4956.8(5010.35)124186
BAJAJHIND 15.4(16.4)6017164
BAJAJHLDNG 2776.7(2808.9)7785
BALKRISIND 1154.65(1163.65)229098
BALLARPUR 17.25(18.25)4094751
BALMLAWRIE 256.1(266.2)134847
BALRAMCHIN 130.55(135.85)2001619
BANKBARODA 156.95(164.4)15621689
BANKINDIA 156.9(162.4)3986223
BASF 2207.95(2260.2)27028
BATAINDIA 727.6(746.15)436470
BBTC 1644(1720.7)157450
BEML 1531.75(1575.5)350253
BERGEPAINT 260.95(264.8)342323
BFUTILITIE 523(561.85)985210
BGRENERGY 143.55(150.95)209865
BHARATFIN 1003.4(1024.35)892335
BHARATFORG 715.2(730.75)778726
BHARTIARTL 497.25(504.5)5786478
BHEL 99(101.45)9669560
BHUSANSTL 68.15(72.1)1847654
BIOCON 534.8(539)854040
BIRLACORPN 1183.8(1208.25)51372
BLISSGVS 200.75(203.2)644317
BLUEDART 4737.65(4787.5)6448
BLUESTARCO 758.4(777.95)34472
BOMDYEING 266.1(283.45)3345053
BOSCHLTD 19859(19903.65)12326
BPCL 479.45(487.2)4661889
BRFL 92(95.8)420623
BRIGADE 309.5(310.6)51387
BRITANNIA 4677.35(4719.85)168099
CADILAHC 436.1(440.2)347544
CANBK 339.5(354.35)1900129
CAPF 785.2(845.6)5389165
CARERATING 1391.1(1399.65)103014
CASTEXTECH 6.55(6.85)527867
CASTROLIND 189.25(192.1)1557078
CCL 298.2(302.4)112310
CEATLTD 1905.4(1973.05)349799
CENTRALBK 73.6(74.8)335864
CENTURYPLY 348.55(358.35)187073
CENTURYTEX 1417.65(1426.9)609673
CERA 3734.6(3754.4)2251
CESC 1137.45(1162)528153
CHAMBLFERT 152.6(156.6)555785
CHENNPETRO 453.1(460.8)393294
CHOLAFIN 1332.8(1316.15)673730
CIPLA 601.4(610.25)1088762
CLNINDIA 617.75(599.1)72515
COALINDIA 291.6(305.9)4069770
COLPAL 1131.15(1140.7)292396
CONCOR 1412.15(1422.05)278149
COROMANDEL 563.05(575)196549
CORPBANK 39.4(40.05)217229
COX&KINGS 264(267.25)143621
CRISIL 1956.65(1950.7)14007
CUB 174.6(178.2)343170
CUMMINSIND 935.9(935.95)226349
CYIENT 582.6(591.2)268302
DABUR 358.4(361.25)919047
DALMIABHA 3123.15(3173.25)67661
DBCORP 373(374.2)46262
DBREALTY 72.05(74.7)2275122
DCBBANK 193.85(202.45)1552229
DCMSHRIRAM 560(563.4)133922
DEEPAKFERT 401.9(414)163823
DELTACORP 328.6(317.85)14884470
DEN 131(139.45)5433195
DENABANK 25.4(26.1)1671668
DHANUKA 778.45(787.75)18321
DHFL 602.05(616.9)1417024
DISHTV 72.4(78.2)16380634
DIVISLAB 1092.75(1078.35)804279
DLF 257.55(266.85)5899206
DREDGECORP 783.5(818.9)343549
DRREDDY 2468.7(2431.75)372133
DYNAMATECH 2012(2070.1)2909
ECLERX 1532.3(1534.7)26161
EDELWEISS 273.9(278.7)1458618
EICHERMOT 27891.2(27981.5)46537
EIDPARRY 366.55(374.65)99803
EIHOTEL 216.15(193)2161455
ELECTCAST 36.45(39.6)1493250
ELGIEQUIP 298.1(301)60134
EMAMILTD 1274.1(1292.55)101042
ENGINERSIN 184.45(192.2)2839394
EROSMEDIA 229.7(246.45)1485816
ESCORTS 793.1(804.15)926614
ESSDEE 85.55(87.45)146131
ESSELPACK 294.45(297.75)31158
EVEREADY 447(450.8)60822
EXIDEIND 228.3(232.1)3110314
FCONSUMER 68.3(69.7)4411549
FDC 239.65(238.95)53025
FEDERALBNK 104.75(113.6)42036861
FINCABLES 713.1(718.95)54798
FINPIPE 654.4(664.75)41028
FLFL 369.15(376.55)78283
FORTIS 140.3(146.25)8562156
FSL 43.15(45.55)10268914
GAIL 478.4(489.25)2123599
GATI 149(143.7)9726893
GDL 241.75(245.8)128458
GEPIL 937.65(931.55)62922
GESHIP 438.15(444)94214
GET&D 426.2(427.55)43548
GILLETTE 6683(6649.05)2199
GLAXO 2469.75(2475.05)15130
GLENMARK 625.85(624.4)1200060
GLOBOFFS 40.55(42.6)28059
GMDCLTD 158.3(167.4)567879
GMRINFRA 22.5(22.1)142090074
GODFRYPHLP 1014.4(1036.5)60490
GODREJCP 1005.65(1000.7)378901
GODREJIND 616.05(618.75)424725
GODREJPROP 786.25(833)230190
GPPL 158.65(164.6)1316249
GRANULES 139.6(144.9)2110281
GREAVESCOT 143.6(149.4)1586262
GREENPLY 379.9(384.7)37438
GRINDWELL 550.2(564.6)15494
GRUH 535.6(532.8)631893
GSFC 155.5(164.9)5138255
GSKCONS 6507.05(6506.45)4909
GSPL 215.75(219)957451
GUJFLUORO 883.2(895.5)153507
GUJGASLTD 907.15(897)61922
GULFOILLUB 894.55(929.55)19264
GVKPIL 25.5(26.8)4390276
HATHWAY 45.7(46.65)5674482
HAVELLS 556.7(558.5)818384
HCC 39.1(42.2)12124559
HCL-INSYS 59.25(60.55)4224672
HCLTECH 949.25(909.25)4481702
HDFC 1845.95(1871.2)5373079
HDFCBANK 1900.15(1897.75)1611346
HDFCBANK 1920(1857.8)210000
HDIL 63.85(65.55)25543720
HEIDELBERG 173.2(168.7)3646777
HEROMOTOCO 3586.1(3628.8)271813
HEXAWARE 357.75(358.8)913451
HFCL 32.35(34.7)11986013
HIMATSEIDE 402(411.9)137971
HINDALCO 260.55(266.7)8447591
HINDCOPPER 90.55(93.5)2617015
HINDPETRO 410.4(426.05)5555482
HINDUNILVR 1382(1367.2)896453
HINDZINC 315.45(322.05)1785116
HMT 41.35(42.05)5784
HMVL 264.75(268.7)37415
HONAUT 17944.15(18511.25)2032
HOTELEELA 22.35(22.6)1875123
HSIL 474.4(482.35)35892
HTMEDIA 108(112.85)1253237
IBREALEST 241.85(256.6)9536204
IBULHSGFIN 1204.9(1225.15)1179430
ICICIBANK 334.1(329.3)26707100
ICRA 3993.6(3995.75)5009
IDBI 59.6(62.9)3808915
IDEA 102.8(104.6)16051660
IDFC 59.9(63.95)15936686
IFBIND 1453.35(1484.65)8846
IFCI 31.25(32.65)30829852
IGARASHI 860.25(851.8)27993
IIFL 710.05(717.75)89473
IL&FSTRANS 84.3(87.25)615280
INDHOTEL 144.55(141.15)2917868
INDIACEM 195.4(201.4)11320651
INDIANB 370(382.3)743640
INDOCO 274.05(289.05)94544
INDUSINDBK 1664.6(1682.4)829183
INEOSSTYRO 1088.55(1141.5)14575
INFRATEL 367.95(370.5)1797985
INFY 1122.85(1081.15)11323483
INGERRAND 848.4(871.3)36405
INOXLEISUR 276.25(278.65)91248
INOXWIND 143.4(144.9)181859
INTELLECT 190(185.1)1576605
IOB 22.95(23.45)641309
IOC 384.15(390.85)2903042
IPAPPM 375.35(402.95)262367
IPCALAB 574.15(568.9)143947
IRB 241.75(249.35)1110778
ITC 261.7(267.6)12935712
J&KBANK 78.05(79.75)388127
JAGRAN 180.7(185.4)63607
JAICORPLTD 200.95(209.5)2317778
JBCHEPHARM 318.35(332.15)65113
JBFIND 217.65(225.95)161537
JCHAC 2614.85(2651.8)11119
JETAIRWAYS 790.35(821)3326799
JINDALPOLY 399.55(414.9)89146
JINDALSTEL 270.7(267.3)18387871
JISLJALEQS 138.5(143.3)13564775
JKCEMENT 1139.35(1124.95)49037
JKIL 326.5(340.3)141501
JKLAKSHMI 448.3(438.45)191934
JKTYRE 173.75(177.1)1891199
JMFINANCIL 163.7(168.55)1159325
JPASSOCIAT 21.4(23)63848493
JPINFRATEC 18.3(20.3)9401888
JPPOWER 7.75(7.95)5556120
JSWENERGY 92(95.6)12751222
JSWHL 1769.6(1805.7)20190
JUBILANT 810.85(835.15)1241327
JUBLFOOD 1899.55(1894.9)723285
JUSTDIAL 637.7(606.15)9811049
JYOTHYLAB 369.35(371.7)56628
KALPATPOWR 495.45(501.25)66728
KANSAINER 551.3(551.85)52969
KEC 373.5(384.75)424385
KESORAMIND 157.6(159.75)1999119
KIRLOSENG 375.1(378.65)15927
KITEX 301.6(311.15)78638
KOLTEPATIL 374.1(383.3)390402
KOTAKBANK 1033.25(1038.35)1158187
KPIT 201.65(201.15)2410213
KRBL 625.8(627.05)64907
KSCL 514.25(518.75)385972
KSK 18.2(19.15)4670766
KTKBANK 153.45(160.9)4554446
KWALITY 103.95(109.55)1425330
L&TFH 173.8(178.9)4574298
LAKSHVILAS 137.15(141.55)483344
LAOPALA 674.6(707.55)242399
LAXMIMACH 6288.35(6396)5043
LICHSGFIN 553.7(568.65)1324693
LITL 1.95(1.9)831514
LT 1326.2(1325.95)3139385
LUPIN 906.75(916.55)963028
M&M 746.7(759.2)1611817
M&MFIN 480.75(488.35)2336943
MAGMA 175(178.35)84285
MAHINDCIE 246.45(251.45)921205
MAHLIFE 526.05(538.45)383285
MANAPPURAM 118(123.5)6838517
MANPASAND 460.8(462.2)235291
MARICO 313.65(311.4)608077
MARKSANS 45.4(46.95)7221505
MARUTI 9322.05(9358.45)364816
MAYURUNIQ 533.6(556)28770
MCDOWELL-N 3693.5(3790.5)343436
MCLEODRUSS 187.2(194.45)299348
MERCK 1523.75(1649.05)139390
MHRIL 377.5(381.95)67995
MINDACORP 208.5(213.35)450923
MINDTREE 619.75(627.5)518830
MMTC 66.05(67.95)1364761
MOIL 246.25(256.55)534525
MONSANTO 2578.3(2621.5)5599
MOTHERSUMI 377.8(383.1)1445648
MOTILALOFS 1484.1(1517.95)41911
MPHASIS 741.55(748.9)255128
MRF 70284.55(71534)7410
MRPL 129.95(132.5)2711450
MTNL 28.35(29.1)5368572
MUTHOOTFIN 438.6(453.15)489050
NATCOPHARM 1024.6(1035.7)331002
NATIONALUM 79.45(86.35)13017598
NAUKRI 1404.75(1362.3)81349
NAVKARCORP 203.55(208.8)748675
NCC 126.95(133.75)7242526
NETWORK18 56.85(60.85)9645731
NHPC 30.3(31.6)9769565
NIITTECH 708.85(700.85)964464
NITINFIRE 7.7(8)611676
NLCINDIA 106.1(109)547793
NMDC 148.35(154.45)5107267
NTPC 173.25(172.95)8448334
OBEROIRLTY 520.55(525.5)305786
OFSS 4091.05(4068.45)25793
OIL 378.6(378.4)425674
OMAXE 228.85(230.45)563004
ONGC 197.2(196.6)5778244
ORIENTBANK 117.15(122.3)2605675
ORIENTCEM 170.65(173.5)386227
ORISSAMINE 1977.45(2009.3)13318
PAGEIND 22490.8(22802)25664
PARSVNATH 27.85(29.3)265404
PCJEWELLER 576.9(584.3)8707065
PEL 2799.25(2844)150242
PERSISTENT 754.15(746.45)300220
PETRONET 238.65(248.75)4417779
PFC 121(124.6)4442672
PFIZER 2028.5(2032.25)40413
PFS 37.2(38.4)2551752
PGHH 9374.3(9298.8)12409
PHOENIXLTD 599.6(616.75)111073
PIDILITIND 900.25(904.65)475519
PIIND 993.95(981.3)185792
PNB 165.55(172.15)11916843
POLARIS 409.75(414.25)362724
POWERGRID 196.2(199.3)7428122
PRAJIND 117.55(124.25)1639110
PRESTIGE 337.75(339.5)672879
PRISMCEM 148.65(139.6)11043599
PTC 116.4(119.95)1785636
PUNJLLOYD 25.1(26.7)3362069
PURVA 156.8(163.2)469415
PVR 1438.2(1459.35)97676
RADICO 316.15(326.15)1948029
RAIN 419.45(439.05)2581510
RAJESHEXPO 852.15(844.6)545527
RALLIS 271.6(276.6)1291727
RAMCOCEM 786(784.7)282691
RAMCOSYS 537.15(552.4)51975
RATNAMANI 1063.6(1061.15)11574
RAYMOND 1092.85(1128.9)516303
RCF 106.65(110.35)7979616
RCOM 31.2(31.55)144438289
RECLTD 153.95(160.3)4605921
REDINGTON 189.95(189.85)584500
RELAXO 664.3(679.95)7855
RELCAPITAL 578.15(602.15)7398286
RELIANCE 922.95(949.15)4948895
RELINFRA 536.5(557.85)2982930
RENUKA 16.15(16.6)2490114
REPCOHOME 665.5(669.05)220865
RIIL 587.95(623)697547
RKFORGE 832.1(838.35)36895
RNAVAL 53.35(55.25)9345811
ROLTA 75.3(75)4827059
RPOWER 51.2(54)18749286
RTNPOWER 7.65(8.1)20152479
RUCHISOYA 18.65(19.45)1582259
SADBHAV 413.5(414.75)407101
SADBHIN 141.6(148.5)186901
SAIL 94.3(100.35)18073465
SANOFI 4710.25(4713.3)2381
SBIN 296.15(302.6)18040940
SCHAEFFLER 5700.6(5732.85)4106
SCHNEIDER 127.5(128.85)519621
SCI 93.15(96)1227929
SHARDACROP 453.25(455.85)14410
SHILPAMED 594.05(606.4)47951
SHK 285.25(288.65)699278
SHOPERSTOP 525.55(536)97689
SHREECEM 19104.25(19081.5)11820
SHRIRAMCIT 2068.45(2095.55)17282
SIEMENS 1291.55(1305.15)212742
SIMPLEXINF 609.35(629.35)61614
SINTEX 24.65(25.4)4594975
SITINET 25(25.1)546369
SJVN 37.85(37.7)2677304
SKFINDIA 1828(1850.05)30115
SMLISUZU 888.35(899.25)27066
SNOWMAN 63.3(68.2)5791769
SOBHA 583(594.45)293897
SOMANYCERA 887.55(879.2)23005
SONATSOFTW 303.25(297.15)698628
SOUTHBANK 31.85(32.65)8959096
SPARC 507.65(519.35)291886
SREINFRA 101.25(106.5)3296492
SRF 1959.15(2010.9)165652
SRTRANSFIN 1510.95(1499.7)606477
STAR 806.9(815.4)227412
STCINDIA 170.2(175.35)22579
SUNDARMFIN 1927.85(1957.1)16168
SUNDRMFAST 561.6(575.4)134514
SUNPHARMA 577.7(576.45)4868363
SUNTV 1079.15(1073.5)1403769
SUPREMEIND 1338.95(1370.1)26683
SUVEN 199.15(207.35)304279
SUZLON 15.25(16.05)49819568
SWANENERGY 211.75(216)253989
SYMPHONY 2004.7(2088.4)26679
SYNDIBANK 74.8(78.35)3695531
SYNGENE 594.3(592.85)95044
TAKE 161.05(164.1)159470
TATACHEM 740.95(766.5)698181
TATACOFFEE 162.6(168.5)700086
TATACOMM 651.85(673.3)569013
TATAELXSI 1045.75(1044.25)1012534
TATAGLOBAL 316.4(323)4683847
TATAMOTORS 421.9(432.35)5623745
TATAMTRDVR 243.7(246.45)2970779
TATAPOWER 93.65(97.95)9672170
TATASPONGE 1175.6(1214.15)351128
TATASTEEL 765.75(783.5)2791328
TBZ 144.05(148.2)3394497
TCS 2850.85(2746.1)2133876
TECHM 557.65(543.75)4791310
TECHNO 394.45(403.1)32405
TEXRAIL 114.6(120.05)1259736
THERMAX 1304.35(1292.1)117643
THOMASCOOK 263.55(269.15)375959
TIDEWATER 7237.7(7438.6)1953
TIMKEN 943.85(962.95)24739
TITAN 889.4(918.25)2383484
TNPL 455.25(471.8)106696
TORNTPHARM 1400.8(1416.3)70705
TORNTPOWER 281.55(291.6)759804
TREEHOUSE 14.85(15.05)37724
TRIDENT 87.85(90.15)986215
TRITURBINE 134.1(134)307696
TTKPRESTIG 7979.6(8024.5)3264
TTML 7.85(7.55)4600861
TV18BRDCST 62.45(65.45)23720594
TVSMOTOR 722.55(740.45)835847
TVSSRICHAK 3609.1(3663)3746
TVTODAY 431.5(459.25)235032
UBL 1087.05(1146.95)323975
UCOBANK 30.85(31.6)1062909
UFLEX 473.6(480.95)283224
ULTRACEMCO 4545.1(4520.15)315736
UNICHEMLAB 359.7(360.7)210622
UNIONBANK 136.35(139.55)5469268
UNITECH 8.55(9.3)60676540
UPL 766.85(774.35)1222684
VAIBHAVGBL 690(705)331676
VAKRANGEE 435.95(444.75)1425148
VEDL 330.15(339.2)8117693
VIDEOIND 23.8(25.05)2204069
VIJAYABANK 65.5(67.4)1073046
VINATIORGA 980.6(980.6)20566
VIPIND 360.75(367.45)454261
VOLTAS 623.05(632.45)921801
VRLLOG 433.1(440.25)41659
VSTIND 3169.5(3157.8)624
VTL 1419.9(1415.5)174424
WABAG 618.6(629.85)85339
WABCOINDIA 7449.05(7599.25)3249
WELCORP 172.5(185.75)1963995
WELSPUNIND 74.35(78.9)4981354
WHIRLPOOL 1507.75(1512.25)18023
WIPRO 331.95(315)6166445
WOCKPHARMA 903.85(938.85)1072968
WONDERLA 385.6(395.55)47490
ZEEL 613.4(606.15)4805427
ZEELEARN 46.5(46.8)8356259
ZENSARTECH 891.45(903.05)12232
ZYDUSWELL 1105.85(1117.55)11438

అమెజాన్‌లో ఓరియెంట్ 'ఏరోస్టార్మ్'

న్యూఢిల్లీ : సికె బిర్లా గ్రూప్‌నకు చెందిన ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఏరోస్టార్మ్ ప్రీమియం ఫ్యాన్లను అమెజాన్ ఆన్‌లైన్ విక్రయాల కోసం విడుదల చేసింది. ఆ ఫ్యాన్ల రిటైల్ ధర 5990 రూపాయలు. అమెజాన్‌తో కలిసి ఈ ఫ్యాన్ల కొనుగోలుదారులకు క్యాష్‌బాక్ సదుపాయం కూడా అందుబాటులో ఉంచుతున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఫ్యాన్ల విక్రయం అమ్మకాల్లో ఒక శాతం ఉండగా రెండు సంవత్సరాల కాలంలో 5 శాతానికి చేరుతుందని భావిస్తున్నట్టు ఓరియెంట్ ఎలక్ట్రిక్ సిఇఒ రాకేష్ ఖన్నా తెలిపారు.



బెంగాల్‌లో రూ.5000 కోట్ల పెట్టుబడి

▸ గ్లోబల్ వ్యాపార సదస్సులో అంబానీ ప్రకటన



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో ముకేశ్ అంబానీ, లక్ష్మీ మిట్టల్

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో తాము ఐదు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామని పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రకటించారు. ఇక్కడ మొబైల్ హ్యాండ్‌సెట్లు, సెట్ టాప్ బాక్స్‌ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశాలు పరిశీలిస్తామని ఆయన తెలిపారు. కోల్కతాలో జరుగుతున్న గ్లోబల్ బిజినెస్ సమిట్‌లో ఆయన మాట్లాడుతూ తాము ప్రారంభంలో ఇక్కడ 4500 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయాలని భావించామని, కాని మమతా బెనర్జీ ప్రభుత్వం కల్పించిన వ్యాపారానుకూల వాతావరణం వల్ల 15 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేశామని అన్నారు. బెంగాల్‌లో భారీగా పెట్టుబడి పెట్టిన సంస్థల్లో ఒకటిగా ఆర్ఐఎల్ అవతరించిందని తెలిపారు. తమ పెట్టుబడులు అధికంగా తమ టెలికాం విభాగం రిలయన్స్ జియో నెట్‌వర్క్ విస్తరణ, నాలుగో తరం హైస్పీడ్ మొబైల్, ఇంటర్నెట్ నెట్‌వర్క్ నిర్మాణం విభాగాల్లో ఉన్నాయని అంబానీ చెప్పారు. రాష్ట్రంలో డిజిటల్, రిటైల్, పెట్రో రిటైల్ విభాగాల్లో మరో ఐదు వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయాలని నిర్ణయించామని, మొబైల్ హ్యాండ్‌సెట్లు, ఎస్‌టిబిలు, ఇతర హైటెక్ డివైస్‌ల తయారీ హబ్‌గా పశ్చిమ బెంగాల్‌ను తీర్చి దిద్దేందుకు బహుళ భాగస్వాములతో కలిసి కృషి చేస్తామని ఆయన అన్నారు. జియోకు రాష్ట్రంలో 1.2 కోట్ల మంది కస్టమర్లున్నారని ఆయన తెలిపారు. ఈ ఏడాది చివరికి పశ్చిమబెంగాల్‌లో నూరు శాతం జనాభాకు చేరువయ్యే సమయానికి బెంగాల్‌ను ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌తో అనుసంధానం చేసే భారీ ప్రాజెక్టు చేపట్టామని ముకేశ్ చెప్పారు. ప్రభుత్వం పౌరులకు అందిస్తున్న సేవలు (జి2సి) ప్రతీ ఒక్క పౌరునికి అందుబాటులోకి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ డిజిటల్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నదని ఆయన తెలిపారు. ఇవి గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్ల తయారీకి పునాది వేస్తాయని, ఇ-కామర్స్ లావాదేవీలు, చిన్న-మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు ఊతం ఇస్తామని ముకేశ్ అన్నారు.

రూ.17 లక్షల కోట్ల పెట్టుబడి హామీలు

బెంగాల్ గ్లోబల్ వ్యాపార సదస్సులో మంగళవారం 17 వేల కోట్ల రూపాయల విలువ గల పెట్టుబడులకు హామీలు వచ్చాయి. భారీ పెట్టుబడులు ప్రకటించిన కంపెనీల్లో రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ఉన్నాయి. వచ్చే నాలుగైదు సంవత్సరాల కాలంలో పది వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేస్తామని జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ప్రకటించింది. వెయ్యి కోట్ల రూపాయలతో మల్టీ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుకు అడ్వాంటేజ్ గ్రూప్, వెయ్యి కోట్లతో సంజీవ్ గోయెంకా యాజమాన్యంలోని సిఇఎస్‌సి కంపెనీ విద్యుత్ పంపిణీ వ్యవస్థ అభివృద్ధికి హామీలు ఇచ్చాయి.

లెక్సస్ నుంచి రూ.1.77 కోట్ల కారు

▸ హైబ్రిడ్ సెడాన్ ఎల్ఎస్500హెచ్ విడుదల

న్యూఢిల్లీ: అంతర్జాతీయ లగ్జరీ కార్ల తయారీ సంస్థ లెక్సస్.. తన ఫ్లాగ్‌షిప్ హైబ్రిడ్ సెడాన్ 'ఎల్ఎస్500హెచ్'ను దేశీయ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ కారు ధర వేరియంట్‌ను బట్టి రూ.1.77 కోట్ల నుంచి రూ.1.94 కోట్ల వరకు ఉంటుందని సంస్థ వెల్లడించింది. ఐదో తరం ఎల్ఎస్500హెచ్ మొత్తం మూడు వేరియంట్లలో, ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. 3.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 310.8 కెవి లిథియం ఐయాన్ బ్యాటరీ సిస్టమ్‌తో కూడిన ఈ మోడల్.. కేవలం 5.4 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. బిఎస్ 4 ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ వాహనం లీటరుకు 15.38 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుందని సంస్థ తెలిపింది. గత ఏడాది మార్చిలో భారత మార్కెట్లోకి పునఃప్రవేశం చేసిన లెక్సస్.. తన వాహనాలను స్థానికంగా అసెంబ్లింగ్ చేయాలనుకుంటోంది. ఇందుకోసం తన మాతృసంస్థ టయోటాకు బెంగళూరులో ఉన్న ఉత్పత్తి కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అనుకుంటున్నట్లు సంస్థ వెల్లడించింది.



మరో 1.2 లక్షల కంపెనీలపై వేటు

▸ నల్ల ధనంపై పోరు మరింత ఉధృతం

న్యూఢిల్లీ : మోదీ సర్కార్ నల్లధనంపై పోరు మరింత ఉధృతం చేస్తోంది. ఇందులో భాగంగా నిబంధనలు పాటించని మరో 1.2 లక్షలకుపైగా కంపెనీల పేర్లను అధికారిక రికార్డుల నుంచి తొలగించాలని నిర్ణయించింది. దీంతో ఈ కంపెనీల గుర్తింపు రద్దవుతుంది. నల్ల ధన స్వాములకు ఉపయోగపడుతున్నాయనే అనుమానంతో ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 2.26 లక్షల కంపెనీల పేర్లను అధికారిక రికార్డుల నుంచి తొలగించింది. ఈ కంపెనీలతో సంబంధం ఉన్న 3.09 లక్షల మంది డైరెక్టర్లపైనా అనర్హత వేటు వేసింది. ఈ చర్యల అమలు తీరుతెన్నులను గత వారం కేంద్ర కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమీక్షించారు. ఇదే సమావేశంలో ఇలాంటి కంపెనీలు మరో 1.2 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో వీలైనంత త్వరగా వాటి నమోదును కూడా రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కంపెనీల ద్వారా నల్లధనం, అక్రమ నిధుల ప్రవాహాన్ని అడ్డుకునే చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది.

1,157 కేసులు నమోదు

తమ గుర్తింపును రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ 1,157 కంపెనీలు ఇప్పటికే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)ని ఆశ్రయించాయి. ఈ కేసులను విచారణకు స్వీకరించిన ఎన్‌సిఎల్‌టి ఇప్పటికే 180 కంపెనీల గుర్తింపును పునరుద్ధరించాలని ఆదేశించింది. ఇందులో 128 కంపెనీల గుర్తింపును ఇప్పటికే ఆయా ప్రాంతీయ కంపెనీల రిజిస్ట్రార్లు పునరుద్ధరించారు. అనర్హత వేటు పడిన 3.09 లక్షల మంది డైరెక్టర్లలో 992 మంది ప్రభుత్వ ఆదేశాలను సవాల్ చేస్తూ వివిధ హైకోర్టులను ఆశ్రయించారు. ఇందులో 190 కేసుల్లో మాత్రమే కోర్టులు తీర్పులు చెప్పాయి. దీంతో నిబంధనలు పాటించని కంపెనీలు ఈ ఏడాది మార్చిలోపు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి తమ గుర్తింపు పునరుద్ధరించుకోవచ్చని కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది.



రూ.3,840 కోట్లతో ఆర్‌కామ్ సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థ

▸ 68వేల కిలోమీటర్ల నిడివితో ఏర్పాటు

ముంబై: అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్.. ఆసియా, ఐరోపాలో 68 వేల కిలోమీటర్ల పొడవైన సముద్ర భూభాగ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నది. ఇందుకోసం సంస్థ 60 కోట్ల డాలర్లు (మన కరెన్సీలో రూ.3,840 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ సబ్‌మెరైన్ కేబుల్ ద్వారా భారత్‌లోని తన కేంద్రాన్ని పశ్చిమాన ఇటలీని, తూర్పున హాంకాంగ్‌ను అనుసంధానం చేయనుంది. వంద శాతం వాటా కలిగిన అనుబంధ విభాగమైన 'గ్లోబల్ క్లౌడ్ ఎక్స్ఛేంజ్' ద్వారా ఆర్‌కామ్ ఈ కేబుల్ వ్యవస్థను నిర్మిస్తున్నది. ఈ నెట్‌వర్క్ ద్వారా అనుబంధ విభాగం ఆదాయం ఐదేళ్లలో మూడింతలయ్యే అవకాశం ఉందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆర్‌కామ్ పేర్కొంది. ఏటా 100 కోట్ల డాలర్ల ఆదాయం ఆర్జించగల సత్తా కలిగిన ఈ కేబుల్ వ్యవస్థ 2020లో మూడో త్రైమాసికానికల్లా అందుబాటులోకి వస్తుందని ఆర్‌కామ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బిల్‌బార్నే తెలిపారు. రూ.45 వేల కోట్ల మేర అప్పులభారంతో సతమతమవుతున్న ఆర్‌కామ్.. ఈ మధ్యనే మొబైల్ సేవల వ్యాపారం నుంచి వైదొలిగింది. ఇకపై ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌పై పూర్తిగా దృష్టిసారించనుంది.

బినానీ రేసులో రాకేశ్, దమానీ

న్యూఢిల్లీ : భారీ ఎత్తున అప్పుల్లో కూరుకుపోయి అమ్మకానికి వచ్చిన బినానీ సిమెంట్స్‌ను చేజిక్కించుకునేందుకు పోటీ ముమ్మరమైంది. రేసులో ప్రముఖ స్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్ రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా, డి-మార్ట్ ప్రమోటర్ రాధాకృష్ణ దమానీ కూడా చేరారు. వీరిద్దరూ చేతులు కలిపి రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. బ్యాంకు రుణాల ఎగవేత కారణంగా దివాలా చట్టాల కింద్ర బినానీ సిమెంట్ ఆస్తులను బ్యాంకులు అమ్మకానికి పెట్టిన విషయం తెలిసిందే. సిమెంట్ దిగ్గజాలు అల్ట్రాటెక్, హెడెల్‌బర్గ్, జిఎస్‌డబ్ల్యు, దాల్మియా భారత్, రామ్‌కో ఇప్పటికే బినాని కోసం తమ ప్రతిపాదనలను సమర్పించాయి. ఆఖరు నిమిషంలో ఇద్దరు కుబేరులు రాకేష్, దమానీ చేతులు కలిపి రంగంలోకి దిగడంతో పోటీ వేడెక్కింది. మొత్తం 15 సంస్థలు రేసులో ఉన్నట్టుగా చెబుతున్నారు.



- బినానీ నుంచి మొత్తం 7500 కోట్ల రూపాయలు రావాలని అప్పులిచ్చిన సంస్థలు అంటున్నాయి. ఇందులో ఎస్‌బిఐ, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా తోపాటు బ్యాంకుల నుంచి గతంలో బినానీ రుణాలను కొనుగోలు చేసిన ఎడల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ 3884 కోట్ల రూపాయల మేరకు క్లెయిమ్‌లు దాఖలు చేశాయి. ఇది కాకుండా కార్పొరేట్ గ్యారంటీలకు సంబంధించి 2429 కోట్ల రూపాయలను బినానీ తమకు చెల్లించాల్సి ఉందని ఐడిబిఐ చెబుతోంది.
- వివిధ ఆర్థిక సంస్థలు, బ్యాంకుల నుంచి వచ్చిన క్లెయిమ్‌ల విలువ 7500 కోట్ల రూపాయలుండగా, ఐడిబిఐకి సంబంధించిన కార్పొరేట్ గ్యారంటీల విషయం మాత్రం వివాదంలో ఉంది. రెజల్యూషన్ ప్రొఫెషనల్ ఈ క్లెయిమ్ విషయంలో పేచీపెడుతున్నట్టు తెలిసింది.
- గతేడాది జూలైలో బ్యాంక్ ఆఫ్ బరోడా 97 కోట్ల రూపాయల మొండి బకాయిలకు సంబంధించి బినానీ సిమెంట్స్‌కు వ్యతిరేకంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసు దాఖలు చేసింది. ఈ కేసులో విజయ్‌కుమార్ వి అయ్యర్‌ను రెసొల్యూషన్ ప్రొఫెషనల్‌గా నియమించారు.
- బినాని సిమెంట్స్ స్థాపిత వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 1.12 కోట్ల టన్నులు. భారత్‌తో పాటు చైనాలోనూ సంస్థకు సమీకృత ప్లాంట్లు ఉన్నాయి. దుబాయ్‌లో గ్రైడింగ్ యూనిట్ ఉంది.

సంక్షోభంలో పరిశ్రమ

సిమెంట్ పరిశ్రమ కొంత కాలంగా సంక్షోభంలో ఉంది. డిమాండ్ మాంద్యం కారణంగా చాలా కంపెనీలు నష్టాలను చవిచూస్తున్నాయి. అప్పులు కట్టలేని స్థితిలో చేతులెత్తేసిన కంపెనీలు అమ్మకానికి వచ్చాయి. దివాలా చట్టాల కింద కేసులను ఎదుర్కొంటున్న మురళి సిమెంట్‌ను చేజిక్కించుకోనున్నట్టు రెండు వారాల క్రితం దాల్మియా భారత్ ప్రకటించింది. అల్ట్రాటెక్ సిమెంట్ ఇప్పటికే జైపీ అసోసియేట్స్‌కు చెందిన సిమెంట్ ప్లాంట్లను 16189 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది.

ఐసిఐసిఐ లొంబార్డ్ లాభం రూ.231 కోట్లు

Q3 ఆర్థిక ఫలితాలు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికాని(అక్టోబర్-డిసెంబర్)కి ఐసిఐసిఐ లొంబార్డ్ లాభం 5.20 శాతం వృద్ధి చెంది రూ.231.76 కోట్లుగా నమోదైంది. మూడో క్వార్టర్‌లో పన్ను కేటాయింపులు రూ.90.59 కోట్లకు పెరగడం సంస్థ లాభాల వృద్ధికి కళ్లెం వేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కేటాయింపులు రూ.5.44 కోట్లుగా నమోదయ్యాయి. మూడో త్రైమాసికంలో ఈ సాధారణ బీమా సంస్థ సాల్వెన్సీ రేషియో 2.21 రెట్లకు పెరిగింది. డిసెంబర్ 2016తో ముగిసిన మూడు నెలల కాలానికి ఈ నిష్పత్తి 2.01 రెట్లుగా నమోదైంది. వార్షిక ప్రాతిపదికన చూస్తే.. కంపెనీ ఆదాయం రూ.1,842.93 కోట్ల నుంచి రూ.2,019.77 కోట్లకు చేరుకోగా.. స్థూల ప్రీమియం వసూళ్లు రూ.2,542.32 కోట్ల నుంచి రూ.3,001.53 కోట్లకు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు త్రైమాసికాలకు సంస్థ కంబైన్డ్ రేషియో 106.2 శాతంగా నమోదుకాగా.. ఈసారి అదే కాలానికి 100.4 శాతానికి మెరుగుపడింది. మున్ముందు దీన్ని 100 శాతానికి మెరుగుపర్చడంపై దృష్టిసారించినట్లు ఐసిఐసిఐ లొంబార్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ భార్గవ్ దాస్ గుప్తా అన్నారు. దేశంలో సాధారణ బీమా పరిశ్రమ 15-20 శాతం వృద్ధి నమోదు చేసుకుంటున్నదని, తమ సంస్థ కూడా అదే స్థాయి వృద్ధిరేటుతో దూసుకెళ్తోందన్న గుప్తా.. భవిష్యత్‌లో మరింత అధిక వృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో స్టాక్ మార్కెట్లో లిస్టయిన ఐసిఐసిఐ లొంబార్డ్ త్రైమాసిక ఫలితాలు ప్రకటించడం ఇది రెండోసారి. మంగళవారం బిఎస్ఇలో ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ షేరు ధర 3..81శాతం లాభపడి రూ.812.45 వద్దకు చేరుకుంది.

రిలయన్స్ నిప్పాన్ లాభంలో 25శాతం వృద్ధి

▸ షేర్‌హోల్డర్లకు రూ.5 మధ్యంతర డివిడెండ్

రిలయన్స్ నిప్పాన్ అసెట్ మేనేజ్‌మెంట్ (ఆర్ఎన్ఎఎం) నికర లాభం మూడో క్వార్టర్‌లో 25 శాతం పుంజుకొని రూ.130 కోట్లుగా నమోదైంది. ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన 31 శాతం పెరిగి రూ.470 కోట్లకు చేరుకుంది. షేర్‌హోల్డర్ల కోసం సంస్థ బోర్డు షేర్ ఒక్కింటికి రూ.5 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. స్టాక్ మార్కెట్‌లో లిస్టయ్యాక కంపెనీ ప్రకటించిన తొలి మధ్యంతర డివిడెండ్ ఇదే. దేశంలో మూడో అతిపెద్ద ఫండ్ సంస్థ రిలయన్స్ మ్యూచువల్ ఫండ్‌కు చెందిన ఆస్తుల నిర్వహణ విభాగమే ఆర్ఎన్ఎఎం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి ఆర్ఎన్ఎఎం నిర్వహణలో ఉన్న ఫండ్ ఆస్తుల విలువ రూ.3.88 లక్షల కోట్లుగా నమోదైంది.

ఎంసిఎక్స్ లాభాల్లో 45 శాతం క్షీణత

న్యూఢిల్లీ: దేశంలో అగ్రగామి కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఎంసిఎక్స్ (మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్) నిరాశాజనక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో లాభం 44.85 శాతం పడిపోయి రూ.44.85 కోట్లకు పరిమితమైంది. బులియన్ సెగ్మెంట్లో ట్రేడింగ్ లావాదేవీలు గణనీయంగా తగ్గడం ఇందుకు కారణమైంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదేకాలానికి ఎక్స్ఛేంజ్ లాభం రూ.34.04 కోట్లుగా నమోదైంది. డిసెంబర్ 2016తో ముగిసిన మూడునెలల్లో రూ.99.88 కోట్లుగా నమోదైన ఎంసిఎక్స్ నికర ఆదాయం గత ఏడాది అదే కాలానికి రూ.76.52 కోట్లకు తగ్గింది. ఖర్చులు కూడా వార్షిక ప్రాతిపదికన రూ.53.89 కోట్ల నుంచి రూ.50.91 కోట్లకు తగ్గాయని బిఎస్ఇ ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది.

టిసిఎస్‌కు మరో రెండు భారీ కాంట్రాక్టులు

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టిసిఎస్) మరో రెండు బడా కాంట్రాక్టులను దక్కించుకుంది. ఎం అండ్ జి ప్రుడెన్షియల్‌తో పదేళ్ల కాలానికి 69 కోట్ల డాలర్ల (రూ.4,416 కోట్లు) కాంట్రాక్టు కుదుర్చుకుంది. సంస్థ వ్యాపారాన్ని డిజిటలైజ్ చేయడంతోపాటు కస్టమర్లకు మరింత మెరుగైన సేవలందించేందుకు టిసిఎస్ తోడ్పడనుంది. అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ ప్రుడెన్షియల్ పిఎల్‌సికి చెందిన బ్రిటన్, యూరోపియన్ దేశాల సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్ వ్యాపార విభాగమే ఎం అండ్ జి ప్రుడెన్షియల్. బ్రిటన్ రిటైల్ దిగ్గజం మార్క్స్ అండ్ స్పెన్సర్స్ (ఎం అండ్ ఎస్) నుంచి కూడా టిసిఎస్‌కు ఐదేళ్ల కాంట్రాక్టు లభించింది. ఈ ఒప్పందంలో భాగంగా ఎం అండ్ ఎస్ డిజిటల్ ఫస్ట్ బిజినెస్‌గా రూపాంతరం చెందడంలో టిసిఎస్ దోహదపడనుంది. గతవారంలో అమెరికా బీమా దిగ్గజం ట్రాన్స్‌అమెరికా నుంచి టిసిఎస్‌కు 200 కోట్ల డాలర్ల కాంట్రాక్టు దక్కింది. సంస్థ చరిత్రలో ఇప్పటివరకు ఇదే అతి పెద్ద డీల్. అంతక్రితం టివి రేటింగ్ సంస్థ నీల్సన్‌తోనూ మెగా ఒప్పందం చేసుకుంది.

మూడున్నరేళ్ల గరిష్ఠంలో వ్యాపార విశ్వాసం



న్యూఢిల్లీ : వ్యాపార విశ్వాస సూచి జనవరి-మార్చి త్రైమాసికంలో మూడున్నర సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరింది. వస్తు సేవలకు డిమాండు పెరుగుతుందని, బడ్జెట్‌లో ప్రభుత్వం వ్యాపార విశ్వాసాన్ని పెంచేందుకు రాయితీలు ప్రకటిస్తుందన్న ఆశల నడుమ ఈ సూచి బలమైన పునరుజ్జీవం సాధించిందని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ తెలిపింది. ఆ సంస్థకు చెందిన వ్యాపార విశ్వాస సూచి జనవరి-మార్చి త్రైమాసికంలో 91 పాయింట్లుగా నమోదయింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంతో పోల్చితే ఇది 18.6 శాతం అధికం.

ఎగుమతులు జూమ్!

▸ మూడేళ్ల గరిష్ఠానికి వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: దేశ ఎగుమతులు డిసెంబరు నెలలో 12.36 శాతం పుంజుకొని 2,703 కోట్ల డాలర్లకు చేరాయి. ఇంజినీరింగ్, పెట్రోలియం ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లో డిమాండ్ పెరగడం ఇందుకు దోహదపడింది. డిసెంబర్‌లో దేశంలోకి దిగుమతైన వస్తు, సేవల విలువ కూడా 21.12 శాతం ఎగబాకి 4,191 కోట్ల డాలర్లకు పెరిగింది. ముడిచమురు, బంగారం దిగుమతులు గణనీయంగా పెరగడం ఇందుకు కారణమైంది. ఎగుమతుల కంటే దిగుమతులు భారీ పెరుగుదలను నమోదు చేసుకోవడంతో వాణిజ్యలోటు మూడేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. గతనెలలో లోటు వార్షిక ప్రాతిపదికన 41 శాతం పెరిగి 1,488 కోట్ల డాలర్లుగా నమోదైంది.

71.5 శాతం పెరిగి గోల్డ్ దిగుమతులు

కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం.. గతనెలకు ఇంజినీరింగ్, పెట్రోలియం ఉత్పత్తులు 25 శాతం పెరిగాయి. రెడీమేడ్ దుస్తుల ఆర్డర్లు మాత్రం 8 శాతం తగ్గి 133 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయి. బంగారం దిగుమతులు 71.5 శాతం పుంజుకొని 339 కోట్ల డాలర్లకు పెరిగాయి. పెట్రోలియం ప్రొడక్ట్స్, ముడిచమురు దిగుమతులేమో 35 శాతం పెరిగి 1034 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి.

జిఎస్‌టి మేడ్ ఈజీ

▸ రేపే కౌన్సిల్ సమావేశం

▸ ఇక మరింత సులభంగా రిజిస్ట్రేషను, రిటర్నులు, క్లెయిమ్‌లు

▸ మరో 80 రకాల సర్వీసులు, సరుకులపై పన్నుల తగ్గింపు

హైదరాబాద్ జనవరి : జిఎస్‌టిని సలుభతరంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం నాడు ఆర్థికమంత్రి జైట్లీ సారథ్యంలో ఢిల్లీలో జరుగనున్న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ప్రధానంగా ఇదే అంశంపై దృష్టి సారించే అవకాశం ఉంది. జిఎస్‌టి రిజిస్ట్రేషన్లు, రిటర్నుల దాఖలు, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌లకు సంబంధించి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు వ్యాపార, పారిశ్రామికవర్గాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. మరో 20 రోజుల్లో పార్లమెంట్‌లో 2018-19 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో అత్యంత కీలకమైన ఆర్థిక సంస్కరణగా చెబుతున్న జిఎస్‌టిపై విమర్శలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. జిఎస్‌టిని సులభతరంగా మార్చేందుకు పలు ప్రతిపాదనలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. జిఎస్‌టిఆర్-1, జిఎస్‌టిఆర్-2, జిఎస్‌టిఆర్ -3.. ఈ మూడు రకాల ఫారమ్‌లను ఒకే ఫారమ్ కింద మార్చే అవకాశం ఉంది. దీనివల్ల ప్రతి నెలా మూడు రిటర్న్‌ల బదులు ఒకే రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుంది.

ఈ సమావేశంలోనే కనీసం మరో 70-80 సరుకులు, సర్వీసులపై పన్ను రేట్లను కూడా తగ్గించే అవకాశం ఉందని తెలిసింది. 25 సరుకులు, 45-55 రకాల సర్వీసులకు సంబంధించి రేట్లు తగ్గే అవకాశం ఉంది. కొన్ని రకాల ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్‌ను 18 శాతం రేటు నుంచి 12 శాతం రేటుకు మార్చే అవకాశం ఉంది.

కాంపోజిషన్ స్కీమ్ పరిమితి 2 కోట్ల రూపాయలు ?

ప్రస్తుతం కాంపోజిషన్ స్కీమ్‌లో చేరేందుకు గరిష్ఠ టర్నోవర్ పరిమితి 1.5 కోట్ల రూపాయలుండగా మరింత మంది చిన్న వ్యాపారులకు వెసులుబాటు ఇచ్చేందుకు టర్నోవర్ పరిమితిని 2 కోట్ల రూపాయలకు పెంచే అవకాశం ఉంది. గురువారం నాటి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ఈమేరకు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఇ-వే బిల్లులకు రంగం సిద్ధం...

ఇ-వే బిల్లుల వ్యవస్థను వచ్చే జూన్ నుంచి సమగ్రంగా అమల్లోకి తేవాలని నిర్ణయించారు. పైలెట్‌పై మంగళవారం నుంచి కొన్ని ప్రాంతాల్లో ఇ-వే బిల్లుల అమలు ప్రారంభించారు. అంతరాష్ట్ర సరుకుల రవాణాలో అత్యంత కీలకమైన ఇ-వే బిల్లులను ప్రవేశపెట్టడంలో జాప్యం వల్ల భారీ ఎత్తున పన్నుల ఎగవేతలున్నట్టు అధికారులు చెబుతున్నారు. జిఎస్‌టి అమలుకు అవసరమైన ఐటి నెట్‌వర్క్ పూర్తిస్థాయిలో సిద్ధం కాకపోవడం వల్ల ఇ-వే బిల్లుల అమల్లో జాప్యమైంది. ఫిబ్రవరీ నుంచి ఇ-వే బిల్లుల అమలు ప్రారంభిస్తారు. జూన్ కల్లా దేశ వ్యాప్తంగా పకడ్బందీగా ఇ-వే బిల్లుల వ్యవస్థను అమల్లోకి తెస్తారు. దీనికి సంబంధించిన నిబంధనలన్నీ గురువారం నాటి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలోనే ఖరారు చేసే అవకాశం ఉంది. 50 వేల రూపాయల విలువ పైబడిన సరుకుల అంతర్ రాష్ట్ర రవాణాకు ఇ-వే బిల్లు ఉండి తీరాల్సిందే.

హెచ్‌యుఎల్‌కు నోటీసు

న్యూఢిల్లీ : జిఎస్‌టి చట్టం కింద ఏర్పాటైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ సేఫ్‌గార్డ్స్ (డిజిఎస్) హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యుఎల్) కంపెనీకి నోటీసు జారీ చేసింది. జిఎస్‌టితో సమకూరిన లాభాలను కంపెనీ వినియోగదారులకు బదిలీ చేయక పోవడంపై డిజిఎస్ ఈ నోటీసులు జారీ చేసింది. పదిహేను రోజుల్లో ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని కోరింది. ఇలాంటి ఫిర్యాదులపై దర్యాప్తు చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ డిజిఎస్‌ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ఇప్పటికే ఇలాంటి ఫిర్యాదులపై హెచ్‌యుఎల్‌తో పాటు ఆరు కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. మంగళవారమే నోటీసు అందినందున త్వరలోనే డిజిఎస్‌కు బదులిస్తామని హెచ్‌యుఎల్ అధికార వర్గాలు చెప్పాయి. ఈ ఆరోపణలు నిజం కాదని కంపెనీలు నిరూపించలేకపోతే భారీ జరిమానా చెల్లించాలి. ఒక్కోసారి కంపెనీ రిజిస్ట్రేషన్‌ను కూడా రద్దు చేసే అవకాశం ఉంటుంది.

విశాఖలో అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం మరో అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానున్నది. పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు, అగ్రిటెక్, ఎడ్యూటెక్ వంటి అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలిచిన విశాఖ ఈసారి మహిళల ఆర్థిక వికాసానికి దోహదపడేందుకు సిద్ధమయ్యింది. మహిళా పారిశ్రామిక వేత్తల సంఘం (అలిప్-ఇండియా) దక్షిణ ఆసియా మహిళాభివృద్ధి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా పారిశ్రామిక వేత్తల సదస్సు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. గురువారం ఉదయం స్థానిక నోవాటెల్ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సదస్సును ప్రారంభిస్తారు. అనంతరం ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సదస్సులో పారిశ్రామిక నవకల్పనలు, సాంకేతికోత్పత్తి, పారిశ్రామికీకరణ అనే అంశాలపై చర్చించనున్నారు. పారిశ్రామికీకరణ, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ప్రక్రియలు, వ్యాపార, పెట్టుబడి అవకాశాలు, మార్కెటింగ్, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై ఆయా రంగాల్లో నిపుణులతో ప్రసంగాలుంటాయి. సదస్సులో వక్తలు, తమ అనుభవాలు, ఉత్పత్తుల ప్రత్యేకతలను వివరిస్తారు. మహిళలు సాధించిన విజయాలను సదస్సులో ప్రదర్శిస్తారు. వివిధ దేశాలకు చెందిన అభివృద్ధి సంస్థల ప్రతినిధులు, మేధావులు, టెక్నాలజీ నిపుణులు, ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఆహార, జౌళి ఉత్పత్తులు, ఇంధన, సేవా పారిశ్రామిక వ్యర్థాల సద్వినియోగం వంటి అవకాశాలపై విశ్లేషిస్తారు. మహిళా పారిశ్రామికవేత్తల వ్యాపారాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని అలిప్ సంస్థ అధ్యక్షురాలు కె.రమాదేవి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్లోకి గోద్రేజ్ ఎడ్జ్ డ్యూ రిఫ్రిజిరేటర్

▸ ప్రారంభ ధర రూ.23,000

హైదరాబాద్: దేశీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ గోద్రేజ్ అప్లయెన్సెస్.. దేశంలో తొలిసారిగా కూరగాయల కోసం ప్రత్యేక డ్రా కలిగిన సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్‌ను ఆవిష్కరించింది. గోద్రేజ్ ఎడ్జ్ డ్యూ పేరుతో విడుదల చేసిన ఈ రిఫ్రిజిరేట్ల ధర రూ.23,000-25,000 స్థాయిలో ఉంది. డ్యూ ఫ్లో టెక్నాలజీతో డిజైన్ చేసిన ఈ ఫ్రిజ్‌ను కూరగాయల కోసం పూర్తిగా తెరవాల్సిన అవసరం ఉండదని, ఫలితంగా కూలింగ్ నష్టం 50 శాతం మేర తగ్గుందని సంస్థ అంటోంది. దీంట్లో 2.25 లీటర్ బాటిల్ స్పేస్‌తోపాటు చిల్లర్ స్పేస్‌లో ఐదు ఒక లీటరు బాటిళ్లను స్టోర్ చేసుకునే సదుపాయం కల్పించారు.



ప్రభుత్వ స్కూలు.. ప్రవేశాలకు క్యూ

అడ్మిషన్లకు డిమాండ్.. దొరికితే అదృష్టమే.. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలూ అక్కడే

- డిజిటల్ బోధన.. బోధనేతర కార్యక్రమాలకూ ప్రాధాన్యం
- హాజరు, పరీక్ష ఫలితాలు.. అన్నీ ఆన్‌లైన్‌లో
- స్కూల్‌కు జాతీయ స్థాయి గుర్తింపు.. హెచ్ఆర్డీ మంత్రి ప్రశంస
- మంత్రి హరీశ్ చొరవ.. టీచర్ల సమష్టి కృషి



ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం

సిద్దిపేట, జనవరి 16: ఆ స్కూల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు పోటీ పడతారు. అక్కడ పిల్లలకు ప్రవేశం లభిస్తే.. తమ అదృష్టంగా భావిస్తారు. అయితే, అడ్మిషన్లు మొదలైన కొద్దిరోజుల్లోనే అక్కడ 'నో అడ్మిషన్' బోర్డు వేలాడుతుంది. అలా అని ఇదేదో బడా కార్పొరేట్ స్కూలేమో అనుకుంటే పొరపాటే! ఓ సాదాసీదా ప్రభుత్వ పాఠశాల. ఎన్నో ప్రభుత్వ స్కూళ్లలో ఏటికేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతుంటే.. అక్కడ మాత్రం పెరుగుతోంది. ఇక్కడ చదివే పిల్లల్లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఎంతోమంది ఉన్నారు. నాణ్యమైన బోధన మాత్రమే కాదు.. బోధనేతర కార్యక్రమాలకు పెద్దపీట వేస్తారు. కచ్చితమైన సమయపాలన, పాఠ్యప్రణాళికతో కూడిన బోధన, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆ విద్యాలయమే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఇంగ్లిష్ మీడియం స్కూల్. మిగతా సర్కారు బడులకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ స్కూల్‌కు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవ.. ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఇదంతా సాధ్యపడింది. 2015 నుంచి ఉపాధ్యాయులు స్కూల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యార్థుల దినచర్య ప్రార్థనకన్నా ముందే మొదలవుతుంది. పిల్లల్లో ఒత్తిడిని తగ్గించి, మూర్తిమత్వం (పర్సనాలిటి డెవలప్‌మెంట్) పెంపొందించేందుకు ఉదయం 9 నుంచి 9:30 వరకు సామూహిక ధ్యానం చేయిస్తారు. తర్వాత అత్యాధునిక డిజిటల్ పరికరాలతో పాఠ్యాంశాలను బోధిస్తారు. దృశ్య శ్రవణ మాధ్యమాలతో క్లిష్టమైన అంశాలు కూడా పిల్లలకు సులభంగా అర్థమవుతున్నాయి. బోధించిన పాఠ్యాంశాలకు వెంటవెంటనే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ మేరకు వారి ప్రతిభను బేరీజు వేస్తున్నారు. పిల్లల్లో ఎవరైనా చదువులో వెనుకబడినట్టు గుర్తిస్తే.. వారిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. కరెంట్ ఎఫైర్స్‌పైనా పిల్లలను అవగాహన కల్పిస్తున్నారు. పిల్లల్లో సృజన పెంపొందించేందుకు ప్రతివారం కళావేదిక పేరిట క్రీడలు, నాటికలు, చిత్రలేఖనం, కవితా రచన, నృత్యం మొదలైనవాటిని నిర్వహిస్తున్నారు. ఆరోగ్య, క్రీడా, సాంస్కృతిక, తోటపని, విద్యా విషయాల్లో విద్యార్థులతో కమిటీలు వేసి శిక్షణనిస్తున్నారు. దీంతో వారిలో స్వీయ క్రమశిక్షణ అలవడుతోంది. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమయాల్లో మాతృవందనం కార్యక్రమం నిర్వహించి.. పై చదువులపైనా శ్రద్ధ పెడతామంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు.

రూ. 60 లక్షలతో మూడు ప్రత్యేక గదులు

ప్రస్తుతం ఇందిరానగర్ జెడ్పీహెచ్ఎస్ ఇంగ్లిష మీడియం స్కూల్లో 650 మంది విద్యార్థులున్నారు. గత విద్యాసంవత్సరం ఒకదశలో ఇక్కడ ప్రవేశాలను నిలిపివేశారు. విషయం తెలిసిన మంత్రి హరీశ్.. ప్రత్యేక చొరవ చూపారు. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ట్రస్ట్ వారి సహకారంతో రూ.60 లక్షలు వెచ్చించి మూడు అదనపు గదులు, డిజిటల్ ల్యాబ్, ఒక వంటశాల, బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి నిరుడు జూలైలో ఈ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న బోధన, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇదీ ప్రత్యేకత

ప్రధానోపాధ్యాయుడు రామస్వామి స్కూల్ పనితీరును మెరుగుపరిచేందుకు వినూత్న పద్ధతులు అవలంబిస్తున్నారు. అడ్మిషన్ మొదలుకొని వీడ్కోలు వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం కల్పించారు. టీచర్లు, విద్యార్థుల హాజరును సాధారణ రిజిస్టర్‌లో కాకుండా కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నారు. పిల్లల పేపర్లు దిద్ది, ఫలితాలను కంప్యూటర్లలో ఫీడ్ చేస్తారు. దీంతో టీచర్లపై పనిభారం తగ్గి, విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ కనబర్చడానికి అవకాశం కలుగుతోంది. ఈ మేరకు ఇటీవల ఢిల్లీలో ఎన్‌సీఈఆర్టీ వారు 'పాఠశాలల నాయకత్వ లక్షణాల అభివృద్ధి' అనే అంశమ్మీద జాతీయ స్థాయిలో నిర్వహించిన సదస్సులో హెడ్‌మాస్టర్ రామస్వామి ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. ఇది హెచ్ఆర్డీ మంత్రి ప్రకాశ్ జావడేకర్‌ను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో ఆయన రామస్వామిని 'రియల్ హెచ్ఎం'గా అభివర్ణించారు. ఈ పాఠశాల.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పనిచేసే అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్ అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికైంది.



విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు రామస్వామి

ప్రభుత్వమే నేరుగా విత్తన సేకరణ

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): గ్రామ విత్తనోత్పత్తి పథకం(సీడ్ విలేజ్) విధివిధానాలు, మార్గదర్శకాలపై కసరత్తు జరుగుతోందని వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి వెల్లడించారు. వచ్చే ఖరీఫ్‌లో ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. విత్తనోత్పత్తి పథకం మార్గదర్శకాలపై మంగళవారం ఇక్కడి హాకా భవన్‌లో టీఎస్‌సీడ్స్, సీడ్ సర్టిఫికేషన్, జయశంకర్ వర్సిటీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. గ్రామస్థాయిలో ఎక్కువగా డిమాండ్ ఉండే విత్తనాలకు సంబంధించిన ఫౌండేషన్ సీడ్‌నే విత్తనోత్పత్తి రైతులకు సరఫరా చేయాలన్నారు. హాకా, టీఎస్‌సీడ్స్, మార్క్‌ఫెడ్ తదితర సంస్థల ద్వారానే ఫౌండేషన్ సీడ్ సరఫరా జరగాలని సూచించారు. ఉత్పత్తి అయిన విత్తనాలను గ్రామ విత్తనోత్పత్తి కింద ప్రభుత్వమే నేరుగా సేకరిస్తుందని తెలిపారు.



జగిత్యాల జిల్లా తాటిపెల్లి వద్ద కాలువకు అమర్చిన మోటార్లు

కాకతీయ కాలువకు మోటార్ల బెడద

- 2,788 మోటార్ల ద్వారా నీటిని మళ్లించిన రైతులు
- ఆయకట్టు చివరి భూములకు అందని సాగు నీరు
- కరెంటు కట్.. రోడ్డెక్కిన రైతులు

జగిత్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో సాగు నీటి కోసం రైతుల మధ్య యుద్ధం మొదలైంది. రబీ పంటల కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా విడుదల చేసిన నీటిని కొందరు రైతులు మోటార్లతో తరలిస్తుండటం వివాదాస్పదమైంది. 2 వేల క్యూసెక్కుల నీరు అక్రమంగా తరలుతుండటంతో ఆయకట్టు చివరి భూములకు నీరందడం లేదు. దీంతో ఎస్సారెస్పీ అధికారుల సూచన మేరకు ట్రాన్స్‌కో అధికారులు కాలువకు అమర్చిన మోటార్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు సాగునీటి కోసం నీరు నిల్వ చేశారు. రెండో విడత నీటి విడుదల 6 రోజులుగా సాగుతున్నా ఆయకట్టు చివరి భూములకు నీరందడం లేదు. దీంతో అధికారులు కాకతీయ కాలువ వెంట పర్యవేక్షించగా మెట్‌పల్లి, జగిత్యాల డివిజన్లలో మోటార్లు అమర్చినట్లు తెలిసింది. సంబంధిత రైతులకు చెప్పినా ఫలితం లేకపోవడంతో జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలం వల్లంపెల్లి, మాచాపూర్, మేడిపల్లి, కల్వకోట, జగిత్యాల మండలం తాటిపెల్లి, అంతర్గాం, హస్నాబాద్ గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో వ్యవసాయంతో పాటు తాగునీటికి ఇబ్బంది మొదలైంది. ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు మంగళవారం ధర్నా చేశారు. ప్రభుత్వ కుట్రలో భాగంగానే విద్యుత్ సరఫరా నిలిపివేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కూడా ఆందోళనకు దిగారు. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో రైతులు ఆందోళన విరమించారు.

ప్రజలంతా యూనిఫామ్ లేని పోలీసులు



మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

- పూర్తి స్థాయిలో సాంకేతికత వినియోగం : డీజీపీ
- రెండో విడత జిల్లాల పర్యటన షురూ

హైదరాబాద్/మహబూబ్‌నగర్/వనపర్తి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజలంతా యూనిఫామ్ లేని పోలీసులుగా, పోలీసులంతా యూనిఫామ్ వేసుకున్న ప్రజలు అనే విధంగా తీర్చి దిద్ది సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలుచేస్తామని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తప్పు చేసిన ప్రతిఒక్కరికీ శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజామిత్ర పోలీస్‌గా ప్రజలను శాంతిభద్రతల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ దేవాలయంగా, మిషనరీ ఆస్పత్రిలా మారుస్తామని, పోలీసులు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2018లో పోలీస్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామన్నారు. కాగా, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల పర్యటనతో పోలీస్‌బాస్ జిల్లాల పర్యటన తిరిగి ప్రారంభించారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ తరహా విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు జిల్లాల్లో శాంతి భద్రతలు, పోలీస్ భవనాల నిర్మాణం తదితర అంశాలపై డీజీపీ స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. అందులో భాగంగానే మొదటి విడతలో కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, భూపాలపల్లి, సిద్దిపేట, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. మధ్యప్రదేశ్‌లో డీజీపీల సదస్సు, సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాల పర్యటనకు కొంత బ్రేక్ పడగా, మంగళవారం నుంచి మళ్లీ ప్రారంభమైంది.



సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న గురునాథ్‌రెడ్డి, మంత్రులు

కొడంగల్ అభివృద్ధికి సహకరించండి

- సీఎంకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి వినతి

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి)/కొడంగల్, కోస్గి రూరల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి సీఎం కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సమావేశమయ్యారు. మంత్రులు మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ఆయన ప్రగతిభవన్‌లో సీఎంను కలిశారు. కొడంగల్ నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్, కోస్గి మండల కేంద్రంలో బస్‌డిపో, పోలీస్ సర్కిల్ కార్యాలయం, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండల కేంద్రాల్లో జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఎం... వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

సచివాలయానికే రాని తొలి సీఎం కేసీఆర్ !

- గిన్నిస్ రికార్డుల్లోనూ నమోదు చేస్తారేమో : కోదండరాం



ఆమనగల్లు, జనవరి 16: దేశంలో సచివాలయానికి రాకుండా పరిపాలన సాగిస్తున్న తొలి సీఎంగా కేసీఆర్‌నే చూశామని, ఈ విషయంలో ఆయన పేరును గిన్నిస్ రికార్డుల్లో నమోదు చేస్తారేమో... అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీకి తీసుకుపోయి ఎవరైనా అవార్డులు ఇస్తారేమోనని టీజేఏసీ చైర్మన్ కోదండరాం ఎద్దేవాచేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో సోమవారం తెలంగాణ విద్యార్థి వికాస వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల ఆత్మగౌరవ సభలో కోదండరాం మాట్లాడుతూ ఎంతో మంది సీఎంలు పరిపాలన సాగించిన సచివాలయాన్ని వాస్తుదోషం పేరుతో కూల్చివేసి కొత్తది కట్టాలని నిర్ణయించడం సరికాదన్నారు.

పెరగనున్న పండ్ల తోటల సాగు!

- ఎకరాకు 8 వేలు సాయం చేయనున్న సర్కారు
- పడావు భూముల్లోనూ పచ్చదనానికి అవకాశం

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశపెట్టినా రాష్ట్రంలో పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏమాత్రం పెరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వ్యవసాయ పెట్టుబడి పథకంతో పండ్ల తోటల సాగు విస్తీర్ణం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పడావు భూముల్లోనూ పచ్చదనాన్ని తీసుకొచ్చేందుకు రైతులు చర్యలు చేపట్టే అవకాశమూ కనిపిస్తోంది. రబీలోనూ సాగయ్యే పంటలకు, ఏడాదిలో 12 నెలల పాటూ కొనసాగే పంటలకూ రెండో విడతగా ఎకరానికి మరో రూ. 4 వేల సాయం అందిస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. చెరుకు వంటి పంటలతో పాటుగా ఏడాదిలో 12 నెలలు సాగయ్యే పండ్ల తోటలకూ సాయం వర్తిస్తుందని స్పష్టం చేశారు. రైతు తన భూమిలో మామిడి, జామ తదితర పండ్ల తోటలు వేసుకుంటే.. ఎకరాకు రూ. 8 వేల చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. రెవెన్యూశాఖ నిర్వహించిన భూ ప్రక్షాళన తర్వాత రాష్ట్రంలో 1.42 కోట్ల ఎకరాల మేరకు వ్యవసాయ భూమి.. కేటగిరీ ఏ కింద తేలింది. కానీ ఇందులోనూ లక్షలాది ఎకరాల భూములు.. పంటకు యోగ్యంకానివి ఉన్నాయి. ఇలాంటి భూముల్లో రైతులు పెట్టుబడి సాయాన్ని ఆశించాలంటే ఏదో ఒక పంటనో, తోటనే సాగు చేయాల్సి ఉంటుంది. ఎకరాకు రూ. 8 వేల పెట్టుబడి సాయం అందనున్న నేపథ్యంలో పండ్ల తోటలను సాగు చేయడానికే ఆయా భూముల రైతులు ఆసక్తి చూపే అవకాశముంది. కాగా, పెట్టుబడి సాయం పథకం కౌలుదారులకు వర్తించబోదని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గ్రామాల్లో భూ యజమాని, కౌలుదారుల మధ్య కొంత వివాదం రేకెత్తించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో చాలా చోట్ల భూమి యజమానులు కౌలుకు ఇవ్వకుండా.. తమ భూముల్లో పండ్ల తోటలు వేసుకునేందుకు అవకాశం ఉందంటున్నారు. మరోవైపు.. బిందు సేద్యంతో పండ్ల తోటల పెంపకానికి పరిమిత నీటి వనరులూ సరిపోతాయని, బిందు సేద్యం పరికరాలను ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు 90% సబ్సిడీపై అందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇక సుబాబులు, జామాయిల్ వంటి వాటికీ ఎకరాకు రూ. 8 వేలు ఇస్తారా? .. ఒక పంట కింద రూ. 4 వేలు ఇస్తారా ? అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. వీటికీ ఎకరాకు రూ. 8 వేలు సాయం వర్తిస్తే రైతులు పెద్ద ఎత్తున సాగుకు మొగ్గు చూపే అవకాశం ఉందంటున్నారు.

రాష్ట్రంలో పండ్ల తోటలు 4.18 లక్షల ఎకరాలు మాత్రమే

రాష్ట్రంలోని 1.42 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా.. అందులో 4.18 లక్షల ఎకరాల్లో మాత్రమే పండ్ల తోటలు ఉన్నట్టు ఉద్యానవన శాఖ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ అత్యధికంగా 2.75 లక్షల ఎకరాల మేరకు మామిడి తోటలే ఉన్నాయి. పెట్టుబడి సాయంతో 1.42 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమిలో కేవలం 3 శాతమే మాత్రమే ఉన్న పండ్ల తోటల విస్తీర్ణం భవిష్యత్తులో పెరిగే ఆస్కారం ఉందంటున్నారు.



మందకృష్ణను జైల్లో పరామర్శించి బయటకు వస్తున్న ఉత్తమ్

రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన: ఉత్తమ్

సైదాబాద్/హైదరాబాద్, జనవరి 16: తెలంగాణలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో మందకృష్ణ, టీడీపీ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డిలను ఎమ్మెల్యే సంపత్, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, పీసీసీ కార్యదర్శి వేణుగోపాల్‌తో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరరం మీడియాతో మాట్లాడుతూ మందకృష్ణ తన కార్యాలయంలో దీక్ష చేస్తుండగా పోలీసులు బలవంతంగా అతడిని అరెస్ట్ చేసి రెండు వారాలుగా జైల్లో పెట్టడం అప్రజాస్వామికమన్నారు. ఓయూలో బీసీ విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే పరామర్శించడానికి వెళ్లిన టీటీడీపీ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఏపీ మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, ఆయన సతీమణితో కలిసి మందకృష్ణను పరామర్శించారు. టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు డీఎస్ తనయుడు అరవింద్ సైతం మందకృష్ణను కలిసి మాట్లాడారు.

హామీల అమలు కోసం పోరాటం: టీ మాస్

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టీ-మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ నెల 16 నుంచి 19 వరకు రిలే దీక్షలు, 22న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచుతామని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో సబ్‌ప్లాన్ నిధులను కేటాయిస్తామంటూ టీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు నేతలు గద్దర్, కంచ ఐలయ్య, విమలక్క, జాన్‌వెస్లీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నాగంతో దత్తాత్రేయ భేటీ

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పార్టీని వీడే యోచనలో ఉన్న బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు నాగం జనార్దనరెడ్డితో ఎంపీ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. శనివారం జరిగిన పార్టీ కోర్ కమిటీలో చర్చించిన అనంతరం ఆదివారం దత్తాత్రేయ నాగం నివాసానికి వెళ్లి ఆయనను కలుసుకున్నారు. తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని ఆయన కోరగా, సరే.. చూద్దాం అని నాగం పేర్కొన్నట్లు సమాచారం. కాగా, నాగం పార్టీలో ఉంటారనే భావిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ చెప్పారు.

పరోక్ష ఎన్నికను ఒప్పుకోం: వీహెచ్

- ప్రత్యక్షంగానే నిర్వహించాలి : రావుల
- అన్ని పార్టీల సూచనలు తీసుకోవాలి : చాడ

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు పరోక్ష ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో చిచ్చు పెటేందుకు సీఎం కేసీఆర్ యత్నిస్తున్నారని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరోక్ష ఎన్నికను ఒప్పుకునేది లేదని, కేసీఆర్ రాజకీయాలను తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు. అసెంబ్లీలో ఈ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న కొత్త పంచాయతీరాజ్ చట్టంపై విస్తృతంగా చర్చించేందుకు గాంధీభవన్‌లో గురువారం పార్టీ నేతల సమావేశం నిర్వహించనున్నట్లు టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థలకు ప్రత్యక్ష పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్త పంచాయతీరాజ్ చట్టంపై అన్ని పార్టీల సూచనలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

ఖైదీలను విడుదల చేయాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్ల శిక్ష పూర్తి చేసుకున్న ఖైదీలను విడుదల చేస్తామని గత ఎన్నికల సందర్భంలో కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు మానసికక్షోభకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సీఎం కేసీఆర్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. రానున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగానైనా ఐదేళ్ల శిక్ష అనుభవించిన ఖైదీల విడుదలకు సంబంధించిన జీవో విడుదల చేయాలని కోరారు. కాగా, భవిష్యత్తులో నీటి యుద్ధాలు రాకుండా ఉండాలంటే నీళ్లను జాగ్రత్తగా వాడుకోవాలని, ఈ విషయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రహస్య ఎజెండాతో ముందుకెళ్తున్నారని ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియాహాల్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎత్తులకు మోసపోకుండా తెలంగాణ అవసరాలు తీరిన తర్వాతే మిగతా నీటిని కిందకు వదలాలని సూచించారు. ఢిల్లీలో జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.

ఇనాం భూములు మాకే అప్పగించండి

- సీఎంకు తెలంగాణ అర్చక సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నిజాం నవాబులు ఇచ్చిన ఇనాం భూముల్ని తమకే అప్పగించాలని సీఎం కేసీఆర్‌కు తెలంగాణ అర్చక సమాఖ్య విజ్ఞప్తి చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని అర్చక భవన్‌లో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేవాదాయశాఖ జీతాలపై ఆధారపడకుండా నిజాం నవాబులు ఇచ్చిన భూముల్ని వంశపారంపర్యంగా సాగుచేసుకుంటూ ఇంతకాలం జీవనం కొనసాగించామన్నారు. మార్చి 11న జరిగే పట్టదారు పాస్‌బుక్ పంపిణీలో అర్చకుల పేరుమీద ఉన్న భూముల్ని వారి పేరు మీదనే పాస్‌బుక్ ఇచ్చే విధంగా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంటు గంగు ఉపేంద్రశర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు సభ్యుడు బండారు శేషగిరి రావు, యాదాద్రి ప్రధాన అర్చకుడు, ఇనాం భూముల హక్కుల సంఘం అధ్యక్షుడు కారంపూడి నర్సింహాచార్యులు, సమాఖ్య గౌరవ అధ్యక్షుడు భాస్కరభట్ల రామశర్మ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తిరుపతి వేంకటేశ్వర స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన డీఎంకే నేత కనిమెళి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మద్రాస్ తెలుగు అకాడమీ మాజీ ఉపాధ్యక్షుడు సుంకరి మృతి



సుంకరి ప్రభాకరరావు(ఫైల్)

విశాఖపట్నం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చెన్నైలోని మద్రాస్ తెలుగు అకాడమీ అండ్ భారతి కల్చరల్ ఇంటిగ్రేషన్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సుంకరి ప్రభాకరరావు(82) మంగళవారం విశాఖలోని తన స్వగృహంలో కన్నుమూశారు. విశాఖలో పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో, కళాభారతి ఆడిటోరియం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. రెవెన్యూ డివిజనల్ అధికారిగా, రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా, ఎన్‌జీవో హౌస్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అడహాక్ కమిటీ చైర్మన్‌గానూ పని చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నీట్ ఉచిత శిక్షణకు రేపు ఎంపిక పరీక్ష

వినుకొండ, జనవరి 16 : ఎన్టీఆర్ విద్యోన్నతి ప్లస్ పథకంలో భాగంగా వంద మంది విద్యార్థులకు నీట్ (ఎంబీబీఎస్ అర్హత పరీక్ష)కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పార్డ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య మంగళవారం తెలిపారు. ఈ నెల 18న గురువారం హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, అమరావతి, గుంటూరుల్లోని డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు స్ర్కీనింగ్ పరీక్ష నిర్వహించడం ఆయన వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు 8500218036, 7799883344 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

తెలంగాణలో పెట్టుబడి పెట్టండి

- దక్షిణ కొరియా కార్పొరేట్ దిగ్గజాలను కోరిన కేటీఆర్
- పలు టెక్స్‌టైల్స్ పరిశ్రమల అధినేతలతో సమావేశం
- హ్యూందాయ్ ప్రతినిధులతో మంత్రి విస్తృత చర్చలు

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో వ్యాపార పెట్టుబడులు పెట్టాలని దక్షిణ కొరియా కార్పొరేట్ దిగ్గజాలను మంత్రి కేటీఆర్ కోరారు. తన బృందంతో దక్షిణ కొరియాలో 2 రోజులుగా పర్యటిస్తున్న మంత్రి పలు సంస్థల ప్రతినిధులు, సీఈవోలతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాల్లో పెట్టుబడులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఆటోమొబైల్ దిగ్గజం హ్యూందాయ్ సంస్థ ఉపాధ్యక్షుడు నామ్ గుహ్నోతో కేటీఆర్ బృందం విస్తృత చర్చలు జరిపింది. టీఎస్-ఐపాస్ ద్వారా సింగిల్ విండో అనుమతుల విధానాన్ని హ్యూందాయ్ ప్రతినిధులు అభినందించారు. హ్యూందాయ్ రోటెం, గ్లోబల్ రైల్వే విభాగం డైరెక్టర్ కెౕ.యూన్, గ్రీన్ ఎనర్జీలో అగ్రగామిగా ఉన్న ఓసీఐ సీఈవో వూహ్యూన్ లీలతోనూ సమావేశమైన కేటీఆర్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. మొబైల్ ఇంటర్నెట్ బిజినెస్ అసోసియేషన్(మోయిబా) సీఈవో చోయ్‌డాంగ్ జిన్‌తో పాటు సంస్థ ప్రతినిధులను ఫిబ్రవరిలో తెలంగాణలో జరిగే ప్రపంచ ఐటీ కాంగ్రెస్‌కు ఆహ్వానించారు. 500కు పైగా కంపెనీల సభ్యత్వం గల ఈ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్చ్యువల్ రియాలిటీ, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు మోయిబా అంగీకరించింది. కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమల సమాఖ్య(కోఫోతి) చైర్మన్ కిహూక్ సుంగ్‌తో పాటు మరి కొన్ని సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయిన కేటీఆర్ కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులకు ఆహ్వానించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కులో 300 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యంగ్వాన్ నిర్ణయించింది. నార్త్ ఫేస్ అనే బ్రాండ్ పేరుతో వస్త్రాలు తయారు చేస్తున్న ఈ సంస్థ వచ్చే ఒలింపిక్ క్రీడలకు అధికారిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. కాకతీయ పార్కులో వాటర్ ట్రీట్‌మెంట్, మానవ వనరుల నిర్వహణ తదితర అంశాల్లో సహకారం అందించాలని హ్యో సంగ్ ఉపాధ్యక్షుడు జెజూంగ్ లీని కోరారు. మరో టెక్స్‌టైల్స్ దిగ్గజ కోలాన్ గ్రూప్‌తో కేటీఆర్ బృందం సమావేశమైంది. కొరియా టెక్స్‌టైల్స్ సిటీగా పేరుగాంచిన డైగులో పర్యటించి డిప్యూటీ మేయర్ కిమ్ యాన్ చాంగ్‌తో చర్చించారు. డైగు నగర ఇన్నోవేషన్, ఆర్థిక విభాగం అధికారుల బృందంతో సమావేశమైన మంత్రి ఇమేజ్ టవర్స్ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని కోరారు. కేటీఆర్ వెంట ప్రభుత్వ సలహాదారు జి.వివేక్‌తోపాటు పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు ఉన్నారు.



దక్షిణ కొరియాలో టెక్స్‌టైల్ పరిశ్రమల సమాఖ్య చైర్మన్ కిహుక్ సుంగ్‌తో భేటీ అయిన మంత్రి కేటీఆర్, చిత్రంలో వివేక్, జయేశ్ రంజన్

తెలంగాణపై కేంద్రం వివక్ష

విద్యాసంస్థలను మంజూరు చేయడం లేదు.. తూతూ మంత్రంగా కేబ్ సమావేశాలు.. ఉప ముఖ్యమంత్రి కడియం అసంతృప్తి



న్యూఢిల్లీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్రం అన్ని రాష్ట్రాలకు ట్రిపుల్ ఐటీలను మంజూరు చేసింది కానీ కొత్తగా ఏర్పడ్డ తెలంగాణకు మాత్రం ఒక్క విద్యాసంస్థనూ ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తాము చేసిన అనేక విజ్ఞప్తులు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఐఐఎం, ప్రతీ జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, డైట్స్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సి ఉందని, కానీ ఇప్పటి వరకూ దాని ఏర్పాటుపై చర్యలు తీసుకోలేదని అన్నారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ అధ్యక్షతన ఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (కేబ్) సమావేశంలో కడియం పాల్గొన్నారు. సోమవారం.. పాఠశాల విద్య, మంగళవారం ఉన్నత విద్యపై సుదీర్ఘ చర్చలు జరిగాయని వివరించారు. వివిధ అంశాలపై ఏర్పడ్డ ఎనిమిది సబ్ కమిటీలు తమ నివేదికలను అందజేశాయని ఆయన మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో విద్యారంగా తాము తీసుకుంటున్న చర్యలను వివరించానని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్లుగా తెలంగాణలో పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించామని అన్నారు. దీనికి కేంద్రమంత్రి జావడేకర్ అభినందనలు తెలపడంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా దీన్ని అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. కాగా, ఉన్నత విద్యకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఆధార్‌కు లింక్ చేసి డిగ్రీ అడ్మిషన్లు ఇస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో బోగస్ నియామకాలను అరికడుతున్నామన్నారు. బయోమెట్రిక్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు చేస్తున్నామని, 75 శాతం కంటే తక్కువ హాజరు ఉన్నవారిని పరీక్షలు రాయడానికి అనుమతించడం లేదని తెలిపారు. ఇది మంచి ప్రయోగమని.. అన్ని రాష్ట్రాలు ఈ పద్ధతిని అమలు చేయాలని కేంద్ర మంత్రి సూచించారని వివరించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న రాష్ట్రాలకు ఆర్థిక సహకారం అందించాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. కస్తూర్బా పాఠశాలల్లో బోధనను 12వ తరగతి వరకు విస్తరించాలని కోరినట్లు వెల్లడించారు. అడ్మిషన్లకు ఆధార్‌ను అనుసంధానించడం వల్ల బోగస్ ఎన్‌రోల్‌మెంట్ పూర్తిగా తగ్గిందని వివరించారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఆధార్ తప్పనిసరి చేశామని అన్నారు. తెలంగాణలో బోగస్ టీచర్లు లేరని స్పష్టం చేశారు. ఇక డీఎస్సీ నిర్వహణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిధిలో ఉందని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ విద్యను ప్రక్షాళన చేయడంతో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు.

ఇవేం సమావేశాలు?

కేబ్ సమావేశాల పనితీరుపై కడియం శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమైన అంశాలను గుర్తించడంతో పాటు 3 నెలలకు ఒకసారి కేబ్ సమావేశం ఏర్పాటు చేసి వాటిపై సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇలా మొక్కుబడి సమావేశాలు విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి ఉపయోగపడవని అన్నారు. కాగా, బాలికల విద్యపై ఏర్పడ్డ కేబ్ సబ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన తాను 4 రాష్ట్రాల్లో పర్యటించి, అధ్యయనం చేసి మధ్యంతర నివేదిక సమర్పించామని తెలిపారు. ఈ నివేదికలో పలు సిఫారసులను చేశామని, ఫిబ్రవరిలో తుది నివేదిక ఇస్తామని స్పష్టం చేశారు. కాగా, సబ్ కమిటీలు నివేదికలు ఇచ్చినా వాటిపై కేంద్రం ఏ నిర్ణయమూ తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో గురుకులాలు భేష్

- కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్

న్యూఢిల్లీ, జనవరి 16: తెలంగాణలో గురుకులాలను కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ ప్రశంసించారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేయాలని సూచించారు. గురుకులాల వల్ల ప్రత్యేకంగా బాలికలకు లబ్ధి చేకూరుతోందని, తెలంగాణ మోడల్‌ను అన్ని రాష్ట్రాలు పాటిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో జరిగిన సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (కేబ్) సమావేశం అనంతరం జావడేకర్ విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 'ఏ' ప్లస్, 'ఏ' ప్లస్‌ప్లస్ న్యాక్ గుర్తింపు ఉన్న యూనివర్సిటీల్లో ఆన్‌లైన్ డిగ్రీలు ప్రవేశపెట్టబోతున్నట్లు ప్రకటించారు.



మూడేళ్ల రెగ్యులర్ డిగ్రీలతో సమానంగా వీటిని పరిగణించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన బోధన ప్రణాళిక ఉండేలా, ప్రశ్నాపత్రాల తయారీ విషయంలో విశ్వవిద్యాలయాలు స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చన్నారు. వచ్చే నెలలో నియమ, నిబంధనలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. కాగా, దేశవ్యాప్తంగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించడంలో ఎదురయ్యే సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించుకున్నట్లు తెలిపారు. 'ఆపరేషన్ డిజిటల్ బోర్డ్' ప్రారంభించేందుకు ఎలాంటి సమస్య లేదని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలకు రాని విద్యార్థులకు సంబంధించిన సబ్ కమిటీ జనవరి 31లోగా పూర్తి స్థాయి నివేదికను సమర్పిస్తుందని అన్నారు.

మిషన్ కాకతీయ నాలుగో దశ పనులు..

ఫిబ్రవరి 3లోగా ప్రారంభించాలి

- ఫీడర్ చానెళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం
- స్థిరీకరణ, అదనపు ఆయకట్టుకు నీరు
- హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మిషన్ కాకతీయ నాలుగో దశ పనులను ఫిబ్రవరి 3వ తేదీలోగా ప్రారంభించాలని అధికారులను నీటి పారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు ఆదేశించారు. ముఖ్యంగా ఫీడర్ చానెళ్ల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. మిషన్ కాకతీయ నాలుగో దశ పనులపై మంగళవారం మంత్రి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఫిబ్రవరి 3న మళ్లీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఆ లోపు పనులు ప్రారంభించాలన్నారు. ఈ పనుల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ, మండల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. నాలుగో దశ కింద 5,703 చెరువుల పునరుద్ధరణ పనులు చేపడుతున్నామన్నారు. అయితే.. ఈ పథకం కింద ఆయకట్టు స్థిరీకరణ, అదనపు ఆయకట్టుకు సాగు నీటిని అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. సాంకేతిక అనుమతులిచ్చి వెంటనే పనులకు టెండర్లు పిలవాలన్నారు. పూడిక తీత మట్టిలో ఉండే పోషకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మిషన్ కాకతీయ రెండు, మూడో దశల పనులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయరాదన్నారు. కందులను మద్దతు ధరకు సేకరించే పరిమితిని, గడువును పెంచాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కోరేందుకు మంత్రి హరీశ్ బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. కందుల సేకరణపై మంత్రి మంగళవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కందుల దిగుబడి ఈ ఏడాది రెండున్నర లక్షల టన్నులు ఉండనున్నందున సేకరణ పరిమితిని లక్షన్నర టన్నులకు పెంచాలని, గడువునూ మార్చి 31 వరకు పొడిగించాలంటూ కేంద్రానికి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇప్పటికే లేఖ రాసింది. కేంద్రం నుంచి ఇంతవరకూ అనుమతి రాలేదు. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, సేకరణ, చెల్లింపులపైనా మంత్రి సమీక్ష జరిపారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌ను రూ.200 కోట్లతో 170 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే కోహెడకు తరలించాలని నిర్ణయించారు. పండ్ల మార్కెట్ ఏర్పాటుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన 3 ప్రైవేటు సంస్థలకు 15 రోజుల్లో డీపీఆర్‌ను సమర్పించాలని మంత్రి సూచించారు.

ఆర్డీఎస్‌పై చర్చిద్దాం

- దేవినేనికి హరీశ్ లేఖ

రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాజోలిబండ డైవర్షన్ స్కీం(ఆర్డీఎస్)పై హైదరాబాద్‌లో త్రైపాక్షిక చర్చలు జరిపేందుకు అనుకూల తేదీలు సూచించాలంటూ ఏపీ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన కర్ణాటక జలవనరుల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ ఆర్డీఎస్ ఆధునికీకరణ పనులు ఈ జూలైకల్లా పూర్తి కావల్సి ఉందన్నారని హరీశ్ చెప్పారు. దీని కోసం ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మంత్రుల స్థాయిలో ఓ త్రైపాక్షిక సమావేశం నిర్వహించాలని సూచించారన్నారు.

చెక్కుల పంపిణీలో 'సమితుల' సహకారం

- వ్యవసాయానికి పెట్టుబడి సాయంపై ప్రభుత్వం
- జిల్లా, రాష్ట్ర సమితులు వేయాలి: ఉపసంఘం
- రాష్ట్ర సమన్వయ సమితి అధ్యక్షుడి చాంబర్ రెడీ!

హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రానున్న ఖరీఫ్‌లో ఎకరాకు రూ.4వేలు చొప్పున పెట్టుబడి సాయం పంపిణీకి రైతు సమన్వయ సమితుల సహకారం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. పెట్టుబడి సాయం అకౌంట్ పేయీ చెక్కుల రూపంలో పంపిణీ చేయాలని, సాగు యోగ్యంకాని, బీడు భూములను పథకం నుంచి మినహాయించాలని, తదితర సూచనలతో వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలోని ఉపసంఘం సీఎం కేసీఆర్‌కు ఇటీవల నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 530 మండల సమితులు, 10,736 రెవెన్యూ గ్రామ రైతు సమితులను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. జిల్లా సమన్వయ సమితులను, రాష్ట్ర సమన్వయ సమితిని వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి వర్గ ఉపసంఘం సూచించింది. అలాగే మే 15 కల్లా రాష్ట్రవ్యాప్తంగా ఎకరానికి రూ.4వేల సాయం పంపిణీ పూర్తి చేస్తామని సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కాగా, రాష్ట్ర రైతు సమన్వయ సమితి కోసం వ్యవసాయశాఖ ఇప్పటికే కార్యాలయాన్ని సిద్ధం చేసింది. అయితే, ఈ సమితి ఏర్పాటుపై స్పష్టత లేదు. జిల్లా రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు తుది గడువు ముగిసిపోయి 4నెలలు గడుస్తున్నా కదలిక లేదు. రాష్ట్ర సమన్వయ సమితికి ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిని చైర్మన్‌గా నియమించనున్నారన్న ప్రచారమూ జరిగింది. వ్యవసాయ శాఖ కమిషనరేటులో రాష్ట్ర సమన్వయ సమితి చైర్మన్ కార్యాలయమూ సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి మాత్రం సమితి ఏర్పాటుపై ఇంకా స్పష్టత రాలేదు. పలు జిల్లాల సమన్వయ సమితుల సభ్యులు, సమన్వయ కర్తలను గుర్తించినా సీఎం కేసీఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. సమన్వయ సమితులకు వ్యవస్థ ఏర్పాటు, మార్గదర్శకాలు రూపొందించడం కూడా ఇంకా పూర్తి కాలేదు. కాగా, పెట్టుబడి సాయానికి సంబంధించిన చెక్కుపైన, చెక్కుల పంపిణీలోనూ వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సంతకాలే ఉంటాయి.

ఇండిగోతో ప్రయాణికుల ఇక్కట్లు

- ఇబ్బందిపడ్డ 14మంది హైదరాబాదీలు



శంషాబాద్/న్యూఢిల్లీ, జనవరి 16: గోవా నుంచి హైదరాబాద్ రావాల్సిన ఇండిగో విమానం ఏకంగా 14మంది ప్రయాణికులను ఎయిర్‌పోర్టులోనే వదిలేసి వెళ్లింది. సోమవారం రాత్రి 25 నిమిషాల ముందుగానే విమానం బయల్దేరిందని, దీంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రయాణికులు ఆరోపించారు. వారి ఆరోపణలకు బలం చేకూరుస్తూ మంగళవారం తెల్లవారుజామున 12:05కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావాల్సిన విమానం సోమవారం రాత్రి 11.33కే ల్యాండ్ అయినట్టు సమాచారం. అయితే ప్రయాణికుల ఆరోపణలో వాస్తవం లేదని ఇండిగో తెలిపింది. ఆ ప్రయాణికులను మంగళవారం ఉదయం వేరే విమానంలో గమ్యస్థానానికి పంపించినట్లు పేర్కొంది.

డ్యూయల్ డెస్కుల కొను'గోల్‌మాల్'!

- బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల్లో అక్రమాలు
- ఖైదీలతో తయారు చేయించే పేరుతో ఆర్డర్లు
- బయటి వ్యక్తులతో తయారు చేయిస్తూ సరఫరా
- బహిరంగ మార్కెట్ కంటే రెట్టింపు ధరలు
- అధికారులతో కుమ్మక్కై స్వచ్ఛంద సంస్థ దందా

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర బీసీ, మైనారిటీ సంక్షేమశాఖల్లో ఫర్నిచర్ కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. జైళ్లలో ఖైదీలకు పని కల్పించే పేరుతో అధికారులు కమీషన్లు దండుకుంటున్నారు. ఆయా శాఖల పరిధిలోని విద్యాలయాల్లో తరగతి గదిలో విద్యార్థులకు ఏర్పాటు చేసే డ్యూయల్ డెస్కుల కొనుగోలులో అవినీతికి పాల్పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే డ్యూయల్ డెస్కులను రెట్టింపు ధరలకు కొనుగోలు చేస్తూ.. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. 2016-17 విద్యా సంవత్సరంలో బీసీ సంక్షేమశాఖ పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లో ఒక్కో డ్యూయల్ డెస్కుకు రూ.6350 చొప్పున రూ.5 కోట్ల విలువైన డ్యూయల్ డెస్కులు కొనుగోలు చేశారు. 2017-18లో రూ.5200 చొప్పున చెల్లించారు. అయితే వీటి తయారీ బాధ్యతను నామినేషన్ పద్ధతిన జైళ్లశాఖకు అప్పగిస్తున్నారు. ఇవే డ్యూయల్ డెస్కులను సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కొనుగోలు చేస్తున్నాయి. సాంఘిక సంక్షేమశాఖ గత ఏడాది టీఎస్‌డబ్ల్యూడీసీ నిర్వహించే ఆన్‌లైన్ టెండర్ల ద్వారా ఒక్కో డ్యూయల్ డెస్కును రూ.3900 నుంచి రూ.4150కు కొనుగోలు చేసింది. 2017-18లో కూడా ఈ ధరకే కొనుగోలు చేస్తోంది. గిరిజన సంక్షేమశాఖ కూడా ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలోనే కొనుగోలు చేస్తోంది. కానీ, బీసీ సంక్షేమశాఖ ఒక్కో డ్యూయల్ డెస్కును రూ.6,350కు కొనుగోలు చేసింది. బహిరంగ మార్కెట్‌లో ఇవి రూ.2500 నుంచి రూ.2600కే లభిస్తాయి. ఈ ధరపై 10 నుంచి 20శాతం లాభంతో కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకుంటారు. ఇక మైనారిటీ సంక్షేమశాఖ కూడా ఒక్కో డ్యూయల్ డెస్కుకు ఏకంగా రూ.5800 చొప్పున తయారీకి, రూ.500 చొప్పున రవాణా కింద చెల్లించింది. అయితే మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లలో డెస్కుల తయారీని జైళ్లశాఖ ద్వారా కేంద్రీయ బండార్, ఎన్ఐసీఎస్ జాతీయ సంస్థలకు అప్పగిస్తున్నారు. కానీ, ఈ సంస్థలు బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువ ధరకు డెస్కులను అందిస్తున్నాయి.

జైలులో పరిమిత సంఖ్యలోనే తయారీ..

చర్లపల్లి సెంట్రల్ జైలులో సోషల్ వర్క్ కింద ఖైదీలకు పని కల్పించేందుకు జైళ్లశాఖ ఎస్ఎస్ ఇండస్ట్రీస్ అనే ఓ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ ద్వారా చర్లపల్లి జైలులోని ఖైదీలకు పని కల్పించి.. వారికి రోజుకు రూ.100 చొప్పున చెల్లిస్తున్నారు. ఇలా వేల సంఖ్యలో బల్లల తయారీ ఆర్డర్లు పొంది.. జైలు ఆవరణలో వందల సంఖ్యలో మాత్రమే తయారు చేస్తారు. మిగతా వాటిని జైలు బయట తయారు చేయిస్తూ.. జైళ్లశాఖ ఆర్డరుపై సరఫరా చేస్తున్నారని, తద్వారా రూ.కోట్లలో అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏవైనా కొనుగోళ్లు రూ.5 లక్షల విలువ దాటితే టెండర్లకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ, రూ.కోట్ల విలువ చేసే ఫర్నిచర్ తయారీని మాత్రం జైళ్ల శాఖకు నామినేషన్ రూపంలో ఇస్తున్నారు. ఈ విషయమై సీఎంకు ఓ సంస్థ ఫిర్యాదు చేయగా.. అవే ధరలకు తయారు చేయాలంటూ అదే సంస్థకు జైళ్ల శాఖ డీజీ లేఖ రాయడం కొసమెరుపు.

సీఎంఆర్‌ఎఫ్ నిధుల స్వాహా నిజమే

- నకిలీ బిల్లులతో 73.68 లక్షలు దుర్వినియోగం : సీఐడీ
- 15 మంది అరెస్ట్.. మరికొందరిపై విచారణ

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నకిలీ బిల్లులతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి రూ.73.68 లక్షలు స్వాహా చేసినట్లు సీఐడీ దర్యాప్తు బృందం గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా 20 మంది నిందితులు వివిధ ఆస్పత్రుల పేర్లతో 112 నకిలీ బిల్లులు సృష్టించి ఈ మేరకు గోల్‌మాల్‌కు పాల్పడినట్లు నిగ్గుతేల్చింది. ముఖ్యంగా సీఎంఆర్‌ఎఫ్ విభాగంలో పనిచేసే కొందరు, ఆస్పత్రులు, ఫార్మా సంస్థల్లో పనిచేసే మరికొందరితో పాటు పలువురు ఆర్‌ఎంపీలను ఇందులో నిందితులుగా గుర్తించింది. ఈ కేసులో ఇప్పటికే 15 మంది మధ్యవర్తుల్ని అరెస్ట్ చేసిన సీఐడీ.. పట్టుబడ్డ వారు ఇచ్చిన సమాచారం, దర్యాప్తులో సేకరించిన ఆధారాలతో మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారించింది. పలువురికి నోటీసులు జారీ చేసిన సీఐడీ అధికారులు.. వారి నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. ఈ మేరకు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు.

తక్కువ సమయంలోనే నిధుల విడుదల..

ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం చేయలేని చికిత్సలకు రోగులు ముందుగా నగదు చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం మెడికల్ బిల్లు ఒరిజినల్స్ జతచేసి సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే.. ప్రభుత్వం వారికి నిధులు మంజూరు చేస్తుంది. కొన్ని సందర్భాల్లో వైద్యానికి ముందుగానే ఆస్పత్రుల నుంచి ఖర్చు అంచనా వేయించుకొని సహాయానికి దరఖాస్తు చేసుకుంటారు. బిల్లుల పరిశీలన అనంతరం మొత్తం బిల్లులో గరిష్ఠంగా 80 శాతం వరకు ప్రభుత్వం చెల్లిస్తుంది. కేసు దర్యాప్తులో భాగంగా సీఐడీ అధికారులు రోగి ఆస్పత్రిలో చేరినతేదీ, ఆపరేషన్ లేదా చికిత్స చేసిన తేదీ, డిశ్చార్జ్, సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న తేదీ, నిధులు మంజూరైన తేదీ ఇలా ప్రతి అంశంపైన సీఐడీ అధికారులు దర్యాప్తు జరిపారు. వైద్యం చేయించుకున్న తేదీకి సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న తేదీకి మధ్య ఎక్కువ వ్యత్యాసం ఉండగా తక్కువ సమయంలోనే నిధులు విడుదలైనట్లు దర్యాప్తులో తేలింది. నిధుల మంజూరుకు సంబంధించి సంబంధిత విభాగంలో పనిచేసే వారితో పాటు సచివాలయంలో కొందరు మధ్యవర్తిత్వం వహించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు.

శ్రీలంక x జింబాబ్వే
రెండో వన్డే
ఉదయం 11.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్ 2లో...

అండర్-19 వరల్డ్‌కప్
వెస్టిండీస్ x దక్షిణాఫ్రికా
ఉదయం 6.15 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ 1 లో...

ఆస్ట్రేలియన్ ఓపెన్
ఉదయం
5.30 నుంచి
సోనీ సిక్స్‌లో...


అనుకూల్ రాయ్ (5/14)


క్వార్టర్స్‌లో యువ భారత్

- పపువా న్యూగినియాపై ఘనవిజయం
- అండర్-19 ప్రపంచకప్

మౌంట్ మాంగనూ (న్యూజిలాండ్): అండర్-19 ప్రపంచకప్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత కుర్రాళ్లు తమ జోరును కొనసాగిస్తున్నారు. మంగళవారం తమ గ్రూప్ 'బి'లో భాగంగా పపువా న్యూగినియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వరుసగా రెండు విజయాలతో భారత జట్టు క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ఈనెల 19న తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో జింబాబ్వేతో తలపడుతుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పపువా జట్టు భారత బౌలింగ్ ధాటికి కుదేలైంది. ముఖ్యంగా స్పిన్నర్ అనుకూల్ రాయ్ (5/14) సుడులు తిరిగే బంతులకు ఎలా ఆడాలో తెలీక బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు వరుసకట్టారు. దీంతో కేవలం 21.5 ఓవర్లు మాత్రమే ఆడగలిగిన ఆ జట్టు 64 పరుగులకు కుప్పకూలింది. రాయ్ ధాటికి మూడు పరుగుల వ్యవధిలో చివరి ఆరు వికెట్లను కోల్పోయింది. అనంతరం స్వల్ప ఛేదన కోసం బరిలోకి దిగిన భారత్ 8 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసి నెగ్గింది. కెప్టెన్ పృథ్వీ షా (39 బంతుల్లో 12 ఫోర్లతో 57 నాటౌట్) మరో అర్ధ సెంచరీతో తన ఫామ్‌ను చాటుకున్నాడు.

ఐర్లాండ్‌పై పాక్ విజయం

వాంగరీ: గ్రూప్ 'డి'లో భాగంగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో నెగ్గింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 28.5 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌటైంది. షహీన్ అఫ్రీది 6 వికెట్లతో చెలరేగాడు. ఆ తర్వాత పాక్ జట్టు 8.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 98 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ జైద్ ఆలమ్ (19 బంతుల్లో 43 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.


పూజా ధండా (కుడి)

పంజాబ్ రెండో విజయం

న్యూఢిల్లీ: భారత రెజ్లర్ పూజా ధండా కెరీర్‌లోనే గుర్తుండిపోయే విజయాన్ని ఖాతాలో వేసుకుంది. వరల్డ్, ఒలింపిక్ చాంపియన్ హెలెన్ మరోలిస్‌ను ఓడించిన పూజా ప్రొ రెజ్లింగ్ లీగ్ మూడో సీజన్‌లో పంజాబ్ రాయల్స్ రెండో విజయంలో కీలక పాత్ర పోషించింది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ 4-3తో హరియాణా హామర్స్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. మహిళల 57 కిలోల విభాగంలో పోటీ పడ్డ పూజా ధండా 7-6తో హెలెన్‌ను ఓడించింది. ఆపై, 62 కిలోల విభాగం బౌట్‌లో బరిలోకి దిగిన వరల్డ్ చాంపియన్‌షిప్ కాంస్య విజేత గ్రిగోర్జెవా 6-0తో సరిత (హామర్స్)ను ఓడించి మరో బౌట్ మిగిలుండగానే పంజాబ్‌కు విజయం కట్టబెట్టింది. అంతకుముందు పురుషుల 57 కిలోల తొలి బౌట్‌లో ఉత్కర్ష్ కాలె (పంజాబ్) 4-11తో వ్లాదిమిర్ చేతిలో ఓడిపోయాడు. అయితే, తర్వాతి రెండు బౌట్లలో కౌంబా లారోక్ 6-2తో పూజను, గెనో పెట్రియాష్విల్ 15-0తో సుమిత్‌ను ఓడించి పంజాబ్‌ను 2-1తో ఆధిక్యంలో నిలిపారు. కాగా, సోమవారం జరిగిన మ్యాచ్‌లో యూపీ దంగల్ 4-3తో ఢిల్లీ సుల్తాన్స్‌పై గెలిచింది.

కశ్యప్ పరాజయం

- మలేసియా మాస్టర్స్

కౌలాలంపూర్: కొత్త సీజన్‌ను భారత షట్లర్లు నిరాశగా ఆరంభించారు. పీబీఎల్ ముగిశాక ఈ ఏడాది తొలిసారిగా బరిలోకి దిగిన మలేసియా మాస్టర్స్‌లో భారత ఆటగాడు పారుపల్లి కశ్యప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మిక్స్‌డ్ జంట సిక్కిరెడ్డి-ప్రణవ్ జెర్రీ చోప్రా కూడా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ అర్హత రౌండ్ మొదటి పోరులో కశ్యప్ 14-21, 17-21తో వాంగ్ చరోయెన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడిపోయాడు. ఇక, మిక్స్‌డ్ మొదటి రౌండ్‌లో సిక్కిరెడ్డి-ప్రణవ్ 18-21, 17-21తో చౌ హొయి-లీ చున్ (హాంకాంగ్) చేతిలో ఓడింది. మహిళల డబుల్స్ క్వాలిఫికేషన్‌లో అపర్ణాబాలన్-కేపీ శ్రుతి 12-21, 21-18, 15-21తో రెన్ నె-వాంగ్ జియా (సింగపూర్) చేతిలో పోరాడి ఓడిపోయింది. మరో మ్యాచ్‌లో సంయోగితా-ప్రజక్తా సావంత్ కూడా ఓడి నిరాశ పరిచింది.

ఈసారి ఏం చేస్తారో..!

- భారత్ లక్ష్యం 287
- ప్రస్తుతం 35/3
- దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 258
- షమికి నాలుగు వికెట్లు


డివిల్లీర్స్ అవుటైన క్షణాన...

మళ్లీ అదే సీన్.. ఎప్పటిలాగే బౌలర్లు తమ సత్తాను చూపెడుతూ ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేయగలిగారు.. తొలి టెస్టు మాదిరిగానే ఇప్పుడూ భారత్ ముందు ఊరిస్తోన్న లక్ష్యం.. గెలిపించే బాధ్యత ఈసారీ బ్యాట్స్‌మెన్‌దే. కానీ కావాల్సినంత సమయమున్నా బ్యాటింగ్ లైనప్‌లో నిలకడలేమి జట్టుకు శాపంగా మారింది. సిరీస్‌లో నిలిచేందుకు మరోసారి పేసర్లు అద్భుత అవకాశాన్ని అందించినా 35 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన దశలో కోహ్లీ సేన చివరి రోజు ఏమేరకు పోరాడగలుగుతుందో? భీకర బౌలింగ్‌తో విరుచుకుపడుతున్న సఫారీ పేసర్ల ధాటిని మిగతా బ్యాట్స్‌మెన్ ఎదుర్కోగలరా? ఇక ఆశలన్నీ క్రీజులో ఉన్న నయా వాల్ పుజారాపైనే.. భారత్ ఇంకా 252 పరుగులు వెనకబడి ఉండగా.. ఇప్పటిదాకా ఈ మైదానంలో 249 పరుగుల లక్ష్య ఛేదనే అత్యధికం కావడం కలవరపరిచే విషయం..!

సెంచూరియన్: భారత్ మరోసారి గెలుపు ముంగిట బోల్తా పడనుందా? 287 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వేళ స్వల్ప వ్యవధిలోనే కీలక టాప్ ఆర్డర్‌ను కోల్పోయిన పరిస్థితి చూస్తుంటే ఇంకేమనిపిస్తుంది... తొలి ఇన్నింగ్స్‌లో అద్భుత సెంచరీతో అదరగొట్టిన కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా ఐదు పరుగులకే పెవిలియన్‌కు చేరిన వేళ నాలుగో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో మూడు వికెట్లకు 35 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 252 పరుగులు చేయాల్సిన వేళ చేతిలో ఏడు వికెట్లున్నాయి. ప్రస్తుతం క్రీజులో పుజారా (11 బ్యాటింగ్), పార్థివ్ (5 బ్యాటింగ్) ఉన్నారు. అంతకుముందు 28 పరుగుల ఆధిక్యంతో దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి 91.3 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డివిల్లీర్స్ (121 బంతుల్లో 10 ఫోర్లతో 80), ఎల్గర్ (121 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 61) అర్ధ సెంచరీలు చేయగా, డుప్లెసిస్ (141 బంతుల్లో 4 ఫోర్లతో 48) ఫర్వాలేదనిపించాడు. షమికి నాలుగు, బుమ్రాకు మూడు, ఇషాంత్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఇక మూడో రోజు ఆటలో విరాట్ కోహ్లీ (217 బంతుల్లో 15 ఫోర్లతో 153) అద్భుత సెంచరీ సహాయంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 92.1 ఓవర్లలో 307 పరుగులకు ఆలౌటైంది. మోర్కెల్‌కు నాలుగు వికెట్లు దక్కాయి.

చెలరేగిన షమి: దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో మూడు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా డివిల్లీర్స్, ఎల్గర్ జోడీ ఆదుకుంది. 90/2 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆట ఆరంభించిన ప్రొటీస్ వీరిద్దరి ఆటతో మూడో వికెట్‌కు 141 పరుగులు జోడించింది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని 42వ ఓవర్‌లో షమి విడదీశాడు. ఎక్స్‌ట్రా బౌన్స్‌తో ముందుగా డివిల్లీర్స్‌ను పెవిలియన్‌కు పంపాడు. నాలుగు ఓవర్ల అనంతరం షమి వేసిన షార్ట్ బాల్‌ను ఆడిన ఎల్గర్.. రాహుల్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత డికాక్ (12) వరుసగా మూడు ఫోర్లు బాది జోరు చూపించినా షమికి దొరికిపోయాడు. ఆ తర్వాత డుప్లెసిస్, ఫిలాండర్ (26) నిదానంగా ఆడడంతో వీరిద్దరి భాగస్వామ్యంలో 156 బంతుల్లో 46 పరుగులు మాత్రమే వచ్చాయి. స్వల్ప వ్యవధిలో ఫిలాండర్, కేశవ్ (6)లను ఇషాంత్ అవుట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు డు ప్లెసిస్ టెస్టుల్లో 3 వేల పరుగులను పూర్తి చేసుకున్నాడు. విరామం తర్వాత 88వ ఓవర్‌లో షమి.. రబాడ (4)ను ఆ తర్వాతి ఓవర్‌లో డుప్లెసిస్‌ను బుమ్రా అవుట్ చేయగా, కాసేపటికే అశ్విన్ చివరి వికెట్ తీయడంతో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ముగిసింది.

అదే తడబాటు: 287 పరుగుల లక్ష్యంతో భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. 16 పరుగులకే ఓపెనర్లు విజయ్ (9), రాహుల్ (4) అవుటయ్యారు. రబాడ బౌలింగ్‌లో త క్కువ ఎత్తులో వచ్చిన బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకోవడంతో విజయ్ బౌల్డ్ కాగా కొద్దిసేపటికే రాహుల్‌ను ఎన్‌గిడి అవుట్ చేశాడు. క్రీజులో పుజారా, కోహ్లీ ఉండడంతో మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా రోజును ముగిస్తారేమో అనుకున్నా ఆ ఆశ ఆవిరైంది. 16వ ఓవర్‌లో కోహ్లీని ఎన్‌గిడి ఎల్బీ చేశాడు. దీనికి రివ్యూ కోరినా ఫలితం లేదు. ఇక, రోహిత్ కంటే ముందుగా వచ్చిన పార్థివ్‌తో పుజారా జాగ్రత్తగా ఆడి నాలుగో రోజును ముగించారు.

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 335
భారత్ తొలి ఇన్నింగ్స్: 307.
దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్: మర్‌క్రామ్ (ఎల్బీ) బుమ్రా 1, ఎల్గర్ (సి) రాహుల్ (బి) షమి 61, ఆమ్లా (ఎల్బీ) బుమ్రా 1, డివిల్లీర్స్ (సి) పార్థివ్ (బి) షమి 80, డు ప్లెసిస్ (సి అండ్ బి) బుమ్రా 48, డి కాక్ (సి) పార్థివ్ (బి) షమి 12, ఫిలాండర్ (సి) విజయ్ (బి) ఇషాంత్ 26, కేశవ్ (సి) పార్థివ్ (బి) ఇషాంత్ 6, రబాడ (సి) కోహ్లీ (బి) షమి 4, మోర్కెల్ నాటౌట్ 10, ఎన్‌గిడి (సి) విజయ్ (బి) అశ్విన్ 1, **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 91.3 ఓవర్లలో 258. వికెట్ల పతనం:** 1-1, 2-3, 3-144, 4-151, 5-163, 6-209, 7-215, 8-245, 9-245, 10-258. **బౌలింగ్:** అశ్విన్ 29.3-6-78-1, బుమ్రా 20-3-70-3, ఇషాంత్ 17-3-40-2, షమి 16-3-49-4, పాండ్యా 9-1-14-0.
భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్ (బి) రబాడ 9, రాహుల్ (సి) కేశవ్ (బి) ఎన్‌గిడి 4, పుజారా బ్యాటింగ్ 11, కోహ్లీ (ఎల్బీ) ఎన్‌గిడి 5, పార్థివ్ బ్యాటింగ్ 5, **ఎక్స్‌ట్రాలు: 1, మొత్తం: 23 ఓవర్లలో మూడు వికెట్లకు 35. వికెట్ల పతనం:** 1-11, 2-16, 3-26. **బౌలింగ్:** ఫిలాండర్ 6-3-6-0, రబాడ 5-2-9-1, ఎన్‌గిడి 6-2-14-2, మోర్కెల్ 5-3-4-0, కేశవ్ 1-0-1-0.

కోహ్లీకి జరిమానా

ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించడంతో భారత కెప్టెన్ కోహ్లీపై మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. మూడో రోజు అంపైర్‌తో దురుసుగా ప్రవర్తించినందుకు లెవెల్ 1 అతిక్రమణ కింద జరిమానాతో పాటు ఒక డీ మెరిట్ పాయింట్ పడింది. సోమవారం దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో మైదానం తడిగా ఉండడంతో బంతిపై ప్రభావం పడుతోందని పదేపదే ఫీల్డ్ అంపైర్‌కు ఫిర్యాదు చేసి కోహ్లీ విసురుగా బంతిని నేలకేసి కొట్టాడు.



సాహా స్థానంలో కార్తీక్

వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా దక్షిణాఫ్రికాతో జరిగే చివరి టెస్టుకు దూరం కానున్నాడు. ఈనెల 11న ప్రాక్టీస్ సందర్భంగా అతడి ఎడమ కాలి తొడ కండరాలు పట్టేశాయి. సాహా స్థానంలో జాతీయ సెలెక్షన్ కమిటీ దినేశ్ కార్తీక్‌ను ఎంపిక చేసినట్టు బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరి తెలిపారు.

సాయంత్రం దాకా ఆడితే, వాళ్ల ... పగులుతుంది!

రెండో రోజు తనతో కలిసి బ్యాటింగ్ చేసిన మురళీ విజయ్‌ను కోహ్లీ ఉత్సాహపరిచే ప్రయత్నంలో అన్న కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియా వైరల్‌గా మారింది. 'షామ్ తక్ ఖేలెంగే, ఇన్‌కీ ... ఫట్ జాయేగి (మనం సాయంత్రం వరకూ ఆడితే, వాళ్ల ... పగిలిపోతుంది)' అంటూ విరాట్ హిందీలో చెప్పిన మాటలు చర్చనీయాంశమయ్యాయి.


భారత హాకీ జట్టుతో అండర్-19 క్రికెట్ కోచ్ ద్రావిడ్

భారత్ తొలి ప్రత్యర్థి జపాన్

టౌరంగ (న్యూజిలాండ్): నాలుగు దేశాల ఇన్విటేషన్ హాకీ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో భారత జట్టు జపాన్‌ను ఢీకొననుంది. బుధవారం ప్రారంభంకానున్న ఈ టోర్నీలో పాల్గొనే ఇతర దేశాలు బెల్జియం, న్యూజిలాండ్. ఇప్పటికే న్యూజిలాండ్ చేరుకుని ఐదు రోజులపాటు శిక్షణ పూర్తిచేసుకున్న భారత జట్టు ఇక్కడి వాతావరణానికి అలవాటుపడింది. కాగా జపాన్‌పై భారత జట్టుకు మెరుగైన రికార్డు ఉంది. భారత జట్టు తమ రెండో మ్యాచ్‌లో 18న బెల్జియంతో తలపడుతుంది. గత ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన హాకీ వరల్డ్ కప్ లీగ్ మ్యాచ్‌లో బెల్జియంపై విజయం సాధించిన భారత్ మరోసారి అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని భావిస్తోంది. వెటరన్ గోల్‌కీపర్ శ్రీజేష్ చేరిక భారత జట్టును మరింత బలోపేతం చేసింది.

రేడియో స్పోర్ట్స్ చానల్ ప్రారంభం

న్యూఢిల్లీ: రోజంతా క్రీడా వార్తలను ప్రసారం చేసే సరికొత్త రేడియో చానల్‌ను ప్రారంభించారు. ప్రత్యేక వార్తలు, క్రీడా నిపుణుల వ్యాఖ్యానాలు, క్రీడా వార్తలను ప్రసారం చేసేందుకు స్పోర్ట్స్ ఫ్లాషెస్ అనే యాప్‌ను ప్రారంభించారు. ప్రీమియర్ లీగ్, ఐపీఎల్, ఫీఫా ప్రపంచకప్, ఇతర ప్రముఖ టోర్నీల సమాచారాన్ని ఈ చానల్ అందించనున్నది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే దాదాపు 400 క్రీడలకు సంబంధించిన వివరాలను అందించనున్నారు. క్రీడా సమాచారం ఫ్లాషెస్ మొబైల్ యాప్ లేదా స్పోర్ట్స్‌ఫ్లాషెస్.కామ్ చానల్‌లో పొందవచ్చున్నారు.

అగ్రస్థానంలో ఆనంద్

విజ్కాంజీ: అయిదుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన విశ్వనాథన్ ఆనంద్ ఇక్కడ జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నీలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. మూడో రౌండ్‌లో అమెరికాకు చెందిన ఫాబియానొ కరొనాను ఓడించి 2.5 పాయింట్లతో హాలెండ్‌కు చెందిన అనీష్ గిరితో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మూడు రోజుల్లో ఆనంద్‌కిది రెండో విజయం. ఇతర పోటీలలో మాస్టర్స్ విభాగంలో భారత ఆటగాడు అదిబన్ ఇంగ్లండ్‌కు చెందిన గవైన్ జోన్స్ చేతిలో ఓడిపోగా, ద్రోణవల్లి హారిక నెదర్లాండ్స్‌కు చెందిన ఎర్విన్ లాఅమితో గేమ్‌ను డ్రాగా ముగించింది.

అఫ్ఘాన్‌తో టెస్టు వేదిక బెంగళూరు

న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్‌తో చారిత్రక టెస్టు మ్యాచ్‌ను జూన్ 14 నుంచి 18వరకు బెంగళూరులో నిర్వహించనున్నట్టు బీసీసీఐ వెల్లడించింది. మంగళవారం బీసీసీఐ, అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు పెద్దలు సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి తెలిపారు. గత ఏడాది జూన్‌లో టెస్టు హోదా పొందిన అఫ్ఘాన్‌కు చేయూతనిచ్చేందుకు బీసీసీఐ ఆ దేశ జట్టుతో టెస్టు మ్యాచ్ నిర్వహణకు అంగీకారం తెలిపింది. అఫ్ఘాన్‌తోపాటు ఐర్లాండ్‌కు కూడా టెస్టు హోదా లభించడంతో టెస్టులు ఆడే దేశాల సంఖ్య 12కు పెరిగింది.

నాలుగో వన్డేలోనూ కివీస్ విక్టరీ

హామిల్టన్: న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ పాకిస్థాన్ ఓడింది. పాక్ నిర్దేశించిన 263 పరుగుల లక్ష్యాన్ని కివీస్ 45.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. నికోల్స్ (52 నాటౌట్), గ్రాండ్‌హోమ్ (40 బంతుల్లో 74 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గెలిపించారు. మన్రో (56) కూడా రాణించాడు. అంతకుముందు హఫీజ్ (81), ఫకర్ జమాన్ (54), సర్ఫ్‌రాజ్ (51), హారిస్ సొహైల్ (50) రాణించడంతో పాక్ 8 వికెట్లకు 262 రన్స్ చేసింది.


క్విటోవా నిరాశ


వీనస్

వీనస్‌కు షాక్..

- తొలి రౌండ్‌లోనే ఓడిన విలియమ్స్
- స్టీఫెన్స్, క్విటోవా, సమంత కూడా
- ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఈ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆసక్తికరంగా మొదలైంది. టైటిల్ ఫేవరెట్లలో ముందున్న అమెరికా వెటరన్ ప్లేయర్ వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించి ఆశ్చర్యపరిచింది. అలాగే, గతేడాది యూఎస్ ఓపెన్ నెగ్గిన అమెరికా యువ తార స్లోయెన్ స్టీఫెన్స్, గతేడాది సెమీఫైనలిస్ట్ కొకొ వాండవెఘె, ఆస్ట్రేలియా వెటరన్ ప్లేయర్ సమంతా స్టోసర్, చెక్ స్టార్ పెట్రా క్విటోవా ఆరంభ మ్యాచ్‌ల్లోనే ఓడిపోయారు. అయితే, టాప్ సీడ్లు సిమోనా హలెప్, కరోలినా వోజ్నియాకి, గార్బిన్ ముగురుజాతో పాటు పురుషుల సింగిల్స్‌లో దిగ్గజాలు రఫెల్ నడాల్, రోజర్ ఫెడరర్, నొవాక్ జొకోవిచ్ సునాయాస విజయాలతో శుభారంభం చేశారు. ఐదో సీడ్ వీనస్ 3-6, 5-7తో స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిందా బెన్సిక్ చేతిలో వరుస సెట్లలో ఓడిపోయింది. అమెరికా తార స్లోయెన్ స్టీఫెన్స్ 6-2, 6-7 (2/7), 2-6తో చైనా ప్లేయర్ షువై జాంగ్ చేతిలో పోరాడి ఓడింది. గతేడాది సెమీఫైనలిస్ట్ కొకొ వాండవెఘె (అమెరికా) 6-7 (4/7), 2-6తో తిమియా బబోస్ (హంగేరి) చేతిలో ఓడింది. 24వ సీడ్ డోమినికా సిబుల్కోవా (స్లొవేకియా) 2-6, 2-6తో అన్‌సీడెడ్ కియా కనేపి (ఈస్టోనియా) చేతిలో, సమంతా స్టోసర్ (ఆస్ట్రేలియా) 6-4, 6-7 (6/8), 4-6తో మోనికా పుయింగ్ (ప్యూర్టో రికో) చేతిలో, మకరోవా (రష్యా) 6-3, 4-6, 6-8తో కమేలియా (రొమేనియా) చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు. అయితే, టాప్ సీడ్ హలెప్ (రొమేనియా) 7-5, 6-1తో డెస్టనీ ఐవా (ఆస్ట్రేలియా)పై నెగ్గి శుభారంభం చేసింది. అలాగే, రెండో సీడ్ వోజ్నియాకి (డెన్మార్క్) 6-2, 6-3తో మిహాయెలా (రొమేనియా)ను ఓడించగా, మూడో సీడ్ ముగురుజా (స్పెయిన్) 6-4, 6-3తో పొంచెట్ (ఫ్రాన్స్)పై గెలిచింది. చెక్ వెటరన్ ప్లేయర్ క్విటోవా 3-6, 6-4, 8-10తో పెట్కోవిక్ (జర్మనీ) చేతిలో ఓడిపోయి నిరాశ పరిచింది. రష్యా బ్యూటీ షరపోవా 6-1, 6-4తో టట్జానా మరి యా (జర్మనీ)పై గెలిచింది. ఇక, పురుషుల తొలి రౌండ్‌లో టాప్ సీడ్ రఫెల్ నడాల్ 6-1, 6-1, 6-1తో బర్గోస్ (డొమినిక్ రిపబ్లిక్)ను చిత్తు చేశాడు. రెండో సీడ్ రోజర్ ఫెడరర్ 6-3, 6-4, 6-3తో బెడెన్ (స్లొవేనియా)ను మట్టికరిపించాడు. 14వ సీడ్ నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) 6-1, 6-2, 6-4తో డొనాల్డ్ యంగ్ (అమెరికా)పై గెలిచాడు.



పెట్రో ధర పైపైకి!

లీటరు పెట్రోలు 75.59, డీజిల్ 67.42.. పది రోజుల్లోనే భారీగా మార్పు

- రోజువారీగా 'తెలియకుండానే మోత'
- సుంకాలు, పన్నులతో మరింత భారం
- 15 నెలల్లో 9 సార్లు సుంకం పెంచిన కేంద్రం
- మూడున్నరేళ్లలో ఒకే ఒక్కసారి తగ్గింపు
- అంతర్జాతీయంగా పెరిగిన ముడి చమురు

అమరావతి/హైదరాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రోజూ వాత.. ఎప్పటికప్పుడు మోత! పెట్రోలు, డీజిల్ ధరలు సర్రుమని పైపైకే పోతున్నాయి. కేంద్ర పన్నులు, రాష్ట్రాల పన్నులు కలిపి వినియోగదారుడి జేబులు గుల్ల చేస్తున్నాయి. రోజువారీగా సమీక్ష పెట్టిన తర్వాత వాహనదారుడికి తెలియకుండానే పెట్రో దెబ్బలు తగులుతున్నాయి. రోజూ 10-20 పైసలు చొప్పున పెరుగుతూ 45 రోజుల్లో లీటరుకు ఆరేడు రూపాయల దాకా పెరిగింది. ఈ నెల 13వ తేదీన ఒకేసారి 28 పైసలు పెంచారు. పెట్రోలు, డీజిల్.. రెండింటిదీ అదేదారి. ఢిల్లీలో ప్రస్తుతం లీటరు పెట్రోలు రూ.71, డీజిల్ రూ.61.74గా ఉంది. ఇది మూడేళ్ల గరిష్ఠ స్థాయి. పెట్రో ఉత్పత్తులపై భారీగా 'వ్యాట్' పిండేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ, తెలంగాణ ముందున్నాయి. విజయవాడలో ఒక్క వారంలో పెట్రోలుపై లీటరుకు 67 పైసలు, డీజిల్‌పై రూ1.12 చొప్పున భారం పడింది. హైదరాబాద్‌లో 10 రోజుల్లో లీటరుకు పెట్రోలు రూ.1.21, డీజిల్ రూ.1.92 చొప్పున ధర పెరిగిం ది. మంగళవారం హైదరాబాద్‌లో పెట్రోలు ధర లీటరు కు రూ.75.47, డీజిల్ రూ.67.23కు చేరుకుంది. విజయవాడలో రూ.76.92, రూ.68.79 చొప్పున ఉన్నాయి. ధరలు ఇలాగే పెరుగుతూ పోతే లీటరు పెట్రోలు రూ.100కు చేరుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదేమో!

ఊరట ఒక్కసారే...

పెట్రో ఉత్పత్తులను ప్రధాన ఆదాయ మార్గంగా ఎంచుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిపై పన్నులు తగ్గించేందుకు ఏమాత్రం ఇష్టపడటంలేదు. "కార్లున్నోళ్లే పెట్రోలు పోయించుకుంటారు. వాళ్ల దగ్గర డబ్బుల్లేవా? వాళ్లేం ఆకలితో అలమటించడంలేదుకదా!" అని సాక్షాత్తూ కేంద్ర మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో ఒక్కటంటే ఒక్కసారి మాత్రమే పెట్రోలు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారు. గత ఏడాది అక్టోబరు 17న లీటరుకు రూ.2 చొప్పున కోత కోశారు. ఈ తగ్గింపు మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. రోజులు గడుస్తుండగానే... పెట్రో ధరలు మళ్లీ బీభత్సంగా పెరిగిపోయాయి. 'మరోసారి ఎక్సైజ్ సుంకం తగ్గించే అవకాశం ఏదైనా ఉందా' అని పెట్రోలియం శాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను గతవారం ప్రశ్నించినప్పుడు... "మేం గత ఏడాది అక్టోబరులో ఒకసారి తగ్గించాం. వ్యాట్ తగ్గించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను అడగొచ్చు కదా!" అని ఎదురు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తమ ఆదాయం పోగొట్టుకునేందుకు ఏమాత్రం సిద్ధంగా లేవు. పెట్రో ఉత్పత్తులపై వ్యాట్ తగ్గించుకోవాలంటూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఇటీవలే అన్ని రాష్ట్రాలకు లేఖలు రాశారు. నిజానికి... అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లపాటు పెట్రో ధరల నుంచి వీలైనంత పిండుకునేందుకే కేంద్రం ప్రయత్నించింది. మూడున్నరేళ్లలో ఒకేఒక్కసారి ఎక్సైజ్ సుంకం తగ్గించిన కేంద్రం... నవంబరు 2014 నుంచి జనవరి 2016 మధ్య ఏకంగా తొమ్మిదిసార్లు ఎక్సైజ్ సుంకం పెంచింది. కేవలం ఆ 15 నెలల్లోనే పెట్రోలుపై లీటరుకు రూ.11.77, డీజిల్‌పై 13.47 చొప్పున ధర పెరిగింది. 2014-15లో ఎక్సైజ్ సుంకం రూపంలో కేంద్రం రూ.99 వేల కోట్లు సంపాదించగా... 2016-17లో అది రూ.2.42 లక్షల కోట్లకు చేరుకుందంటే 'సుంకం' బాదుడు ఎంతో అర్థం చేసుకోవచ్చు.

అంతర్జాతీయంగా భగ్గు...

అంతర్జాతీయంగానూ ముడి చమురు ధర పెరుగుతుండటంతో దేశంలోనూ ఇటీవల ధరలు పెంచడమే తప్ప తగ్గించ లేదు. బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్ 70.05 డాలర్లకు చేరుకుంది. పెట్రోలియం ఉత్పత్తి దేశాలు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తులను తగ్గిస్తూ 'డిమాండ్‌కు తగిన ధర'ను నిర్ణయిస్తున్నాయి. 2014 డిసెంబరు తర్వాత ముడిచమురు ధర 70 డాలర్లు దాటడం ఇదే మొదటిసారి. "రెండేళ్లపాటు ముడి చమురు ధరలు తగ్గుతూ వచ్చాయి. ఇప్పుడు మళ్లీ బ్యారెల్ ముడిచమురు ధర 70 డాలర్లకు చేరుకుంది. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశముంది" అని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ చమురు అవసరాల్లో 80% దిగుమతులపైనే ఆధారపడుతున్నందున విదేశీ మారకద్రవ్యాన్ని భారీగా ఖర్చుపెట్టాల్సి వస్తోంది. పెట్రో ధరలు పెరిగేకొద్దీ రవాణా ఖర్చు పెరుగుతుంది. నిత్యావసరాల ధరలూ పెరుగుతాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు కష్టాలు తప్పవు.

హైదరాబాద్‌లో పెరుగుదల..

(పైసల్లో.. అంతకు ముందు రోజుతో పోలిస్తే)

జనవరి	పెట్రోల్	డీజిల్
6	74.26 (15)	65.31 (19)
7	74.42 (16)	65.52 (21)
8	74.58 (16)	68.72 (20)
13	75.10 (28)	66.68 (40)
14	75.24 (14)	66.88 (20)
15	75.37 (13)	67.08 (20)
16	75.47 (10)	67.23 (15)
17	75.59 (12)	67.42 (19)



ఆధార్‌లో 'ముఖ గుర్తింపు'

న్యూఢిల్లీ, జనవరి16: ఆధార్ ధ్రువీకరణ కోసం భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) 'ముఖ గుర్తింపు(ఫేస్ రికగ్నిషన్)'ను అందుబాటులోకి తీసుకొస్తోంది.ఆధార్ నంబరు కోసం ఇప్పటి వరకు వేలిముద్రలు, కంటి రెటీనా మాత్రమే ఇచ్చేవాళ్లం. ఇక నుంచి ముఖ గుర్తింపుకూడా చేసుకోవాలన్న మాట. వేలిముద్రలు, కంటి రెటీనా బయోమెట్రిక్ వెరిఫికేషన్‌లో వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ కొత్త విధానాన్ని జూలై 1 నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు యూఐడీఏఐ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా, ఆధార్ డేటా భద్రతను బలోపేతం చేసేందుకు మార్చి 1 నుంచి వర్చువల్ ఐడీని చెప్పి సేవలు పొందవచ్చు.



కల్తీ మద్యాన్ని గుర్తించే పరికరం

వాషింగ్టన్, జనవరి 16: మద్యంలో కల్తీని గుర్తించడం కష్టం. చాలామంది నాణ్యమైన మందే అని భావించి కల్తీ మద్యాన్ని తాగి అస్వస్థతకు గురవుతున్నారు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. అందుకే మద్యం నాణ్యమైనదో లేదో తెలుసుకునేందుకు చిన్న పరికరాన్ని యూఎస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్‌కు చెందిన కెన్నెత్ ఎస్ సస్లిక్, జెంగ్ లీ అనే శాస్త్రవేత్తలు రూపొందించారు. 36 రంగులు కలిగిన ఈ డిస్పోజబుల్ సెన్సార్‌లో రంగులు మారే క్రమాన్ని బట్టి మద్యంలోని కాంపోనెంట్స్ స్థాయులను తెలుసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఫ్రీ మార్కెట్‌తో ఆర్థికాభివృద్ధి

- మోదీ గొప్ప, విప్లవాత్మక నాయకుడు
- రైజినా డైలాగ్ సదస్సులో నెతన్యాహు
- 9 ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 16: "దేశాన్ని కాపాడుకోవాలంటే బలమైన రక్షణ రంగం ఉండాలి. దానికి బోలెడు డబ్బు కావాలి. బలమైన ఆర్థిక వ్యవస్థ ఉంటేనే అంత డబ్బు వస్తుంది. ఫ్రీ మార్కెట్ ఉన్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు అన్నారు. మూడో భూ-రాజకీయ సదస్సు రైజినా డైలాగ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెంచేందుకు మోదీ సర్కారు చర్యలను కొనియాడారు. అంతకుముందు, నెతన్యాహు దంపతులు తాజ్‌మహల్‌ను సందర్శించారు. అంతకుముందు సైబర్ సెక్యూరిటీ సహా కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు సోమవారం భారత్, ఇజ్రాయెల్ దేశాలు 9 ఒప్పందాలు చేసుకున్నాయి. హోమియోపతిలో పరిశోధనలను, సహకారాన్ని మరింత విస్తృతం చేయడం కూడా ఒకటి. ఇజ్రాయెల్‌లో హోమియోపతి వైద్య ప్రాచుర్యం, పరిశోధనలపై సమష్టి కృషి చేయాలని, హోమియోవైద్యులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులను ఇరు దేశాలు మార్పిడిచేసుకోవాలని నిర్ణయించాయి. రక్షణ, ఉగ్రవాద నిరోధం సహా వివిధ అంశాలపై మోదీ, నెతన్యాహు విస్తృత చర్చలు జరిపారు. భారత్, ఇజ్రాయెల్ భాగస్వామ్యం 'స్వర్గంలో జరిగిన పెళ్లి', భూమిపై పవిత్ర బంధం వంటిదని నెతన్యాహూ అభివర్ణించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో కలిసి మోషే తాను పుట్టిన ముంబైని మంగళవారం సందర్శించాడు. మోషేకు 11 ఏళ్లు ఉండగా అతడి తల్లిదండ్రులు ముంబై దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు.



తాజ్‌మహల్ వద్ద నెతన్యాహు, ఆయన భార్య సారా.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
బుధవారం • 17 జనవరి 2018
1

మూడునెలల పాటు 'బిగ్‌బాస్' ఇంట్లో కనిపించిన భావోద్వేగాలకు ఎట్టకేలకు తెరపడింది. ఫైనల్స్‌లో చివరికి మిగిలిన నలుగురిలో హీనాఖాన్, వికాస్ గుప్తా, పునీష్ శర్మలను వెనక్కినెట్టి శిల్పాషిండే 'బిగ్‌బాస్' సీజన్ 11 విజేతగా నిలిచింది. 44 లక్షల రూపాయలతో పాటు ట్రోఫీని గెలుచుకుంది. షో ప్రారంభం నుంచి అనేక విమర్శలను, వివాదాలను ఎదుర్కొన్న శిల్పా చివరిదాకా ఆత్మవిశ్వాసాన్ని మాత్రం కోల్పోకుండా ధైర్యంగా పోరాడింది. ఒక టీవీ తారగా ఇంతకుముందు పరిశ్రమలో 'లైంగిక వేధింపుల'పై గళమెత్తిన శిల్పా పోరాటపటిమే చివరకు ఆమెను 'బిగ్‌బాస్' విజేతగా నిలిపింది. ఈ సందర్భంగా శిల్పాషిండే మనోగతమిది...



విజేత

టీవీ షోలు 'హోస్ట్' చేయాలనుంది!

- 'బిగ్‌బాస్' విజేత శిల్పాషిండే

'బిగ్‌బాస్' విజేతనవుతానని అస్సలు ఊహించలేదు. మూడు నెలల క్రితం బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్లినప్పుడు నా మనసులో ఒకటే ఆలోచన... నేను నేనుగానే ఉండాలని! రకరకాల మనుషులు, కోపాలు, వెక్కిరింపులు, ఎన్నో రకాల భావోద్వేగాలు. అయినా వాటన్నింటినీ తట్టుకుని నిలబడ్డాను. గత పది సీజన్లలో ట్రోఫీ పట్టుకున్నవారిని టీవీలో చూశాను కానీ ఈసారి ఆ ట్రోఫీ నేనే తీసుకుంటానని అనుకోలేదు. నిజంగా ఇది నా జీవితంలో మర్చిపోలేని అరుదైన సందర్భం. కలా? నిజమా? అనే షాక్‌లో ఉన్నాను. చివరిదాకా ధైర్యంగా నిలబడితే గెలుస్తాననే విశ్వాసం (అది అతివిశ్వాసం కాదనే విషయం నాకు తెలుసు) ఉండేది. చివరికి నా విశ్వాసమే నిజమైంది. సల్మాన్‌జీ స్టేజీ మీద నా చెయ్యి పైకెత్తి 'శిల్పా' అనగానే కాసేపు జోక్ చేస్తున్నారేమో అనుకున్నా. ఆ తర్వాత ఏడ్చేశా.

◀ 19 మంది పాల్గొన్న ఈ పోటీలో గెలిచానంటే ఆ క్రెడిట్ ఒకే ఒక్కరికి ఇస్తా. అతడు మరెవరో కాదు సల్మాన్‌ఖాన్. నేను హౌస్‌లో ఉన్నప్పుడు చాలా విషయాలు నాకు అర్థమయ్యేవి కాదు. అలాంటి



సమయంలో సల్మాన్ నాకు చాలా సాయం చేశారు. సపోర్టుగా నిలిచారు. దాంతో ఆయన నన్ను కాపాడుతున్నారని కామెంట్లు కూడా చేశారు. కానీ హౌస్‌లో నా తీరును ఆయన మొదట్నుంచీ చూస్తున్నారు. ఎవరికి ఏ మేరకు ధైర్యాన్ని, చేయూతనివ్వాలో ఆయనకు బాగా తెలుసు. హౌస్‌లో కొంతమంది నన్ను టార్గెట్ చేసినప్పుడు కూడా సల్మాన్‌జీ నా వైపు నిలిచారు.

◀ మూడు నెలల కాలంలో నాకు అర్థం కానిది ఆర్శీఖాన్ మాత్రమే! ఆమె తీరు మిస్టరీగా ఉండేది. ప్రారంభంలో ఆమె నాతో క్లోజ్‌గా ఉండేది. కానీ నేను ఆమెతో కాకుండా వేరే ఎవరితోనైనా మాట్లాడితే సహించేది కాదు. ముఖ్యంగా ఆకాశ్, డబ్లానీ, పునీష్ శర్మలతో మాట్లాడినప్పుడు అభద్రతగా ఫీలయ్యేది. ఆ కక్షతో ప్రతి విషయానికీ నన్ను ఎత్తిచూపేది. 'ఇలాంటి దుస్తులు వేసుకో... ఇలా ప్రవర్తించు...' అని నేను చెబితే ' నాకు అమ్మలాగా నీతులు చెప్పకు' అంటూ విమర్శించేది. తర్వాత్తర్వాత ఆమెకు నేను చెబుతున్నది నిజమేననిపించింది. ఇది ఆట కాబట్టి, అందరూ ఒకరికొకరు పోటీదారుగానే భావించాల్సి ఉంటుంది.

ఆర్శీఖాన్ షో నుంచి బయటకు వెళ్లిన తర్వాత గానీ నేను ఎంత స్ట్రాంగ్‌గా ఉన్నానో తెలుసుకోలేకపోయింది.

◀ వికాస్‌గుప్తాతో నేను చాలా క్లోజ్‌గా ఉన్న మాట వాస్తవమే. నాకు అంతకు మించి మరో ఆప్షన్ లేదు. అతడు కూడా నాతో స్నేహంగానే ఉన్నాడు. ఆ స్నేహాన్ని బయట కూడా అలాగే కొనసాగించాలనుకుంటున్నా. మా మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనలను అప్పుడే మర్చిపోయా. ఒక వెబ్ సిరీస్ చేస్తానని వికాస్‌కు ప్రామిస్ చేశా. కాబట్టి తప్పకుండా అతడితో కలిసి పనిచేస్తా.

◀ హౌస్‌లో నేను చాలా ఓపికగా వంట చేసి పెట్టాను. నాకు వంట చేయడమంటే ఇష్టం. అందరూ పని తప్పించుకోవాలని చూస్తే, ఎవరో ఒకరు దాన్ని మీదేసుకోవాలి కదా. హౌస్‌లోని వారంతా బద్ధకస్తులే. అందుకే వంట చేసే బాధ్యతను నేను తలకెత్తుకున్నా. ఒప్పుకున్న పనిని సక్రమంగా చేశాను కాబట్టే అందరికీ ఆకలి బాధ తీరింది. తిండి విషయంలో అందరినీ ఒకేలా చూశాను. అందుకే నన్ను 'మామ్' అని పిలవడం మొదలెట్టారు. మనం ఏం చేస్తున్నా సరే దాన్ని దేవుడు ఓ కంట కనిపెడుతుంటాడని నమ్ముతా.


◀ చాలా టీవీ సీరియళ్లలో నటించా. టీవీ నటిగా మారితే సమస్య ఏమిటంటే పాపులరైనా పాత్రతోనే గుర్తు పెట్టుకుని ముద్ర వేస్తారు. 'భాభీజీ ఘర్ పర్ హై' సీరియల్‌లోని 'అంగూరీ' భాభీగానే నన్ను ఇప్పటికీ పిలుస్తున్నారు. అందుకే ఇక ముందు టీవీ సీరియళ్లు చేయకూడదనుకుంటున్నా. 'బిగ్‌బాస్' వల్ల నాకొక కొత్త ఇమేజ్ వచ్చింది. ఇక ముందు రియాల్టీ షోలకు హోస్ట్‌గా చేయాలని ఉంది. గతంలోలాగా ఏది పడితే అది ఒప్పుకోకుండా కాస్త క్వాలిటీ వర్క్ చేయాలనుకుంటున్నా. ఈ టీవీ జ్ఞాపకాల్ని కొన్నాళ్లు ఆస్వాదించి, ఆ తర్వాత పని మొదలెడతా.

◀ సాధారణంగా ఏ రంగంలోనైనా లైంగిక వేధింపుల గురించి మాట్లాడేందుకు మహిళలు ముందుకు రారు. ఎందుకంటే ధైర్యంగా మాట్లాడటం మొదలెట్టేసరికి వారిపై వ్యక్తిగత విమర్శలకు దిగుతారు. పవర్‌గేమ్‌లో కెరీర్‌ను దెబ్బతీసే ప్రయత్నాలు మొదలెడతారు. అందుకే ఇలాంటి 'వైట్ కాలర్ మాఫియా'ను ఎదుర్కోవాలంటే చాలా ధైర్యం కావాలి. గతంలో నాకు ఇలాంటి అనుభవాలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడాను. పని పట్ల నిబద్ధత ఉంటే ఎవరేం చేయలేరు.

ఎవరీ శిల్ప...?

ముంబయికి చెందిన శిల్పా షిండే టీవీ తారగా గుర్తింపు పొందారు. 1999లో కెరీర్ మొదలెట్టినప్పటికీ స్టార్‌ప్లస్‌లో ప్రసారమైన 'భాభీ' సీరియల్‌తో వెలుగులోకి వచ్చారు. ఆ తర్వాత 'సంజీవని', 'అమ్రపాలి' వంటి పలు సీరియళ్లలో ప్రధాన పాత్రలు పోషించారు. 'భాభీజీ ఘర్ పర్ హై'లో 'అంగూరీ భాభీ'గా ప్రసిద్ధి చెందారు. శిల్పా తండ్రి డాక్టర్ షిండే హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ముంబయిలోని కేసీ కాలేజీలో సైకాలజీలో డిగ్రీ చేసిన తర్వాత న్యాయశాస్త్రం చదవమని తండ్రి చెబుతున్నప్పటికీ శిల్ప దృష్టి నటనవైపు మళ్లింది. ఒక టీవీ షోలో సహనటుడైన రోమిత్ రాజ్‌తో చాలాకాలం సహజీవనం చేసి, అతడిని పెళ్లాడాలనుకున్నారు. అయితే 2009లో ఎంగేజ్‌మెంట్ అయిన తర్వాత ఇద్దరికీ సరిపడక విడిపోయారు. తెలుగులో వచ్చిన 'చిన్నా', 'శివానీ' సినిమాల్లో కూడా శిల్ప నటించారు.

జ్ఞాపకం



అమ్మ జ్ఞాపకం అయిపోయినప్పుడు నాన్న అమ్మగా సాకారు. ఇప్పుడు ఆ నాన్న కూడా జ్ఞాపకాలు మిగిల్చి వెళ్ళిపోయారు. ఆ అమ్మానాన్నల గురించీ, వాళ్ళ అనుబంధం గురించీ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, విఖ్యాత కవి సి. నారాయణ రెడ్డి పెద్ద కుమార్తె గంగ మాటల్లో...

నాన్నా! నీకెంత స్వార్థం!

నువ్వు వెళ్లిపోయావు
నాకు బాధ లేదు
నీ స్మృతి నాటిపోయావు
అదే బాధ!

అమ్మ మరణించినప్పుడు దుఃఖాన్ని తట్టుకోలేక నాన్న మరుసటి రోజు రాసిన కవితా పంక్తులు ఇవి. ఇప్పుడు నాన్న కూడా వెళ్ళిపోయారు- ఆయన 'స్మృతి'ని మాలో నాటి... బాధను మాలో మిగిల్చి...!

అమ్మను నాన్న ఎప్పుడూ ఒకేలా ప్రేమించారు. చాలా చిన్నప్పుడే వాళ్ళ మధ్య పెనవేసుకున్న బంధం అది. వాళ్ళది బాల్య వివాహం. అప్పుడు అమ్మకు తొమ్మిదేళ్ళు. నాన్న వయసు పదకొండేళ్ళు. మా నానమ్మకు నాన్న ఒక్కడే కొడుకు. ఆడపిల్లలు లేరు. పెద్ద వ్యవసాయం. నానమ్మ తాత (అమ్మా వాళ్ళ నాన్న) దగ్గరికి వెళ్లి "అన్నయ్యా! మీ మూడో అమ్మాయి నా కోడలు. ఎవరికీ మాట ఇవ్వొద్దు" అని అమ్మకు మెడలో కంటె పెట్టిందట. ('కంటె' అంటే తెలంగాణలో ఒక నగ). ఈలోగా నానమ్మ తల్లి ఆరోగ్యం బాగాలేక పోవడం వల్ల పెళ్లి తొందరగా చేయాల్సివచ్చింది.

అరుదైన అత్తాకోడళ్ళ అనుబంధం!

నానమ్మకు ఆడపిల్లలు లేకపోవటంతో అమ్మను చాలా గారాబంగా చూసుకునేది. పదిమంది ఉన్న వాతావరణంలో అమ్మ పెరిగింది. హనుమాజీపేటలో నానమ్మ ఒక్కతే. దీంతో బెంగపెట్టుకుని, చెప్పకుండా వాళ్ల ఊరికి (లింగంపల్లి) పారిపోయేదట. రెండు ఊళ్లకీ మధ్య వాగొక్కటే అడ్డు కదా! ఆ తర్వాత మామూలే. నానమ్మ వెళ్లి అమ్మను బుజ్జగించి, లాలించి, బతిమాలి వెనక్కి తీసుకొచ్చేదట. అది పెత్తనం కాదు, ఆత్మీయత. ఇలాంటి అత్తాకోడళ్ల అనుబంధం అరుదుగా కనిపిస్తుంది.



కూతుళ్లతో సినారె

నమ్మకం లేకపోయినా అమ్మ కోసం!

నాకన్నా ముందు నలుగురైదుగురు పిల్లలు పుట్టగానే పోయారు. అమ్మ చేయని పూజలు లేవు. మొక్కని దేవుళ్లు లేరు. చివరికి గోదావరి (దక్షిణ గంగ) నదికి వెళ్లి నాన్నతో పాటు సరిగంగ స్నానాలు చేసింది. కరీంనగర్ జిల్లాలో ఇలాంటి నమ్మకాలు ఉన్నాయి. నాన్నకు ఇలాంటివేవీ ఇష్టం లేకపోయినా అమ్మ కోసం చేసేవారు. అమ్మ నమ్మకాలనూ, విశ్వాసాలనూ ఎప్పుడూ కించపరచలేదు.

నాన్న తట్టుకోలేకపోయారు!

1962లో అమ్మకు పక్షవాతం వచ్చింది. హైదరాబాద్‌లోని డాక్టర్లందరినీ సంప్రతించినా లాభం లేకపోయింది. మిత్రుల సలహాతో నాన్న మద్రాసు తీసుకెళ్ళారు. శంకర్‌మీనన్ హాస్పటల్‌లో కాటేజ్ తీసుకున్నాం. వంటమనిషి దొరికే వరకు హోటల్ భోజనం. ఆ రోజుల్లో నాన్న మానసికంగా చాలా కష్టపడ్డారు. అక్కడ లాభం లేదని రాయవెల్లూరు ఆసుపత్రిలో అమ్మని చేర్చాం. దాదాపు 45 రోజులున్నాము. నాన్న, నేను, పెద్ద చెల్లెలు యమున హోటల్లో ఉండేవాళ్ళం. రోజూ రెండుసార్లు వెళ్ళి అమ్మను చూసేవాళ్ళం. అమ్మకు తోడుగా వంటమనిషి ఆసుపత్రిలో ఉండేది.

పదేళ్లకే బాధ్యతలు తీసుకున్నాను!

ఓ పక్క అనారోగ్యంతో అమ్మ, ఇంకో పక్క మేం చిన్నపిల్లలం. నాకు పదేళ్లు వచ్చేవరకూ నాన్న చాలా కష్టపడ్డారు. తరువాత ఇంటి బాధ్యతలు, డబ్బు వ్యవహారం నేను చూసుకోవడం మొదలుపెట్టాను. నాన్నకు ముందునుంచీ డబ్బుకు సంబంధించిన విషయాలు ఇష్టం ఉండేవి కావు. 1964లో అశోక్‌నగర్‌లో ఇల్లు కట్టుకున్నాం. ఫిల్మ్‌నగర్‌కు 1999లో మారిపోయాం. రోజూ నాన్నకు సభలు, సమావేశాలు. మరో వైపు యూనివర్శిటీలో ఉద్యోగం. వారానికి రెండు రోజులు మద్రాసులో సినిమా పనులు. అప్పుడప్పుడు ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు. ఊపిరాడనంత బిజీగా ఉండేవారు. అంత పనుల ఒత్తిళ్లలో ఉన్నా హైదరాబాద్‌లో ఉన్నప్పుడు షూటింగ్‌కు వెళ్లేముందు ఒకసారి, వచ్చిన తరువాత కాసేపు అమ్మ దగ్గర కూర్చుని మాట్లాడేవారు. మద్రాసు వెళ్లినప్పుడు కూడా అమ్మ ఆరోగ్యం గురించి కనుక్కోవడానికి రోజూ రెండుసార్లు ఫోన్ చేసేవారు. అమ్మ అనారోగ్యానికి గురైనప్పుడు ఆమె వయసు 29 ఏళ్లు. నాన్నకు 31 ఏళ్ళు. అంత చిన్న వయస్సులో నాన్న చాలా ఇబ్బందులు పడ్డారు. నాన్నకు ఎన్ని పనులున్నా అమ్మను చాలా జాగ్రత్తగా చూసేవారు. ఏ లోటూ రానివ్వలేదు.

దైవభక్తి ఎక్కువే!

అమ్మకు దైవభక్తి ఎక్కువ. ఎప్పుడూ పూజలు చేస్తుండేది. ఉపవాసాలుండేది. "ఎందుకమ్మా ఈ పూజలూ ఉపవాసాలూ. దేవుడనే వాడు ఉంటే నీకెందుకిలా అయింది" అని కోప్పడేదాన్ని. "దేవుడున్నాడు కాబట్టే ఈ ఒక్క కాలూ చెయ్యా సరిగ్గా ఉంచాడు" అని దేవుణ్ణి సమర్థించేది. "నేను చేసిన పూజల ఫలితం నువ్వు" అని చెప్పేది.

ఆ చూపుల్లో...

పిల్లలపై ఆధారపడ్డానని అమ్మ చాలా బాధపడేది. ఎందుకిలాంటి జీవితమని మథనపడుతూ ఉండేది. 1980 నుంచి అమ్మ ఆరోగ్యం క్షీణించసాగింది. బొంబాయి తీసుకెళ్లాలని అనుకున్నాం. న్యూరోసర్జన్ డాక్టర్ రాజారెడ్డిగారు రిస్క్ తీసుకోవద్దన్నారు. ఆ ప్రయత్నాన్ని మానుకున్నాం.



భార్య సుశీలతో సి.నారాయణరెడ్డి

10 జనవరి 1982 సాయంత్రం....

అమ్మ చూపులు శూన్యంలోకి వెళుతున్నట్టనిపించింది. భాస్కర్‌ను (పెద్దల్లుడు) దగ్గరికి పిలిచి కళ్లల్లోకి చూసింది. ఆ చూపుల్లో 'ఇకపై అందరి బాధ్యతా నీదే!' అన్న భావం కనబడింది. వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లాం. నాన్న మద్రాసులో ఉన్నారు. ఎస్వీఎస్ ఫిల్మ్స్‌కి పాటలు రాస్తున్నారు. ఆందోళన పడతారని 'అమ్మ ఆరోగ్యం బాగులేదు' అని మాత్రమే చెప్పాం. నాన్న వెంటనే రావడానికి అప్పుడు ఫ్లైట్ లేదు. మర్నాడు పొద్దున్నే వచ్చేశారు. అమ్మలేదన్న వార్త విని కుంగిపోయారు.

ఆనందం అంతలోనే ఆవిరైపోయింది!

అమ్మ ఫోటో నాన్న కుర్చీ పక్కన ఉండేది. కొన్ని రోజుల తర్వాత- ఈ మధ్య తనకెదురుగా పెట్టమన్నారు. అప్పటి నుంచి అమ్మ ఫోటో వంక అదే పనిగా చూస్తూ "అమ్మాయ్! సుశీల నాకు చాలా అందంగా కనబడుతోంది" అని ఒక రోజు అన్నారు. మేము నవ్వుకున్నాం.

అది 11 జూన్ 2017 సాయంత్రం

ఎప్పుడూ పది అడుగుల నడిచి, 'చాలు.. తర్వాత నడుస్తా!' అనే నాన్న ఆ రోజు అమ్మ ఫోటో వరకూ నడిచారు. ఫోటోను చేత్తో తాకారు. ముద్దు పెట్టుకున్నారు. కొన్ని అడుగులు ఎక్కువ నడిచారని మేము ఆనందం పట్టలేకపోయాం. అమ్మ లేదన్న సంగతి గుర్తురాకుండా పెంచిన నాన్న ఆ మరునాడే జూన్ 12న - అమ్మ దగ్గరికి వెళిపోయారు- మాకు చెప్పకుండా. ఎంత స్వార్థం నాన్నా నీది!

రచయిత్రి సి.మృణాళినికి శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి పురస్కారాన్ని మంగళవారం (16న) ప్రదానం చేసిన సందర్భంగా...

పేరెంటచ్

ప్రతీది దాచాల్సిన పనిలేదు!

తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు విచారంగా ఉండటాన్ని చూసి, పిల్లలు లోలోపల బాధపడుతుంటారు. అడిగే ధైర్యం లేక కొందరు మౌనంగా ఉండిపోతే, మరి కొందరు ఆ బాధను భరించలేక అడిగేస్తారు కూడా. "డాడీ! ఎందుకలా ఉన్నారు?" "మమ్మీ ఏమయ్యింది?" అంటూ పదే పదే అడుగుతుంటారు. అసలు విషయం చెప్పకుండా "ఏమీ లేదమ్మా! కాస్త తల నొప్పిగా ఉంది అంతే!" అనో లేదా "కాస్త అలసటగా ఉంది" అనో దాటేస్తారు. పెద్ద పిల్లలైతే "అది కాదులే... మీరేదో దాస్తున్నారు" అనేస్తారు. కొంత మంది తల్లిదండ్రులు, పిల్లలు అలా పదే పదే అడుగుతూంటే, ఏం చెప్పాలో తోచక కసురుకుంటారు.



అన్ని విషయాలూ పిల్లలకు చెప్పలేమన్నది వాస్తవమే అయినా, ప్రతి విషయాన్నీ దాచిపెట్టాల్సిన అవసరం కూడా లేదు. కాకపోతే అదేదో సీరియస్ విషయమన్నట్లు కాకుండా, మామూలు విషయంలాగే చెప్పాలి. నిజానికి సీరియస్ విషయాల్ని దాచి పెట్టడం వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరి ద్వారా పిల్లలకు తెలిసిపోతూనే ఉంటుంది. అందుకే వారిని మానసికంగా సిద్ధం చేసి ఆ తర్వాత నిజం చెప్పేయవచ్చు.

పిల్లలు అమితంగా ప్రేమించే తాతయ్య, నానమ్మ ఆసుపత్రిలో ఉన్నప్పుడు, ప్రత్యేకించి వాళ్ల ఆరోగ్యం విషమిస్తున్నప్పుడు తల్లిదండ్రుల ముఖ కవళికలు చూసి పిల్లలు ఒక అంచనాకు వస్తుంటారు. అలాంటప్పుడు కూడా విషయాన్ని దాటేస్తుంటే పిల్లలు మరింత ఆందోళనకు గురవుతారు. అలా కాదంటే ఇతరుల ద్వారా ఆ వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అందుకే సన్నిహిత కుటుంబాల్లో చోటుచేసుకున్న ఇలాంటి విషయాల్ని ఉదహరించి, ఇదీ అలాంటిదే అని చెబితే పిల్లల్లో తట్టుకునే శక్తి పెరుగుతుంది. బరువైన విషయాల్ని, చేదు నిజాల్ని జీర్ణించుకునే ఆత్మస్థైర్యాన్ని పసితనం నుంచే పిల్లల్లో నింపడం మంచిది.



స్ఫూర్తి

హరియాణా రాష్ట్రం... భివానీ జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలోని అలక్‌పురా గ్రామం... పొగమంచు తెరలు దిగుతున్న శీతకాల సాయంత్రం... ఏడు గంటల తరగతుల తరువాత అలసిన ముఖాలతో అబ్బాయిలంతా ఇంటి ముఖం పడుతుంటే... అమ్మాయిలు మాత్రం రెట్టించిన ఉత్సాహంతో ఫుట్‌బాల్ సాధన కోసం మైదానానికి పరుగులు పెడుతుంటారు. ఆ ఉత్సాహమే... కడుపులో బిడ్డ నుంచి ఎదిగిన కూతురు వరకు ఆడవారిని మనుషులుగా గుర్తించని పురుషాధిక్యంగల ఆ ఊరిలో ఇప్పుడు ఇంటికో మహిళా ఫుట్‌బాలర్ పుట్టుకొచ్చేలే చేసింది. జాతీయ... అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతూ మగువ సత్తా ఏమిటో ప్రపంచానికి చాటుతోంది.



అమ్మాయిలూ 'గోల్' కొట్టగలరు!

అలక్‌పురాలో మగవారితో పోలిస్తే ఆడవారి శాతం చాలా తక్కువ. అందుకు అక్కడున్న అసమానతలే కారణం. కానీ ఆ చీకటి తెరలు ఛేదించుకుని గ్రామంలోని బాలికలు ఒక్కొక్కరుగా వెలుగులోకి వచ్చారు. ఆటలు మగవారికే కానీ... ఆడపిల్లలకు కాదు పొమ్మన్న కోచ్‌నే ఒప్పించి 'కిక్' మొదలుపెట్టారు. సరదాగా మొదలైన ఆటలో మెల్లగా మెళకువలు నేర్చుకుని విశ్వ వేదికలపై 'గోల్స్' కొట్టే స్థాయికి చేరారు. ఇప్పుడా ఊరి 'చిత్రం' మారింది. ఒకప్పుడు 'అబల' అన్నవారే ఇప్పుడు దండ వేసి తిరుగులేదంటూ అభినందనల జల్లు కురిపిస్తున్నారు. దీని వెనుక నాడు తెగువ చూపి సమానత్వపు బాటలేసిన మగువలెందరో ఉన్నారు. వారి స్ఫూర్తితోనే గ్రామంలోని రెండు అతిపెద్ద ఫుట్‌బాల్ మైదానాలు ఔత్సాహికులైన అమ్మాయిలతో నేడు కిక్కిరిసిపోతున్నాయి. రోజూ సాయంత్రం వేళ రెండో సెషన్ ప్రాక్టీస్ కోసం సరిగ్గా అరగంటలో దాదాపు రెండొందల మంది బాలికలు ఈ మైదానాల్లో గుమికూడతారు. ఒక పక్క మంచు కురుస్తూ... చలి చంపేస్తుంటే... మరోవైపు కఠోర సాధనతో స్వేదం చిందిస్తుంటారు. వారికి ఫుట్‌బాల్ ఆట మాత్రమే కాదు... కన్న కలలు నిజం చేసుకొనే ఒక మార్గం కూడా!

ట్రోఫీలు... స్కాలర్‌షిప్‌లు...

అమ్మాయిల ఫుట్‌బాల్ ఆట ఎన్నో ట్రోఫీలు, స్కాలర్‌షిప్‌లే కాదు... ఉద్యోగాలు సైతం సాధించిపెట్టింది. దాదాపు డజను మంది అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను దేశానికి అందించింది. అన్నింటికీ మించి... గ్రామంలో పాతుకుపోయిన లింగ విచక్షణను రూపుమాపి మహిళా సాధికారతకు అర్థం చెప్పింది.

సరదాగా మొదలుపెట్టి...

పదేళ్ల కిందట అలక్‌పురా వేరు... ఇప్పుడు చూస్తున్న అలక్‌పురా వేరు. అప్పటి స్థానిక స్కూల్ కోచ్ గోవర్ధన్ దాస్ ఎప్పుడూ మగపిల్లలకు కబడ్డీ శిక్షణ ఇవ్వడంలో బిజీగా ఉండేవారు. 'మమ్మల్ని కూడా ఆడించండి' అంటూ ఆడపిల్లలు పదే పదే ప్రాథేయపడేవారు. దీంతో కోచ్ కాస్త మెత్త పడ్డాడరు. స్పోర్ట్స్‌రూమ్‌లో నిరుపయోగంగా పడివున్న ఫుట్‌బాల్‌ను వారికి ఇచ్చారు. బాలికల ఆనందానికి హద్దులు లేవు. నలభై యాభై మంది రోజూ ఆ బాల్ వెంట పడేవారు. సరదాగా 'కిక్' మొదలుపెట్టిన అమ్మాయిలు... దాన్నే ఫిజికల్ యాక్టివిటీగా మార్చుకున్నారు. నిదానంగా ఆటలో మెలకువలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టారు. ఎక్కడపడితే అక్కడ రాళ్లు, గుట్టలున్న మైదానంలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతూ... నైపుణ్యం పెంచుకున్నారు. గత ఏడాది వరకూ అక్కడ గోల్‌పోస్ట్ స్థానంలో రెండు రాళ్లు ఉండేవి. దాన్నిబట్టి అక్కడి సౌకర్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

అంతర్జాతీయ వేదికపై మెరుపులు...

'వాళ్ల ఆట చూసి ముగ్ధుడినయ్యాను. సరైన శిక్షణ ఇస్తే మంచి క్రీడాకారిణులుగా తయారవుతారని అనిపించింది' అంటారు దాస్. అక్కడే ఊరి అమ్మాయిల జీవితం పెద్ద మలుపు తిరిగింది. చరిత్రకు బీజం వేసింది. 2012లో 'అలక్‌పురా ఫుట్‌బాల్ క్లబ్' ఆవిర్భవించింది. అప్పటి నుంచీ డజనుకు పైగా గ్రామ బాలికలు ఫుట్‌బాల్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించారు. గత ఏడాది అలక్‌పురా ఫుట్‌బాల్ క్లబ్ 'ఇండియన్ ఉమెన్స్ లీగ్'లో పోటీపడింది. క్లబ్‌కు చెందిన సంజూ యాదవ్ 11 గోల్స్ చేసి లీగ్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచింది. అండర్ 17 కేటగిరీలో ఈ క్లబ్ రెండుసార్లు సుబ్రతో కప్ (జాతీయ స్థాయి స్కూల్ చాంపియన్‌షిప్) టైటిళ్లు గెలుచుకుంది.

ఇంటికో మహిళా ఫుట్‌బాలర్...

ఇప్పుడు 'ఇంటికో మహిళా ఫుట్‌బాలర్ ఉంది' అంటూ గర్వంగా చెప్పుకొంటున్నారు గ్రామస్తులు. ఒకప్పుడు వారే ఆడపిల్లలకు కోచింగ్ ఇస్తున్నందుకు దాస్‌ను అవహేళన చేశారు. ఆయన తరువాత శిక్షణ బాధ్యతలను సోనికా బిజర్నియా తీసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఆడిన బాలికలకు స్కాలర్‌షిప్‌లు దక్కాయి. అవి వారి తల్లిదండ్రుల్లో తమపై, తమ ఆటపై నమ్మకం కలిగేలా చేశాయి. చాలామందికి స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. ఆడపిల్లలనగానే ఎన్నో బాధలు, ఇబ్బందులూ ఉంటాయి. వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగి విజయాలు సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం. అర్జెంటీనా, బ్రెజిల్ ఆటగాళ్లలా వీరిని కూడా చూడాలన్నది సోనికా కల!

ఆటే ప్రాణం...

ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫడరేషన్' 2016, 17 ఈవెంట్స్ మహిళా విభాగం పోటీల్లో భారత జట్టు తరుపున గ్రామానికి చెందిన పూనమ్ శర్మ పాల్గొంది. పదేళ్ల కిందట పూనమ్ ఊళ్లో ఆట మొదలుపెట్టినప్పుడు ఎలాంటి లక్ష్యం లేదు. కానీ... ఇప్పుడు అమ్మాయిలందరూ ఆటను ఆస్వాదిస్తున్నారు. పూనమ్‌కు ముగ్గురు అక్కచెల్లెళ్లు. ఆడ పిల్లలు తనకు భారంగా మారారని వాళ్ల నాన్న ఎప్పుడూ తిడుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు... ఫుట్‌బాల్‌లో విజయాలు సాధిస్తున్న తరువాత ఆయనే తన ఆడ పిల్లల్ని చూసి గర్విస్తున్నారు. డిగ్రీ చదువుతున్న పూనమ్‌కు ఫుట్‌బాలే ప్రాణం. మలేసియాతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన రితూ బగారియా తొమ్మిదేళ్లుగా ఫుట్‌బాల్ ఆడుతోంది. రోజూ చదువు, ఫుట్‌బాల్ సాధనతో పాటు ఇంట్లో అమ్మకు.. పొలంలో నాన్నకు సహకరిస్తుంది. అటు ఆటను... ఇటు ఇంట్లో పనిని ఎలాంటి ఒత్తిడి లేకుండా సమన్వయంతో చేసుకుపోతోంది బగారియా. తనే కాదు... ఇలా ఎందరో అమ్మాయిలు ఆ గ్రామం నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఎన్నో మట్టిలో మాణిక్యాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఇలాంటి విజయగాథలెన్నో అలక్‌పురాలో ఏ ఇంటి తలుపు తట్టినా కనిపిస్తాయి.

కీళ్ల నొప్పులకు హోమియో చికిత్స

ఆధునిక జీవన విధానం కీళ్లపై మరింత ఒత్తిడి పెంచుతోంది. ఎక్కువ సమయం కూర్చోవడం, తగినంత శారీరక శ్రమ లేకపోవడం, బరువు పెరగడం వంటి కాణాలు కీళ్ల జబ్బులకు పరోక్షంగా దోహదం చేస్తున్నాయి. వంశపారంపర్య కారణాల వల్ల కూడా ఈ సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉంది. శరీర రక్షణ వ్యవస్థకు సంబంధించిన లోపాలు కూడా కీళ్ల నొప్పులు పెంచుతాయి. వీటన్నింటికీ తోడు కొన్ని రకాల వ్యాధులు, ప్రమాదాల్లో గాయపడడం వల్ల కీళ్లు దెబ్బతిని, చాలా సందర్భాల్లో అంగవైకల్యానికి కూడా దారి తీస్తాయి. కీళ్లను అవసరానికి మించి ఉపయోగించడం వల్ల కీళ్లు బలహీనమై సమస్యలకు లోనయ్యే అవకాశం ఉంది.



నడవడమే కష్టం

కీళ్ల సమస్యలు ఉన్నప్పుడు మోకాళ్లు లేదా ఇతర కీళ్ల భాగంలో విపరీతమైన నొప్పి, వాపు, బిగుతుగా ఉండటం, నడవడానికి ఇబ్బంది వంటివి వస్తాయి. మెల్లమెల్లగా కీళ్లు దాని రూపాన్ని కోల్పోవడంతో కాలు నిర్మాణంలో కూడా తేడా కనిపిస్తుంది. సకాలంలో దీనికి చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యం కలిగే అవకాశం ఉంది. కీళ్లలో అరుగుదల, నష్టం ఎక్కువైన తరువాత కీళ్ల కదలిక తగ్గుతుంది. కండరాల పటుత్వంలో అసనమానతలు ప్రారంభమవుతాయి. కొన్ని రకాల పనులు చేయలేము. కూర్చొని లేచినప్పుడు, మెట్లు ఎక్కడం, దిగడం వంటివి చాలా ఇబ్బందిగా ఉంటుంది. సంప్రదాయ టాయిలెట్స్ ఉపయోగించడం కూడా సమస్యగా మారుతుంది.

వాపు... కీళ్లలో జరిగే మార్పులు

కీళ్లు అతుక్కునే భాగాన్ని ఆర్టిక్యులర్ కార్టిలేజ్ అంటారు. కీళ్ల సమస్య ఉన్నప్పుడు ముందుగా ఈ ఆర్టిక్యులర్ కార్టిలేజ్ నుంచే మార్పులు మొదలవుతాయి. ఏ కారణం వల్ల కీళ్లు ప్రభావితం అయినా ఈ కార్టిలేజ్ పలుచబడి, సాగి, ముడతలు పడుతుంది. కీళ్ల భాగంగా పొలుసుల మాదిరిగా ఏర్పడతాయి. ఫలితంగా కీళ్ల కదలికలకు అంతరాయం ఏర్పడుతుంది. దీని పక్క భాగంలోని రక్తనాళాలు ఉబ్బడం ద్వారా కార్టిలేజ్‌కు ఎక్కువగా రక్త సరఫరా జరుగుతుంది. ఈ మార్పుల వల్ల ఆస్టియోఫైట్స్ ఏర్పడతాయి. సాధారణంగా ప్రతి 40 రోజులకు పాత ఎముక కణాలు చనిపోయి కొత్తవి పుడుతుంటాయి. ఆస్టియో ఆర్థరైటిస్ సమస్య ఉన్నప్పుడు ఈ కారణాలు ఎముక అరిగిన దగ్గర కాకుండా వేరే చోట ఏర్పడతాయి. తద్వారా ఈ ఆస్టియోఫైట్స్ కీళ్లను రాపిడికి గురిచేస్తాయి. దీనివల్ల కీళ్లు గట్టిపడడం, వాపు మొదలనవి కలుగుతాయి. కీళ్ల లోపలి ద్రవం సన్నటి రంధ్రాల ద్వారా ఎముకల మధ్యకు వెళ్లి గడ్డలుగా తయారవుతాయి. ఈ కారణంగా ఎముకలోని ట్రాబిక్యులే అనే భాగానికి నష్టం వాటిల్లుతుంది. క్రమంగా కీళ్లలోని జిగురు పదార్థం తగ్గడం వల్ల కీళ్లు గట్టిగా మారి కదలికలో ఇబ్బంది ఎక్కువవుతుంది.

ఆపరేషన్ లేకుండా హోమియో వైద్యం

కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు, ఎక్స్‌రే, ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా ఏఏ కారణాలతో దెబ్బతిన్నదన్నది? వ్యాధి ఏ రకమైనదనే విషయం నిర్ధారణ చేయవచ్చు. చాలా సందర్భాల్లో కీళ్ల నొప్పులు ముఖ్యంగా ఆస్టియో అర్థరైటిస్ తగ్గాలంటే కీళ్ల మార్పిడి చికిత్స తప్ప గత్యంతరం లేదని భయపడుతుంటారు. కానీ ఆపరేషన్ లేకుండా జబ్బును తగ్గించగల మందులను అందుబాటులోకి తెచ్చింది అత్యాధునిక హోమియో వైద్యం. ఆధునిక హోమియో మందులు ఇన్‌ఫెక్షన్ల వంటి టాక్సిన్స్‌ని బయటకు పంపించి వాపును తగ్గిస్తాయి. దెబ్బతిన్న భాగానికి రక్త సరఫరా సవ్యంగా జరిగేట్టు చేసి, గాయం త్వరగా మానడానికి సహకరిస్తాయి. కండరాలను బలోపేతం చేస్తాయి. నొప్పి, వాపు తగ్గించడంలో తోడ్పడతాయి. ఆస్టియో ఆర్థరైటిస్ తొలి దశలోనే చికిత్స ప్రారంభిస్తే దెబ్బతిన్న కార్టిలేజ్‌ను పునరుద్ధరించే అవకాశం హోమియో వైద్యంలో ఉంది. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆపరేషన్ తప్పనిసరి పరిస్థితి వస్తుంది.

డాక్టర్ మురళీ అంకిరెడ్డి, ఎం.డి. హోమియో
స్టార్ హోమియో, ఫోన్- 8977 336677,
టోల్‌ఫ్రీ :1800-108-5566
www.starhomeo.com
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, దుబాయ్, లండన్, మాంచెస్టర్





సకల

పందెం కోళ్లు

తెలుగువారి సంస్కృతిలో భాగమైపోయిన కోడి పందేల మోజు ఎలా ఉందో మూడు నాలుగు రోజులుగా చూస్తూనే ఉన్నాం. పల్లెలు, పట్టణాల్లో వినోదాన్ని పంచుతూ కోట్లు చేతులు మారుతున్న ఈ పందెం కోళ్ల వెనుక కథ...

'బెరస' జాతి కోళ్లను తరతరాలుగా భారత్‌లోనే కాకుండా పాశ్చాత్య దేశాల్లో కూడా ఎంతో ఆదరించి పెంచుతున్నారు. ఈ జాతి పుంజులు పోట్లాటలకే పరిమితం. సహజంగా జాతి పుంజులకు కత్తి ఉపయోగించరు. పుంజు కాలికి పెరిగే 'కూచి' అయిన భాగాన్ని 'ఆరె' అంటారు. దాని సహాయంతోనే పుంజు పోట్లాడుతుంది. బెరస జాతి కోళ్లను మొదటి తరహాగా గుర్తిస్తే, రెండో తరహాగా పరిగణనలోకి వచ్చేవి 'పూరి', 'బొంత', తొల్లాకోరి'. తెగువుగా పోట్లాడలేని వీటిని ఎక్కువగా మాంసాహారానికీ సరదాపందాలకే వినియోగించుకుంటారు. మొగలాయిల దండయాత్రల ద్వారా 'బెరస'జాతి దిగుమతి అయిందని, అంతకు ముందు కూడా 'కోడి పందేలు' సంస్థానాలు, దివానాలలో జరుగుతుండేవని చరిత్ర చెబుతోంది. ఇరాన్, ఇరాక్ ప్రాంతాల నుంచి సైనికులు తమతోపాటుగా కోడిపుంజులను తీసుకురావడం, యుద్ధవిరామ సమయంలో వాటి పోట్లాటలు ఏర్పాటు చేసి వినోదించేవారు.

ఏడాదిన్నరకే రెడీ

పుంజు ఒకటిన్నర సంవత్సరం వచ్చేసరికి పందేనికి తయారవుతుంది. పుంజు పోట్లాడే పరిస్థితిని బట్టి, గెలుపొందే పందేలను అనుసరించి పోట్లాటకు దింపుతుంటారు. పుంజు దాదాపు ఎనిమిదేళ్లకు పైగా బతుకుతుంది. పెట్టలు ఇంకా ఎక్కువ సంవత్సరాలు బతుకుతాయి.

యుద్ధం కోసం శిక్షణ

పందేనికి నెల ముందు మధ్యవర్తి ద్వారా పందెగాళ్లు తమ కోడి పుంజులను పందేనికి నిర్ణయించుకుంటారు. వయసు, ఎత్తునుబట్టి ఈ పోట్లాట పుంజుల జతలను నిర్ణయిస్తారు. తర్వాత ప్రత్యేక శిక్షకుడితో తర్ఫీదునిస్తారు. ఈ శిక్షణ కాలంలోనే పుంజులకు ప్రత్యేక ఆహార ఏర్పాటు ఉంటుంది. ఉదయం పూట పదిగింజల నుంచి ఇరవై గింజల వరకూ బాదం, పిస్తా, సారపప్పు, ఆరేడు ఎండు ద్రాక్ష, గుడ్డు, గసాలు, జాజికాయ, యాలకలు, లవంగాలతో ముద్ద, మధ్యాహ్నం రాగులు లేక మెరికలు, రాత్రి నవధాన్యాలు సమపాళ్లల్లో కలిపిన పిండితో తయారు చేసిన కాస్తా రొట్టె తగినంత ఇస్తారు. వారానికొకసారి పుంజును మరొక పుంజుతో పోట్లాటలో పాల్గొనేటట్లు చేస్తారు. తర్వాత పుంజును నీళ్లలో ఎదురురొమ్ము కింద చేతిని ఉంచి దాదాపు గంటసేపు ఈతకొట్టిస్తారు. ఈత కొట్టిన రోజు సాయంత్రం పుంజును వేడినీళ్లతో తడిపి పిండిన గుడ్డకట్టి శరీర భాగమంతా కాపడం పెడతారు. తద్వారా పుంజు శరీరం గట్టిపడటంతో పాటు దెబ్బలకు ఓర్చుకునే గుణం కలిగి ఉంటుందని పందెగాళ్ల అభిప్రాయం. పందెం వేసేందుకు ముందురోజు పుంజును నులక మంచం కింద ఉంచి గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తారు. పందెం జరిగే రోజున పుంజుకు కడుపునిండా ఆహారం ఇవ్వరు. వెన్నతో కలిపిన తవుడు, ఉడకబెట్టిన కోడిగుడ్డు తెల్ల సొన తదితర తేలికైన ఆహార పదార్థాలు మామూలుగా ఇచ్చే ఆహారంలో నాలుగోవంతు ఇస్తారు. పుంజు ఆరెను బాగా దువ్వివాడిగా తయారుచేస్తారు. ఇదే పుంజులకు పోట్లాటల్లో ఆయుధంగా ఉపయోగపడుతుంది.

ఇదే గెలిచే పుంజు

కోళ్ల పోరాటానికి ఎండ తగలకుండా ఉండే ప్రాంతాన్ని ఎన్నుకుని 50 అడుగుల వృత్తాన్ని గీస్తారు. ఈ బరిలోపలే పుంజులు పోట్లాడుకుంటాయి. పందేనికి ముందు రెండు పుంజులను మధ్యవర్తి పరీక్షిస్తారు. విష సంబంధమైన పూతలు పూసి ప్రత్యర్థులు కుట్ర చేస్తారనే అనుమానంతో నిమ్మకాయతో పుంజును శుభ్రం చేస్తారు. తర్వాత గుడ్డ నీళ్లతో పిండి పుంజుశరీర భాగాన్నంతా శుభ్రం చేస్తారు. బరిలో దించిన వెంటనే అంటే కొద్ది నిమిషాల్లోనే పుంజు, ప్రత్యర్థి పుంజును ఆరెతో కొట్టి చంపి వేయవచ్చు. ప్రత్యర్థి పుంజు దెబ్బలకు ఓర్చుకోలేక మొహం చాటేసి పక్కకు పారిపోయినా ఓడిపోయినట్లే! మెడ కింద భాగం నేలపై ఆనించి ప్రత్యర్థి పుంజుతో దెబ్బలు తిన్నా కదలకుండా పడి ఉంటే, అప్పుడు రెండు నిమిషాలు కాలపరిమితి పెట్టుకొని ఆ రెండు పుంజుల చుట్టూ గిరి గీస్తారు. దెబ్బలు కొట్టిన పుంజు గిరి బైటకు వస్తే పడిపోయిన పుంజు గెలిచినట్లు నిర్ధారిస్తారు. లేదా దెబ్బలు కొట్టిన పుంజు గెలిచిన పుంజు అవుతుంది.

మురిపించే మూడు పందేలు

కోళ్ల పందేలు 'పట్టా పందెం, కత్తిలా పందెం, కత్తి పందెం' అని మూడు రకాలుగా ఉంటాయి. పట్టా పందెంలో పుంజు సామాన్యంగా చనిపోదు. పారిపోవాల్సిందే! పుంజు కాలిపై భాగం ఆయుధం లాంటి 'ఆరె'ను సగం వేపగింజ పరిమాణంలో చివ్వి దెబ్బ తగలకుండా చేస్తారు. 'కత్తిలా పందెం'లో పుంజు 'ఆరె'ను కత్తిలా చివ్వి, మొన తేలేటట్టు చేస్తారు. ఇక కాలికి కత్తి కట్టి పుంజులను వదలడాన్ని 'కత్తి పందెం' అంటారు. దీనికి నిబంధనలంటూ ఏమీ ఉండవు. కొద్ది సేపటిలోనే పందెం పూర్తవుతుంది. గెలుపు ఓటములు పుంజు బలం మీద కంటే 'కత్తి' మీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఎదుటి పుంజు చనిపోవడమే గెలుపునకు ఆధారం. కానీ ఇక్కడ గెలిచిన పుంజు యజమానికి పందెం డబ్బుతో పాటుగా ఓడిపోయిన పుంజు చెందుతుంది. రాష్ట్రంలో ఎ.పి.జి.9 యాక్ట్ ద్వారా కోడి పందేన్ని 'జూదం' కింద పరిగణిస్తారు. వాస్తవంగా కత్తి కట్టి వేసే పందెం మాత్రమే చట్టపరిధిలోకి వస్తుందనీ, 'ఆరె' పందెం రాదనీ చెబుతారు. లక్షలాది రూపాయలు పందేల్లో చేతులు మారుతున్నాయి. సంక్రాంతి సంస్కృతిలో భాగమైన 'కోడి పందెం'ను ప్రభుత్వం నిషేధించినా, జనజీవన స్రవంతి నుంచి ఆ వినోదాన్ని వేరు చేయడం అసాధ్యమే.

● కె.వి.నాగేశ్వరరావు

ఆటో గైడ్

మీ బండి భద్రమేనా..!

భారత్‌లో ఏటా 1.5 లక్షల వాహనాలు దొంగతనానికి గురవుతున్నాయి. వీటిల్లో సగం కూడా దొరకడం లేదు. రికవర్ చేసిన వాహనాల్లో చాలా మటుకు విలువైన విడిభాగాలు పోయి... నడపడానికి వీల్లేని కండిషన్‌లో ఉంటున్నాయి. 2014లో అయితే ఎన్నడూ లేనంతగా 24 నిమిషాలకో బండి దొంగిలించారు. అప్పటి నుంచి ఏటికేడు వాహన దొంగతనాల సంఖ్య పెరిగిపోతోంది. ఈ దొంగతనాల నుంచి మీ విలువైన బండిని రక్షించుకోవాలంటే పటిష్ఠమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

సురక్షిత పార్కింగ్: బండిని సెక్యూరిటీ గార్డు గానీ, సీసీ కెమెరాల వంటి నిఘా ఉన్న చోట గానీ పార్కింగ్ చేయాలి. చీకటిగా లేకుండా కాంతి ధారాళంగా ఉన్న ప్రదేశాలను ఎంచుకోండి. పే పార్కింగ్ అయినా వెనకాడకండి. భద్రత ముఖ్యం. ఒకవేళ రోడ్లపై పార్క్ చేయాల్సి వస్తే షాపులకు దగ్గర, లేదంటే సెక్యూరిటీ కెమెరాలున్న ప్రాంతాలు అనువైనవి.

భద్రతా వ్యవస్థ: కారు కొనేటప్పుడు ఇంజన్ ఇమ్మొబిలైజర్, అలారమ్, సెంట్రల్ లాకింగ్, జీపీఎస్ ట్రాకింగ్ వంటి సెక్యూరిటీ, సేఫ్టీ ఫీచర్స్‌ను ఎంచుకోండి. 'ఇమ్మొబిలైజర్' ఒక ఎలక్ట్రానిక్ సెక్యూరిటీ డివైజ్. కారులో దాన్ని అమరుస్తారు. ఇది ఉంటే ఒరిజినల్ తాళం చెవి పెడితేనే కారు ఇంజిన్ స్టార్ట్ అవుతుంది. ఒకవేళ దొంగ లోపలకు ఎంటరైనా... కారును దొంగిలించలేడు. ఇక మీ వాహనాన్ని ఎవరైనా దొంగిలించే ప్రయత్నం చేస్తే సెక్యూరిటీ అలారమ్‌లు మోగుతాయి. కొన్నింటిలో నేరుగా పోలీస్‌లను అప్రమత్తం చేసే ఫీచర్స్ కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఛేదించి దొంగిలించినా... జీపీఎస్ ట్రాకింగ్‌తో కారు ఎక్కడుందో పోలీసులు కనిపెట్టగలుగుతారు. వీటితోపాటు స్టీరింగ్, గేర్ లాక్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి.


విలువైనవి వదలవద్దు: ల్యాప్‌టాప్స్, మొబైల్ ఫోన్లు, సూట్‌కేస్‌లు, పర్సుల వంటి విలువైన వస్తువులేవీ కారులో వదిలి వెళ్లడం మంచిది కాదు. అలాగే ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లు కూడా కనిపించేట్టు పెట్టవద్దు. అద్దాలు పగులగొట్టి వాటిని సులువుగా దొంగిలించే అవకాశం ఉంది. లాంగ్ డ్రైవ్ వెళ్లినప్పుడు పబ్లిక్ ప్రాంతాల్లో ఒకటే చోట రోజుల తరబడి వాహనాన్ని పార్కింగ్ చేయడం శ్రేయస్కరం కాదు. దాని వల్ల దొంగలకు అవకాశం ఇచ్చినట్టవుతుంది.



స్టార్ కార్

ఫియట్ నుంచి బెంజ్ దాకా!

కెరీర్‌లో ఎంత ఎత్తుకు ఎదిగారో అంతే లగ్జరీగా ఉంటాయి బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్‌బచన్ కార్లు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఇండస్ట్రీలో నిలబడ్డ అమితాబ్ తొలి కారు కొనడానికి చాలా కాలమే పట్టింది. గంభీరమైన తన గాత్రం వల్ల కెరీర్ మొదట్లో ఆలిండియా రేడియోలో ఎంపిక కాని బిగ్ బీ... ఆ తరువాత మృణాల్‌సేన్ 'భువన్ షోమ్'తో కథకుడిగా బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. 'సాత్ హిందుస్తానీ' చిత్రంతో నటుడిగా తొలి బ్రేక్ అందుకున్న ఆయన సెకండ్‌హ్యాండ్ ఫియట్ కొనుక్కున్నారు. ఇదే ఆయన మొదటి కారు. కానీ... ఇప్పుడు అమితాబ్ గ్యారేజీకి వెళితే కళ్లు తిరిగే కార్లు బారులు తీరి ఉంటాయి. ఏ కారు రేటు చూసినా దిమ్మతిరుగుతుంది.



ఇదీ అమితాబ్ కార్ల జాబితా...

- బెంట్లే ఆర్నేజ్ ఆర్ (ధర: రూ.2.65 కోట్లు)
- బెంట్లే కాంటినెంటల్ జీటీ (ధర: రూ.3.5- రూ.4.5 కోట్లు)
- పోర్షె కెమ్యాన్ ఎస్ (ధర: రూ.1.05- రూ.1.2 కోట్లు)
- రేంజ్ రోవర్ (ధర: రూ.43-రూ.52 లక్షలు)
- మినీ కూపర్ (ధర: రూ.29- రూ.32 లక్షలు)
- రోల్స్ రాయిస్ ఫాంటమ్ (ధర: రూ.4.63- రూ.9.5 కోట్లు)
- లాంబోర్గిని ముర్సిలాగో (ధర: రూ.3.7 4.8 కోట్లు)
- మెర్సిడెస్ బెంజ్ ఎస్320 (ధర: రూ.1.1-9.2 కోట్లు)

ఇలా చెప్పుకొంటూ పోతే కనీసం డజనుకు పైగా ఖరీదైన కార్లు అమితాబ్ ఇంటి ముందు కనిపిస్తాయి.

ట్రెండింగ్ హిట్



ఆమె సంఘర్షణ!

డొమనిక్ ఇగొరోవా.... అందం, అమాయకత్వం కలగలిసిన రూపం. అనుకోని పరిస్థితుల్లో ఆమె ఓ యుద్ధం చేయాల్సి వచ్చింది. అది ఎవరితోనో కాదు.... తన అంతరాత్మతోనే! డొమనిక్‌కి తల్లంటే చాలా ఇష్టం. ఆమెకు వైద్యం చేయించలేని పరిస్థితి. దీన్నే ఆసరాగా ఉపయోగించుకున్నారు రష్యా నిఘా అధికారులు. ఆమెని 'స్పారో' స్కూల్‌కి పంపారు. ఈ 'స్పారో' స్కూల్‌లో యువతీ యువకులకు గూఢచారి శిక్షణ ఇస్తూ ఉంటారు. కేవలం శత్రువును అంతం చేయడమే వారి లక్ష్యం. మానవత్వం మచ్చుకు కనిపించదు. కఠినమైన శిక్షణతో మానసికంగా, శారీరకంగా ఆ స్కూల్‌లో ఎంతో నరకయాతన అనుభవిస్తూ ఉంటుంది డొమనిక్. రష్యన్ స్పైగా అడుగుపెట్టిన ఆమె కొంతకాలానికి ఓ అమెరికన్ గూఢచారితో ప్రేమలో పడుతుంది. అప్పుడు ఆమెలో నిజమైన సంఘర్షణ మొదలవుతుంది... ఏది మంచి... ఏది చెడు? ఇదే ప్రముఖ హాలీవుడ్ కథానాయిక జెన్నిఫర్ లారెన్స్ నటించిన తాజా చిత్రం 'రెడ్ స్పారో' ట్రైలర్‌లోని సన్నివేశాలివి. జనవరి 8న విడుదలైన ఈ ట్రైలర్‌ను ఇప్పటివరకూ 43 లక్షల మందికి పైగా నెటిజన్లు వీక్షించారు. గతంలో జెన్నిఫర్ కథానాయికగా 'హంగర్ గేమ్స్' సిరీస్‌లోని కొన్ని చిత్రాలను రూపొందించిన ఫ్రాన్సిస్ లారెన్స్ దీనికి దర్శకుడు. మార్చి 2న ఈ చిత్రం విడుదల కానుంది.



వ్యూస్: 43,24, 752

సెలబ్ స్టయిల్

అందమూ... అందమూ!

అది దుబాయ్‌లోని ఓ మాల్. కాసేపట్లో ఓ కార్యక్రమం జరగబోతోంది. నిర్వాహకులు, మీడియా ముఖ్యంగా ఫ్యాన్స్ హడావిడితో అక్కడి వాతావరణం వేడెక్కింది. అంతా గందరగోళంగా ఉంది. హఠాత్తుగా ఎవరో ఆపమన్నట్టుగా అందరూ సైలెంట్ అయిపోయారు. గాలి ఒక్కసారిగా తేలికైంది. ఫ్యాన్స్ ఆమె రాకతో కేరింతలు కొట్టారు. కెమెరాలు క్లిక్‌మంటూనే ఉన్నాయి. ఇంతకీ ఆమె ఎవరో కాదు బాలీవుడ్ కథానాయిక ఐశ్వర్యారాయ్. నీలిరంగు గౌన్ ధరించిన ఐష్‌ను చూడటానికి మాల్‌లో వినియోగదారులు సైతం పోటీ పడ్డారు. దగ్గర కొచ్చిన అభిమానులను ఆప్యాయంగా పలకరించారామె. ఎన్నేళ్లయినా ఐష్‌కు క్రేజ్ తగ్గలేదనడానికి ఇంతకు మించిన సాక్ష్యం ఏముంటుంది? ఇంతకీ విషయం ఏంటంటే.... 'లాంగైన్స్' అనే ప్రఖ్యాత స్విస్ వాచీ కంపెనీకి చెందిన ఓ షాప్ ఓపెనింగ్‌కు ఆమె హాజరైనప్పుడు తీసిన ఫొటో ఇది. ఈ కార్యక్రమానికి ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గతేడాది ప్రముఖ స్వదేశీ డిజైనర్లు రూపొందించిన సిల్వర్ కలర్ గౌన్‌తో ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మెరిసిన ఐష్ ఈ సారి దుబాయ్ కార్యక్రమానికి కూడా ఇదే మోడల్‌ను ఎంచుకున్నారు. ప్రముఖ విదేశీ ఫ్యాషన్ డిజైనర్ మార్క్ బుమ్‌గార్నర్ దీన్ని డిజైన్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఐష్ స్టయిల్ హాట్ టాపిక్ అయ్యింది.



లైఫ్ లైన్



ఫిట్.. పర్‌ఫెక్ట్

లక్ష్యాలను కాగితం మీద పెట్టినంత సులువుకాదు అమలు చేయటం. అనేక అడ్డంకులు ఎదురవుతాయి. వాటన్నింటినీ అధిగమించి యువకులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఒక చక్కని ప్రణాళిక అవసరం. ఎలాంటి ఇబ్బందులు వస్తాయో ముందే తెలుసుకుంటే వాటిని అధిగమించటం సులభం. వ్యాయామం చేయటానికి మీకు ఎప్పుడు వీలవుతుంది? ఉదయమా, సాయంత్రమా? అనేది ముందు నిర్ణయించుకొని ముందుకు సాగాలి...

వీలయితే ఉదయం బెస్ట్

నిజం చెప్పాలంటే వ్యాయామం చేయటానికి సరైన సమయం అంటూ ఉండదు. వ్యాయామం చేయాలనే ఆసక్తే ఉంటే రోజులో ఏ సమయమైనా అందుకు అనుకూలమే. కానీ ఉదయం వ్యాయామంతో మంచి ఫలితాలు ఉంటాయి. శరీరంలో జీవక్రియల రేటు పెరుగుతుంది. దీనివల్ల రోజులో మరిన్ని క్యాలరీలు ఖర్చయ్యి, త్వరగా బరువు తగ్గుతారు.

జిమ్‌కు ఉదయాన్నే వెళితే వ్యాయామం త్వరగా పూర్తి చేయవచ్చు. అయితే ఉదయం పూట భారీ వర్కవుట్లకు పూనుకుంటే త్వరగా నిస్సత్తువ ఆవహిస్తుంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పొద్దేన్నే నిద్ర లేచాక ఉత్సాహంగా ఉంటాం. అంత త్వరగా చక్కబెట్టాల్సిన పనులు ఉండవు. నేరుగా వర్కవుట్స్‌లోకి వెళ్లిపోవచ్చు.

సాయంత్రం కార్డియోనే బెస్ట్...

అదే సాయంత్రం అయితే రోజంతా పనిచేసి అలసిపోయి ఉండొచ్చు. లేదా ఇంటికెళ్లి టీవీలో సినిమానో, క్రికెట్ మ్యాచో చూడాలనిపించొచ్చు... ఆఫీసు పనితో ఆలస్యం కావచ్చు... స్నేహితులతో డిన్నర్‌కి వెళ్లాల్సిరావచ్చు. మనం ఊహించలేని మరెన్నో పనులు ముంచుకురావచ్చు. వీటన్నింటి వల్ల వ్యాయామం చేయాలని మీరు తీసుకున్న నిర్ణయం నీరుగారిపోవచ్చు. అదే పొద్దున్నే ఎక్సర్‌సైజ్‌లు ముగించేస్తే అపరాధ బావన లేకుండా రోజంతా మిగిలిన పనులను పూర్తి చేసుకోవచ్చు.

సాయంత్రం వ్యాయామం చేయటం వల్ల ఎడ్రినలిన్ అధికంగా ఉత్పత్తయ్యి మెదడు చురుకుగా ఉంటుంది. దానివల్ల త్వరగా నిద్ర పట్టదు. ఉదయం వీలు కాకుంటేనే సాయంకాలాన్ని ఎంచుకోవాలి. అదీ కార్డియో వ్యాయామాలకు పరిమితమవ్వాలి. వెయిట్ లిఫ్టింగ్ వంటి వర్కవుట్స్ వల్ల రాత్రిళ్లు నిద్రపట్టటం కష్టమవుతుంది.

డైలీ సుడోకు - 79

8						2		
7			5	9		6		4
			3		1		9	
						4		5
	4		7		6		8	
5		7						
	7		9		4			
9		2		6	5			3
		5						6

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 78 సమాధానం

హెయిర్ ఫాల్‌కు హోమియో చికిత్స

శిరోజాలు అందానికి, ఆరోగ్యానికి ప్రతీక. అలాంటి శిరోజాలు అధికంగా రాలిపోవడం నేడు ఎంతో మందిని వేధిస్తున్న సమస్య. ముఖ్యంగా శీతాకాలంలో ఈ సమస్య కాస్త ఎక్కువగా ఉంటుంది. ఇలా వెంట్రుకలు పల్చబడిపోవడం వల్ల చాలా మంది తమ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి పనుల్లో వెనుకబడిపోతుంటారు. అయితే ఈ సమస్యకు కాన్‌స్టిట్యూషనల్ హోమియో వైద్య విధానం ద్వారా పరిష్కారం లభించే అవకాశం ఉంది.

జుట్టు పెరిగే దశలు

అనజెన్: ఇది జుట్టు బాగా పెరిగే మొదటి దశ. రెండు నుంచి మూడు సంవత్సరాలు ఈ దశ ఉంటుంది.

కెటజెన్: ఈ రెండో దశలో జుట్టు పెరుగుదల ఆగిపోతుంది. ఈ దశ రెండు నుంచి మూడు వారాలు ఉంటుంది.

టీలోజెన్: ఇది మూడో దశ. రెండు నుంచి మూడు వారాలు ఉండే ఈ దశలో జుట్టు ఊడిపోతుంటుంది.

వెంట్రుక నిర్మాణం

సాధారణంగా తలపై సుమారు లక్ష నుంచి లక్షన్నర శిరోజాలు ఉంటాయి. జుట్టు మొదలు భాగాన్ని జుట్టు కుదురు (హెయిర్ ఫాలికల్) అంటారు. ఒక కుదురు నుంచి జీవితకాలంలో సుమారు 20-30 వరకు వెంట్రుకలు వస్తాయి. ఒక వెంట్రుక జీవిత కాలం సుమారు 3 నుంచి 5 సంవత్సరాలు. కుదురు చర్మపు రెండో పొర 'డెర్మిస్' నుంచి జుట్టు మొదలవుతుంది. ప్రతి వెంట్రుక 3 పొరలతో ఏర్పడుతుంది. వాటిని మెడుల్లా, కార్టెక్స్, క్యూటికల్ అంటారు. కార్టెక్స్ ఎంత దృఢంగా ఉంటే జుట్టు అంత గట్టిగా ఉంటుంది. కార్టెక్స్‌లో 'మెలనిన్' అనే పదార్థం ఉంటుంది. ఇది ఎక్కువగా ఉంటే జుట్టు నల్లగా ఉండటం, తక్కువైతే తెల్ల వెంట్రుకలు రావడం జరుగుతుంది.



సమస్య 4 రకాలు

1. పురుషుల్లో జుట్టు రాలడం (ఎంపీబీ): కొంత మంది పురుషుల్లో జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. ఇందుకు వంశపారంపర్యం, 'డైహైడ్రోక్సీ టెస్టోస్టీరాన్' (డీహెచ్‌టీ) హార్మోన్, మానసిక ఒత్తిడి, ఆందోళన, చుండ్రు, తలలో సోరియాసిస్, పొగ తాగడం, టైఫాయిడ్, థైరాయిడ్ సమస్యలు, జుట్టుకు రంగు వేసుకోవడం వంటివి ప్రధాన కారణాలు.
2. స్త్రీలలో జుట్టు రాలడం: ముఖ్యంగా తలస్నానం తరువాత దువ్వుకునేటప్పుడు ఎక్కువగా చిక్కుపడిపోయి జుట్టు ఊడుతుంది. ఇది ఎక్కువ కావడంతో జుట్టు పలుచబడుతుంది. దీనికి హార్మోన్, థైరాయిడ్, పీసీఓడీ, నెలసరి సమస్యలు, రక్తహీనత, ప్రసవం తరువాత వాడే మందులు కారణం. నెలసరి ఆగిపోయే సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళన కూడా శిరోజాలు రాలడానికి కారణమవుతాయి.
3. పేను కొరుకుడు (అలోపిసియా అరీటా): కొందరిలో తలలో లేక మీసంపై ఉండే జుట్టు వృత్తాకారంలో ఊడిపోతుంటుంది. దీనికి మానసిక ఒత్తిడి, రోగనిరోధక వ్యవస్థ వంటివి కారణాలు.
4. జుట్టు మొత్తం ఊడిపోవడం (అలోపిసియా టోటలిస్): కొంతమందిలో తలపైన ఉండే జుట్టుతో పాటు కనుబొమలు, కనురెప్పలకున్న జుట్టంతా ఊడిపోతుంది. దీనికి కచ్చితమైన కారణాలు ఇంత వరకూ స్పష్టంగా తెలియదు. కానీ మానసిక ఒత్తిడి, ఆటోఇమ్యూనిటీ వంటివి కొంత వరకు కారణం కావచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: రక్తపరీక్షలు. సీబీసీ, టీఎస్‌హెచ్, హార్మోన్ పరీక్షలు చేయించడం ద్వారా జుట్టు రాలడానికి కారణాలు తెలుసుకోవచ్చు.

హోమియోకేర్ ఇంటర్నేషనల్ చికిత్స: హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ వైద్య విధానం ద్వారా మొదట జుట్టు రాలడానికి కారణాన్ని గుర్తిస్తారు. అలాగే మానసిక, శారీరక తత్వాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత వైద్యం చేస్తారు. తద్వారా పురుషుల్లో వచ్చే 'మేల్ ప్యాటర్న్ బోల్డ్‌నెస్'కు కారణమైన హార్మోన్‌ల అసమతుల్యతను, స్త్రీలలో వచ్చే 'ఫిమేల్ ప్యాటర్న్ బోల్డ్‌నెస్'కు గల కారణాలను సరిచేయడం జరుగుతుంది. 'అలోపేషియా ఏరియేట, అలోపేషియా టొటాలిస్' సమస్యలకు కారణమైన రోగనిరోధక వ్యవస్థను సరిచేసి, హెయిర్ ఫాలికల్స్‌ను తిరిగి దృఢంగా చేసి, జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు. అంతేకాకుండా ఎక్కువ మందిలో మళ్లీ జుట్టు వచ్చేలా వైద్యం చేయవచ్చు.

డాక్టర్ శ్రీకాంత్ మొర్లవర్ CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్
టోల్ ఫ్రీ : 1800 108 1212
ఉచిత కన్సల్టేషన్ 9550001188/99
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి



నేడే చూడండి SENSATIONAL BLOCKBUSTER HIT...



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 **సత్యం** - అమీర్‌పేట 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 **ప్రశాంత్** - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN CINE SQUARE 10.10,1.15,4.30,4.40,7.35,10.40
ASIAN LAXMIKALA CINEPRIDE 10.40,2.15,5.45,9.30,9.50
ASIAN MULTIPLEX 10.40,1.45,4.40,7.25,10.30
ASIAN 10.30,1.30,4.35,7.35,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.30,1.30,4.35,7.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 10.45,6.00
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 11.30,6.30PM
PRASADS 10.00,11.00,1.15,4.30,7.45,11.00
PVR 10.00,1.55,4.00,7.25,10.50
PVR 10.15,1.10,7.35,10.50
PVR CENTRAL MALL పంజాగుట్ట - 10.10,1.35,7.25,10.50
PVR FORUM MALL 10.00,10.00,1.00,4.40,7.25,11.00
INOX 10.50,12.50,4.05,7.30,10.20
INOX 9.55,12.55,4.05,7.25,10.05
Cinemax AMEERPET అమీర్‌పేట - 11.00,1.40,7.40,10.40
Cinemax SHAMEERPET శామీర్‌పేట - 1.15,4.25,7.40
Cinépolis 10.20,1.10,4.45,11.00
Cinépolis - 10.20,1.05,4.35,7.25,10.50
Cinépolis అత్తాపూర్ - 10.10,12.55,4.30,7.10,10.50
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.00,7.45,10.50
Cine Planet 10.40,1.20,4.30,7.25,10.30
MIRAJ 10.40,1.20,7.30,10.20
ఇసిఐఎల్ - 11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 10.45,5.45,9.00
MULTIPLEX ఎల్బీనగర్ - 1.10,4.15,10.00
ASIAN హన్మకొండ - 10.40,4.30,7.35,10.40
GEETHA ASIAN 10.20,1.25,4.25,7.30,10.35
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.15,9.15
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీదేవి ఎ/సి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
అంబ ఎ/సి- మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి- కాప్రా 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళా మందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిపూజ ఎ/సి- సూరారం 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
శివరంజని ఎ/సి- ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రుక్మిణి ఎ/సి- పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,5.45,9.00
లక్ష్మి ఎ/సి- శంషాబాద్ 11.30,2.30,6.15,9.15

శుక్రవారం నుండి:
వైజయంతి ఎ/సి - నాచారం,
సూపర్ ఎ/సి - బాలాపూర్
విజేత ఎ/సి - బోరబండ
ఆలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్

వరంగల్
జెమిని స్క్రీన్ -2 - వరంగల్
విజయ - హన్మకొండ
శాంభవి - కాజీపేట
అరవింద్ కెఎం - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ - పరకాల
స్వర్ణ కెఎం - జనగాం
వెంకటేశ్వర - మరిపెడ
అశ్విని కెఎం - తొర్రూర్

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
ఆదిత్య - ఖమ్మం
పరమేశ్వరి - కొత్తగూడెం
శాంతి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వారావుపేట
లక్ష్మిశ్రీనివాస - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు
నరసింహ - ఎన్కూర్
బాలాజి - దమ్మాపేట
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల

కరీంనగర్
వెంకటేశ్వర - కరీంనగర్
శ్రీనివాస - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్- సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీనివాస - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర 70 - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
మహేశ్వరి - రాయ్‌కల్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - భీంగల్
వెంకటేశ్వర - బాన్సువాడ

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
శ్రీదేవి - కొత్తకోట
రాఘవేంద్ర - జడ్చర్ల
వెంకటేశ్వర - ఆమన్‌గల్
రాఘవేంద్ర - మక్తల్
సత్యసాయి - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి - ఐజ

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
సాయికృష్ణ - కోదాడ
కృష్ణప్రియ - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
నవ్య - సూర్యాపేట
మనోజ్ - దేవరకొండ
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - తిరుమలగిరి

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
లక్ష్మి - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్
కమల 70 -భైంసా
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి శ్రీరాంపూర్

మెదక్
సాగర్ డీలక్స్ - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
శ్రీనివాస - నర్సాపూర్
జ్యోతి - సదాశివపేట
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
సంతోష్ - రామాయంపేట


రంగారెడ్డి
లక్ష్మి 70 - తాండూర్
శైలజ - వికారాబాద్
సాయికృష్ణ - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ల

రాయచూర్
ఎస్ఎన్‌టి - రాయచూర్
సందీప్ - గంగావతి
అమర్ - గంగావతి
మంజునాథ - సింధనూర్
మల్లిఖార్జున - మాన్వి
లక్ష్మి 70 - కొప్పల్
మారుతి - కుస్తిగి
పద్మావతి - కర్టగి
హిమాలయ - కుకునూర్
నంది - కనకగిరి
శరణబసవేశ్వర - మస్కి
సంగం - తవర్గేరా

GLOBAL CINEMAS LLP

GLOBAL CINEMAS

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** - కొత్తపేట 10.00,1.30,7.30,10.30
SVC **సంగీత** - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
PRASADS 10.30,1.45,4.45,5.00,8.00,8.15,10.15
బిగ్ స్క్రీన్: 12.30,3.45,7.00,10.15
PVR INORBIT MALL 10.00,11.05,1.15,2.05,4.30,7.15,7.45,10.30,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,1.15,4.30,7.45,11.00
PVR CENTRAL MALL పంజాగుట్ట - 10.00,11.00,1.15,4.30,7.15,7.45,11.00
PVR FORUM MALL కూకట్‌పల్లి - 10.00,10.40,11.00,1.15,1.45,3.50,
4.05,4.30,7.05,7.25,7.45,10.00,10.20,10.40,11.00
INOX 10.00,11.35,1.15,3.40,4.30,6.55,7.45,10.10,11.00
INOX 9.10,10.10,12.15,3.25,4.00,6.30,7.15,9.40,10.20
Cinemax AMEERPET 10.00,1.00,4.00,4.40,7.00,10.00,10.40
Cinemax SHAMEERPET శామీర్‌పేట - 10.00,1.00,4.00,7.00,10.00
Cinépolis కూకట్‌పల్లి - 9.0012.15,3.30,4.45,6.45,10.30
Cinépolis మల్కాజ్‌గిరి - 9.30,12.45,1.25,4.00,7.15,10.30
Cinépolis ATTAPUR అత్తాపూర్ - 9.00,12.15,3.30,4.45,6.45,10.30
TIVOLI సికింద్రాబాద్ - 11.15,1.20,4.30,7.40,10.45
Cine Planet 9.55,1.05,1.20,4.10,4.25,7.15,7.30,10.20
MIRAJ దిల్‌సుఖ్‌నగర్ - 10.35,1.45,4.55,8.05,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.00,2.00,6.00,9.00
ASIAN CINE SQUARE 10.30,9.55,1.30,1.00,4.30,4.05,7.35,7.10,10.35,10.10
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 10.20,1.25,4.30,7.40,10.40
ASIAN 10.00,1.05,1.30,4.10,7.15,7.40,10.20
ASIAN RADHIKA కాప్రా - 10.00,1.05,4.10,4.30,7.15,10.20
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 11.00,2.00,5.45,9.00
Cinetown మియాపూర్ - 11.00,2.15,6.00,9.15
MULTIPLEX BVK LANKAR ఎల్.బినగర్ - 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,2.15,6.00,9.15
ASIAN 10.00,1.05,1.30,4.10,7.15,7.25,10.20
GEETHA ASIAN 10.00,1.05,1.30,4.10,7.15,7.25,10.20

SVC **ప్రతిమ** 70 - కరీంనగర్
SVC **రామకృష్ణ**- షాద్‌నగర్
SVC **శ్రీతిరుమల** - ఖమ్మం DOLOBY ATOMOUS FULLY LOADED
SVC **దేవి** 70 ఎ/సి - జనగాం
SVC **నటరాజ్** - నల్గొండ
GEETHA ASIAN **ఉషాప్రసాద్** - నిజామాబాద్
ASIAN **శ్రీదేవి మాల్** - హన్మకొండ
ఎస్2 సినిమాస్ - వరంగల్

తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
ప్రియ - మల్లేపల్లి 1130,2.30,6.30,9.30
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.15,5.45,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక 70 ఎ/సి - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
బాలాజీ ఎ/సి - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
శ్రీలక్ష్మి 70 - డోర్నకల్
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చేల్పూర్
సూర్యకళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ ఎ/సి - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
సన్ సినిమా - కమలాపురం

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వరావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శివం 70 ఎ/సి - సారపాక
సాయిబాలాజి - నేలకొండపల్లి
జగదాంబ - వెంకటాపురం
సాయిదుర్గ - భోనకల్
వాసవి 70 - వైరా

కరీంనగర్
శివ 70 ఎ/సి - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
VLS శ్రీరామా - జగిత్యాల
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజరాజేశ్వరి - వేములవాడ
రాజశ్రీ సినిమా - రాయ్‌కల్
శ్రీనివాస - చొప్పదండి
సారథి కెఎం - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
లలిత మాల్ - నిజామాబాద్
ప్రియా 35 - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
పరమేశ్వర - బిచ్‌కుంద
లక్ష్మి 70 ఎంఎం - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
సుదర్శన్ ఎ/సి - భీమ్‌గల్
క్రిష్ణ 70 - నందిపేట్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా 70 - నారాయణపేట
శ్రీనివాస 70 ఎంఎం- జడ్చర్ల
సాయిరాం - అచ్చంపేట
రవి ఎ/సి - నాగర్‌కర్నూలు
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 - ఐజ
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
శ్రీనివాస - కడ్తాల్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర
సత్యనారాయణ - మద్దూర్
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేరు
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
పరమేశ్వర - కొత్తకోట

నల్గొండ
రాఘవ ఎ/సి - మిర్యాలగూడ
తేజామాక్స్ - సూర్యాపేట
రంగ 70 ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
సుజన 70 ఎ/సి - చిట్యాల
లక్ష్మి 70 ఎంఎం - మాల్
లక్ష్మి 70 - యాదగిరిగుట్ట
మల్లీశ్వరి - తిరుమలగిరి
అచ్చిరెడ్డి - హాలియా
సాయిరాం - పోచంపల్లి
వెంకటరమణ - నేరేడుచర్ల
సత్యనారాయణ - చండూర్
వెంకటేశ్వర - వలిగొండ
తారా సినిమా - మోత్కూరు
ఆనంద్ రాయల్ - దిండి

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ 70 - నిర్మల్
బాలాజీ 70 - బెల్లంపల్లి
వెంకటరమణ - ఖాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - భైంసా
లక్ష్మి 70 ఎంఎం - ఖానాపూర్
తిరుమల - సిసిసి శ్రీరామ్‌పూర్
జగదాంబ ఎ/సి - ఇచ్చోడ

మెదక్
సినీమాక్స్ 70 ఎ/సి - మెదక్
బాలాజీ ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరామ్ - రామాయంపేట
సువర్ణ 70 - నారాయణఖేడ్
వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
లక్ష్మి ఎ/సి - శంకరంపేట
పావని 70 ఎ/సి - వెల్దుర్తి

రంగారెడ్డి
సినీమాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
2K Projectionతో ప్రారంభ చిత్రం
భవాని 70 ఎ/సి - పరిగి
లక్ష్మి 70 ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర 70 - చేవెళ్ల

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ ఎ/సి - మాన్వి
లక్ష్మి 70 ఎ/సి - కర్టగి
సవిత ఎ/సి - దేశాయ్‌క్యాంప్
శివే 70 ఎ/సి - కొప్పల్
శివమాత - సిరివార్
విజయ ఎ/సి - మస్కి
మంజునాథ - హంసనాల క్యాంప్
సహారా ఎ/సి - హుల్గి
ఎస్ఐ టాకీస్ 70 - పోట్నాల్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
రాధిక ఎ/సి - కనకగిరి



విక్రమ్‌ను సచిన్ గుర్తుపట్టలేదట!

తమిళ కథానాయకుడు విక్రమ్‌కు ఇటీవల ఓ విచిత్రమైన అనుభవం ఎదురైంది. గత వారం విడుదలైన 'స్కెచ్' సినిమా ప్రమోషన్స్ కోసం ఆయన కోచి వెళ్లారు. పని ముగించుకొని చెన్నైకు విమానంలో తిరిగి వస్తున్నప్పుడు ఎదురైన ఆ సంఘటనను మీడియాతో పంచుకొన్నారు. అదేమిటంటే విమానంలో విక్రమ్ పక్కసీటు క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ది. తన పక్కన ఆయన వచ్చి కూర్చోగానే ఆనందంతో తబ్బిబ్బయ్యారు విక్రమ్. మర్యాదపూర్వకంగా 'హలో' అని పలకరించారు. అయితే విక్రమ్ సినిమా హీరో అనీ, జాతీయ అవార్డు కూడా సాధించాడనీ సచిన్‌కు తెలియకపోవడంతో తను కూడా 'హలో' అని విష్ చేసి ఊరుకొన్నారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో తనెవరో, ఏమిటో చెప్పుకోవాల్సి వచ్చింది విక్రమ్‌కు. ఆ తర్వాత ప్రయాణంలో వారిద్దరూ ఎంతో ఆప్యాయంగా ఎన్నో విషయాలు ముచ్చటించుకొన్నారు. ఇదంతా వివరించి 'సచిన్ నన్ను గుర్తుపట్టకపోవడం బాధగా అనిపించింది. ఆయన సినిమాలు చాలా తక్కువగా చూస్తారట' అని చెప్పి వాపోయారు విక్రమ్.



తమిళంలో 'శంభో శివ శంభో-2'!



రవితేజ హీరోగా, 'అల్లరి' నరేశ్, శివబాలాజీ, సునీల్ ప్రధాన తారాగణంగా నటించిన సినిమా గుర్తుందా? 'శంభో శివ శంభో'! ఇప్పుడీ సినిమాకి తమిళంలో సీక్వెల్ తీస్తున్నారు. నిజం చెప్పాలంటే... తమిళంలో శశికుమార్ హీరోగా సముద్రఖని దర్శకత్వం వహించిన 'నానోడిగల్'కి తెలుగు రీమేకే 'శంభో శివ శంభో'. తెలుగులోనూ సముద్రఖని దర్శకత్వం వహించారు. ఇప్పుడీ దర్శకుడు తమిళంలో శశికుమార్ హీరోగా 'నానోడిగల్-2' పేరుతో ఓ సినిమా తీస్తున్నట్టు ప్రకటించారు. అయితే... కథగా చూస్తే 'శంభో శివ శంభో'కి, కొత్త సినిమాకి సంబంధం ఉండదట! కానీ, సినిమా ఫ్లేవర్ మాత్రం అలానే ఉంటుందని సముద్రఖని తెలిపారు. అందుకే, 'నానోడిగల్-2' టైటిల్ పెట్టామంటున్నారు. ఇందులో శశికుమార్‌కి జోడీగా తెలుగమ్మాయ్ అంజలిని ఎంపిక చేశారు. శశికుమార్ క్యారెక్టర్‌తో సమానంగా అంజలి క్యారెక్టర్ ఉంటుందనీ, ఇద్దరికీ జాతీయ పురస్కారాలు వచ్చే అవకాశాలు ఉన్నాయనీ సముద్రఖని చెబుతున్నారు. నటుడిగా పలు చిత్రాలు చేసిన ఆయన చాలా రోజుల తర్వాత దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. తెలుగులో రీమేక్ చేస్తారో? లేదా అనువదిస్తారో?? వెయిట్ అండ్ సీ!!

Dwaraka




మహేశ్‌బాబు

గణతంత్ర దినోత్సవం సాక్షిగా...

ముఖ్యమంత్రి మహేశ్‌బాబు ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేస్తారని దర్శకుడు కొరటాల శివ, నిర్మాత డీవీవీ దానయ్య తెలిపారు. ముఖ్యమంత్రిగా ఆయనకు తొలి ప్రమాణ స్వీకారమిది. సారీ... మహేశ్‌కు కాదు, భరత్‌కు అని చెప్పాలేమో! ఎందుకంటే... మహేశ్ కథానాయకుడి(ముఖ్యమంత్రి కాబోయే పాత్ర)గా కొరటాల దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న చిత్రంలో హీరో పేరు భరత్ అనీ, చిత్రానికి 'భరత్ అనే నేను' టైటల్ ప్రచారంలో ఉందనే సంగతి తెలిసిందే. రాజకీయ నేపథ్యంలో రూపొందుతోన్న చిత్రం కావడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న చిత్రంలో మహేశ్ లుక్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ నెల 26వ తేదీన మహేశ్‌బాబు 24వ చిత్రం తొలి ప్రమాణ స్వీకారమని పేర్కొన్నారు. సినిమాలో మహేశ్ ఫస్ట్ లుక్ విడుదల చేస్తారో? లేదా ఏకంగా టీజర్‌నే విడుదల చేస్తారో?! కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త.

దేవుడు... శృంగారం... వర్మ నిజాలు!


కీరవాణి
వర్మ

'గాడ్... సెక్స్ అండ్ ట్రూత్'... ఇదొక సినిమా కాదు. షార్ట్ ఫిల్మూ కాదు. వెబ్ సిరీస్ అంతకంటే కాదట! మరేంటి? అంటే... 'శృంగారంపై మియా మల్కోవా స్వగతం' అంటున్నారు దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ. శృంగార చిత్రాల నటి మియా మల్కోవా ముఖ్యతారగా ఆయన తీసిన 'గాడ్.. సెక్స్ అండ్ ట్రూత్' ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి దీనికి సంగీతమందించడం విశేషం. పూర్తి వీడియో జనవరి 26న, ఉదయం 9 గంటలకు నెట్టింట్లో విడుదల కానుంది. ఈ వీడియో గురించి వర్మ మాట్లాడుతూ "సామాజిక కట్టుబాట్లు, సంకెళ్లను ఒక అందమైన స్త్రీ నుంచి వచ్చే సహేతుకమైన ఆలోచనలతో పటాపంచలు చేసి కొత్త శృంగార వరవడి సృష్టించడమే ఈ వీడియో ముఖ్య ఉద్దేశం. 'బాహుబలి' వంటి మహాద్భుతానికి, ఆధ్యాత్మికతను నిలువెల్లా నింపుకున్న 'అన్నమయ్య'కు గొప్ప సంగీతానందించిన కీరవాణి... శృంగారం విషయంలోనూ అంతే నిబద్ధతనే చూపడం, మియాలోని నిక్షిప్త నిధికి సరితూగే సంగీతానివ్వడం నన్ను ఆశ్చర్యపరిచింది" అన్నారు. ఇదిలా ఉంటే... ట్రైలర్ విడుదలైన కాసేపటికి ఈ వీడియో ఫుల్ స్క్రిప్ట్‌ను రచయిత పి. జయ కుమార్ ట్వీట్ చేశారు. 'సర్కార్-3'కి కథ అందించిన జయ కుమారే 'గాడ్... సెక్స్ అండ్ ట్రూత్' కథ రాశారు. "నువ్ ఎలా ఉన్నావ్ అనేది కాదు. ఎలా ఉండగలవో తెలుసుకుని ఎలా ఉండబోతున్నావో అనేది పాయింట్" అంటున్నారాయన.

ఈ చిత్రాన్ని తప్పకుండా చూస్తా!

\- చిరంజీవి


పాలక్ లల్వాని, రంజిత్, చిరంజీవి

"సాధారణంగా 'డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాడ'ని అంటుంటారు. కానీ, ఇక్కడ తమ్ముడు రంజిత్ కోసం డాక్టర్ భరత్ నిర్మాతగా మారాడు. ఈ రకంగా చూస్తే... అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా ఈ చిత్రాన్ని చెప్పుకోవచ్చు. అలాగే, టీజర్‌లో రంజిత్ హుషారుగా కనిపించాడు. పక్కా మాస్ క్యారెక్టర్ చేసినట్టున్నాడు. హీరోయిన్ పాలక్ క్యూట్ అండ్ రొమాంటిక్‌గా ఉంది. వీళ్లందరి కోసం ఈ చిత్రాన్ని తప్పకుండా చూస్తా" అన్నారు చిరంజీవి. రంజిత్, పాలక్ లల్వాని జంటగా 'దిక్కులు చూడకు రామయ్య' ఫేమ్ త్రికోటి దర్శకత్వంలో భరత్ సోమి నిర్మించిన 'జువ్వ' ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్లను చిరంజీవి విడుదల చేశారు. "చిన్న చిన్న థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ప్రేమకథా చిత్రమిది. ఈ నెలాఖరున పాటల్ని, వచ్చే నెలలో చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం" అన్నారు నిర్మాత భరత్. "చిరంజీవిగారితో ఒక్క ఫొటో దిగితే చాలు' అనుకునేవాణ్ణి. ఆయనే టీజర్ విడుదల చేయడం ఆనందంగా ఉంది. నాకు స్ఫూర్తి చిరంజీవిగారే" అన్నారు హీరో రంజిత్. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రికోటి, ఛాయాగ్రాహకుడు సురేశ్ రగుతు, కథానాయిక పాలక్ లల్వాని పాల్గొన్నారు.

కృష్ణుడు మాస్... అర్జునుడు క్లాస్!


నాని

రాయలసీమ, చిత్తూరులో రాటుదేలిన మనుషుల మధ్య తిరిగే కుర్రాడు కృష్ణ. మనోడు పక్కా మాస్! నాటు డప్పులకు చిందేసే రకం అనుకోండి. అర్జున్‌ది కృష్ణాకి కంప్లీట్ రివర్స్ క్యారెక్టర్‌లా ఉంది. పబ్బులు, మ్యూజికల్ నైట్స్ మధ్య పెరిగిన ఫారిన్ పిల్లాడిలా ఉన్నాడు. వీళ్లిద్దరూ ఒకరికొకరు ఎక్కడ ఎదురు పడతారనేది 'కృష్ణార్జున యుద్ధం'లోనే చూడాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సాహు గారపాటి, హరీశ్ పెద్ది నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో నాని ద్విపాత్రాభినయం చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి సందర్భంగా నాని రెండు లుక్కులతో పాటు సంగీత దర్శకుడు హిప్ హాప్ తమిళ స్వరపరిచిన 'దారి చూడు...' పాటను విడుదల చేశారు. వెంకట్ బోయినపల్లి సమర్పణలో షైన్ స్క్రీన్స్ పతాకంపై రూపొందుతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 12న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనుపమా పరమేశ్వరన్, రుక్సార్ మీర్ ఈ చిత్రంలో కథానాయికలు.

వినోదం.. విభిన్నం


కల్యాణ్‌రామ్, పృథ్వీ

కేరెక్టర్ పరంగానే కాకుండా లుక్స్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న కల్యాణ్‌రామ్ 'ఎమ్మెల్యే' చిత్రంలో మరింత కొత్తగా కనిపించనున్నారు. ఇక్కడ ఎమ్మెల్యే అంటే మంచి లక్షణాలు ఉన్న అబ్బాయి అన్నమాట. టి.జి. విశ్వప్రసాద్ సమర్పణలో బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఉపేంద్ర మాధవ్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. కాజల్ ఈ చిత్రకథానాయిక. పాటలు మినహా చిత్రం టాకీ పార్ట్ పూర్తయింది. పాటల్ని విదేశాల్లో చిత్రీకరిస్తారు. 'ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ చిత్రం కల్యాణ్‌రామ్ కెరీర్‌లో ఓ మంచి సినిమా అవుతుంది. మార్చిలో సినిమాను విడుదల చేస్తాం' అని నిర్మాతలు చెప్పారు. టోటల్ న్యూలుక్‌లో ఎంతో స్టయిలిష్‌గా కల్యాణ్‌రామ్ కనబడతారని దర్శకుడు ఉపేంద్ర చెప్పారు. ఎమ్మెల్యే అనే టైటిల్‌కు, కాప్షన్‌కు పూర్తి జస్టిఫికేషన్ ఉంటుందని ఆయన తెలిపారు. రవికిషన్, పోసాని, జయప్రకాశ్‌రెడ్డి, అజయ్, వెన్నెలకిశోర్, పృథ్వీ, శివాజీరాజా, ప్రభాస్ శ్రీను, లాస్యా, మనాలి రాథోడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, నిర్మాతలు: సి.భరత్ చౌదరి, ఎం.వి. కిరణ్‌రెడ్డి.

అక్షయ్‌తో కాదు... అజయ్‌తో!


రకుల్

హిందీలో హీరోయిన్‌గా ఇంకో అవకాశం వచ్చింది... రకుల్‌కి! ఇప్పటివరకూ హిందీలో ముచ్చటగా మూడు సినిమాలు చేశారీమె. అందులో విడుదలైంది ఒక్కటంటే ఒక్కటే సిన్మా. అదీ హీరోయిన్‌గా పరిచయమైన 'యారియన్'. తర్వాత చేసిన 'సిమ్లా మిర్చి' విడుదలవుతుందా? లేదా? అనేది డౌటే. ఇక, మూడోది 'అయ్యారే'. వచ్చే నెల 18న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ టైమ్‌లో బీటౌన్ బడా హీరో పక్కన నటించే ఛాన్స్ వచ్చింది. అయితే... అందరూ చెబుతున్నట్లు, ప్రచారంలో ఉన్నట్టు ఆ హీరో అక్షయ్‌కుమార్ కాదు. అజయ్ దేవగన్! యస్... అజయ్ దేవగన్, రకుల్‌ప్రీత్ సింగ్ జంటగా ఓ హిందీ సినిమా చేయనున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది. టీ-సిరీస్, లవ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ సినిమాకి అఖివ్ అలీ దర్శకుడు. లవ్ రంజన్ కథా రచయిత. పట్టణాలు, నగరాల్లో యువతీయువకులు ఎలా ఉంటున్నారు? వాళ్ల రిలేషన్‌షిప్స్ ఎలా ఉంటున్నాయి? అనేది కథాంశంగా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సిన్మాని రూపొందిస్తున్నట్లు లవ్ రంజన్ తెలిపారు. ఇందులో రకుల్ సూపర్ కాన్ఫిడెంట్ అర్బన్ అమ్మాయిగా కనిపించనున్నారు. అన్నట్టు... దసరా సందర్భంగా ఈ ఏడాది అక్టోబర్ 19న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించేశారు.